


గణపతి లడ్డూ!

సహజంగా ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసే వినాయకుడి విగ్రహాలు పలు రూపాల్లో ఆకర్షణగా ఉంటాయి. కానీ ఈ ఏడాది భారీ వినాయకుడి లడ్డూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నిడదవోలు గణేశ్ చౌక్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద 150 కిలోల లడ్డూ ప్రత్యేకత సంతరించుకున్నది. లడ్డూ తయారీకి రూ.30 వేలు ఖర్చు చేశారు. లడ్డూను చూడడానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారు.

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



పశ్చిమగోదావరి

16

ఆదివారం 27 ఆగస్టు 2017

బంధం.. బలహీనం



యువతరం... సెల్ తరంగం...

- చెదిరిన సంబంధాలు..
- ఒంటరిగా పాతతరం
- ఇప్పుడు అందరూ బిజీనే..
- బంధువులూ గెస్ట్‌లే
- ఫోన్ పలకరింపే ఎక్కువ
- చివరి చూపుకు రాని రక్త సంబంధీకులు
- అంతా కలికాలం

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : ఒకనాడు ఉమ్మడి కుటుంబాలు. పిల్లాపాపలతో, వచ్చీపోయే బంధువులతో కళకళలాడేవి. దేనికీ లోటు ఉండేదికాదు. పండగొచ్చినా, పబ్బంవచ్చినా తలోచేయి వేసేవారు. ఆయనకేంటి.. పెద్ద కుటుంబం.. బయట వాళ్ళు రానవసరంలేదు, ఇంట్లో ఉన్న వాళ్ళే ఎక్కువ.. అంటూ ఉమ్మడి కుటుంబాన్ని కీర్తించేవారు. తరాలు మారాయి. కాలం

■ మిగతా 15వ పేజీలో..



జీవన చిత్రం

పాతతరం.. కన్నీటి అంతరంగం..



పోలీసులు అరెస్టు చేసిన అంతర్ జిల్లా దొంగలు

అంతర్ జిల్లా దొంగలు చిక్కారు

రూ.20 లక్షలు విలువైన ఎనిమిది వాహనాలు స్వాధీనం

ఉభయ గోదావరి జిల్లాల్లోనే అత్యధిక చోరీలు

చెల్లిని చూసేందుకు వస్తూ..

అదుపు తప్పిన మోటార్ సైకిల్

అన్న మృతి.. తల్లి పరిస్థితి విషమం

ఆంధ్రా-తెలంగాణ సరిహద్దులో ప్రమాదం

■7లో

ఎరువుకు జీఎస్టీ దెబ్బ



- పాత నిల్వలపై కొరవడ్డ స్పష్టత
- వ్యాట్ రూపంలో రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఇన్‌పుట్
- జీఎస్టీలో కేంద్ర ప్రభుత్వం వాటా చెల్లించాల్సిందేనంటున్న అధికారులు
- ఆ భారం వర్తకులపైనే .. మరో వైపు ముంచుకొస్తున్న గడువు
- అంతలోగా నిల్వలు అమ్మేయాలంటున్న కంపెనీలు
- లేదంటే 5 శాతం భరించాల్సిందే
- జిల్లాలో రూ. 9 కోట్ల ఇన్‌పుట్ పన్నుపై గందరగోళం

(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి) దేశవ్యాప్తంగా ఒకే విధానంలో అమలవుతున్న వస్తు సేవల పన్ను(జీఎస్టీ) ఎరువుల వర్తకం నడ్డి విరుస్తోంది. పాత నిల్వలపై ఇన్‌పుట్ పెద్ద గందరగోళానికి దారితీస్తోంది. అంతిమంగా జిల్లాలో వర్తకులు నష్టపోయే ప్రమాదం ఏర్పడుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత నిల్వలపై ఇప్పటి దాకా ఎటువంటి స్పష్టత ఇవ్వలేదు. అన్ని రకాల వస్తువులకు అమలు చేస్తున్న విధానాన్నే ఎరువుల నిల్వలపై అమలు

■ మిగతా 15వ పేజీలో..



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న అగ్రిగోల్డ్ బాధితులు

అగ్రిగోల్డ్ బాధితుల ఆందోళన

ఏలూరుకు చేరుకున్న బాధితుల బస్సు యాత్ర

■3లో

పండగ పూట విషాదం

కచ్చా డ్రెయిన్‌లో పడి బాలుడి మృతి

బల్లిపాడులో ఘటన

■7లో

తామరపూలకు చెరువులోకి దిగి యువకుడి మృతి

■15లో

చింతలపూడి మండలంలో ఘటన

నీటి విడుదల

ఉభయ గోదావరి జిల్లాల్లోని మూడు డెల్టాలకు

శనివారం నాటి వివరాలు..	క్యూసెక్కుల్లో..
పశ్చిమ డెల్టాకు	4000
సెంట్రల్ డెల్టాకు	2100
తూర్పు డెల్టాకు	4100

సముద్రంలోకి విడుదల చేసిన నీరు :
లక్షా 65వేల 915 క్యూసెక్కులు

పశ్చిమ డెల్టాలోని ప్రధాన కాల్వలు

	క్యూసెక్కుల్లో..
జీవన్వీ కెనాల్‌కు	489
నరసాపురం కెనాల్‌కు	1534
ఉండి కెనాల్‌కు	997
ఏలూరు కెనాల్‌కు	693
అత్తిలి కెనాల్‌కు	269

ప్రాజెక్టు సమాచారం



- నిడదవోలు

8,150 క్యూసెక్కుల తరలింపు

పోలవరం : పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుంచి బుధవారం 23 మోటార్ల ద్వారా 8150 క్యూసెక్కుల ద్వారా గోదావరి జలాలను కుడికాల్వలోకి ఎత్తిపోశారు. ఇటుకల కోట వద్ద ఉన్న డెలివరీ చానల్ నుంచి ఈ నీటిని కుడికాల్వ ద్వారా కృష్ణానదికి తరలించారు. అయితే 24 మోటార్లు ఉండగా ఒక మోటార్ బుధవారం చిన్న సాంకేతిక సమస్య కారణంగా నిలిచిపోయింది. దాంతో 23 పంపులు మాత్రమే పనిచేశాయి.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ interview

తలకు దెబ్బ తగిలితే నిర్లక్ష్యం వద్దు

బి.విజయ్‌ప్రసాద్, సూపర్ స్పెషాలిటీ న్యూరోసర్జన్, ఏలూరు



మానవుడి జీవితం ఎంతో విలువైంది. కాని మనుగడ సాధించాలంటే ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల్లో, ఇతర ప్రమాదాల్లో శరీర భాగాల్లో ఏదైనా అవయం కోల్పోతే కొన్నింటిని కృత్రిమంగా ఏర్పాటు చేసుకోవచ్చు. తల భాగానికి ఏం జరిగినా కృత్రిమంగా ఏర్పాటు చేసుకోవడానికి అవకాశమేలేదు. ఏదైనా ప్రమాదాలు జరిగినప్పుడు తలకు దెబ్బ తగిలిన సమయంలో వెంటనే సంబంధిత వైద్యుల వద్దకు వెళ్లి అవసరమైన శస్త్ర చికిత్సలు చేయించుకుని ప్రాణాలు కాపాడుకోవాల్సి ఉంటుంది. జిల్లాలో ఇలాంటి న్యూరోసర్జన్లు నలుగురు మాత్రమే ఉన్నట్టు లెక్కలు చెబుతున్నాయి. ప్రభుత్వాస్పత్రిల్లో కేవలం జిల్లా మొత్తం మీద ఏలూరు ప్రభుత్వాస్పత్రిలో డాక్టర్ విజయప్రసాద్ ఉన్నారు. తలకు సంబంధించి జాగ్రత్తలు ఆయన మాటల్లోనే...

తల భాగానికి సంబంధించి ఎలాంటి వ్యాధులు వస్తాయి?

ఎప్పుడైనా పడినప్పుడు తలలో రక్తనాళం చిట్లి గెడ్డ కడుతుంది. ఇది క్రమేపీ పెరిగి ప్రమాదానికి దారితీస్తుంది. ఇలాంటివి ఉన్నప్పుడు పక్షవాతం వచ్చే అవకాశం ఉంటుంది. ఒత్తిళ్లకుగురైనా, సుగర్ వ్యాధి ఉన్నా, బీపీ వచ్చినా తలలోని రక్తనాళాలు చిట్లే ప్రమాదం ఉంది. అవకాశాలున్నాయి. ప్రతీ సమస్యకు కుంగిపోకూడదు. సాధ్యమైనంత వరకు పరిష్కార మార్గాన్ని చూసుకోవాలి. ఆ సమస్యనే పట్టుకుని పదేపదే ఆలోచిస్తే ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉంది.

రోడ్డు ప్రమాదంలో క్షతగాత్రుడిని ఎలా సంరక్షించాలి?

రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు క్షతగాత్రుడు అపస్మారక స్థితిలో ఉంటే వెంటనే ఒక పక్కగా పడుకోబెట్టాలి. తెలివిలో ఉంటే వెల్లకిలా సమాంతరంగా పడుకోబెట్టి అదేవిధంగా స్ట్రక్చర్ పైకి ఎక్కించి ఆస్పత్రికి తరలించాలి. తల నుదుటి భాగానికి దెబ్బ తగిలినప్పుడు తల వెనుక భాగం దెబ్బతింటుంది. వెనుక భాగానికి దెబ్బతగిలితే ముందు భాగం దెబ్బతింటుంది. ఎడమ తల భాగానికి దెబ్బ తగిలితే కుడివైపున పాడవుతుంది. అదేవిధంగా కుడివైపున దెబ్బతింటే ఎడమవైపున పాడవుతుంది. ప్రమాదంలో చెవి ఎముకలు విరిగినా ఆ ఎముకలకు పక్కనే ఉన్న రక్త నాళాలకు తగిలి గుచ్చుకోవడం వల్ల చెవి వెంబడి రక్తం వస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రాణాలు పోయే అవకాశం ఉంది. మెదడుకు దెబ్బ తగిలితే వాంతులయ్యే అవకాశాలున్నాయి. ఈ రెండు ప్రాథమిక లక్షణాల దృష్ట్యా వీలైనంత త్వరగా క్షతగాత్రుడిని ఆస్పత్రికి తీసుకెళ్లాలి. ముక్కు ఎముక విరిగినా, ముక్కు ఎముక పక్క భాగాన రక్తనాళాలు చిట్లినా ముక్కు నుంచి రక్తం కారుతుంది. ఎప్పటికప్పుడు రక్తాన్ని పొడి గుడ్డతో తుడిచివేయాలి. లేదంటే గెడ్డ కట్టి శ్వాస నాళాలు పూడిపోవడం వల్ల ప్రాణాలు పోయే అవకాశాలున్నాయి.

క్షతగాత్రుడికి నీళ్లు పట్టించవచ్చా?

ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులకు ఎట్టి పరిస్థితుల్లోనూ నోటిలో నీళ్లు పోయకూడదు. క్షతగాత్రులకు నోటిలో నీళ్లు పోస్తే నేరుగా ఊపిరితిత్తుల్లోకి వెళ్లి ప్రాణాలు పోయే అవకాశం ఉంది. తెలివిగా ఉన్న క్షత గాత్రులకు నాలుక పొడిబారకుండా తడిగా ఉండేలా మాత్రమే నీళ్లను పట్టించాలి. కనుబొమ్మపై దెబ్బ తగిలి కనురెప్ప నిలవకుండా వాలిపోయినా తలలోని నాళాలు దెబ్బతిన్నాయని గుర్తించి వెంటనే వైద్యులను సంప్రదించాలి.

మెడకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

మానవ శరీరంలోని ప్రతి అవయవ కదలికలకు తల భాగమే ముఖ్యం. మెడ భాగం నుంచి సంబంధించిన నరాలు ఉంటాయి. ఏదైనా ప్రమాదం జరిగితే క్షతగాత్రుడి తల వెనుక నుంచి భుజాల వద్దకు చేతులు పెట్టిన తన చేతుల మీదే తల, మెడ సమానంగా ఉండేలా ఉంచి ఆసుపత్రికి తరలించాలి. లేదంటే ఒకపక్కగానైనా పడుకోబెట్టాలి.

సైనోసైటిస్‌కు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

జలుబు, ముక్కులు పట్టడం, గాలి తీసుకోవడానికి ఇబ్బందిగా ఉండడం, ముక్కు నుంచి, నోటి నుంచి దుర్వాసన రావడం, తరచుగా తల నొప్పి రావడం వంటి లక్షణాలు ఉంటే సైనోసైటిస్ ఉన్నట్టు ప్రాథమికంగా భావించవచ్చు. ఇలాంటి వారు వీలైనంత త్వరగా వైద్యులను సంప్రదించాలి.

ఏలూరు క్రైం

మార్కెట్ ట్రెండ్

అగర్ భక్తి



- నరసాపురం అర్బన్

ధూప... దీప... నైవేథ్యం... సమర్పయామి...ఇందులో ధూపానిదే ప్రథమ స్థానం... అటువంటి ధూపం వేస్తూ... భక్తుడికి... భగవంతుడికి మధ్య వారధిగా నిలిచే అగర్ బత్తిలు అనేక రకాలు మార్కెట్‌ను ముంచెత్తుతున్నాయి... గతంలో ఒకటో రెండో బ్రాండ్లు మాత్రమే మార్కెట్లో ఉండేవి ప్రస్తుతం వందల కొలదీ బ్రాండ్లు... అందునా రకరకాల సువాసనలతో మార్కెట్లో హల్‌చల్ చేస్తున్నాయి. ఒకప్పుడు కిరాణా షాపుల్లో మాత్రమే లభ్యమయ్యే అగర్‌బత్తి కోసం ఇప్పుడు ప్రత్యేకించి షాపులు వెలుస్తు న్నాయి. అగర్‌బత్తి రంగంలో స్థానిక కంపెనీల డామినేషన్ పోయి ఇప్పుడు కార్పొరేట్ రంగం మార్కెట్‌ను వశం చేసుకుంటోంది. అనేక రకాల అగర్‌బత్తిలు సెంట్ల పరిమ ళాలు... వివిధ రకాల సువాసనలతో... వెలిగించిన చోట నుంచి వందల గజాల దూరం వరకూ ముక్కులు ఎగ రేసే సువాసనలు వెదజల్లుతున్నాయి. ప్రతి ఇంట్లో ఉద యం, రాత్రి అగర్‌బత్తీ వెలిగించడం ఆనవాయితీగా మా రింది. దుర్గంధం వెదజల్లే డ్రెయినేజీల పరిసర ప్రాంతా ల్లో ఉన్న ఇళ్లలో రోజూ అగర్‌బత్తీలు వెలిగించుకుంటు న్నారు.

మార్కెట్‌లోకి కొత్త మోడళ్ల అగర్ బత్తీలు - చిన్న పరిశ్రమలను ఆక్రమించిన కార్పొరేట్

దోమలు సైతం రూరమయ్యేలా కొత్త రకాలు దర్శనం

దోమల నివారణకూ..

దోమల నివారణ కోసం కూడా అగర్‌బత్తీలు మార్కెట్లో లభ్యమవుతున్నాయి. ఇప్పటి వరకూ వినియోగిస్తున్న కాయిల్స్, మ్యాట్స్ కంటే ఇవే బాగా పనిచేస్తున్నాయని ప్రాచుర్యం పొందాయి. అదీ కాక వీటి సువాసన వల్ల సైడ్ ఎఫెక్ట్స్ ఉండదని దోమల నివారణకు అగర్‌బత్తిలనే వాడేవారు ఎందరో ఉన్నారు.. అగర్ బత్తి వెలిగిస్తే ఎంతో మేలని వినియోగదారులు చెబుతున్నారు. మార్కెట్లో విరివిగా స్లీప్ వెల్ బ్రాండ్ అమ్ముడుపోతోందని వ్యాపారులు అంచనా.

ధరలు.. ఆకాశంలోకి..

గతంలో రూపాయి పెట్టి అగర్‌బత్తి పుల్లలు గుడిలోకి తీసుకెళ్లేవారు. ఇప్పుడు నెల ఖర్చు వందలు దాటుతోంది.. ఇది ఆశ్చర్యం కలిగించే విషయం. కారణం మార్కెట్‌లోకి వచ్చిన కొత్త రకాల మోడళ్లే.. భగవంతుడికి సువాసన ధూపాన్ని వేయాలన్న సెంటిమెంట్ కూడా మరో భాగం. మార్కెట్లో ప్రస్తుతం దర్శన్, భారత్ దర్శన్, ఓమెగా, ఆర్బిట్, రాకెట్ బ్రాండ్‌లు ఎక్కువగా అమ్ముడు పోతున్నట్టు వ్యాపారులు చెబుతున్నారు. రూ.రెండు నుంచి రూ.200వరకు ధరల్లో అగర్ బత్తి ప్యాకెట్లు, పెట్టెలు ఉన్నాయి. మహోత్సవ్ బ్రాండ్‌కు చెందిన ఒకే ఒక అగర్‌బత్తి సువాసనలు వెదజల్లుతూ ఏడు గంటల సేపు కాలుతుంది. ఖరీదు రూ.70.. ఇలా ధరను బట్టి ఎన్నో రకాలు మార్కెట్‌ను ముంచెత్తుతున్నాయి.

నచ్చిన బ్రాండే వాడతారు..

- వి.బి.ఎస్.ఎ.గుప్తా, అగర్‌బత్తీ షాపు



గతంలో అగరొత్తులివ్వండంటూ డబ్బులిచ్చేవారు. ఇప్పుడు మాకు ఫలానా బ్రాండ్ కావాలంటూ మరీ అడిగి కొంటున్నారు. అగర్ బత్తిల రంగంపై ప్రజలకు మంచి అవగాహన వచ్చింది. ముందుగా ఒకరు కొంటే... వాళ్ల ఇంటి చుట్టుపక్కల వారు తెలుసుకుని మరీ షాపునకు వచ్చి కొంటున్నారు. ఏమైనా గతానికి ఇప్పటికీ అగర్‌బత్తిల కొనుగోలుపై ఆసక్తి పెరిగింది. మాకూ బిజినెస్ వచ్చింది.

అగర్‌బత్తీకే అగ్రతాంబూలం..

వెంకట పద్మావతి, గృహిణి



భగవంతుడికి సమర్పించే వాటన్నింటిలో అగర్‌బత్తికే అగ్ర తాంబూలం. అందుకే నైవేథ్యం కంటే, దీపం కంటే ముందు ధూపం ఉంటుంది. అంతటి విశిష్టత గల అగర్‌బత్తిలను ఎంత ఖరీదైనా నాణ్యత చూసే కొనాలి. అంతే కానీ ఎదో ఒకటి అని కొనకూడదు. ఇటీవల మార్కెట్లోకి వచ్చిన అనేక అగర్‌బత్తిలు భగవంతుని దగ్గర వెలిగిస్తుంటే భక్తి, పవిత్రత ఉట్టిపడుతోంది.

ఇంట్లోనూ... గుడిలోనూ...

సి.హెచ్.కనకదుర్గ, ఎంపీటీసీ



గుడిలో, ఇంట్లో అగర్‌బత్తీల వినియోగం తప్పనిసరి అయ్యింది. గతంలో పది రూపాయలు పెడితే సుమారు 50 పుల్లల పెట్టె వచ్చేది.. ఇప్పుడు రకరకాల సువాసనలతో ఖరీదైనవి మార్కెట్‌లోకి వచ్చాయి.. సువాసనలు భగవంతుడికి ఎంతో ఇష్టమైనవని పురాణాలు చెబుతున్నాయి. ఆ ప్రకారం మనం మంచి మంచి అగర్‌బత్తిలు వెలిగిస్తేనే మనస్సుకు ప్రశాంతత..

రోజురోజుకు మారుతున్న అగర్‌బత్తి

ఎం.దుర్గా ప్రసాద్ శర్మ, అర్చకుడు



అగర్‌బత్తిల మోడళ్లు రోజురోజుకు మారుతున్నాయి.. గతానికి ఇప్పటికీ ఎన్నో మార్పులు చూశాను. వందల రకాల రంగులు, పరిమళాలు వచ్చాయి. వాటికి తగ్గట్టుగా ధర కూడా ఉంటోంది. గతంలో చాలా పుల్లలు వెలిగించాల్సి వచ్చేది. ఇప్పుడైతే ఒక్కపుల్లతో మొత్తం ఆలయం అంతా సువాసనలొస్తున్నాయి. అగర్ బత్తి సామాన్యులైన భక్తుల కోసం తక్కువ ధరలో కూడా ఉన్నాయి..

బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కమిటీ ఎన్నిక

భీమవరం :భారతీయ జనతా పార్టీ జిల్లా ఓబీసీ మోర్చా నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమం భీమవరంలో శనివారం నిర్వహించారు. ఎంపీ గోకరాజు గంగరాజు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు భూపతిరాజు శ్రీనివాస వర్మ, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కోమటి రవికుమార్ చేతుల మీదుగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన జిల్లా కమిటీ సభ్యులకు ఈ పత్రాలను అందజేశారు. జిల్లా అధ్యక్షుడిగా కోమటి రవికుమార్(భీమవరం), ప్రధాన కార్యదర్శిగా కడియం సూరిబాబు(ఉండి), మరో ప్రధాన కార్యదర్శిగా అగ్రహారపు వెంకటేశ్వరరావు(ఏలూరు), ఉపాధ్యక్షుడిగా సి.నాగేంద్ర(కొవ్వూరు), దొంగ వీరబ్రహ్మం(ఆచంట), లచ్చిరెడ్డి వెంకట్(భీమవరం), బంగపేట దేవి(పోలవరం), శ్రీరాప పెద్దిరాజు(దెందులూరు), ఎం.దిలీప్‌నాగభాస్కర్(నరసాపురం), కార్యదర్శులుగా తిరుమాని వెంకటేశ్వరరావు(భీమవరం), సి.నాగవెంకట సత్య నారాయణ(ఆచంట), ఎన్.వి.సత్యనారాయణ(ఉంగుటూరు), రామగాని భాస్కర సత్యనారాయణ(తాడేపల్లిగూడెం), ఎం.సత్యనారాయణ(నిడదవోలు), గుర్రం సీతారాముడు(చింతలపూడి), రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కోటేపల్లి నాగు (కొయ్యలగూడెం), మోకా సత్యనారాయణ (మొగల్తూరు), వంగర గురుప్రకాష్ (ఏలూరు) ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ జాతీయ బీసీ కమిషన్ నియామకంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. అందుకే బీసీలు బీజేపీకి మద్దతుగా ఉండాలని, ఈ జిల్లా కమిటీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు అల్లూరి సాయి దుర్గరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నూతన కమిటీకి నియామక పత్రాలు అందజేస్తున్న శ్రీనివాస వర్మ

నిర్వాసితుల ఇళ్ల నిర్మాణం తక్షణం పూర్తి కావాలి : కలెక్టర్



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్, జేసీ, డీఆర్వో తదితరులు

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ భాస్కర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో శనివారం సాగునీటి ప్రాజెక్టులు, రహదారులు నిర్మాణాలకు సంబంధించి భూసేకణ, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అమలు, తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు.

గృహ కాలనీల నిర్మాణాలను వెంటనే చేపట్టి, నిర్వాసితులను త్వరితగతిన కొత్త ఇళ్లలో చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఐదు కాలనీల నిర్మాణాలకు రూ.125 కోట్లు మంజూరు చేశామన్నారు. నిర్వాసితులు ఒక్కొక్కరికి రూ.2.84 లక్షలతో ఐదు సెంట్లలో ప్రభుత్వం నిర్ణయించిన డిజైన్ ప్రకారం ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు. కాలనీలో ముందుగా అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులు చేపట్టాలని, గృహ నిర్మాణ పనులు పూర్తి చేసిన అనంతరం రోడ్లు, వీధిలైట్లు, కమ్యూనిటీ హాల్స్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.

చింతలపూడి, జల్లేరు రిజర్వాయర్ భూసేకరణ పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణ పేదల గృహ నిర్మాణ పథకంలో నిర్మాణాలకు భూసేకరణ పనులను వెంటనే పూర్తి చేయాలని, భూసేకరణ పూర్తి చేసిన స్థలాలను సంబంధించి పురపాలక సంఘాలకు, ఏపీ టిడ్కోకు అప్పగించాలన్నారు. భూసేకరణ పూర్తయిన పురపాలక సంఘాలలో లబ్ధిదారుల జాబితాలను అనుసరించి ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

నిడదవోలు-భీమవరం-నరసాపురం-భీమవరం-ఆకివీడు మధ్య రైల్వే డబ్లింగ్ పనులకు భూసేకరణ పూర్తిచేసి అప్పగించామని, పనులను త్వరితగతిన పూర్తయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని రైల్వే అధికారులను కలెక్టర్ సూచించారు. నరసాపురం-భీమవరం రహదారి విస్తరణకు భూసేకరణ వెంటనే పూర్తి చేయాలన్నారు. ఒకసారి ఫైనలైజ్ చేసిన అలైన్‌మెంట్ ఎట్టి పరిస్థితుల్లో మార్చబోమన్నారు. జాతీయ రహదారులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ అంశాలను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మల్కాపురం, జాలిపూడి, చాటపర్రు రోడ్డు నిర్మాణానికి సంబంధించి ఎల్‌ఓసిని వెంటనే సమర్పించాలని ఆర్‌అండ్‌బి ఎస్‌ఈని కలెక్టర్ ఆదేశించారు. నరసాపురం-కోటిపల్లి రైల్వేలైనుకు సంబంధించి భూసేకరణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఉపాధి కూలీలకు విద్య

ఏలూరు సిటీ: జిల్లాలో 11 లక్షల మంది ఉపాధి హామీ కూలీలకు అక్షరాలు నేర్పించి వారికి పరీక్ష నిర్వహిస్తామని, వారిని సంపూర్ణ అక్షరాస్యులుగా చేయుటకు కృషి చేస్తామని కలెక్టర్ భాస్కర్ చెప్పారు. డీఆర్‌డీఏ, మెప్మా ద్వారా చేపట్టే పథకాలపై కలెక్టర్ శనివారం సమీక్షించారు. ప్రాథమిక స్థాయిలో అసలు విద్య లేనివారికి వయోజన విద్య ద్వారా అక్షరాస్యులుగా తీర్చిదిద్ది పరీక్ష కూడా నిర్వహిస్తామన్నారు. పరీక్షలో ఉత్తీర్ణులైనవారిని రెండో స్థాయికి పంపుతామన్నారు. జిల్లాలో ఉపాధి కూలీల డేటా సేకరించి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని డ్వామా పీడీ వెంకటరమణను కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే శిక్షణ పొందినవారికి నవంబరులో పరీక్ష నిర్వహిస్తున్న ట్లు వయోజన విద్య ఉపసంచాలకులు రత్నకుమార్ కలెక్టర్‌కు వివరించారు. మార్చిలో జరిగే పరీక్షలకు సెప్టెంబరు 15 కల్లా పుస్తకాలు అందుబాటులో ఉంచి కోర్స్ ప్రారంభించడానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ డీడీ రత్నకుమార్‌ను ఆదేశించారు. సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసులు, డ్వామా పీడీ వెంకటరమణ, మెప్మా పీడీ డాక్టర్ ప్రకాశరావు, వయోజనవిద్య ఉపసంచాలకులు రత్నకుమార్, ఏపీఎంలు, సీసీలు, డీపీఎంలు, ఏసీలు, తదితరులు పాల్గొన్నారు.

రేవులు అభివృద్ధి చేయండి

కొవ్వూరు, సిద్ధాంతం రేవుల అభివృద్ధికి వారంలోగా టెండర్లను పిలవాలని కలెక్టర్ భాస్కర్ పర్యాటక శాఖాధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో శనివారం జరిగిన జిల్లా పర్యాటక అభివృద్ధి మండలి సమావేశంలో ఆయన మాట్లాడారు. 2017-18 సంవత్సరానికి సిద్ధాంతం, కొవ్వూరులలో పర్యాటకులకు వసతులు కల్పించే పనులకు ఇప్పటికే పరిపాలనానుమతి ఇచ్చామన్నారు. వచ్చే సమావేశానికల్లా టెండర్లను ఖరారు చేయాలని పర్యాటకాధికారులను కలెక్టర్ ఆదేశించారు. 2016-17 ఆర్థిక సంవత్సరంలో వివిధ పర్యాటక కేంద్రాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన సమీక్షించారు. సమావేశంలో సెట్‌వెల్ సీఈవో డాక్టర్ కె.శ్రీనివాసులు, డీఎఫ్‌వో టెరిటోరియల్ ఇన్‌ఛార్జి శ్రీనివాస్, డీఎఫ్‌వో వైల్డ్‌లైఫ్ సాయిబాబా, ఇరిగేషన్ అధికారులు, అసిస్టెంట్ టూరిజం ఆఫీసర్ పట్టాభి పాల్గొన్నారు.

పన్ను వసూలు చేయండి

ఏలూరు రూరల్: గ్రామాల్లో ఇంటి పన్నులను నిర్దేశించిన కాలంలో వసూలు చేసేందుకు పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ భాస్కర్ ఈవోఆర్‌డిలను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో ఇవోఆర్‌డి, పంచాయతీ విస్తరణాధికారులు, డీఎల్‌పీవోలతో కలెక్టర్ శనివారం సమీక్షించారు. గ్రామాల్లో వారానికి కనీసం ఐదుశాతం ఇంటి పన్నులు వసూలు చేసేందుకు పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎల్‌ఈడీ లైట్లు ఏర్పాటు చేసేందుకు తీర్మానం త్వరితగతిన ఇవ్వాలని ఆదేశించినప్పటికీ ఇప్పటివరకు ఇవ్వకపోవడమేమిటని కలెక్టర్ ప్రశ్నించారు. వచ్చేవారంనాటికి తీర్మానాలు అందజేయాలని కలెక్టర్ పంచాయతీ డివిజనల్ పంచాయతీ అధికారులను, ఈవోఆర్‌డీలను ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో సత్యనారాయణ, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

పరిశ్రమల వ్యర్థాలపై చర్యలు

ఏలూరు రూరల్: భీమవరం, తణుకు ప్రాంతాల్లో పరిశ్రమల వ్యర్థ జలాలు బయటకు పోయేందుకు వేస్ట్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఏర్పాటుకు స్థల సేకరణ చేయాలని మునిసిపల్ అధికారులను కలెక్టర్ భాస్కర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో శనివారం కాలుష్య నివారణపై రెవెన్యూ, మునిసిపల్, పొల్యూషన్, తదితర శాఖల అధికారులతో చర్చించారు. పరిశ్రమల నుంచి వచ్చే వేస్ట్ వాటర్ వేరుగా, మునిసిపల్ పట్టణాల్లో నివాసిత ప్రాంతాల్లో వచ్చే మురుగునీరు పోయేందుకు వేరుగా మరొకటి వేస్ట్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంటు ఏర్పాటుకు ప్రభుత్వ స్థలంగాని, ప్రైవేటు స్థలంగాని సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. దిరుసుమర్రులో గోదావరి మెగాఫుడ్ పార్కు నుంచి సెపరేట్ పైపు తీసుకుని వేస్ట్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంటులో కలిపేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు.

స్థానిక నివాసం లేకుంటే జీతం ఉండదు

హెడ్ క్వార్టరులో నివాసం ఉండని మండల విద్యాశాఖాధికారుల జీతాలు నిలిపివేస్తామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. కలెక్టరేట్‌లో శనివారం విద్యాశాఖాధికారులతో సమీక్షించారు. మండల కేంద్రంలో నివాసం ఉండని ఎంఈవోల జీతాలు నిలుపుదల చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి గంగాభవానిని కలెక్టర్ ఆదేశించారు.

బెల్టు షాపులపై ఎక్సైజ్ నిఘా

ప్రతీ మండలంలో ప్రత్యేక బృందాలతో తనిఖీలు

గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు

ఏలూరు క్రైం: జిల్లాలో మద్యం బెల్టు షాపుల నిర్మూలనకు ఎక్సైజ్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. మండలానికి ప్రత్యేక బృందాన్ని నియమించి నిఖీలు చేపట్టారు. ప్రజల సహకారం కోరుతూ అవగాహన ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ఎక్సైజ్‌శాఖ డిప్యూటీ కమిషనర్ వై.బి.భాస్కర్ ఆదేశాల మేరకు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు, ర్యాలీ చేపట్టారు. నాటుసారా తయారీ, విక్రయం, తయారీకి అవసరమైన ముడి సరుకైన నల్లబెల్లం విక్రయించే వారిపై నిఘా ఏర్పాటు చేశారు. ఇలాంటి వారి సమాచారం తమకు అందించాలని అధికారులను కోరారు. బెల్టు షాపులకు ఎవరికీ అనుమతిలేదని, లైసెన్స్ కలిగిన దుకాణాల్లో మాత్రమే మద్యం విక్రయించాలని, ఎవరైనా ఇతర ప్రాంతాల్లో మద్యం విక్రయిస్తే చట్టప్రకారం నేరమని, ఇలాంటి వారి సమాచారం తమకు అందించాలంటూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. జిల్లాలోని 48 మండలాల్లో వివిధ పాఠశాలల్లో సదస్సులు, గ్రామసభలు, అవగాహన ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో సంబంధిత స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు. అధికారులు ప్రజలతో కలిసి బెల్టు షాపుల నిర్మూలన కోసం ర్యాలీ నిర్వహించారు. జిల్లాలో కూడా ర్యాలీలు కొనసాగాయి. బెల్టు షాపులను నిర్మూలించడానికి ఇప్పటికే మండల స్థాయిలో కమిటీలను ఎక్సైజ్ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. గ్రామ కమిటీలు కూడా సమాచారం సేకరించడానికి ఏర్పాటు చేశారు. శనివారం అందుకున్న సమాచారంతో నరసాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మొగల్తూరు మండలం కేపీ పాలెం గ్రామానికి చెందిన బొక్కా శ్రీనివాసరావు అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా అతడిని అరెస్టు చేసి 15 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు.

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయండి

ఏలూరు చేరిన బస్సు యాత్ర

కలెక్టరేట్ వద్ద ధర్నా, ర్యాలీ



నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న అగ్రిగోల్డ్ బాధితులు

ఏలూరు రూరల్: ఆత్మహత్యలకు, అసహజ మరణాలకు గురైన అగ్రిగోల్డ్ బాధిత కుటుంబాలకు ఐదు లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించి నాలుగు నెలలైనా ఒక్క కుటుంబానికి కూడా చెల్లింపుల లేవు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని అగ్రిగోల్డ్ ఏజెంట్స్ యూనియన్ డిపాజిట్‌దారుల రాష్ట్ర సంఘం గౌరవ అధ్యక్షుడు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాడ నాగేశ్వరరావు ప్రశ్నించారు. అగ్రిగోల్డ్ బాధితుల బస్సు యాత్ర శనివారం ఏలూరు చేరుకుంది. నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ వద్ద జరిగిన నిరసన సభకు యర్రా వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముప్పాడ నాగేశ్వరరావు మాట్లాడుతూ 120 రోజుల్లో డిపాజిట్ తిరిగి చెల్లించడాన్ని ప్రారంభిస్తామని ప్రభుత్వం చెప్పిన మాటకు విలువ లేకుండా పోయిందన్నారు. అగ్రిగోల్డ్ కంపెనీ కీలక డైరెక్టర్ అవ్వాకుల సీతారామారావుతో సహా అగ్రిగోల్డ్ యాజమాన్యం అంతటిని అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏజెంట్లు, డిపాజిట్‌దారులతో చైతన్యం తీసుకురావడానికి ఆత్మహత్యల నివారణకు ఈ నెల 16న ఇచ్ఛాపురంలో బస్సు యాత్ర ప్రారంభించామన్నారు. సెప్టెంబర్ 17తో అనంతపురంలో యాత్ర ముగుస్తుందన్నారు. అగ్రిగోల్డ్ ఆస్తులను వేలంవేసి బాధితుందరినీ ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సభలో అగ్రిగోల్డ్ ఏజెంట్లు, డిపాజిట్‌దారుల రాష్ట్ర సంఘం అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు, కార్యనిర్వాహక అధ్యక్షులు వి.వి.నాయుడు, బి.వి.చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు జయసింగ్, మహిళా కార్యదర్శి నాగలక్ష్మి, సీపీఐ జిల్లా కార్యదర్శి డేగా ప్రభాకర్, నాయకులు జీవీఎల్.నరసింహరావు, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు యు.వెంకటేశ్వరరావు, నగర అధ్యక్షుడు ఎం.నాగు, పి.అప్పారావు, టి.రాంబాబు, బండి వెంకటేశ్వరరావు, ప్రసాద రామకృష్ణ, కన్నబాబు, పెద్ద సంఖ్యలో మహిళలు, ఏజెంట్లు పాల్గొన్నారు.

ముగిసిన జైనుల ఉపవాస దీక్ష

ఏలూరు రూరల్: జైనులు పవిత్రంగా భావించి చాతుర్మాసంను పురస్కరించుకుని మార్వాడి మహిళలు చేపట్టిన ఉపవాస దీక్ష శుక్రవారం ముగిసింది. జైన గురువు వితరాగ్ దర్శితా శ్రీజీ శిష్యబృందం నేతృత్వంలో దీక్షలు చేపట్టిన వారిలో 8 రోజులు దీక్ష చేసినవారు 45 మంది ఉండగా, 43 రోజులు దీక్ష పూర్తిచేసినవారు 18 మంది ఉన్నారు. వారంతా నగరంలో భారీ ఊరేగింపుగా తమతమ ప్రాంతాల నుంచి బయలుదేరి స్థానిక శెనగ పప్పు బజార్‌లోని జైన దేవాలయానికి చేరుకుని గురువు వితరాగ్ దర్శితా శ్రీజీ సమక్షంలో మంత్రతీర్థం తీసుకుని దీక్షను విరమించారు. చాతుర్మాసంలో ఉపవాస దీక్ష తీసుకుంటే పాపాలు తొలగి ముక్తికి మార్గం దొరికి స్వర్గ ప్రాప్తి లభిస్తుందని జైనమతంలో నమ్మకం ఉంది.

మదర్ సేవా స్ఫూర్తి
అందరికీ ఆదర్శం


ప్రేమాన్వితలో మదర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థులు

ఏలూరు అర్బన్: మదర్ థెరిస్సా జయంతి బెనర్జీపేట భాష్యం స్కూలులో శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు మాట్లాడుతూ మదర్ థెరిస్సా సద్గుణాలను, మంచిని విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు. సేవాభావం, దయ, జాలి, కరుణ కలిగి ఉండాలన్నారు. కోట దిబ్బలోని ప్రేమాన్విత దివ్యాంగుల పునరావాసం కేంద్రానికి విద్యార్థులను తీసుకువెళ్ళి అక్కడి బాలబాలికలకు పండ్లు, బిస్కెట్లు, కేకులు, చాక్లెట్లు పంచిపెట్టారు. ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ బి.సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.

మదర్ థెరిస్సా సేవలు అనిర్వచనీయం

ఏలూరు ఫైర్‌స్టేషన్: విశ్వమాత మదర్ థెరిస్సా సేవా గుణాన్ని ప్రతీ ఒక్కరూ అలవర్చుకోవాలని ఎమ్మెల్సీ రాము సూర్యారావు అన్నారు. థెరిస్సా 107వ జయంతి రామచంద్ర రావుపేటలో మదర్ థెరిస్సా పెయింటర్స్ యూనియన్ కార్యాలయంలో జరిగింది. ముఖ్య అతిధిగా పాల్గొన్న సూర్యారావు మాట్లాడుతూ పేద ప్రజలకు, అనాధలకు, రోగులకు మదర్ థెరిస్సా అందించిన సేవలను అభినందించారు. ప్రేమే లక్ష్యం, సేవే మార్గంగా పయనించిన థెరిస్సాను అందరూ అనుసరించాలన్నారు. సీఐటీయూ నాయకులు సోమయ్య మాట్లాడుతూ ప్రార్థించే పేదవులకన్నా సాయంచేసే చేతులు మిన్నా అనే విషయాన్ని మదర్‌థెరిస్సా నుంచి స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఎంఆర్‌పిఎస్ నాయకులు ఎం.అజయ్‌బాబు మాట్లాడుతూ రక్త సంబంధులు కూడా చేయలేని కుష్టు రోగులు, ఎయిడ్స్ రోగులు, అనాధలకు, వృద్ధులకు ఆమె చేసిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు వైఎంఆర్.మోహన్‌రావు, కార్పొరేటర్లు రాయి విమలాదేవి, జుంజు నిర్మలకుమారి, కనకారావు, ఐ.జగదీష్‌బాబు, రాంబాబు, కాశీకృష్ణ, యర్రా రాంబాబు పాల్గొన్నారు.

ప్రార్థించే పెదవులుకన్నా సాయం చేసే చేతులు మిన్న అని ప్రపంచానికి చాటి చెప్పిన మదర్ థెరిస్సా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా జీవించే ఉంటారని మాల మహాసేన రాష్ట్ర అధ్యక్షులు అలగ రవికుమార్ అన్నారు. రామచంద్రరావుపేటలోని మాల మహాసేన కార్యాలయంలో మదర్ థెరిస్సా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నిన్నువలే నీ పొరుగు వారిని ప్రేమించాలని క్రీస్తు బోధనలను ఆచరణలో చూపించిన ధనురాలు మదర్ థెరిస్సా అని కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ తోట రాజు, జిల్లా అధ్యక్షుడు గుంపుల శ్యామ్, నల్లమిల్లి శంకర్, ఎ.సాధు, పి.మ్యారియో, తేరా రమేష్, టి.యోసేబు పాల్గొన్నారు.


దివ్యాంగుల పునరావాస కేంద్రంలో కేక్‌ను కట్ చేస్తున్న విద్యార్థులు

స్పర్జన్ సేవా సంస్థలో..

ఏలూరు రూరల్: స్పర్జన్ మానసిక వికలాంగుల పాఠశాలలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మదర్‌థెరిస్సా జయంతి వేడుకలు నిర్వహించారు. సంస్థ అధ్యక్షుడు రామకృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విద్యానిధి కమిటీ చైర్మన్ ఆలపాటి నాగేశ్వరరావు, రీజియన్ చైర్మన్ భాస్కరరావు, ఉపాధ్యక్షుడు బుజ్జి, సెక్రటరీ నిర్మల, సభ్యులు అంజయ్య, సింహాచలం, సక్కుబాయి, సుబ్రహ్మణ్యేశ్వరరావు, రత్నాకరావు, శ్రీనివాస్, స్పర్జన్ నిర్వాహకులు విజయకుమారి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఏలూరు అర్బన్: కలెక్టరేట్ సమీపంలోని ప్రభుత్వ డీఎల్‌టిసి/ఐటిఐ నందు ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అసిస్టెంట్ డైరెక్టర్ బి.శివసత్యసాయి వరప్రసాద్ తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు రూ.10 చెల్లించి దరఖాస్తు పొంది, పూర్తిచేసి ఈ నెల 28లోగా అందజేయాలని కోరారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్లు 08812-297110, 7386885679ల లో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

రెసిడెన్షియల్ విధానంలో ఐదు రెగ్యులర్ పాఠశాలలు

ఏలూరు అర్బన్: బడికి వెళ్ళని పిల్లల (అవుట్ ఆఫ్ స్కూల్ చిల్డ్రన్ - ఓఎస్‌సి) కోసం సెప్టెంబరు 1 నుంచి జిల్లాలో ఐదు రెగ్యులర్ స్కూళ్లను ప్రారంభిస్తున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు, తదితర కారణాల వల్ల ఓఎస్‌సి ఉన్నట్లు గుర్తించారు. వారందరికీ విద్యాబోధన చేసేందుకు చింతలపూడి, జీలుగుమిల్లి, ఏలూరు, భీమవరం, మొగల్తూరులో రెగ్యులర్ స్కూళ్ళను ప్రారంభిస్తున్నారు. సంబంధిత ఎంఈవోల నియంత్రణలో ఇవి పనిచేస్తాయి. రెసిడెన్షియల్ విధానంలో నెలకొల్పుతున్న పాఠశాలల్లో ఓఎస్‌సికి ఏడాదిపాటు విద్యాబోధన చేసి వచ్చే విద్యాసంవత్సరంలో సమీపంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేరుస్తారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఏలూరు టూటౌన్: వంగాయగూడెం ఉప కేంద్రం మరమ్మతులు కారణంగా ఆదివారం సరఫరా నిలిపివేస్తున్నారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఏలూరులోని అన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు డీఎ.రఘునాథబాబు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

రేపు బీఎస్‌ఎన్‌ఎల్ సమావేశం

ఏలూరు టూటౌన్: బీఎస్‌ఎన్‌ఎల్ వినియోగదారుల సమావేశం అన్ని డివిజనల్ ఇంజనీర్ల కార్యాలయాల్లో సోమవారం నిర్వహించనున్నట్లు బిఎస్‌ఎన్‌ఎల్ జనరల్ మేనేజర్ కె.ఎస్.వరప్రసాద్ తెలిపారు. సమావేశం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తామన్నారు. వినియోగదారులు సమస్యలను పరిష్కరించుకోవచ్చని, సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. సమావేశం బీఎస్‌ఎన్‌ఎల్ భవన్‌లో నిర్వహిస్తామన్నారు.

సమస్యలు పట్టించుకోని అధికారులు
మండల సమావేశంలో సభ్యుల ఆగ్రహం


సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంపీపీ మోరు హైమావతి

ఏలూరు రూరల్: గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి అధికారులు శ్రద్ధ చూపడంలేదని పలువురు ఎంపీటీసీ సభ్యులు మండిపడ్డారు. వెంకటాపురం పంచాయతీలో ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు జరిగాయని, నివేదికలను బహిర్గతం చేయాలని పలువురు ఎంపీటీసీ సభ్యులు అధికారులను నిలదీశారు. ఏలూరు మండల పరిషత్ సమావేశం ఎంపీపీ మోరు హైమావతి అధ్యక్షతన శనివారం జరిగింది. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి అందరూ కృషి చేయాలన్నారు. సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అభివృద్ధికి అందరూం కలిసి వెళ్దామని కోరారు.

ఎంపీటీసీలు దావుద్ షరీఫ్, మాకాల రమేష్,తంగిరాల సురేష్, బెజ్జం అచ్చాయమ్మ, పైడి వెంకట్రావు తమ గ్రామాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను ఏకరువుపెట్టారు. సమస్యలను ప్రతీ సమావేశంలో చెబుతున్నా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. తంగిరాల సురేష్ మాట్లాడుతూ అంగన్‌వాడీ భవన నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయని, అద్దె భవనాలకు డబ్బు చెల్లిస్తున్నారే గాని, కొత్త భవనాలను ఎప్పుడు పూర్తి చేస్తారని ప్రశ్నించారు. ఐసీడీఎస్ పీవీ పి.గిరిజ మాట్లాడుతూ త్వరలోనే భవనాలను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మాకాల రమేష్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు జరిగాయని, వాటి నివేదిక ఇవ్వాలని ఎన్‌ఆర్‌ఇజిఎస్ ఏపీవో కోరారు. పైడిచింతపాడు సర్పంచ్ ముంగర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లో పంట బోదెలు, డ్రెయిన్లు ఆక్రమణకు గురయ్యాయని, దీంతో సాగునీరు ఇబ్బందిగా మారిందన్నారు. చాటపర్రు నుంచి లంక గ్రామాలకు వెళ్ళే రహదారి పూర్తిగా ధ్వంసమైందని, కొత్త రోడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రశ్నలకు సంబంధించి ఆయా శాఖాధికారులు వివరణ ఇచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు మట్టా రాజేశ్వరి, వైఎస్ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు, ఎంపీడీవో ఎన్.మురళీగంగాధర్, ఆయా శాఖల అధికారులు, పలువురు సర్పంచ్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

నగరంలో పోలీసు తనిఖీ


బైక్‌లను పరిశీలిస్తున్న రూరల్ సీఐ అడపా నాగమురళీ

ఏలూరు క్రైం: నగరంలోని పలు ప్రాంతాల్లో పోలీసులు ఆకస్మికంగా కార్డెన్ సెర్చ్‌ను నిర్వహించారు. సీఐ అడపా నాగమురళీ, ఎస్ఐలు, సిబ్బంది కలిసి శనివారం సాయంత్రం సత్యనారాయణపేట, బావిశెట్టివారిపేట, బెనర్జీపేట, లంబాడీపేటలలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. పోలీసులు ప్రతీ ఇంటికి వెళ్ళి పూర్తిస్థాయిలో సోదా చేశారు. అనుమానం ఉన్న వ్యక్తులను వారి గుర్తింపు కార్డులు అడిగి పరిశీలించారు. వాహనాలకు రికార్డులను పరిశీలించారు. అద్దెకు ఉండేవారు ఏ పనుల నిమిత్తం ఉంటున్నారు, ఎంత కాలం నుంచి ఉంటున్నారు వంటి వివరాలను నమోదు చేసుకున్నారు. ఒక్కసారి పోలీసులు ఆ ప్రాంతాలపై తనిఖీలు ప్రారంభించడంతో ప్రజలు అవాక్కయ్యారు. ఆ ప్రాంతంలోకి ఇతరులను ఎవరినీ లోపలికి వెళ్ళనీయకుండా, లోపలి వారిని బయటకు రానీయకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. ఒక వ్యక్తి తాకట్టుపెట్టుకున్న 12 సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అనుమానంగా ఉన్న పది సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని సంబంధిత వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఎలాంటి రికార్డులు లేకుండా ఉన్న ఎనిమిది మోటరు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

ప్రభుత్వం నిషేధించిన గుట్కా ప్యాకెట్లను రెండు షాపులలో 200 ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. రాత్రి 9 గంటల వరకు సోదాలు కొనసాగించారు. అనుమానితులు పలువురిని స్టేషన్‌కు తీసుకువెళ్ళారు. తనిఖీల్లో వన్‌టౌన్ ఎస్ఐలు కె.రామారావు, ఎన్.రాంబాబు, రూరల్ ఎస్ఐ ఎం.వి.సుభాష్, దెందులూరు ఎస్ఐ ఎన్ఆర్.కిషోర్‌బాబు, భీమడోలు ఎస్ఐ ఎస్ఎస్ఆర్.గంగాధర్, సబ్ డివిజన్‌లోని పోలీసు సిబ్బంది, ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

లెప్రసీ వ్యాధిగ్రస్తులను ఆదరించండి

ఏలూరు టూటౌన్: లెప్రసీ బాధితులను ఆదరించాలని విహాన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొయ్యగర్ల శ్యాంబాబు అన్నారు. హనుమాన్‌నగర్‌లో మదర్ థెరిస్సా 107వ జన్మదిన కార్యక్రమం లెప్రసీ వ్యాధిగ్రస్తుల మధ్య నిర్వహించారు. శ్యాం మాట్లాడుతూ సమాజంలో మానవులందరూ సమానమేనన్నారు. ప్రతీ వ్యక్తి జీవితంలో ఏదో వ్యాధిబారిన పడుతుంటారని, వారికి తగిన సహాయం అందించడం మంచి సేవా గుణానికి నిదర్శనమన్నారు. విశ్వమాత మదర్ థెరిస్సా ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ట్రస్టు ద్వారా పేద ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తున్నామన్నారు. లెప్రసీ వ్యాధి బాధితులకు పండ్లు, తువాళ్ళు, చాక్లెట్లు, మిఠాయిలు అందచేశారు. కార్యక్రమంలో సీసీపీడీ రామారావు, ఎన్.గోపాలకృష్ణ, ఎడ్ల సురేష్, అర్జాపండు, అర్జా వినోద్, జి.లక్ష్మణ్‌రాజు, ఎం.గిరి పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోండి

ఏలూరు ఫైర్‌స్టేషన్: అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవాలని బాధితుల సంఘం గౌరవ అధ్యక్షుడు యర్రా వీర వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. సంఘ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడేళ్లుగా అగ్రి గోల్డ్ కుంభకోణానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నప్పటికి ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టించుకోవడం లేదన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు వారు కట్టిన సొమ్మును చెల్లించాలని డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్రసహాయ కార్యదర్శి ఎం.నాగేశ్వరరావు మాట్లాడుతూ మార్చి 23న అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. అగ్రిగోల్డ్ బాధితుల యాత్ర సెప్టెంబర్ 17న ముగుస్తుందని, ఈలోపు బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సీపీఎం నాయకులు జీవీఎల్.నరసింహరావు, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు యు.వెంకటేశ్వరరావు, విశ్వనాథరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి తిరుపతిరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి డేగా ప్రభాకర్, వై.నాగలక్ష్మి, రామకృష్ణ పాల్గొన్నారు.

బ్లాక్ టికెట్లు విక్రయిస్తున్న ఇద్దరు అరెస్ట్

ఏలూరు క్రైం: టికెట్లపై ఉన్న ధర కంటే అదనపు ధరకు విక్రయిస్తున్న ఇద్దరిని వన్‌టౌన్ ఎస్ఐ కె.రామారావు అరెస్టు చేశారు. ఏలూరు సత్యనారాయణ థియేటర్ వద్ద అర్జున్‌రెడ్డి సినిమాకు సంబంధించి టికెట్లను బ్లాక్‌లో విక్రయిస్తున్నట్టు నగర సీఐ ఎన్.రాజశేఖర్‌కు సమాచారం అందింది. ఆయన ఆదేశాల మేరకు ఎస్ఐ రామారావు, తన సిబ్బందితో వెళ్ళి అక్కడ టికెట్లు విక్రయిస్తున్న ఏలూరులోని ఫిలాస్‌పేటకు చెందిన ఆకుల దాసు, పొలిమేర రమేష్‌ను అరెస్టు చేసి వారి నుంచి 16 టికెట్లు, 1800 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.





● మార్కెట్ ధరలు

ఏలూరు రైతు బజారులో
గురువారం నాటి
కూరగాయల ధరలు

కిలోల్లో..	రూ.
టమాటా	44-00
వంగ	24-00
బెండ	20-00
మిర్చి	22-00
కాకర	16-00
బీర	14-00
క్యాబేజి	18-00
క్యారెట్	26-00
దొండ	20-00
బంగాళదుంపలు	14-00
ఉల్లిపాయలు	21-00
దోస	12-00
ఆనప	12-00
పొట్లకాయ	12-00
అరటి	4-00
చిక్కుడు	36-00
గోరుచిక్కుడు	24-00
చామదుంపలు	32-00
మునగ	4-00
ఆకుకూరలు (కట్ట)	3-00
కంద	24-00
బీట్‌రూట్	26-00
కీరదోస	18-00
ఫ్రెంచ్‌బీన్స్	72-00
రైస్	32-00
కందిపప్పు	70-00
మినపప్పు	72-00
పెసరపప్పు	74-00
చింతపండు	100-00
ఆయిల్	60-00

- ఏలూరు టూటౌన్

హలో 'ఆంధ్రజ్యోతి'

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఏలూరు సిటీ : 99854 01668
ఏలూరు అర్బన్ : 9848220735
ఏలూరు క్రైం : 9848238482
ఏలూరు రూరల్ : 9441556656
ఏలూరు టూటౌన్ : 9247855290

సినిమా గైడ్ :

ఏలూరు:

విజయలక్ష్మి (వీ-మాక్స్-1)	నేనే రాజు.. నేనే మంత్రి
విజయలక్ష్మి (వీ-మాక్స్2)	గ్రీన్‌కార్డు
అంబికా స్క్రీన్ 1	దర్శకుడు
అంబికా స్క్రీన్ 2	అన్ బెల్
అంబికా స్క్రీన్ 3	టాయ్‌లెట్
మినీ సత్యనారాయణ	లై
సత్యనారాయణ	అర్జున్‌రెడ్డి
సాయి బాలాజీ	జయ జానకి నాయక
బాలాజీ	అర్జున్‌రెడ్డి
క్రాంతి	వివిపి - 2



కుండీ సెంటర్‌లో 27 అడుగుల గణేశుడు



గిలకల గేటు సెంటర్‌లో గణపతి



చేపల మార్కెట్‌లో గణనాథుడు



పేరయ్య కోనేరులో 22 అడుగుల గణేష్

జై.. జై.. గణేశా..



గణేశుడికి పూజలు చేస్తున్న ఎస్పీ రవిప్రకాష్

ఏలూరు రూరల్: నగరం గణపతి నామస్మరణతో మార్మోగింది. పిల్లలు, పెద్దలు కూడళ్లలో ఏర్పాటుచేసిన లంబోదరుడికి పూజలు చేస్తున్నారు. ప్రతీ ఇంటా వినాయకచవితి వేడకలు జరుపుకున్నారు. మండలపాల్లో ప్రతిరూపాలను ఐదు నుంచి 15 అడుగులు, ఆపై 34 అడుగల విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఉండ్రాళ్లు, రకరకాల పిండి వంటలు సమర్పించి సుఖ సంతోషాల కలుగ చేయాలని ప్రార్థించారు.

పవరుపేటలోని విఘ్నేశ్వరాలయంలో పదకొండున్నర అడుగుల ఏకశిల వినాయక విగ్రహం వద్ద చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామి దర్శనానికి భక్తులు బారులుతీరారు. ఎస్ఆర్ నగర్‌లో నగర మేయర్ షేక్ నూర్జహాన్, పెదబాబు దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహం వద్ద విశేష పూజలు చేశారు. రిజర్వు పోలీస్‌లైన్ సెంటర్‌లో అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద గణేష్ ఉత్సవాల్లో ఎస్పీ ఎం.రవిప్రకాష్ పూజలు చేశారు. పెద్ద పోస్టాఫీసు వద్ద కుండీ సెంటర్‌లో 24 అడుగుల భారీ విగ్రహానికి పూజలు నిర్వహించారు. తూర్పువీధిలో గణపతి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. పేరయ్య కోనేరులో 22 అడుగుల భారీ మట్టి గణపతి విగ్రహం వద్ద వినాయకచవితి వేడుకలు వైభవంగా నిర్వహించారు. చేపల మార్కెట్‌లో గణనాథుడికి పూజలు నిర్వహించారు. ఏటిగట్టు సెంటర్‌లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక గిలకలగేటు సెంటర్‌లో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రల వేడుకల్లో బీజేపీ నగర అధ్యక్షుడు నాగం శివ దంపతులు పూజలు నిర్వహించారు.

రూరల్ మండలంలో..

గణేష్ నవరాత్రి మహోత్సవాలు గ్రామాగ్రామాన ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. ప్రతీ మండపం వద్ద ఐదు కిలోలకు తగ్గకుండా లడ్డూలను స్వామికి నివేదించారు. విద్యుత్ కాంతుల నడుమ భారీ మట్టి వినాయకులను ఏర్పాటుచేసి పూజలు చేశారు. శనివారపుపేట శ్రీరామ్‌నగర్ ఏడవ లైను వద్ద గణేష్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సత్రంపాడు లక్ష్మీ గణపతి స్వామి ఆలయంలో వేడుకలు ప్రారంభమయ్యాయి. సౌభాగ్యలక్ష్మి ఆలయంలో స్వామివారికి పూజలు చేశారు. గుడివాకలంకలో భక్తిశ్రద్ధలతో చవితి వేడుకలను నిర్వహించారు.



గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో గణేశుడికి పూజలు

గృహనిర్మాణ శాఖ కార్యాలయంలో..

ఏలూరు సిటీ: వినాయక చవితి పండుగ సందర్భంగా జిల్లా గృహనిర్మాణ సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చవితి పందిట్లో శుక్రవారం గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గృహనిర్మాణ సంస్థ పీడీ ఇ.శ్రీనివాసరావు, డీఈలు రఘురామ్‌కుమార్, రాణి, మేనేజర్ అన్నపూర్ణ, సిబ్బంది వేణుగోపాల్, వీరవెంకయ్య పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీగణపతికి విశేష పూజలు

ఏలూరు ఫైర్‌స్టేషన్: లక్ష్మీగణపతి ప్రథమ చవితి నవరాత్రి మహోత్సవాలు శాంతినగర్‌లో శుక్రవారం ప్రారంభమయ్యాయి. తొమ్మిది రోజులు స్వామివారికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించనున్నట్టు ఆలయ గౌరవ అధ్యక్షులు కేతినీడి భాస్కరరావు తెలిపారు.



రైతుబజారులో ఆక్రమించి షెడ్డు నిర్మించడంతో నిలిచిన ట్రాఫిక్

పత్తేబాద రైతు బజార్ కబ్జా

కొనుగోలుదారులకు తిప్పలు

ఏలూరు టూటౌన్: పత్తేబాద రైతుబజారు స్థలాన్ని అక్రమార్కులు ఆక్రమించేశారు. అదేమని అడిగిన రైతులపై దాడికి తెగబడ్డారు. నోరెత్తితే పీక నులుముతామని బెదిరించారు. బెంబేలెత్తిన కూరగాయల రైతులు తమకెందుకులే అని మిన్నకుండిపోయారు. అధికారులు అనుమతి లేకుండా అధికారం, అంగబలం, అర్థబలంతో రైతుబజారు స్థలంలో షెడ్లు నిర్మించారు. ఎవరి అనుమతి లేకుండా దీనిలో హోటల్ పెడతారని సమాచారం. విద్యుత్ మీటరు కూడా ఏర్పాటు చేశారు. విద్యుత్ మీటరు ఏ ఆధారాలతో ఇచ్చారంటే సమాధానం దొరకదు. హోటల్ వల్ల పారిశుధ్య సమస్య తలెత్తుందని రైతులు, స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికే షెడ్ల నిర్మాణంతో ట్రాఫిక్ సమస్యతో కొనుగోలుదార్లు ఇబ్బందులు పడుతున్నారు.

చాగల్లు కార్మికులకు

వేతనాలు చెల్లించాలి

ఏలూరు ఫైర్‌స్టేషన్: చాగల్లు షుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు పది నెలల బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని సీఐటీయు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సీఐటీయు కార్యాలయంలో రాజా రామ్మోహన్‌రాయ్ అధ్యక్షతన శనివారం సమావేశమయ్యారు. బకాయి వేతనాలు చెల్లించకుంటే ఈ నెల 29, 30 తేదీల్లో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్మికులు పది నెలలుగా పస్తులతో కాలం గడుపుతున్నారన్నారు. కార్మిక శాఖా మంత్రిగాని, అధికారులుగాని పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. 29, 30 తేదీల్లో తహసీల్దారు కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహిస్తామన్నారు. అసంఘటిత కార్మికులకు, అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్న భోజన కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలన్నారు. కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలన్నారు. మునిసిపల్ కార్మికుల పొట్టలు కొట్టే జీవో 279 రద్దుచేయాలన్నారు. ఆర్.సత్యనారాయణరాజు, చింతకాయల బాబూరావు, కె.నాగేశ్వరరావు, బి.వాసు, టి.సత్యనారాయణ, ఎ.శ్యామలరాణి పాల్గొన్నారు.

గంజాయి అరికట్టడంలో యంత్రాంగం విఫలం

ఏలూరు ఫైర్‌స్టేషన్: గంజాయి అక్రమ రవాణ అరికట్టడంలో జిల్లా పోలీసు యంత్రాంగం విఫలమైందని డీవైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ జి.శివకుమార్ ఆరోపించారు. డీవైఎఫ్ఐ నగర అధ్యక్షుడు సుధీర్ అధ్యక్షతన శనివారం సమావేశం జరిగింది. గంజాయి వినియోగానికి యువత బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ రవాణాదారుల సమాచారం రాబట్టడంలో పోలీసులు విఫలమయ్యారన్నారు. తెలంగాణలో డ్రగ్స్‌పై విచారణ చేపట్టిన సిట్ తరహాలోనే రాష్ట్రంలో కూడా ఇలాంటి చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో నాగరాజు, సి.హెచ్.భరత్, రాజీవ్, నరసింహ పాల్గొన్నారు.

పేకాటపై పోలీసు దాడి

ఏలూరులో 35 మంది అరెస్ట్

ఏలూరు క్రైం: ఏలూరులో పోలీసులు పేకాట కేంద్రాలపై దాడులు చేశారు. మొత్తం 35 మందిని అరెస్ట్ చేశారు. బీడీ కాలనీలో పేకాడుతున్నట్టు రూరల్ సీఐ అడపా నాగమురళీకి సమాచారం అందడంతో ఎస్ఐ ఎం.వి.సుభాష్, సిబ్బంది దాడి చేశారు. 11 మందిని అరెస్టు చేసి రూ.11,400 స్వాధీనం చేసుకున్నారు. త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న 14 మందిని అరెస్టు చేశారు. శనివారపుపేట, సీతారామపురం పొలాలలో పేకాట ఆడుతున్నట్టు నగర సీఐ ఎన్.రాజశేఖర్‌కు సమాచారం అందడంతో ఎస్ఐ ఎ.పైడిబాబు సిబ్బందితో దాడి చేశారు. పేకాడుతున్న మొత్తం 14 మందిని అరెస్టుచేసి వారి నుంచి రూ.5,540 నగదు స్వాధీనం చేసుకున్నారు.

మినీ లోకం



సమాచారం..

ఉష్ణోగ్రతలు :	గరిష్ఠం	కనిష్ఠం
ఏలూరు	32	24
భీమవరం	31	25
తణుకు	31	25
తాడేపల్లిగూడెం	31	25
నరసాపురం	31	25
పాలకొల్లు	31	25
నిడదవోలు	31	25
కొవ్వూరు	32	25
జంగారెడ్డిగూడెం	31	25

ద్వారకా తిరుమల గదుల సమాచారం (ఖాళీలు)

టీటీడీసదనం	09
రాణి చిన్నయమ్మారావు సదనం	20
మావులేటి సదనం	05
ఆళ్వార్ సదనం	16
బాలాజీ సదనం	04
ఆండాళ్ సదనం	1
పద్మావతి సదనం	2
ధర్మ అప్పరాయ సదనం	105
కాటేజీలు	15

రాత్రి 8 గంటల వరకు అందిన సమాచారం

ఫోన్ నెంబర్ : 08829 271427

చికెన్ ధరలు

ఫారం ధర	84.00
లైవ్ రిటైల్	99.00
విత్ స్కిన్	139.00
స్కిన్ లెస్	163.00

గుడ్డు ధర ఒక్కింటికి రూ. 3.59

బంగారం, వెండి ధరలు (నరసాపురం)

24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	: 29,704
22 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	: 27,320
వెండి (కేజీ)	: 41,120

అపరాల ధరలు (తాడేపల్లిగూడెం)

	కిలో ధర
కందిపప్పు (నెంబర్ వన్)	రూ. 65
మినపప్పు	రూ. 65
శనగపప్పు	రూ. 75
వేపుడు శనగపప్పు	రూ. 90
పెసర పప్పు	రూ. 70

ఆర్మీ రిక్రూట్‌మెంట్‌కు ముందస్తు శిక్షణ

ఏలూరు క్రైం : ఈ ఏడాది అక్టోబర్ 6 నుంచి 17వ తేదీ వరకు విజయనగంలోని రాజీవ్ గాంధీ స్పోర్ట్స్ స్టేడియంలో నిర్వహించే ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి ముందస్తు శిక్షణ యువతకు ఇవ్వనున్నట్టు సెట్‌వెల్ ఇన్‌చార్జి సీఈవో కె.శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ముందస్తు ప్రాథమిక శిక్షణ పొందగోరే అభ్యర్థులు సంబంధిత అర్హతలతో కూడిన దరఖాస్తును ఈ నెల 28వ తేదీలోపు ఏలూరులోని కలెక్టరేట్ కాంపౌండ్‌లో ఉన్న సెట్‌వెల్ కార్యాలయానికి పోస్టులోగాని, వ్యక్తిగతంగా గాని అందజేయవచ్చని తెలిపారు.

ఆర్మీలోని వివిధ కేటగిరిల్లో ఉద్యోగాలు ఇవే..

సోల్జర్ టెక్నికల్ సోల్జర్ : ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ఎత్తు 165 సెంటిమీటర్లు.. 50 కేజీల బరువు, చాతి 77 సెంటిమీటర్లు ఊపిరి పీల్చినప్పుడు మరో ఐదు సెంటిమీటర్లు పెరగాలి. ఇంటర్మీడియట్ 50 శాతంతో సైన్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్ గ్రూపులలో ప్రతీ సబ్జెక్టు 40 శాతం మార్కులు ఉండాలి. వయస్సు 17 సంవత్సరాల ఆరు నెలల నుంచి 23 సంవత్సరాలలోపు వారే దరఖాస్తు చేసుకోవాలి.

సోల్జర్ టెక్నికల్(ఏవియేషన్, ఎమినేషన్ ఎగ్జామినర్) : ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ఎత్తు 165 సెంటిమీటర్లు. 50 కేజీల బరువు, చాతి 77 సెంటిమీటర్లు ఊపిరి పీల్చినప్పుడు మరో ఐదు సెంటిమీటర్లు పెరగాలి. మూడేళ్లు డిప్లమో ఇంజనీరింగ్(మెకానికల్, ఎలక్ట్రికల్, ఆటోమొబైల్, కంప్యూటర్, సైన్స్, కెమికల్)లో ఏఐసీటీ చేత గుర్తించబడిన విద్యా సంస్థ నుంచి పొందిన సర్టిఫికెట్, పదో తరగతిలో 50 శాతం ఉత్తీర్ణత కలిగి ఉండాలి. వయస్సు 17 సంవత్సరాల 6 నెలల నుంచి 23 సంవత్సరాలలోపు వారే దరఖాస్తు చేసుకోవాలి.

సోల్జర్ నర్సింగ్ అసిస్టెంట్ : ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ఎత్తు 165 సెంటిమీటర్లు. 50 కేజీల బరువు, చాతి 77 సెంటిమీటర్లు ఊపిరి పీల్చినప్పుడు మరో ఐదు సెంటిమీటర్లు పెరగాలి. ఇంటర్మీడియట్ 50 శాతంతో సైన్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్ గ్రూపులలో ప్రతీ సబ్జెక్టు 40 శాతం, ఇంగ్లీషులో 50 శాతం మార్కులు ఉండాలి. లేదా బీఎస్సీ ఫిజిక్స్, బోటనీ, బయాలజి, బయో సైన్స్, ఇంగ్లీషు సాధారణ ఉత్తీర్ణులై ఉండాలి. వయస్సు 17 సంవత్సరాల 6 నెలల నుంచి 23 సంవత్సరాలలోపు వారే దరఖాస్తు చేసుకోవాలి.

సోల్జర్ జనరల్ డ్యూటీ : ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ఎత్తు 166 సెంటిమీటర్లు. 50 కేజీల బరువు, చాతి 77 సెంటిమీటర్లు ఊపిరి పీల్చినప్పుడు మరో ఐదు సెంటిమీటర్లు పెరగాలి. పదవ తరగతిలో 33 శాతం మార్కులు ఉత్తీర్ణత లేదా డి గ్రేడ్‌లో(33-40) ప్రతీ సబ్జెక్టులో 45 శాతం మార్కులు లేదా సీ-2 గ్రేడ్ లేదా 4.75 పాయింట్లు కలిగి ఉండాలి. వయస్సు 17 సంవత్సరాల 6 నెలల నుంచి 21 సంవత్సరాలలోపు వారే దరఖాస్తు చేసుకోవాలి.

సోల్జర్ ట్రేడ్‌మెన్(ఆల్ ఆర్మీ) : ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ఎత్తు 166 సెంటిమీటర్లు. 48 కేజీల బరువు, చాతి 76 సెంటిమీటర్లు ఊపిరి పీల్చినప్పుడు మరో ఐదు సెంటిమీటర్లు పెరగాలి. హౌస్ కీపర్, మెస్ కీపర్, సైన్ పోస్టులకు ఎనిమిదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. షెఫ్ డ్రస్సర్, పెయింటర్, ఆర్టిసన్, స్టివర్డ్, సపోర్ట్ స్టాఫ్, టైలర్, వాషర్‌మెన్ పోస్టులకు పదవ తరగతి లేదా ఐటీఐ ఉత్తీర్ణులై ఉండాలి. వయస్సు 17 సంవత్సరాల 6 నెలల నుంచి 23 సంవత్సరాలలోపు వారే దరఖాస్తు చేసుకోవాలి.

సోల్జర్ క్లర్క్/స్టోర్ కీపర్ టెక్నికల్ : ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ఎత్తు 162 సెంటిమీటర్లు. 50 కేజీల బరువు, చాతి 77 సెంటిమీటర్లు ఊపిరి పీల్చినప్పుడు మరో ఐదు సెంటిమీటర్లు పెరగాలి. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణతతో పాటు ఆర్ట్ అండ్ సైన్స్ లేదా కామర్స్‌లో 50 శాతం మార్కులు ప్రతి సబ్జెక్టులో ఉండాలి. ఇంగ్లీషు, మ్యాథ్స్, అకౌంట్స్, బుక్ కీపింగ్‌లో 40 శాతం మార్కులు ఉండాలి. వయస్సు 17 సంవత్సరాల 6 నెలల నుంచి 23 సంవత్సరాలలోపు వారే దరఖాస్తు చేసుకోవాలి.

గ్రామాల్లో పూర్తి స్థాయిలో బెల్టుషాపులు తొలగించాం

ఎక్సైజ్ శాఖ మంత్రి జవహర్

లింగపాలెం : రాష్ట్రంలో నూటికి నూరుశాతం బెల్ట్‌షాపులు తొలగించామని ఎక్సైజ్ శాఖమంత్రి జవహర్ అన్నారు. శనివారం లింగపాలెంలో ఒక కార్యక్రమానికి హాజరై విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖ మంత్రిగా తను పదవి చేపట్టిన దగ్గర నుంచి రాష్ట్రంలో పూర్తిగా బెల్ట్ షాపులు మూయించివేశామన్నారు. ఎక్కడైనా లూజు విక్రయాలు జరుగుతున్నట్టు సమాచారం ఇస్తే ఆ షాపును సీజ్ చేస్తామన్నారు. ఇప్పటి వరకు ప్రజలకు ఇబ్బంది కలిగించే ప్రదేశాల్లో 185 షాపులను తొలగించామన్నారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్‌కు చోటులేకుండా చేస్తున్నామన్నారు. సారా రహిత గ్రామాలుగా ఇప్పటి వరకు 10 జిల్లాలను చేశామని, మిగతా మూడు జిల్లాల్లో కూడా సారా రహితంగా చేస్తామన్నారు. ఎక్కడైనా లూజు విక్రయాలు జరిగితే 1100 డయిల్ చేయాలన్నారు. అనంతరం నంద్యాల ఉప ఎన్నికల్లో జగన్, రోజా చేసిన వ్యాఖ్యల వల్లే ప్రజలు టీడీపీ విజయానికి తీర్పు ఇవ్వబోతున్నారన్నారు. అదేవిధంగా కాకినాడ ఎన్నికల్లో కూడా టీడీపీ విజయం సాధిస్తుందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈయన వెంట చింతలపూడి టీడీపీ సీనియర్ నాయకుడు జగ్గవరపు ముత్తారెడ్డి, లింగపాలెం ఎంపీపీ మోరంపూడి మల్లిఖార్జునరావు, సీనియర్ నాయకుడు మోరంపూడి రంగారావు, స్థానిక సర్పంచ్ కేశిన శ్రీహరి, టీడీపీ నాయకులు గరిమళ్ళ చలపతి, చళ్ళగుళ్ళ సత్యనారాయణ చౌదరి, తాతిన బుజ్జియ్య, గంటా శ్రీను, పామర్తి వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి జవహర్


ఆలయ ఈవో త్రినాథరావు నుంచి బాండు పత్రాలు అందుకుంటున్న దాతలు

శ్రీవారి అన్నదాన ట్రస్టుకు రూ.4 లక్షల విరాళాలు

ద్వారకా తిరుమల : వేంకటేశ్వరస్వామి అన్నదాన ట్రస్టుకు రూ.4 లక్షలు విరాళాల రూపంలో వచ్చినట్టు దేవస్థానం ఈవో వేంద్ర త్రినాథరావు తెలిపారు. కృష్ణా జిల్లా తిరువూరుకు చెందిన నాళ్ళ బాలాజీకృష్ణ రూ.లక్షా ఒక వెయ్యి 116, పాలకోడేరు మండలం కోవాడకు చెందిన దండు వీరావతమ్మ రూ.లక్ష, నూజివీడు మండలం సీతారామపురానికి చెందిన అవిర్నేటి రాధాకృష్ణమూర్తి రూ.లక్షా 116, పాలకొల్లు మండలం బల్లిపాడు సర్పంచ్ కలిదిండి రామసత్యనారాయణరాజు, హిమబిందు దంపతులు రూ.లక్షా ఒక వెయ్యి 116 శ్రీవారి అన్నదాన ట్రస్టుకు విరాళంగా అందజేసినట్టు ఈవో త్రినాథరావు తెలిపారు. దాతలకు శ్రీవారి అంతరాలయ దర్శనం, ఉచిత అన్నదాన ప్రసాదం అందజేశారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. మెడికల్ క్లెయిములు మంజూరవుతాయి. పెట్టుబడులు లాభిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విద్యార్థులు చేపట్టిన పనులు పూర్తి చేస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): పరిశ్రమలు, వ్యవసాయం, రిటైల్ రంగాల వారికి ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. వృత్తి, వ్యాపారాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి శుభప్రదం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంకల్పం నెరవేరుతుంది. స్టేషనరీ, ఏజెన్సీలు, రవాణా, విద్యా సంస్థలకు చెందిన వారు సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల కోసం విలువైన కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు. వేడుకల్లో పాల్గొంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రయాణాలు, చర్చలకు సంబంధించి ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విద్యార్థులు ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పొదుపు పథకాలు, పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సినీ, రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పెట్టుబడులు, పొదుపు పథకాలకు సంబంధించి ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. సమావేశాల్లో సత్ఫలితాలు సాధిస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సినీ, రాజకీయ రంగాల వారు గౌరవ మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో సత్ఫలితాలు సాదిస్తారు. ప్రముఖును కలుసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది. సహకార సంఘాలు, యూనియన్‌లకు చెందిన పనుల్లో లక్ష్యాలు సాధిస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఇంక్రిమెంట్లు అందుకుంటారు. వ్యాపార రంగంలోని వారికి ఆర్థికంగా లాభిస్తుంది. పెన్షన్, బీమా, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. రుణ ప్రయత్నాల్లో పెద్దల సహకారం లభిస్తుంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వేడుకలు, శుభకార్యాల్లో కీలక పాత్ర పోషిస్తారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. న్యాయం, బోధన, కమ్యూనికేషన్ రంగాల వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



దాడికి గురైన గోవు

మూగజీవంపై దాడి

గోవును క్రూరంగా హింసించిన దుండగులు

మూత్రద్వారంలో ప్లాస్టిక్ పైపులు

లైంగిక దాడి జరిగిందంటున్న రైతు

జంగారెడ్డిగూడెం టౌన్ : ఆవును గుర్తు తెలియని వ్యక్తులు క్రూరంగా హింసించారు. నాగులగూడెం గ్రామంలో ఆంజనేయ రెడ్డి అనే రైతుకు పశువులు ఉన్నాయి. ఇందులో మూడు సంవత్సరాల ఆవు కూడా ఉన్నది. రోజులాగే శుక్రవారం పొలం పనులను పూర్తి చేసుకొని పశువులను పామాయిల్ తోటలో కట్టేసి ఇంటికి చేరుకున్నాడు. శనివారం ఉదయం ఆవు ఉన్న తీరు చూసి రైతు కళ్ళ నిండా నీరు ఆగలేదు. నిస్సహాయ స్థితిలో పడి ఉన్న గోవును చూసి బోరున విలపించాడు. పామాయిల్ తోటకు నీరు ప్రవహించేందుకు ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ పైపులను తెంపి ఆ పైపులను ఆవు మూత్రంపోసే భాగంలో దూర్చారు. అతిగా రక్తస్రావం అయి ఎటు కదలలేని స్థితిలో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుందని రైతు వాపోయాడు. తక్షణమే పశువైద్యుడిని తీసుకువచ్చి వైద్యం అందించారు. అయితే తన ఆవుపై దుండగులు లైగింక దాడికి పాల్పడి ఉంటారని రైతు ఆనందరెడ్డి అనుమానం వ్యక్తం చేశాడు. సంఘటనా స్థలంలో లభించిన దుండగుల లోదుస్తుల నేపథ్యంలో లైంగికంగా హింసించారని వాపోతున్నాడు. ఈ ఘటనపై లక్కవరం ఎస్‌ఐ శ్రీనివాసరావు దర్యాప్తు చేపట్టారు.

పశువులను కడిగేందుకు చెరువులోకి దిగి..

రామారావుగూడెంలో యువకుడి మృతి



వెంకన్న మృతదేహం

దెందులూరు : పశువులను కడిగేందుకు వెళ్ళిన ఒక యువకుడు చెరువులో ప్రమాదవశాత్తూ మునిగి శనివారం మృతి చెందాడు. దెందులూరు పోలీసులు తెలిపిన వివరాలు ఇలావున్నాయి. రామారావుగూడెం గ్రామానికి చెందిన కొత్తపల్లి వెంకన్న (30) పశువులను మేపేందుకు తోలుకుని బైగానిపేట సమీపంలోని జుకుంట చెరువుకు వెళ్లాడు. పశువులు చెరువులోకి దిగడంతో వాటిని కడిగేందుకు చెరువులోకి దిగి ప్రమాదవశాత్తూ మునిగి పోయాడు. వెంకన్నకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. విషయం తెలిసి స్థానికులు వెంకన్న మృతదేహాన్ని బయటకు తీశారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ రామకిషోర్‌బాబు తెలిపారు.

తలుపులు పగులకొట్టి చోరీ



షాపు తలుపు పగులకొట్టిన దృశ్యం

ఉంగుటూరు : ఉంగుటూరులో శుక్రవారం అర్ధరాత్రి ఒక ఎలక్ట్రికల్ షాపులో దొంగతనం జరిగింది. సత్యశ్రీ ఎంటర్‌ప్రైజస్ దుకాణంలో వెనుకవైపు నుంచి తలుపులు పగులకొట్టి వెనుక వైపు నుంచి లోపలికి ప్రవేశించారు. షాపులోని వైర్ల కట్టను, మిక్సీ, కొంత నగదు చోరీకి గురైనట్టు షాపు యజమాని అబ్బిశెట్టి వెంకటేశ్వరరావు చేబ్రోలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ తాడి నాగవెంకట్రాజు దుకాణం వద్దకు వచ్చి దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. అలాగే సమీపంలో ఉన్న గృహనిర్మాణశాఖ కార్యాలయంలో కూడా దుండగులు ప్రవేశించి డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన కెమెరాలను తీసి మరల అక్కడ వదిలివెళ్ళినట్టు గుర్తించారు.

చెల్లిని చూసేందుకు వస్తూ...

అదుపు తప్పిన మోటార్‌సైకిల్

అన్న మృతి..తల్లి పరిస్థితి విషమం

ఆంధ్రా-తెలంగాణ సరిహద్దులో ప్రమాదం



మృతిచెందిన యువకుడు సత్యవర్ధన్

కుక్కునూరు/ అశ్వారావుపేట రూరల్/టౌన్ : ఆంధ్రా-తెలంగాణ సరిహద్దులో శనివారం జరిగిన రహదారి ప్రమాదంలో కుమారుడు మృతి చెందగా, తల్లి పరిస్థితి విషమంగా ఉంది. కుక్కునూరు మండలం సీతానగరం గ్రామానికి చెందిన బద్దెపాటి సుజాత టి.నరసాపురం మండలంలోని తన కుమార్తె ప్రసన్నను చూసేందుకు కుమారుడు సత్యవర్ధన్‌తో కలసి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. ప్రసన్న గర్భిణీ కావడంతో నాలుగు రోజుల క్రితం అన్న సత్యవర్ధన్ వెళ్లి చూసి వచ్చాడు. తల్లి సుజాత కూడా చూసేందుకు శనివారం ఇంటి నుంచి బయలుదేరారు. ఈ విషయం కుమార్తెకు సమాచారం అందించారు. నందిపాడు దాటిన తరువాత సత్యవర్ధన్ వాహనం నడుపుతుండగా తల్లి సుజాత కుమార్తెతో సెల్‌ఫోన్‌లో మాట్లాడుతోంది. ఇదే సమయంలో ఆంధ్రా సరిహద్దు గ్రామమైన నందిపాడు- ఆసుపాక అడవిలో మూల మలుపు వద్ద వాహనం ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లింది. ప్రమాదంలో ఇద్దరికీ తీవ్రంగా గాయాలయ్యాయి. ఫోన్‌లో మాట్లాడుతుండగానే ప్రమాదం జరగటం, సెల్ ఒక్కసారిగా ఆగిపోవటంతో కంగారుపడిన ప్రసన్న మరోసారి ఫోన్ చేయగా అటుగా వెళుతున్న వ్యక్తులు ప్రమాదం జరిగినట్టుగా తెలిపారు. తీవ్రంగా గాయపడిన సుజాత, సత్యవర్ధన్‌ను 108లో అశ్వారావుపేట ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. చికిత్స పొందుతూ సత్యవర్ధన్ మృతి చెందాడు. తల్లి సుజాత పరిస్థితి విషమం ఉంది. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. సమాచారం అందుకున్న కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలివచ్చారు. అన్న మరణంతో చెల్లెలు ప్రసన్న రోదనలు మిన్నంటాయి. సుజాత తల్లి సావిత్రి బోరున విలపించి ఒక్కసారిగా స్పృహ కోల్పోయింది. ఆమెకు వైద్య చికిత్స అందించారు. సంఘటనా స్థలాన్ని సీఐ రవికుమార్, ఏఎస్‌ఐ శంకరరావు సందర్శించి వివరాలు సేకరించారు. అశ్వారావుపేట పోలీసులు కేసు నమోదు చేశారు.



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సుజాత

కచ్చా డ్రెయిన్‌లో పడి బాలుడి మృతి

అత్తిలి : వినాయక చవితి పండుగపూట ఆ కుటుంబంలో విషాదం నెలకుంది. బల్లిపాడులో గరువు ప్రాంతానికి చెందిన కల్లూరి నాగేశ్వరరావు కుమారుడు శ్యామ్‌ప్రసాద్ (ఏడాదిన్నర వయస్సు) శుక్రవారం కచ్చా డ్రెయిన్‌లో పడి మృతి చెందాడు. ఇంటి వద్ద ఆడుకుంటూ రోడ్డుపక్కనే ఉన్న కచ్చా డ్రెయిన్‌లోని బోర్లా పడ్డాడు. ఆ సమయంలో అక్కడ ఎవరు లేకపోవడంతో శ్యామ్‌ప్రసాద్ బురద నీటిలో ఊపిరి ఆడక మృతి చెందాడు. ఇంటి పక్కవారు డ్రెయిన్‌లో బాలుడు పడి ఉండటంతో చూసి కుటుంబ సభ్యులకు తెలిపారు. వారు వచ్చి చూసేసరికి బాలుడు మృతి చెంది ఉన్నాడు. కుమారుడు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.



బాలుడి మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు



స్వాధీనం చేసుకున్న వాహనాలు, నిందితులతో సీఐ నాయక్, సీసీఎస్ సిబ్బంది

దొంగలు చిక్కారు..

ఇద్దరు అంతర్ జిల్లా దొంగలు అరెస్టు

రూ.20 లక్షల విలువైన 8 వాహనాలు స్వాధీనం

కొవ్వూరు : అంతర్ జిల్లా దొంగలను అరెస్టు చేసి రూ.20 లక్షలు విలువైన 8 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్టు కొవ్వూరు సీసీఎస్ సీఐ వీఎన్ నాయక్ తెలిపారు. కొవ్వూరు రోడ్డు కం రైలు బ్రిడ్జి సమీపంలోని సెంట్రల్ క్రైం స్టేషన్‌లో శుక్రవారం సాయంత్రం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. సర్కిల్ పరిధిలోని దేవరపల్లి మండలం దుద్దుకూరులో జులై 11,12 తేదీల్లో కాకర్ల గంగారావుకు చెందిన ట్రాక్టర్ వీల్ డిస్క్‌లు, ట్రాక్టర్ ట్రక్కును గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. దీనిపై దేవరపల్లి ఎస్‌ఐ కేసు నమోదు చేశారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ఆ కేసును సీసీఎస్‌కు తరలించారు. దీనిపై దర్యాప్తు చేయగా రాజమండ్రి రూరల్ మండలం సీతానగరం పరిధిలోని రఘుదేవపురానికి చెందిన తూము శ్రీనివాసరావు అలియాస్ వాసు, జగ్గంపేట నెహ్రూ కాలనీకి చెందిన కురంశెట్టి వీర వెంకట సత్యనారాయణ అలియాస్ వీరబాబు ఈ దొంగతానికి పాల్పడ్డారని విచారణలో గుర్తించి నిఘా ఏర్పాటు చేశారు. ఈ నెల 25వ తేదీన కొవ్వూరు గామన్ బ్రిడ్జి వద్ద వాసు, వీరబాబులను అరెస్టు చేశారు. అనంతరం విచారణలో వీరిద్దరూ పాత నేరస్తులని ట్రాక్టర్‌లు, ద్విచక్ర వాహనాలను దొంగిలించి ఏజెన్సీ ప్రాంతాల్లో అమ్మేయడం, కాంట్రాక్టర్‌లకు అద్దె ప్రాతిపదికన తిప్పుతున్నట్టు గుర్తించారు. వీరి వద్ద నుంచి రెండు ట్రాక్టర్‌లు, నాలుగు ట్రాక్టర్ ట్రక్కులు, రెండు మినీ వ్యాన్‌లు, రెండు ట్రాక్టర్ టైర్ డిస్క్‌లు స్వాధీనం చేసుకున్నారు. తూము శ్రీనివాసరావు అలియాస్ వాసుపై రాజమండ్రి, నక్కపల్లి, సర్పవరం పోలీసు స్టేషన్‌లోనూ, పురంశెట్టి వీరబాబుపై పెద్దాపురం, పిఠాపురం, ప్రత్తిపాడు, గండేపల్లి, నిడదవోలు పోలీసు స్టేషన్‌లో కేసులు నమోదు అయ్యాయని సీఐ తెలిపారు. వారి వద్ద నుంచి దేవరపల్లి మండలం దుద్దుకూరుకు సంబంధించి ట్రాక్టర్ ట్రక్కు, రెండు టైర్ డిస్క్‌లు, చాగల్లుకు సంబంధించి ట్రక్కు, కొయ్యలగూడెం నరసన్నపాలెంకు చెందిన ట్రక్కు, ఉండి కలిసిపూడికి చెందిన ఎంఅండ్ఎం ట్రాక్టర్, మరో ట్రాక్టర్, పాములపర్రుకు సంబంధించి బోలోరో వ్యాన్, తూర్పుగోదావరి జిల్లా ఎల్.పోలవరానికి సంబంధించి ఎంఅండ్ఎం 475 ట్రాక్టర్, కృష్ణా జిల్లా విజయవాడ పడమట నిడమానూరుకు సంబంధించి అశోక లైల్యాండ్‌వ్యాన్ దొంగిలించినట్టు విచారణలో గుర్తించినట్టు తెలిపారు. వీటి విలువ సుమారు రూ.20 లక్షలు ఉంటుందన్నారు. వీరి నుంచి 8 వాహనాలు, రెండు టైర్ డిస్క్‌లు స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి కోర్టుకు తరలిస్తున్నట్టు తెలిపారు. ఈ కేసు విచారణలో సీసీఎస్ ఎస్‌ఐలు పి. వాసు, కె. వెంకటరమణ, పవన్‌కుమార్, డీపీఆర్ విఠల్, ఏఎస్‌ఐ ఎస్. శ్రీనివాసరావు, సిబ్బంది ఏడుకొండలు, పి. ప్రసాద్, పి. రామారావు, వై. సత్యానందం, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఆత్మహత్య

భీమవరంక్రైం : అనారోగ్యం కారణంగా జీవితంపై విరక్తి చెందిన ఓ రిటైర్డ్ ఉద్యోగి శనివారం యనమదుర్రు డ్రెయిన్‌లోకి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. టూటౌన్ ఎస్‌ఐ జె.వీరవెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం నెహ్రూపేటకు చెందిన చిటికెల వీరయ్య(65) కొద్దికాలం క్రితం వేండ్రలోని ఒక ఫ్యాక్టరీలో ఉద్యోగం చేసి రిటైర్డ్ అయ్యాడు. అయితే రెండు నెలల క్రితం అతనికి మూత్ర సంబంధిత వ్యాధి రావడంతో ఆపరేషన్ చేయించారు. అయినప్పటికీ అది పూర్తిగా నయం కాలేదు. ఈ నేపథ్యంలో అనారోగ్యంతో బాధ పడుతూ జీవితంపై విరక్తితో ఈనెల 24 రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్ళిపోయాడు. అతని కుమారుడు లక్ష్మీగణపతి ఎక్కడ వెతికినా ఫలితం కనపడలేదు. శనివారం బైపాస్ రోడ్డులోని యనమదుర్రు డ్రెయిన్ వంతెన కింద స్థానికులు ఓ మృతదేహాన్ని గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి వెళ్ళి మృతదేహాన్ని బయటకు తీశారు. మృతదేహం వీరయ్యదిగా గుర్తించారు. అతని కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు.

ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొన్న ఆటో

తూర్పుగోదావరిలో ప్రమాదం

తాడేపల్లిగూడెం మహిళ మృతి

మలికిపురం : తూర్పుగోదావరి జిల్లా గుడిమెళ్లంకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తాడేపల్లిగూడెంకు చెందిన మండవిల్లి అన్నపూర్ణ(67) మృతి చెందినట్టు మల్కిపురం ఎస్‌ఐ కె.విజయబాబు తెలిపారు. తాడేపల్లిగూడెం నుంచి మల్కిపురంలోని బంధువుల ఇంటికి అన్నపూర్ణ ఆటోలో వస్తుండగా గుడిమెళ్లంక మర్రిపేట వద్ద ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఆటో ఢీకొంది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆమెను రాజోలు ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గంమధ్యలో మృతి చెందిందని ఎస్‌ఐ తెలిపారు. మరో ఇద్దరు మహిళలకు గాయాలైనట్టు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు.

విజిలెన్స్ తనిఖీల్లో రూ.2.18 లక్షలు వసూలు

జీలుగుమిల్లి : జీలుగుమిల్లి అటవీశాఖ తనిఖీ కార్యాలయం వద్ద శనివారం పలు శాఖల అధికారుల ఆధ్వర్యంలో విజిలెన్స్ తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో రహదారిపై వెళ్లే వాహనాల రికార్డులను అధికారులు పరిశీలించారు. సక్రమంగా లేని వాహనదారులకు అపరాధ రుసుం విధించగా రూ.2.18 లక్షలు వచ్చినట్టు విజిలెన్స్ సీఐ ఎస్.వెంకటేశ్వరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఎఫ్ఎస్‌వో వి.ధర్మారావు, ఏఎంసీ సెక్రటరీ టీఎస్.నారాయణ, ఫుడ్ ఇన్‌స్పెక్టరు కె.రమేష్, సిబ్బంది పి.రవికుమార్, రాఘవులు, రాజు, సత్తిబాబు పాల్గొన్నారు.

తెలుగు తేజానికి ఘన స్వాగతం





ఉపరాష్ట్రపతిగా తొలిసారిగా విజయవాడ గడ్డపై అడుగుపెట్టిన వెంకయ్య బెజవాడలో అపూర్వ స్వాగతం లభించింది. గన్నవరం విమానాశ్రయం నుంచి పౌరసన్మానం నిర్వహించిన వెలగపూడి వరకూ 23 కిలోమీటర్ల మేర రోడ్లకిరువైపులా విద్యార్థులు, ప్రజలు బారులుతీరారు. వెంకయ్యనాయుడు ఉదయం 8.40గంటలకు ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు సీఎం చంద్రబాబు నాయుడు, గవర్నర్ ఈఎల్ నరసింహన్‌తో పాటు మంత్రులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఓపెన్ టాప్ జీప్‌పై సీతమ్మ పాదాల వరకు ర్యాలీగా వెళ్లారు. దారి పొడవునా విద్యార్థులు స్వాగతం పలికారు. అక్కడ నుంచి ప్రత్యేక వాహనంలో వెంకయ్యనాయుడు, చంద్ర బాబు, గవర్నర్ నరసింహన్ లు సచివాలయానికి వెళ్లారు. ఘన స్వాగతంలో భాగంగా ప్రత్యేక కళాప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాదాపు మూడు గంటల సేపు వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. నగరంలో ఎక్కడ చూసిన ట్రాఫిక్ స్తంభించింది.



వెంకయ్య నాయుడుని ఆశీర్వదిస్తున్న టీటీడీ వేదపండితులు



మెమెంటో అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ



డప్పుమేళాలతో స్వాగతం



థింసా నృత్యాలతో స్వాగతం



భారీ జెండాలతో అట్టహాసంగా...



ర్యాలీలో హైలెట్ వినాయక వేషధారణ

జై గణేశా..!



తణుకు హౌసింగ్‌బోర్డు కాలనీలో వినాయకుడు



తాడేపల్లిగూడెంలో పంచముఖ వినాయకుడు



చింతలపూడిలో తల్లిదండ్రులతో గణేశుడు



కొవ్వూరులో అందంగా కొలువుదీరిన వినాయకుడు



ఏలూరులో మేయర్ నూర్జహాన్ పూజలు



తాడేపల్లిగూడెం
నవ్వారుపేటలో..



కొవ్వూరులో పూజలు నిర్వహిస్తున్న మంత్రి జవహర్



భీమవరం 18వ వార్డులో వినాయకుడికి ఎమ్మెల్యే అంజిబాబు పూజలు



గునుపూడి ఆలయంలో పూల అలంకరణ

గణపతి నవరాత్రి వేడుకలు అంతటా సందడిగా జరుగుతున్నాయి.. మండపాలలో ఏర్పాటు చేసిన విగ్రహాలకు భక్తులు విశేషంగా పూజలు చేస్తున్నారు.. వివిధ రంగుల్లో, పలు ఆకారాల్లో వినాయక విగ్రహాలు శోభాయమానంగా కొలువుదీరాయి..



కొవ్వూరు మెరకవీధిలో వినాయకుడు



గునుపూడి విద్యాగణపతికి యాపిల్ పండ్లతో అలంకారం





ఫ్లోరిడాలోని ఈస్ట్రో పట్టణంలో హెర్ట్‌జ్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో నిర్వహించిన వినాయక చవితి వేడుకల్లో తెలుగువారి సందడి




ద్వారకాతిరుమలలో 250 కిలోల పటిక బెల్లం అచ్చుపై చెక్కిన వినాయకుడు



వీరవాసరం మార్కెట్లో విఘ్నేశ్వరుడు



నరసాపురంలో నవధాన్యాలతో తయారు చేసిన వినాయకుడు




ఏలూరు తూర్పువీధిలో ...

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

జాతీయం

కొత్త నోట్ల విడుదల



గాంధీ సిరీస్‌కు చెందిన కొత్త 50 రూపాయల నీలం రంగు నోట్లను ఆర్‌బిఐ ఆగస్టు 18న విడుదల చేసింది. దీనిపై చారిత్రక నగరం హంపి రాతి రథం చిత్రాన్ని ముద్రించారు. రూ.200 నోటును కూడా ఆగస్టు 25న విడుదల చేసింది. 50 కోట్ల రూ.200 నోట్లను ముద్రించినట్లు ఆర్‌బిఐ ప్రకటించింది.

ట్రిపుల్ తలాక్ చెల్లదు

ట్రిపుల్ తలాక్ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఈ విధానం రాజ్యాంగానికి, ఖురాన్ మూల సూత్రాలకు విరుద్ధంగా ఉందని వ్యాఖ్యానించింది. ఆగస్టు 22న సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. తలాక్‌పై సుప్రీంను ఆశ్రయించిన ఐదుగురు మహిళలు సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీ. ముంబైకి చెందిన భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ సంస్థ ఆరో పిటిషనర్‌గా న్యాయ పోరాటంలో భాగస్వామి అయ్యారు. ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం లోని న్యాయమూర్తులు సీజే జస్టిస్ ఖేహర్, జస్టిస్ నారిమన్, జస్టిస్ జోసెఫ్, జస్టిస్ లలిత్, జస్టిస్ నజీర్. ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమని, దాన్ని ఆరు నెలల పాటు నిలుపుదల చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖేహర్, జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌లు తమ తీర్పులో అభిప్రాయపడ్డారు. మిగతావారు దీనితో ఏకీభవించలేదు. ముమ్మారు తలాక్ రాజ్యాంగ అతిక్రమణేనని వారు పేర్కొన్నారు. ఈ మేరకు 3-2 ఆధిక్యంతో సీజేఐ తీర్పు వెలువరించారు.

అంతర్జాతీయం

'బ్రిటన్ చైల్డ్ జీనియస్' రాహుల్

ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్తలు ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌లకు మించిన మేధస్సు కలిగినవాడిగా మన్ననలు పొందిన బ్రిటన్‌లోని భారత సంతతి బాలుడు(12) రాహుల్ దోషి బాల మేధావి కిరీటాన్ని దక్కించుకొన్నాడు. చానల్ 4 చైల్డ్ జీనియస్ పేరుతో నిర్వహించిన పోటీలో రాహుల్ విజేతగా నిలిచాడు. 9 ఏళ్ల రోనన్‌తో పోటీ పడి 10-4తో విజయం సాధించాడు.

చైనాలో వేగవంతమైన బుల్లెట్ రైలు



ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన బుల్లెట్ రైలును చైనా 2017 సెప్టెంబరు 21 నుంచి నడపనుంది. బీజింగ్ నుంచి వాణిజ్య రాజధాని షాంఘైకి 1250 కి.మీ. దూరాన్ని ఈ రైలు కేవలం నాలుగున్నర గంటల్లోనే చేరుకోగలదు. 'ఫక్సింగ్' పేరుతో ప్రవేశపెట్టనున్న ఈ బుల్లెట్ రైళ్లు గంటకు 350 కి.మీ. వేగంతో ప్రయాణించగలవు.

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

రాష్ట్రీయం

ఎలిమినేడులో వైమానిక పార్కు

తెలంగాణలో మూడో వైమానిక పార్కును రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడులో ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం ఆదిభట్ల, శంషాబాద్‌లలో ఉన్నాయి. కొత్తగా వైమానిక, రక్షణ పరికరాలు తయారీ పరిశ్రమల ఏర్పాటుకు మరికొన్ని సంస్థలు ముందుకొచ్చాయి. ఈ నేపథ్యంలో ఎలిమినేడులో మూడో పార్కు ఏర్పాటు చేయనుంది.

దేశంలోనే అతి పెద్ద ఎఫ్‌డిఐ

ఎస్సార్ ఆయిల్‌ను మాస్కోకు చెందిన చమురు దిగ్గజం రాస్‌నెఫ్ట్‌కు విక్రయించే ప్రక్రియ పూర్తి అయింది. ఎస్సార్‌కు ఈ విక్రయం వల్ల రూ.83850 కోట్లు లభించాయి. భారత్‌లోకి అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఇదే. రష్యా నుంచి ఏ దేశానికైనా వెళ్లిన భారీ పెట్టుబడి కూడా ఇదే.

పురస్కారం

జాతీయ క్రీడా అవార్డులు

కేంద్ర ప్రభుత్వం 2017 ఆగస్టు 22న జాతీయ క్రీడా అవార్డులను ప్రకటించింది. ఇద్దరికి ఖేల్ రత్న, 17 మందికి అర్జున, ముగ్గురిని ధ్యాన్‌చంద్, ఏడుగురిని ద్రోణాచార్య అవార్డులకు ఎంపిక చేసింది. ఆగస్టు 29న రాష్ట్రపతిభవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ అవార్డులను క్రీడాకారులకు అందజేస్తారు.

రాజీవ్ ఖేల్‌రత్న..



దేశంలో అత్యున్నత క్రీడా పురస్కారం. ఈ అవార్డు కింద రూ.7.5 లక్షల నగదు ఇస్తారు. దేవేంద్ర ఝఝారియా (పారా అథ్లెట్ - జావెలిన్ త్రో), సర్దార్‌సింగ్ - హాకీ

ద్రోణాచార్య...

కోచ్‌లకు ఇచ్చే అత్యున్నత పురస్కారం. ఈ అవార్డు కింద రూ. 5 లక్షల నగదు బహుమతి ఇస్తారు. ఆర్.గాంధీ (మరణానంతరం) - అథ్లెటిక్స్, హీరానంద్ కటారియా - కబడ్డీ, జిఎస్ఎస్‌వి ప్రసాద్ - బ్యాడ్మింటన్, బ్రిజ్‌భూషణ్ మొహంతి - బాక్సింగ్, పి.ఎ.రాఫెల్ - హాకీ, సంజయ్ చక్రోబర్తి - షూటింగ్, రోషన్ లాల్ - రెజ్లింగ్

అర్జున..

17 మందిని అర్జున అవార్డుకి ఎంపిక చేశారు. అవార్డు కింద రూ.5లక్షల నగదు అందిస్తారు. సురేఖ - ఆర్చరీ, కౌష్‌బీర్ కౌర్ - అథ్లెటిక్స్, ఆరోకియా రాజీవ్ - అథ్లెటిక్స్, ప్రశాంతి సింగ్ - బాస్కెట్‌బాల్, లైష్‌రాం దేబేంద్రోసింగ్ - బాక్సింగ్, చటేశ్వర్ పూజారా - క్రికెట్, హర్మన్‌ప్రీత్ కౌర్ - క్రికెట్, ఓయినమ్ బెంబెందేవి - ఫుట్‌బాల్, ఎస్ఎస్‌పి చౌరాసియా - గోల్ఫ్, ఎస్‌వి సునీల్ - హాకీ, జస్వీర్‌సింగ్ - కబడ్డీ, ప్రకాశ్ - షూటింగ్, అమల్‌రాజ్ - టేబుల్ టెన్నిస్, సాకేత్ మైనేని - టెన్నిస్, సత్య వ్రత్ కడియన్ - రెజ్లింగ్, మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్, వరుణ్ సింగ్ భాటి - పారా అథ్లెట్

ధ్యాన్‌చంద్..

క్రీడా రంగానికి విశేష సేవలు అందించినవారికి ఈ జీవిత సాఫల్య పురస్కారాన్ని బహూకరిస్తారు. ఈ అవార్డు కింద రూ.5 లక్షల నగదు అందజేస్తారు. భూపేంద్రసింగ్ - అథ్లెటిక్స్, సయ్యద్ షహీద్ హాకీం - ఫుట్‌బాల్, సుమరాయ్ టెటె - హాకీ

కెసిఆర్‌కి 'గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్'



తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రతిష్ఠాత్మక గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్- 2017 అవార్డుకు ఎంపిక య్యారు. తెలంగాణలో రైతులు, వ్యవసాయరంగం అభివృద్ధికి సీఎం తీసుకొంటున్న చర్యలు, రైతుల సంక్షేమానికి చేసిన విశేష సేవలకు ఈ అవార్డు దక్కింది. రైతులకు దాదాపు 17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశారు. ఎరువుల కొనుగోలుకు ఎకరానికి ప్రతి పంట కాలానికి రూ.నాలుగు వేలు అందించడం వంటి నూతన పథకాలను ప్రవేశపెట్టారు. 2008లో 'ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్' ఈ అవార్డును ఏర్పాటు చేసింది. 2009లో స్వామినాథన్, 2011లో శరద్‌పవార్, 2013లో రమణ్‌సింగ్, 2014లో ప్రకాశ్‌సింగ్ బాదల్, 2015లో అఖిలేష్ యాదవ్, 2016లో శివరాజ్‌సింగ్ చౌహాన్, రతన్ టాటాలకు ఈ అవార్డును అందించారు.

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ సంస్థకు చెందిన శాస్త్రవేత్తల బృందానికి ప్రతిష్ఠాత్మక నైనా సక్సేనా అవార్డు దక్కింది. సామాజిక సంక్షేమం, పారిశ్రామిక పురోగతి కోసం మెంబ్రేన్ టెక్నాలజీని వృద్ధి చేయడంలో చేసిన కృషికి ఖరగ్‌పూర్ ఐఐటీ 'నైనా సక్సేనా ఎక్స్‌లెన్స్ ఇన్ టెక్నాలజీ అవార్డు- 2017'ను అందజేసింది. కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ముఖ్య శాస్త్రవేత్త శ్రీధర్ ఆధ్వర్యంలోని బృంద సభ్యులు పావని వాద్యా, సిద్ధార్థ మాలిక్, వైవిఎల్. రవికుమార్, గోవర్ధన్, చంద్రశేఖర్ ఈ పురస్కారాన్ని అందుకొన్నారు. ఔషధ, ఉక్కు, వస్త్ర, పెట్రో కెమికల్ విభాగాల్లో అవసరమయ్యే ఎలక్ట్రోడయాలసిస్, నానోఫిల్ట్రేషన్ ప్లాంట్లను రూపొందించడంలో ఈ బృందం కీలకంగా వ్యవహరించింది. సామాజిక సంక్షేమంలో భాగంగా 14 అధునాతన ఆర్వో ప్లాంట్లను వీరు రూపొందించారు.

కపిలవాయి లింగమూర్తికి 'దేవులపల్లి'

దేవులపల్లి రామానుజరావు పురస్కారానికి ప్రముఖ కవి పండితుడు, పరిశోధకుడు కపిలవాయి లింగమూర్తి ఎంపికయ్యారు. రామానుజరావు శత జయంతిని పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్ ఈ అవార్డును అందిస్తోంది. పాలమూరు జిల్లాలో 1928లో జన్మించిన లింగమూర్తి కవితలు, గీతాలు, వచనాలు, శతకాలు, కావ్యాలు, నాటకాలు, స్థల చరిత్రలు, బాల సాహిత్యం వంటి అనేక ప్రక్రియల్లో శతాధిక గ్రంథాలు రచించారు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

ఫైబర్ సిమెంట్ బోర్డులు

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో వివిధ రంగాల్లో నూతన ఉత్పత్తుల ఆవిష్కారం సర్వ సాధారణమైంది. ఇదే కోవలో భవన నిర్మాణ రంగం కూడా విభిన్నమైన ఉత్పత్తులకు నాంది పలికింది. కృత్రిమ ఇసుక, కృత్రిమ కంకర, కృత్రిమ చెక్క బోర్డులు, యుపివిసి ద్వారబంధాలు, తలుపులు, ఎఎసి బ్లాకులు వంటి అనేక రకాలు తరాల నాటి సంప్రదాయ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయాలుగా వాడుకలోకి వచ్చాయి. అలాగే ప్రస్తుతం నిర్మాణ రంగంలో పర్యావరణానికి అనుకూలంగా ఉండే ఫైబర్ సిమెంట్ బోర్డులు వచ్చి చేరాయి.

ఫైబర్ సిమెంట్ బోర్డులు: పోర్టులాండ్ సిమెంట్, ఫ్లైయాష్, రంపపు మిల్లు పొట్టు/ చెక్కపొడి, ఉడ్ పల్ప్, సిలికా / క్వార్జ్ పొడి, ఇసుక, కొన్ని



రసాయనాలను నిర్ణీత నిష్పత్తిలో బాగా కలిపి 4, 6, 8, 10, 12, 14, 16 మిల్లీ మీటర్ల మందంతో బోర్డులు తయారు చేస్తారు. వీటిని నునుపుగా ఉండేలా వివిధ డిజైన్లలో సిమెంటు రంగు/ ఇతర రంగుల్లో కూడా తయారు చేస్తున్నారు. సాధారణంగా ఈ బోర్డులు 122 సెం.మీ. వెడల్పు, 244 సెం.మీ. పొడవుతో ఉంటాయి. అవసరాన్ని బట్టి పొడవు / వెడల్పులను మార్చుకోవచ్చు.

లక్షణాలు: ● నీటిని పీల్చుకొనే లక్షణం తక్కువగా ఉంటుంది. త్వరగా ఎండుతుంది. ● మంటలను తట్టుకొనే లక్షణాలు ఉంటాయి. ● పర్యావరణానికి హాని చేకూర్చే ఆస్‌బెస్టాస్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. ● ధృఢంగా ఉండి దీర్ఘకాలం మన్నికతో ఉంటాయి. ● మేకులు కొట్టడానికి, సిమెంట్‌తో అతికించడానికి అనుకూలంగా ఉంటాయి. ● వాతావరణ పరిస్థితులను తట్టుకొని నిలబడతాయి. ● శబ్దాన్ని, వేడిని ప్రసరించవు. అంటే ఇన్సులేటర్‌గా పనిచేస్తాయి. దీని వల్ల భవన విద్యుత్ ఆదా అవుతుంది. ● వీటి అమరిక వల్ల భవనం లోపలి, బయటి భాగాలు అందంగా, రిచ్‌గా కనిపిస్తాయి.

వినియోగం: ● ఫైబర్ సిమెంట్ బోర్డులను భవనం లోపలి భాగాల్లో ప్లై ఉడ్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. అరల విభజనకు వాడవచ్చు. ● కిచెన్, బాత్ రూమ్స్‌లో టేబుల్ టాప్‌గా వాడవచ్చు. ● గోడల ప్లాస్టరింగ్‌కు బదులు వీటిని అమర్చడం ద్వారా భవన లోపలి భాగాలను అందంగా మార్చవచ్చు ● నేలమీద టైల్స్ వేయడానికి ముందు ఈ బోర్డులను పరచి వాటిపై ఉడెన్ టైల్స్, సిరామిక్ టైల్స్ అతికించవచ్చు. ● వాణిజ్య ప్రదేశాల్లో తక్కువ మందం పార్టిషన్స్ కోసం ఇనుప లేదా చెక్క చట్రాల్లో ఈ బోర్డులను బిగించి తక్కువ ఖర్చుతో కేబిన్స్ ఏర్పరచవచ్చు. ● రూఫ్ సీలింగ్ కోసం వీటిని వాడవచ్చు ● భవనం లోపలి గోడలకు సగం వరకు లేదా మొత్తంగా వీటిని అంటించవచ్చు. ● ప్రి ఫ్యాబ్రికేటెడ్ గృహాల నిర్మాణంలో విస్తృతంగా వాడవచ్చు. ● భవనం బయటి గోడలకు వీటిని అతికించడం ద్వారా గోడలను వాతావరణ ప్రభావ మార్పుల నుంచి రక్షించడమే కాకుండా ఆకర్షణీయంగా కనిపించేలా ఉంచవచ్చు. ● అన్ని రకాల భవన నిర్మాణాల్లో అంటే నివాస గృహాలు, కార్యాలయాలు, వాణిజ్య భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, హోటళ్లు, వంటి అన్ని రకాల భవన నిర్మాణాలకు ఈ బోర్డులను వినియోగించవచ్చు.

యంత్ర పరికరాలు: ఆటొమేటిక్ ఫైబర్ సిమెంట్ బోర్డ్ ప్రొడక్షన్ ప్లాంట్, బోర్డ్ కటింగ్ పరికరాలు, లిఫ్టింగ్ యంత్రాలు, ఇతర పరికరాలు

ముడి పదార్థాలు

● పోర్టులాండ్ సిమెంట్ ● ఫ్లైయాష్ ● రంపపు పొట్టు ● ఇసక ● సిలికా పొడి ● రసాయనాలు

తయారీ: నిర్ణీత నిష్పత్తిలో ముడి పదార్థాలను నీటితో కలిపి జావగా తయారుచేసి మౌల్డ్‌లో వేసి బోర్డులను తయారు చేస్తారు. తరవాత వీటిని ఆటో క్లేవ్‌లో ఉంచి స్టీమ్ ద్వారా తేమ తొలగిస్తారు. గోదాములో భద్రపరచి మార్కెట్‌కు తరలిస్తారు.

మార్కెటింగ్: ఈ బోర్డులను ప్రధానంగా భవన నిర్మాణంలో మాత్రమే కాకుండా గృహ, పారిశ్రామిక, వాణిజ్య, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని నిర్మాణదారులకు వీటిని మార్కెట్ చేయాల్సి ఉంటుంది. ఫ్యాక్టరీలు, గోదాములు, స్టోర్ కాంప్లెక్స్‌లు, హెల్త్ క్లబ్స్, సూపర్ మార్కెట్లు, మల్టీప్లెక్సులు, గృహ సముదాయాలకు వీటిని విస్తృతంగా వినియోగించవచ్చు. కాబట్టి భవన నిర్మాణదారులు, కాంట్రాక్టర్లును టార్గెట్ చేసి డైరెక్ట్ మార్కెటింగ్ పద్ధతిలో అమ్మకాలు జరుపుకోవాల్సి ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: రోజుకు 2,000 బోర్డులు(122 244 సెం.మీ)


పరిశ్రమ వ్యయం: రూ.650 లక్షలు(రూ.6.50 కోట్లు)

What is the total number of...

QUANTITATIVE APTITUDE

Direction (1-5): Study the following bar graph and table carefully and answer the given question.

Bar graph shows the number of employees working in YES & YES Publication in different departments and table shows the ratio between male and female employees



Departments	Male	Female
Content	7	18
Typing	2	3
Account	7	8
Production	2	3
Selling	19	6
HR	4	8

1. What is the total number of males working in all the departments together?
(1)755 (2)925 (3)988 (4)784 (5)None of these
2. What is the number of females working in the HR department?
(1)458 (2)428 (3)436 (4)400 (5)None of these
3. What is ratio between the total number of males working in the Production department and Selling department?
(1)8 : 19 (2)18:7 (3)14 : 15 (4)17:8
(5) None of these
4. In which department is the lowest number of Females working?
(1) Content (2) Production (3) HR
(4) Account (5) None of these
5. What is the total number of employees from all the departments together in YES & YES Publication?
(1) 1500 (2)1575 (3) 1525 (4) 1625
(5) None of these
6. A man borrows ₹ 3000 at rate of 10% compounded annually. At the end of each year, he pays back ₹ 1000. How much amount should be pay at the end of the 3rd year to clear all his dues?
(1)₹1583 (2)₹1789 (3)₹1600 (4)₹1683
(5)None of these
7. How many 4 letter words with or without meaning can be formed out of the letters of the word, 'LOGARITHMS', if repetition of letters is not allowed?
(1) 40 (2)400 (3) 5040 (4)2520
(5) None of the above
8. In a lottery, there are 10 prizes and 25 blanks. A lottery is drawn at random. What is the probability of getting a prize?
(1) $\frac{1}{10}$ (2) $\frac{2}{5}$ (3) $\frac{2}{7}$ (4) $\frac{5}{7}$ (5) None of these
9. How many five-digit numbers can be formed using the digits 2, 3, 8, 7, 5 exactly once such that the number is divisible by 125?
(1) 0 (2)1 (3) 4 (4)3 (5) 5
10. Bipin invested ₹ 1,50,000 in a business . After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same business while Bipin invested an additional ₹ 3,00,000. Due to its rising popularity, Jawed also invested ₹ 5,00,000 in the same. If the profit earned at the end of one year by Bipin is ₹ 37,400 and by Lucky is ₹ 42,000, then find the profit earned by Jawed.
(1)₹ 25,200 (2)₹ 28,800 (3)₹ 31,200
(4)₹ 32,200 (5)₹ 34,280

Direction (11- 15): In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if
(1) $x > y$ (2) $x \geq y$ (3) $x < y$ (4) $x \leq y$
(5) $x = y$ or Relation between x and y cannot be established.

11. I. $\sqrt{1225x} + \sqrt{4900} = 0$
II. $(81)^{1/4} y + (343)^{1/3} = 0$



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

12. I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$
13. I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$
14. I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$
15. I. $(x^{7/5} \div 9) = 169 \div x^{3/5}$
II. $y^{1/4} \times y^{1/4} \times 7 = 273 \div y^{1/2}$

Answers With Explanation

(1-5) :

1. (3) Required total
$= \frac{100}{25} \times 7 + \frac{200}{5} \times 2 + \frac{300}{15} \times 7 + \frac{400}{5} \times 2 + \frac{500}{25} \times 19 + \frac{600}{12} \times 4$
$= 28 + 80 + 140 + 160 + 380 + 200$
$= 988$

2. (4) Required no. of female in HR department
$= 600 \times \frac{8}{12} = 400$

3. (1) Required ratio
$= 400 \times \frac{2}{5} : 500 \times \frac{19}{25}$
$= 160 : 380$
$= 8 : 19$

4. (1) No. of females working in Content department
$= \frac{100}{25} \times 18 = 72$
Production department
$= \frac{400}{5} \times 3 = 240$
HR department $= \frac{600}{12} \times 8 = 400$
Account department $= \frac{300}{15} \times 8 = 160$
∴ Required answer is Content department

5. (5) Required total
$= 100 + 200 + 300 + 400 + 500 + 600$
$= 2100$

6. (4) Let he should pay ₹ x at the third year.
ATQ,
$x = 3000\left(1 - \frac{10}{100}\right)^3 - 1000\left(1 + \frac{10}{100}\right)^2 - 1000\left(1 + \frac{10}{100}\right)^1$
$\Rightarrow x = 3993 - 1210 - 1100$
$\Rightarrow x =$ ₹ 1683

7. (3) 'LOGARITHMS' contains 10 different letters.
Required no. of words
= No. of arrangement of 10 letters, taking 4 at a time.
$= {}^{10}P_4 = \frac{10 \times 9 \times 8 \times 7 \times 6!}{6!}$
$= 5040$

8. (3) Here, n(s) = 10 + 25 = 35
and n(E) = 10
So, P (E) = $\frac{n(E)}{n(S)}$
P (getting a prize) = $\frac{10}{10 + 25}$
$= \frac{10}{35} = \frac{2}{7}$

9. (4) Let us find some of the smaller multiples of 125. They are 125, 250, 375, 500, 625, 750, 875, 1000 ...
A five-digit number is divisible by 125, if the last three digits are divisible by 125. So the possibilities are 375 and 875, 5 should come in unit's place, and 7 should come in ten's place. Thousand's place should contain 3 or 8. We can do it in 2! ways. Remaining first two digits, we can arrange in 2! ways. So we can have 2! × 2! = 4 such numbers.
There are: 23875, 32875, 28375, 82375.

10. (2) Bipin invested ₹1,50,000 in an educational startup.
After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same startup while Bipin invested an additional ₹ 3,00,000.
Total investment made by Bipin
= 150000 × 5 + 450000 × 7 = ₹ 39,00,000
Total investment made by Lucky
= 625000 × 7 = ₹ 43,75,000
Let the number of months for which Jawed made the investment be ₹ a
Ratio of profits
= 3900000 : 4375000 : 500000 a
= 156 : 175 : 20a
Let the total profits be ₹ b
Given, profit earned at the end of one year by Bipin is ₹ 37,440 and by Lucky is ₹ 42,000.
$\frac{156}{156 + 175 + 20a} \times b = 37440$
and $\frac{175}{156 + 175 + 20a} \times b = 42000$
Solving these two equations we get,
$a = 6$
and $b =$ ₹ 1,08,240
Profit made by Jawed
= 108240 – 37440 – 42000
= ₹ 28,800

(11-15) :

11. (5) I. $\sqrt{1225x} + \sqrt{4900} = 0$
$\Rightarrow 35x = -70$
$\Rightarrow x = -2$
II. $(81)^{\frac{1}{4}} y + (343)^{\frac{1}{3}} = 0$
$\Rightarrow 3y = -7$
$\Rightarrow y = \frac{-7}{3}$
Clearly, $x > y$

12. (3) I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
$\Rightarrow \frac{18 + 6x - 12}{x^2} = \frac{8}{x^2}$
$\Rightarrow 6x + 6 = 8$
$\Rightarrow 6x = 2 \Rightarrow x = \frac{2}{6} = \frac{1}{3}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$
$\Rightarrow y^3 = 16.95 - 15.32$
$\Rightarrow y^3 = 1.63 \Rightarrow y = \sqrt[3]{1.63}$
Clearly, $x < y$

13. (1) I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
$\Rightarrow \frac{32 + 1331}{6} = x^3 \Rightarrow \frac{1363}{6} = x^3$
$\Rightarrow x^3 = 227.16$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$
$\Rightarrow y^3 = \frac{589}{4} \Rightarrow y^3 = 147.25$
Clearly, $x > y$

14. (2) I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
$\Rightarrow 2x^2 - 11x + 12 = 0$
$\Rightarrow 2x^2 - 8x - 3x + 12 = 0$
$\Rightarrow 2x(x - 4) - 3(x - 4) = 0$
$\Rightarrow (2x - 3)(x - 4) = 0$
$\Rightarrow x = \frac{3}{2}, 4$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$
$\Rightarrow 4y^2 - 8y + 3 = 0$
$\Rightarrow 4y^2 - 2y - 6y + 3 = 0$
$\Rightarrow 2y(2y - 1) - 3(2y - 1) = 0$
$\Rightarrow (2y - 3)(2y - 1) = 0$
$\Rightarrow y = \frac{3}{2}, 1$
Clearly, $x \geq y$

15. (5) I. $\left(x^{\frac{7}{5}} \div 9\right) = 169 \div x^{\frac{3}{5}}$
$\Rightarrow \frac{x^{\frac{7}{5}}}{9} = \frac{169}{x^{\frac{3}{5}}}$
$\Rightarrow x^{\frac{7}{5} + \frac{3}{5}} = 169 \times 9$
$\Rightarrow x^{\frac{10}{5}} = 169 \times 9$
$\Rightarrow x^2 = 169 \times 9 \Rightarrow x = 39 - 39$
II. $y^{\frac{1}{4}} \times y^{\frac{1}{4}} \times 7 = 273 \div y^{\frac{1}{2}}$
$\Rightarrow y^{\frac{1}{2} + \frac{1}{2}} = \frac{273}{7} \Rightarrow y = 39$
Clearly, $x \geq y$

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్- **ఎస్ 3, ఎస్ 5 గ్రేడ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 151
ఎస్ 5 గ్రేడ్ పోస్టులు
ఫోర్‌మన్
విభాగం: ఎలక్ట్రికల్ **ఖాళీలు:** 40
అర్హత: 60 శాతం మార్కులతో డిప్లొమా(ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి
విభాగం: ఇన్‌స్ట్రుమెంటేషన్ **ఖాళీలు:** 35
అర్హత: ఫస్టుక్లాస్ మార్కులతో డిప్లొమా (ఇన్‌స్ట్రుమెం టేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రికల్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రానిక్స్ / ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) పూర్తిచేసి ఉండాలి
జూనియర్ కెమిస్ట్ **ఖాళీలు:** 12
అర్హత: 55 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(కెమిస్ట్రీ) ఉత్తీర్ణులై ఉండాలి
జూనియర్ సూపరింటెండెంట్
విభాగం: అఫీషియల్ లాంగ్వేజ్ **ఖాళీలు:** 5
అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ (హిందీ లిటరేచర్)/ డిగ్రీ + డిప్లొమా(ట్రాన్స్‌లేషన్ ఇన్ హిందీ టు ఇంగ్లీష్ వైస్ వర్సా) పూర్తిచేసి ఉండాలి ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.

ఎస్ 3 గ్రేడ్ పోస్టులు
అసిస్టెంట్
విభాగం: స్టోర్స్ & పర్చేజ్ **ఖాళీలు:** 15
అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత+ కంప్యూటర్ అప్లికేషన్ స్కిల్స్
అకౌంట్స్ అసిస్టెంట్ **ఖాళీలు:** 24
అర్హత: 55 శాతం మార్కులతో బికాం డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
మార్కెటింగ్ అసిస్టెంట్ **ఖాళీలు:** 20
అర్హత: 55 శాతం మార్కులతో బిబిఎ/ బిబిఎస్/ బిబిఎం/ బిఎంఎస్ ఉత్తీర్ణత + కంప్యూటర్ అప్లికేషన్స్‌లో బేసిక్ నాలెడ్జ్ & ఎమ్మెస్ ఆఫీస్ పరిజ్ఞానం ఉండాలి
వయసు: దరఖాస్తు నాటికి 18 ఏళ్లు నిండి ఎస్ 5 గ్రేడ్ పోస్టులకు 30 ఏళ్లు, ఎస్ 3 గ్రేడ్ పోస్టులకు 28 ఏళ్లు మించరాదు
ప్రొబెషన్: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ట్రేడ్ టెస్ట్, స్కిల్ టెస్ట్, కంప్యూటర్ ప్రొఫిషియెన్సీ టెస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.50
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- 24 వారాల **పీజీ డిప్లొమా (ఇండస్ట్రియల్ ఆటోమేషన్ సిస్టం డిజైన్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి
అర్హత: బిఇ/ బిటెక్ ఉత్తీర్ణత
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

మేనేజ్

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్(మేనేజ్)- పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ (అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్) కోర్స్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నిర్వహించే క్యాట్ 2017లో అర్హత పొంది ఉండాలి.
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: 2018 జనవరి 1
వెబ్‌సైట్: www.manage.gov.in



రైతులకు సూచనలిస్తున్న ఏవో రాధిక

అధిక దిగుబడుల కోసం అధికారుల సూచనలు పాటించాలి

లింగపాలెం : భూసార పరీక్షల ఆధారంగా వ్యవసాయాధికారుల సూచనల మేరకు రైతులు సాగుచేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని లింగపాలెం ఏవో డి. రాధిక అన్నారు. శనివారం తోచిలక గ్రామంలో ధర్మాజీగూడెం వ్యవసాయ విస్తరణాధికారి జె. నరసింహరాజు ఆధ్వర్యంలో చంద్రన్న రైతుక్షేత్రం నిర్వహించారు. కార్యక్రమంలో ఏవో రాధిక, నరసింహరాజు సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు సూచనలిచ్చారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవోలు టి. నాగరాజు, టి. సురేష్, రైతులు పాల్గొన్నారు.

నేరము-శిక్ష



బెల్టు షాపు నిర్వహిస్తే
జైలు శిక్ష తప్పదు

అష్రఫ్ ఉన్నీసాబేగం, ఎక్సైజ్ ఎస్‌ఐ

"అనధికార మద్యం విక్రయాలు చట్టప్రకారం నేరం. ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ చట్టం 1968 ప్రకారం అనుమతి లేకుండా మద్యం అమ్మకాలు జరిపితే 34 (ఎ) ప్రకారం ఆరునెలల నుంచి ఒక ఏడాది పాటు జైలుశిక్ష విధించబడుతుంది. గ్రామాలలో సర్పంచ్, కార్యదర్శి, వీఆర్‌వో, ఎంపీటీసీలతో గ్రామకమిటీలు ఏర్పాటు చేయబడ్డాయి. బెల్ట్‌షాపు అమ్మకాలపై దాడిచేసి వీఆర్‌వో, మధ్యవర్తి రిపోర్టు మేరకు కేసు నమోదు చేస్తాం. ఇప్పటికే బెల్ట్‌షాపు నిర్వాహకులకు కౌన్సెలింగ్ ఇచ్చాం."

● కామవరపుకోట

ఘనంగా మదర్ థెరిస్సా జయంతి

చింతలపూడి : చింతలపూడిలో పలు సంస్థల ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా 107వ జయంతి కార్యక్రమాలు ఘనంగా జరిపారు. స్థానిక లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎస్ఎస్ఎన్ గాంధీ మదర్‌థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవకు ప్రతిరూపం థెరిస్సా అని ఆమె చివరిక్షణాల వరకు మానవసేవలోనే గడిపారని పేర్కొన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు గోలి చంద్రశేఖర్‌రెడ్డి, చిక్కాల సుధాకర్, చిక్కాల నాగేశ్వరరావు, ఖాజామొహిద్దీన్, పవన్‌కుమార్, సీహెచ్ అబ్బయ్య, జల్లిపల్లి శివాజీ పాల్గొన్నారు.

మదర్‌థెరిస్సా ఫౌండేషన్ ఆధ్వర్యంలో :

మదర్ థెరిస్సా ఫౌండేషన్ ఆధ్వర్యంలో థెరిస్సా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు టి.నాగవిజయ్‌కుమార్ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోని థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మనం ఏం చేసినా, ఏం సంపాదించినా సేవలోనే సంతృప్తి ఉంటుందన్నారు. భారతదేశంలో అత్యున్నత పురస్కారమైన భారతరత్న అవార్డు అధిష్టించి మహామనిషిగా ఖ్యాతి పొందారన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రసూల్, శేషగిరి, ఆర్నేపల్లి అప్పారావు, సత్యకుమార్, గ్జేవియర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో :

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలలో స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో మదర్‌థెరిస్సా జయంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి నాయకుడు మారుమూడి థామస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల పోప్ ఫ్రాన్సిస్ ఇటీవల ఆమెకు సెయింట్‌హుడ్ ప్రకటించి ఆమె పరిశుద్ధురాలిగా ప్రపంచానికి తెలిపారన్నారు. కార్యక్రమంలో వెంకన్న, అలీ, సుందరం పాల్గొన్నారు.

కామవరపుకోట మండలంలో...

కామవరపుకోట : నిస్సహాయులకు సేవలు అందించడం మానవ ధర్మం అంటూ సేవకు ప్రతిరూపంగా నిలిచిన మదర్‌థెరిస్సా జీవితం ఆదర్శవంతమని ఫాదర్ యింటి గ్జేవియర్ అన్నారు. శనివారం మదర్‌థెరిస్సా జయంతిని పురస్కరించుకుని కామవరపుకోట పంచాయతీ కొత్తూరు బస్టాండ్ సెంటర్‌లో ఉన్న థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె సేవలను గ్రామస్థులకు వివరించారు. కార్యక్రమంలో స్థానికులు, పెద్దలు పాల్గొన్నారు.



చింతలపూడి ప్రభుత్వాసుపత్రి వద్ద లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మదర్‌థెరిస్సా జయంతి వేడుకలు



కామవరపుకోటలో మదర్ థెరిస్సా జయంతి వేడుకలు

మోషే ట్రస్టు సేవలు అభినందనీయం

లింగపాలెం: రూపాంతర మోషే చారిటబుల్ ట్రస్టు సేవలు అభినందనీయమని లింగపాలెం ఎంపీపీ మోరంపూడి మల్లికార్జునరావు అన్నారు. శనివారం యడవల్లి గ్రామంలో ట్రస్టు ఆధ్వర్యంలో వృద్ధులకు, దివ్యాంగులకు ఆయన దుస్తులు అందజేశారు. అనంతరం ట్రస్టు చైర్మన్ శింగపాం యోహాను మాట్లాడుతూ ట్రస్టు ద్వారా కృష్ణ, పశ్చిమ గోదావరి జిల్లాలో పలు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అనాథ పిల్లలు, వృద్ధులకు, దివ్యాంగులను ట్రస్టులో జాయిన్ చేసుకుని వారికి భోజనం, దుస్తులు, విద్యాసౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. సర్పంచ్ పల్లగాని సుబ్బారావు, మదర్ థెరిస్సా ఫౌండర్ పి.యాకోబు, జంగారెడ్డిగూడెం బ్యాంక్ మేనేజర్ సీహెచ్ రాఘవ, గ్రామపెద్దలు మోడూరి జయరాజు, వెల్పుల సూరిబాబు, అబ్బదాసరి పాపారావు, కాగితాల సత్యం, మిద్దె వెంకటేశ్, ఈడా సూరిబాబు, రాయల జ్యోజి పాల్గొన్నారు.:

జై జై గణేశా..

భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు



ఆశ్రమం వీధిలో ఏర్పాటు చేసిన గణేష్ శిబిరం (ఇన్‌సెట్‌లో) రామన్నపాలెంలో మట్టి గణపతికి ఎంపీపీ దంపతుల పూజలు

చింతలపూడి : చింతలపూడిలో ఘనంగా వినాయకచవితి వేడుకలు నిర్వహించారు. చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆశ్రమంవీధిలో ఏర్పాటు చేసిన పది అడుగుల శివ పార్వతుల నడుమ విఘ్నేశ్వరుడు విగ్రహం భక్తులను ఆకట్టుకుంది. గత ఏడేళ్ల నుంచి ఆశ్రమంవీధి కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు జరుపుతున్నారు. ప్రతీ ఏటా పెట్టే విగ్రహాలు విభిన్నంగా ఉండాలని, ఈ ఏడాది విఘ్నేశ్వరుడు కూర్చున్న విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. అందుబాటులో మట్టి విగ్రహం లేకపోవడంతో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాన్నే ఏర్పాటు చేశామన్నారు. తొమ్మిదిరోజులపాటు పూజలు, భజనలు నిర్వహిస్తున్నామని చెప్పారు. పిల్లల కోసం కొన్ని ఆటల పోటీలు కూడా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ శిబిరంలో ముగింపురోజు అన్నసమారాధన చేపడతామని నిర్వాహకులు కె.సూర్యం, కె.చంద్రశేఖర్, నాగు, విశ్వేశ్వరరావు తెలిపారు.

కామవరపుకోట మండలంలో...

కామవరపుకోట : సకల శుభాలు ఇచ్చే మట్టి గణనాథుడిని కొలిచి పర్యావరణ రక్షణ పాటిద్దామని ఎంపీపీ మద్దిపోటి సుబ్బలక్ష్మి అన్నారు. రామన్నపాలెంలో ప్రతిష్ఠించిన మట్టి వినాయకునికి శనివారం పూజలు నిర్వహించారు. టీడీపీ జిల్లా నాయకులు మద్దిపోటి నాగేశ్వరరావు మాట్లాడుతూ అందరూ బాగుండాలని కోరుతూ వినాయక చవితి వేడుకలను నిర్వహించడం మన సంప్రదాయం అన్నారు. అయితే పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా మట్టి విగ్రహాల ఏర్పాటు చేసుకోవడం శుభప్రథమన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.





శింగగూడెం పాఠశాల సన్మాన సభలో మాట్లాడుతున్న మంత్రి జవహర్, సువర్ణలతను సన్మానిస్తున్న మంత్రి

సువర్ణలతకు పదవీ విరమణ సన్మానం

లింగపాలెం : ఉపాధ్యాయ వృతి ఎంతో పవిత్రమైనదని ఎక్సైజ్ శాఖ మంత్రి జవహర్ అన్నారు. శనివారం శింగగూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో సైన్సు ఉపాధ్యాయురాలుగా కె. సువర్ణలత పనిచేసి పదవీ విరమణ పొందిన సందర్భంగా సభకు ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి మేధావులను అందించే శక్తి ఉపాధ్యాయులకే ఉందన్నారు. టీచర్లు పదవీ విరమణ అనంతరం కూడా విద్యార్థులకు విద్యనందించాలన్నారు. అనంతరం ఆయన దుశ్శాలువాతో కె. సువర్ణలతను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ సువర్ణలత నిర్విరామంగా 34 ఏళ్ల పాటు ఉపాధ్యాయురాలుగా క్రమశిక్షణతో పనిచేశారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మోరంపూడి మల్లికార్జునరావు, శింగగూడెం సర్పంచ్ సేవా మరియమ్మ, లింగపాలెం సర్పంచ్ కేశిన శ్రీహరి, టీడీపీ నాయకులు గరిమళ్ళ చలపతి, గంటా శ్రీను, చళ్ళగుళ్ళ సత్యనారాయణ చౌదరి, పామర్తి వెంకటేశ్వరరావు, శింగగూడెం జడ్పీ పాఠశాల హెచ్‌ఎం పి. లక్ష్మణ్‌కుమార్, పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగించుకోవాలి

చింతలపూడి : ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల కోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, వాటి ద్వారా పీజీలో సీట్లు సాధించే విధంగా చదువుకోవాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రసాయనశాస్త్ర సహాయ ఆచార్యులు డాక్టర్ బి.జగన్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కళాశాలలో ఈ ఏడాది బీఎస్సీలో 'పండ్లతోటల పెంపకం' కోర్సును ప్రవేశపెట్టారని, దీనికి గుర్తింపు ఇవ్వడానికి పరిశీలనకు విచ్చేశారు. ఈ కళాశాలలో లైబ్రరీ, ప్రయోగశాలలు, ఆటస్థలం, పుస్తకాలను, వసతులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కోర్సు గుర్తింపునకు సిఫార్సు చేస్తాని తెలిపారు. ప్రిన్సిపాల్ సీహెచ్ ఉదయ్‌శంకర్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డితో ఎంతోకాలంగా పరిచయం ఉందని, ఇప్పటికీ రాత్రి 12 గంటల వరకు ప్రయోగశాలలోనే పరిశోధనలతో గడుపుతారని, ఎంతోమంది విద్యార్థులు ఆయన వద్ద పీహెచ్‌డీ డిగ్రీలు పొందారన్నారు. అనంతరం జగన్మోహన్‌రెడ్డికి దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. అధ్యాపకులు మణిమాల, నాగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ఆచార్యులు జగన్మోహన్‌రెడ్డి

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

చింతలపూడి	: 98856 65001
కామవరపుకోట	: 98662 37516
లింగపాలెం	: 94413 89314

● సినిమాలు

చింతలపూడి :

శ్రీరత్నమినీ	వీఐపీ-2
శ్రీరత్న	వివేకం
గౌరి	స్పైడర్‌మాన్
శారదామినీ	జయ జానకి నాయక

అందరూ మొక్కలు పెంచాలి

అటవీశాఖాధికారి గోపీకుమార్

చింతలపూడి : వనం-మనం ద్వారా అందరూ మొక్కలను విరివిగా పెంచాలని చింతలపూడి సామాజిక అటవీశాఖాధికారి గోపీకుమార్ అన్నారు. శనివారం ప్రగడవరం గ్రామంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనం-మనం కార్యక్రమం ద్వారా మొక్కలను విరివిగా పెంచాలని ప్రభుత్వం సూచిస్తోందన్నారు. అనంతరం పాతిమాపురంలోని వనసంరక్షణ సమితి ప్లాంటేషన్‌కు తీసుకువెళ్లి అక్కడ ఉన్న పలు రకాల మొక్కలను పరిచయం చేస్తూ విద్యార్థులచే మొక్కలు నాటించారు. ప్రతీ శనివారం విద్యార్థులతో 'వనం-మనం' కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ వీర్రాజు చేతుల మీదుగా విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేశారు. హెచ్‌ఎం జి.కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.



పాతిమాపురం అడవిలో విద్యార్థులకు మొక్కలపై అవగాహన కల్పించి ప్రదర్శన చేస్తున్న అటవీశాఖాధికారి గోపీకుమార్

సంప్రదాయ సాగుతో అధిక లాభాలు

కొక్కిరపాడు (పెదపాడు) : రైతులు సంప్రదాయ పద్ధతుల్లో సాగు చేయడం ద్వారా ఖర్చులు తగ్గడటంతో పాటుగా అధిక దిగుబడులను సాధించవచ్చునని పెదపాడు మండల వ్యవసాయాధికారి గద్దే రమేష్ తెలిపారు. చంద్రన్న రైతు క్షేత్రం గ్రామసభ పెదపాడు మండలం కొక్కిరపాడు గ్రామంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి ఏవో రమేష్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ రైతులకు హెక్టారుకు ఇన్‌పుట్ సబ్సిడీ కింద 44 కిలోల జింకు, వేపపిండి 100 కిలోలు, వేపనూనె రెండున్నర లీటర్లు, అజోసరమ్ మూడున్నర కేజీలు, ఫాస్ఫేట్ బ్యాక్టీరియా 2 కేజీలు అందిస్తామని వీటిని పంటపొలాల్లో వినియోగించుకోవాలన్నారు.

అంతర పంటలపై దృష్టి...

● సాగులో ఒడిదుడుకులను తట్టుకునేందుకు రైతుల ప్రయత్నం

ఆరుగాలం శ్రమించి పండించినా ఒక్కోసారి రైతులకు సరైన మద్దతు ధరలేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో రైతులు అంతరపంటలపై దృష్టిసారించారు. పామాయిల్, నిమ్మ, కోకో, తదితర పంటలకు అనుకున్న స్థాయిలో మద్దతు ధర లేకపోవడం, మార్కెట్‌లో హెచ్చుతగ్గులు రావడంతో నష్ట నివారణకు అంతరపంటలపై పూర్తిస్థాయిలో దృష్టిసారించారు. గతంలో పామాయిల్, నిమ్మ, అరటి, తదితర పంటలు ఒకే పంటగా వేసి పొలాన్ని ఖాళీగా వదిలేసేవారు. కాని ప్రస్తుతం పామాయిల్, నిమ్మ, కోకో, కొబ్బరి తోటల్లో అంతరపంటలుగా మొక్కజొన్న, టమాటా, కూరగాయలు వంటి పంటలు వస్తూ రైతులు నష్టాల బారిని పడకుండా ప్రయత్నాలే చేస్తున్నారు. -దెందులూరు


దెందులూరులో నిమ్మతోటలో అంతరపంటగా టమాటా వేసిన చిత్రం

నేరము శిక్ష



ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే బాధ్యులపై కఠిన చర్యలు

నరహరిశెట్టి రామకిషోర్‌బాబు, ఎస్ఐ, దెందులూరు

ఆడపిల్లలను, మహిళలను ఎవరైనా వేధిస్తే వారిపై నిర్భయచట్టం కింద కేసులను నమోదవుతాయి. సెక్షన్ 354 ఎ, బి, సి ప్రకారం శిక్ష ఖరారు అయితే మూడు నుంచి 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది. వరకట్న వేధింపుల నేరం రుజువైతే సెక్షన్ 498 ఎ ప్రకారం గృహహింస చట్టం కింద కేసు నమోదై ఏడు సంవత్సరాలు శిక్ష పడే అవకాశం ఉంది. ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరైనా సభలు, ర్యాలీలు నిర్వహించి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకునేలా చట్టంలో అవకాశం ఉంది.

● దెందులూరు

వైభవంగా గణేశ్ చతుర్థి ఉత్సవాలు...

పెదవేగి : వినాయక చవితిని పురస్కరించుకుని మండలంలో వాడవాడలా గణేశ్ నవరాత్రి వేడుకలను భక్తిశ్రద్ధలతో శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ప్రతి గ్రామంలోనూ వీధి వీధినా గణేష్ ప్రతిమలను ఏర్పాటుచేసి, పూజలు నిర్వహించారు. కొంతమంది 3రోజులు, మరికొందరు 5రోజులు, ఇంకొందరు 7రోజులు, మిగిలిన చోట్ల 9రోజులపాటు పూజలు నిర్వహించి, నిమజ్జనం చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

వాడవాడలా గణేశ్ చతుర్థి వేడుకలు

దెందులూరు : మండలంలోని అన్ని గ్రామాల్లోను, వాడవాడలా వీధివీధిలో విఘ్నేశ్వరస్వామి ప్రతిమలతో భక్తులు పెద్ద సంఖ్యలో శుక్ర, శనివారాల్లో పూజలు నిర్వహించారు. విద్యార్థులు, మహిళా భక్తులు విఘ్నేశ్వస్వామివారి వ్రతాన్ని నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దెందులూరు, పోతునూరు, కొవ్వలి, చల్లచింతలపూడి, గోపన్నపాలెం గ్రామాల్లో పెద్ద ఉత్సవాలను కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఘనంగా వినాయకచవితి పూజలు

పెదపాడు: ఆది వినాయకుడు, విఘ్నాలను తొలగించే ఆది దేవుడు విఘ్నేశ్వరస్వామిని భక్తిశ్రద్ధలతో కొలిచే వినాయక చవితి ఉత్సవాలు పెదపాడు మండలంలోని అన్ని గ్రామాల్లో వాడవాడలా శుక్రవారం ఘనంగా జరిగాయి. పలుచోట్ల వివిధ రూపాల్లో, ఆకారాల్లో వినాయకుడి ప్రతిమలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. చవితి ఉత్సవాలను నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పెదపాడులోని విఘ్నేశ్వరస్వామి దేవాలయం వద్ద పెద్దసంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.


దెందులూరులో గణపతి నవరాత్రి ఉత్సవాలు


లబ్ధిదారులకు అందజేసేందుకు కొనుగోలు చేసిన గేదెలను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

మేలు జాతి గేదెల పంపిణీకి చర్యలు

పెదపాడు : షెడ్యూల కులాల వారీకి సబ్సిడీపై అందించే గేదెల పెంపకం ద్వారా వారు ఆర్థికంగా అభివృద్ధిని సాధించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. పెదపాడు మండలంలో ఎంపిక చేసిన 180 మంది ఎస్సీ లబ్ధిదారులకు అందజేసేందుకు గాను తీసుకువచ్చిన మేలుజాతి గేదెలను ఎమ్మెల్యే ప్రభాకర్ పెదపాడులో శనివారం పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ లబ్ధిదారులు రూ. 15 వేలు చెల్లిస్తే, ప్రభుత్వ సబ్సిడీ రూ. 45 వేలను అందజేస్తుందని, ఈ మొత్తంతో వారికి మేలుజాతి గేదెలను కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఇందుకోసం ఇతర రాష్ట్రాల నుంచి ఎంపిక గేదెలను కొనుగోలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోరు శ్రావణి, పెదపాడు డీసీ అధ్యక్షుడు బొప్పిడి కాశీబాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొప్పన బాబ్జి, ఈవో ఇలియాజ్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు.

దాడి కేసులో పరస్పర ఫిర్యాదులు

అప్పనవీడు (పెదపాడు) : తనను అత్తింటివారు కొట్టారంటూ కృష్ణా జిల్లా దిగవల్లి గ్రామానికి చెందిన మల్లవల్లి ప్రకాష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెదపాడు ఏఎస్సై ఎన్.వి.సత్యనారాయణ కేసు నమోదు చేశారు. మల్లవల్లి ప్రకాష్‌కు పెదపాడు మండలం అప్పనవీడుకి చెందిన లలితతో వివాహమైంది. ఇటీవల ఆమె పుట్టింటికి వెళ్లి పోవడంతో పిలిచేందుకు వెళ్లగా అత్త, భార్య, బావమరిది కలిసి కొట్టారంటూ ప్రకాష్ ఫిర్యాదు చేశాడు. మరో కేసులో తన కుమార్తెను భర్త ప్రకాష్ శారీరకంగా, మానసికంగా హింసిస్తున్నాడని, ఈ నేపథ్యంలో ఇంటికి వచ్చి గొడవ చేసి తనను కొట్టాడంటూ అత్త లక్ష్మి చేసిన ఫిర్యాదుపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు.

న్యాయసేవా కేంద్రంలో వినతుల స్వీకరణ

దెందులూరు : ప్రతీ సమస్యకు పరిష్కారం ఉంటుందని, చాలావరకు రాజీమార్గం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవచ్చునని న్యాయసేవాకేంద్రం సభ్యురాలు చల్లపల్లి గిరిజాదేవి అన్నారు. శనివారం సోమవరప్పాడులోని న్యాయసేవాకేంద్రంలో సీనియర్ న్యాయవాది శర్మ, చప్పిడి వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

మదర్ థెరిస్సాకు ఘన నివాళి

దెందులూరు : ఎంత ధనవంతుడైనప్పటికీ మంచి మనసుతో ఆర్తులకు సేవ చేయగలవారే నిజమైన ధనవంతులని బాదంపూడి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ బాదంపూడి రమేష్ బాబు అన్నారు. శనివారం ట్రస్టు ఆధ్వర్యంలో మదర్‌థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొవ్వలి గ్రామానికి చెందిన విహాన్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ కొయ్యగర్ల శ్యాంబాబు మదర్‌థెరిస్సా జయంతి సందర్భంగా పలువురికి రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. దెందులూరు విజయనగేష్ డీఈడీ కళాశాలలో కరస్పాండెంట్ సుగ్గిశెట్టి నూకరాజు ఆధ్వర్యంలో మదర్‌థెరిస్సా జయంతి సందర్భంగా నర్సింగ్ విద్యార్థులు మదర్ థెరిస్సా పేదలకు, రోగులకు చేసి సేవలను తెలిపే విధంగా ప్రదర్శన నిర్వహించారు. గోపన్నపాలెంలోని గీతాంజలి డిగ్రీ కళాశాలలో మదర్ థెరిస్సా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా బిషప్ జయరావు జన్మదిన వేడుకలు

పెదవేగి : ఏలూరు పీఠాధిపతి బిషప్ పొలిమేర జయరావు జన్మదిన వేడుకలు పెదవేగి మండలం దుగ్గిరాలలోని సెయింట్ జోసప్ దంతవైద్య కళాశాల ప్రాంగణంలో శనివారం ఘనంగా జరిగాయి. బిషప్ జయరావు జన్మదినం ఆదివారం కాగా ఆరోజు కళాశాలకు సెలవు కావడంతో ఒకరోజు ముందుగానే కళాశాలలో బిషప్ జయరావు జన్మదినాన్ని నిర్వహించారు. బిషప్‌కు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ నెల్లి జార్జి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.స్లీవరాజు, అధ్యాపకులు, వైద్యవిద్యార్థులు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు రుణాలు అందిస్తున్న సొసైటీ చైర్మన్ వెంకటరావు

రాయితీ రుణాల అందజేత..

● 67మందికి రూ.34 లక్షలు పంపిణీ

పెదవేగి : చిరువ్యాపారుల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం రాయితీ రుణాలను అందిస్తోందని పెదవేగి సొసైటీ అధ్యక్షుడు ఉండవల్లి వెంకటరావు తెలిపారు. పెదవేగి సహకార సంఘం పరిధిలోని గ్రామాల్లో వ్యాపారాలు చేసుకునే చిరువ్యాపారులకు రాయితీ రుణాలను శనివారం అందించారు. మొత్తం 67మందికి రూ.34లక్షలు అందించారు. ఇందులో బీసీ కార్పొరేషన్ ద్వారా 33మందికి, కాపు కార్పొరేషన్ ద్వారా 34మందికి రుణాలు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ చిరు వ్యాపారాలు చేసుకునే పేదకుటుంబాలు పెట్టుబడికోసం ప్రైవేటు వ్యక్తులను ఆశ్రయిస్తూ, సంపాదించిన మొత్తాన్ని వడ్డీలు చెల్లించడానికే ఖర్చుచేస్తున్నారని చెప్పారు. వారిని ఆదుకోవడమే లక్ష్యంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచనల మేరకు పేదలకు రాయితీ రుణాలను అందిస్తున్నామని ఆయన వివరించారు. చిరువ్యాపారాలు చేసుకునేవారికి ఆసరాగా నిలవడానికి ఈ రాయితీ రుణాలు దోహద పడతాయని ఆయన పేర్కొన్నారు.

నాణ్యమైన సేవలతోనే వ్యాపారాభివృద్ధి

పెదపాడు : ఖాతాదారులకు నాణ్యమైన సేవలను, ఉత్పత్తులను అందజేసి వారి మన్ననలు పొందాలని, అప్పుడే వారి వ్యాపారం విస్తరిస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. పెదపాడు బస్టాండ్ సెంటర్ సమీపంలో ప్రభాకర్ ఇండస్ట్రీస్ వారిచే నూతనంగా ఏర్పాటు చేసిన కాకతీయ గ్రాండ్ రెస్టారెంట్‌ను పెదపాడు సొసైటీ అధ్యక్షుడు, టీడీపీ సీనియర్ నాయకుడు గారపాటి స్టాలిన్‌తో కలిసి శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు బొప్పన బాజ్జి, వైస్ ఎంపీపీ కట్నేని ఆనంద కృష్ణ, గొట్రు జానీ, గారపాటి నాని, దండమూడి సీతారాంప్రసాద్, నర్రా సావిత్రమ్మ, మోరు సూర్యనారాయణ, కె. భాస్కరరావు, జి. భాస్కరరావు, తహసీల్దారు జీజేఎస్‌కుమార్ పాల్గొన్నారు.


రెస్టారెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్, సొసైటీ చైర్మన్ స్టాలిన్

రంగులు వేయండి



టంగ్ ట్విస్టర్స్

1. She saw Sherif's shoes on the sofa. But was she so sure she saw Sherif's shoes on the sofa?
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3. Rhys watched Ross switch his Irish wristwatch for a Swiss wristwatch.

సూక్తి

ఆయుధాలతో గెలవలేని దాన్ని, చిరునవ్వుతో గెలవగలం.

- ఎమర్సన్

జంబ్లింగ్ వర్డ్స్

1. VFIE ▸ ....
2. BSTE ▸ ....
3. TYCI ▸ ....
4. KTEI ▸ ....

జంతర్‌మంతర్

1. స్వవంభా ▸ ....
2. నంపీడ ▸ ....
3. విర్ణంస్తీ ▸ ....
4. ర్లనిక్ష్యం ▸ ....

బొమ్మ గీయండి



పదకొండేళ్లకే నవలా రచన



చిన్నారుల ఆలోచనలన్నీ.. పుస్తకాలు, స్కూలు, స్నేహితులు, ఆటలు వీటి చుట్టూనే తిరుగుతుంటాయి. పదకొండేళ్ల అమ్మాయి ఆ పరిధి దాటి ఓ పుస్తకం రాయాలని ఆలోచిస్తే? నిత్య జీవితంలో తారసపడిన మనుషులనే 'పాత్రలు' (క్యారెక్టర్లు)గా మలుచుకుంటే? వీడియోగేమ్‌లోని ఓ రాక్షస రూపమే 'విలన్'గా ఊహించుకుంటే?

'నేను పుస్తకాలు ఎక్కువగా చదువుతుంటాను. పుస్తకాలు నా ఆలోచనలను విస్తృతం చేశాయి. ఎన్నో కొత్త కొత్త విషయాలు తెలిశాయి. ఇక కాల్పనిక నవలలు నాకో మరో కొత్త లోకాన్ని పరిచయం చేశాయి. అవన్నీ నాపైన ప్రభావం చూపాయి. ఒకానొక సమయంలో నేను ఓ కథ రాయాలని నిశ్చయించుకున్నాను. నా ఆలోచనలను ఎప్పటికప్పుడు డైరీలో రాసుకునేదాన్ని. నా స్నేహితులు, ఇంకా మా చుట్టపక్కలవాళ్లు, బంధువులు ఇలా ఎంతోమందిని స్ఫూర్తిగా తీసుకుని క్యారెక్టర్లను డిజైన్ చేసుకుంటూ వచ్చాను. నా ఇష్టాన్ని గమనించిన నాన్న నాకో కంప్యూటర్ కొనిచ్చాడు. నా మైండ్‌లో ఏ ఆలోచన వచ్చినా.. వెంటనే దాన్ని టైప్ చేసేదాన్ని. దాన్నంతా ఓ కథ రూపానికి తీసుకు వచ్చాను. ఎడిటింగ్‌లో అమ్మ నాకు సాయం చేసింది. మొత్తానికి 185 పేజీల నవలగా అది రూపొందింది. అదే 'కైరోస్- ద పర్‌సెప్షన్'. 'ఎడ్యుక్రియేషన్స్' నా నవలను పబ్లిష్ చేసింది. పుస్తకంతో పాటు, 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్, ఆథర్' అనే బిజినెస్ కార్డు కూడా ప్రింట్ చేశారు. పుస్తకం అచ్చయిన ఆనందం కంటే ఆ బిజినెస్ట్ కార్డుపై నా పేరు చూసుకున్నప్పుడు మరెంతో ఆనందం కలిగింది. త్వరలోనే ఈ పుస్తకానికి సీక్వెల్ కూడా తీసుకు రావాలని అనుకుంటున్నాను'

- శ్రద్ధ

చిన్నారుల కోసం 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్' అనే పదకొండేళ్ల చిన్నారి ఒక నవల రాసింది. తన తోటి స్నేహితులు, తాను చూసిన మనుషులే ఈ నవలలో పాత్రలుగా ప్రాణం పోసుకున్నారు. తన తొలి పుస్తకానికి 'కైరోస్- ద పర్‌సెప్షన్' అని పేరు పెట్టింది. 'కైరోస్' అనేది గ్రీకు పదం. 'ఏదో ఒకటి చేయడానికి ఇదే మంచి సమయం' అని ఆ పదానికి అర్థం. కేవలం నాలుగున్నర నెలల్లోనే శ్రద్ధ ఈ నవల రాసింది. బెంగళూరులో నివాసముండే శ్రద్ధకు పుస్తకాలు చదవడమంటే ఎంతో ఇష్టం. అన్నం తినే సమయంలో కూడా జామ్, కెచప్, పికిల్ సీసాలపై ఉండే లేబుళ్లను చదువుతుంది. అందులో ఏమేం 'పదార్థాలు' వాడతారో తెలుసుకుంటుంది. భారతదేశపు అతి పిన్న వయస్కురాలైన నవలాకారిణిగా శ్రద్ధను అందరూ అభినందిస్తున్నారు.

పేరు : శ్రద్ధ ఎస్ ఆంగిరస్
స్వస్థలం : బెంగళూరు, కర్ణాటక
అలవాట్లు : పుస్తకాలు చదవడం, రాయడం, పియానో వాయించడం.
ఈ-మెయిల్ : shraddhaaangaras@outlook.com
వెబ్‌సైట్ : shraddhasaangiras.blogspot.in



నవ్వుల్ నవ్వుల్

మంత్రి : నేను మంత్రిని అయ్యాక ఊళ్లో పేదోళ్లు ఎంతో అభివృద్ధి చెందారు.
పీఏ : అవును సార్. ఇంతకుముందు లక్ష మంది పేదోళ్లు ఉండేవాళ్లు. ఇప్పుడు రెండు లక్షలయ్యారు.

ఔనా!



● జీబ్రాలు గంటకు 60 కిలోమీటర్ల వేగంతో పరుగెత్తగలవు.
● ఏ రెండు జీబ్రాల చారలూ ఒకేలా ఉండవు.

పదాలు కనుక్కోండి



మీకు తెలుసా?

ప్రపంచంలోని పార్లమెంట్ భవనాల్లో ఐస్‌లాండ్‌లోది అత్యంత ప్రాచీనమైంది. దీన్ని క్రీ.శ. 930లో నిర్మించారు.



చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ
వాలులో లేను
లతలో ఉన్నా కానీ
గీతలో లేను
నదిలో ఉన్నా కానీ
మదిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : పాలన
జంతర్‌మంతర్ : 1. స్వభావం 2. పీడనం 3. విస్తీర్ణం 4. నిర్లక్ష్యం
జంబ్లింగ్ వర్డ్స్ : 1. FIVE 2. BEST 3. CITY 4. KITE

జాతీయ బీసీ కమిషన్‌తో

బీసీ హక్కులకు చట్టబద్ధత

ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధికార ప్రతినిధి పాకా సత్యనారాయణ

భీమవరం : నరేంద్రమోదీ ప్రభుత్వం వెనుకబడిన తరగతుల అభ్యున్నతి కోసం ఇప్పటికే ఎన్నో పథకాలను అమలు చేస్తున్నదని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధికార ప్రతినిధి పాకా వెంకట సత్యనారాయణ అన్నారు.అందులో భాగంగానే ఇప్పుడు జాతీయ బీసీ కమిషన్ నియమించారని, త్వరలో దానికి చట్టబద్ధత కల్పించడం ద్వారా బీసీలకు రాజ్యాంగహక్కు కల్పిస్తారన్నారు. భీమవరంలో ఎంపీ గంగరాజు కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే అనేక ప్రభుత్వాలు బడ్జెట్‌లో బీసీలకు తగిన న్యాయం చేయడం లేదన్నారు. వారికి వేధింపులు పెరిగాయని, అక్రమ కేసులు నమోదవుతున్నాయన్నారు. వారికి సరైన హక్కులు కూడా లేకుండాపోయాయన్నారు. బీసీ ఉద్యోగులు కూడా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్యలన్నీ ఇబ్బందులు లేకుండా పరిష్కరించే విధంగా జాతీయ బీసీ కమిషన్ తీరుస్తుందన్నారు. ప్రస్తుతం రాజ్యసభలో బీజేపీకి బలం పెరిగిందని, కాబట్టి రాబోయే కాలంలో బీసీలకు చట్టబద్ధమైన హక్కులు లభిస్తాయన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు భూపతిరాజు శ్రీనివాసవర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ బీసీ విభాగం బలంగా ఉందన్నారు. పార్టీకి మొత్తం ఎనిమిది అనుబంధ సంఘాలున్నాయన్నారు. అందులో ఓబీసీ సెల్ కమిటీని జిల్లాలో నూతనంగా నియమించామని చెప్పారు. సుప్రీంకోర్టు తలాఖ్‌పై అఫిడవిట్ వేసి దాన్ని నిషేధించాలన్న ప్రయత్నం శుభసూచకమన్నారు. జిల్లా బీజేపీ ఓబీసీ సెల్ అధ్యక్షుడు కోమటి రవికుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఓబీసీ సెల్‌తో పార్టీని మరింత పటిష్టపరుస్తామని చెప్పారు. జిల్లా ఉపాధ్యక్షుడు అల్లూరి సాయిదుర్గరాజు తదితరులు పాల్గొన్నారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న పశువుల లారీలు ఇవే

లారీలలో ఉన్న గేదెలు

పశువులు తరలిస్తున్న రెండు లారీలు స్వాధీనం

ఏలూరుక్రైం : ప్రవేశంలేని మార్గంలో లారీలు వెళ్ళడంతో పోలీసులకు అనుమానం వచ్చి వెంటనే వాటిని అడ్డగించి పరిశీలించారు. ఆ లారీల్లో పశువులు కనిపించడంతో వెంటనే పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. తమిళనాడుకు చెందిన రెండు లారీలలోని ఒక లారీలో ఆరు గేదెలు, మరో లారీలో ఎనిమిది గేదెలు, ఒక ఆవును ఎక్కించుకుని ఏలూరు రూరల్ మండలం గుడివాకలంక గ్రామంలో ఉన్న మరికొన్ని పశువులను ఎక్కించుకోవడానికి ఏలూరు మినీ బైపాస్‌రోడ్డులో వెళ్తున్నారు. అనుమతి లేని సమయంలో ఆ లారీలు ఆ రూటులో వెళ్ళడంతో పోలీసులకు అనుమానం కలిగి వెంటనే ట్రాఫిక్ ఎస్ఐ రవికుమార్, ఏలూరు త్రీటౌన్ ఎస్ఐ ఎ.పైడిబాబు, వారి సిబ్బంది కలిసి ఆ లారీలను రామకృష్ణాపురంలో నిలిపివేసి తనిఖీలు చేశారు. ఆ లారీల్లో పశువులు ఉండడంతో త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సంఘటనపై ఏలూరు త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.ఆ లారీ డ్రైవర్లైన తమిళనాడుకు చెందిన పెరుమాళ్ళ సంగరాజ్, నాగరత్నరాజాలను అరెస్టు చేశారు. పశువులకు సంబంధించిన ఎలాంటి బిల్లులు లేనట్టుగా గుర్తించారు. పశువులను వెంటనే ఏలూరులోని గోసంరక్షణ కేంద్రానికి తరలించారు.

రూ.1.61 లక్షలు చోరీ

జంగారెడ్డిగూడెం టౌన్ : ద్విచక్ర వాహనంలో పెట్టిన లక్ష అరవై ఒక్క వేల 500 రూపాయల నగదు అపహరణకు గురైన సంఘటన జంగారెడ్డిగూడెంలో చోటు చేసుకుంది. ఎస్ఐ ఆనందరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అంకంపాలెం గ్రామానికి చెందిన కె.శ్యాంబాబు కిరాణా వ్యాపారి. శనివారం ఉదయం తన బంధువులకు అప్పు తీర్చేందుకు బ్యాంకులో బంగారంపై రుణం తీసుకుని నగదుతో వస్తూ పట్టణంలోని చింతలబజారు వద్ద ద్విచక్రవాహన మరమ్మతులకు కావలసిన సామానులు కొనుగోలు చేసేందుకు దుకాణంలోకి వెళ్లి తిరిగి వచ్చేలోపు నగదు బ్యాగ్ చోరీ అయింది. దీంతో పోలీసులనుఆశ్రయించాడు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

(1వ పేజీ తరువాయి)

మారింది. కుటుంబ వ్యవస్థలో అనేక మార్పులు. ప్రతీ దానిని కమర్షియల్‌గా చూడడం. మీకేంటి, నాకేంటి అనే వంతులు. ఉమ్మడి కుటుంబాలు చెదిరిపోయాయి. ఉన్న చిన్నపాటి కుటుంబాలకు సవాలక్ష సమస్యలు. పరిష్కారం లేదు. అత్తింటివారు, సొంతింటి వారంటూ విభజన. కుటుంబ బంధం క్రమేపీ బలహీనపడుతుంది. 'ఇప్పటి కాలంలో బంధువులు అనవసరం. నలుగురు స్నేహితులు ఉంటే చాలు' అనే కొత్త నానుడిని సృష్టించారు. రక్త సంబంధాలను సైతం విచ్ఛిన్నం చేస్తున్నారు. ఎవరూ లేని ఈ కాలంలో పెళ్ళిళ్ళు పెటాకులవుతున్నాయి. కాళ్ళ పారాణి ఆరకముందే కొందరు కోర్టులకెక్కుతున్నారు. విడాకులు కోరుతున్నారు. నచ్చచెప్పే పెద్దలు లేరు. ఉన్న వారిని కాదనుకునే కాలం ఇది. పాత కాలం వాళ్ళు మీరు. మీకేం తెలుసని చీదరింపు. అవును మరి.. తెల్లవార్లూ వాట్సప్, ఫేస్‌బుక్‌ల్లో కాలం గడిపేవారికి కుటుంబ బాంధవ్యాలు ఏం తెలుస్తాయి. కుటుంబం బరువు, బాధ్యతలు ఎన్నడైనా మోసారా. నా ఇల్లు.. నా కుటుంబం. ఇంత కంటే మించి తెలుసుకున్నదేముంది. ఒళ్ళు, ఇల్లు గుల్ల చేసుకుని జీవత్సంలా బతుకుతున్న పాతతరం చూస్తే.. అయ్యో వీరికి ఎవరూ లేరా అనిపిస్తుంది. ఒక్కసారి వీరిని తడితే పాత జ్ఞాపకాలు వెల్లువలా వచ్చి పడతాయి. కుటుంబ పెద్దగా ఎన్ని కష్టాలు, నష్టాలు పడింది తెలుస్తుంది. కాని ఆ సమయం ఎవరికి ఉంది. కాళ్ళకు బలపం కట్టుకుని రోజూ పరిగెత్తడమే తప్ప. నైట్ పార్టీలు.. పండగొచ్చినా, పబ్బం వచ్చినా సొంత వారిని మరిచి, ఇరుగుపొరుగంటే చెవి కోసుకుంటే ఎవరేం చేస్తారు. ఇప్పుడు ఎక్కడ చూసినా కుటుంబం బాంధవ్యాలు ఒక ఫార్సుగా మారాయి. పెళ్ళిళ్ళ సీజన్ వచ్చిందంటే ఆకాశమంత పందిరివేసే రోజులు కావివి. లక్షలు తగలేసి.. అంతా ప్యాకేజీయే. అయినవారితో సంబంధం లేదు. తమకు తెలిసిన విఐపీలు పెళ్ళికి వస్తే అదే గొప్ప. మా అమ్మాయి పెళ్ళికి పలానా పెద్ద మనిషి వచ్చాడంటూ ఊరందరికీ టాంటాం. వాట్సప్, ఫేస్‌బుక్‌ల్లో ఒకటే ఊదర. కాని తన చిన్నతనం నుంచి బరువు మోసిన పెద్దలకు ఎవరైనా ఇలాంటి ప్రాధాన్యం ఇస్తున్నారా.. అమ్మానాన్నలతో పాటు దగ్గర బంధువులను దగ్గరుండి ఆహ్వానిస్తున్నారా. వారి బాగోగులు అడుగుతున్నారా. కనీసం వెళ్ళేటప్పుడు జాగ్రత్త

బంధం.. బలహీనం

అంటూ చెప్పే మనస్తత్వం ఎవరికైనా ఉందా. అంతా బిజీ బిజీ. విఐపి సేవలోనే అంతా. ఉన్నోళ్ళతోనే ఊరేగింపు. అయినవారు ఒక మూల జారిగిలపడి కూర్చున్నా పట్టుమని గుక్కెడు నీళ్ళు ఇచ్చేవారు ఉండరు. రక్త సంబంధీకులది కేవలం ప్రేక్షక పాత్ర. ఎవరిదారి వారిదే. అంతేకాదు.. చివరి క్షణాల్లోనూ కాకితో కబురంపితే క్షణాల్లో వచ్చి వాలిపోతాం అనేవారే మచ్చుకైనా కనిపిస్తే ఒట్టు. 'ఆయన ఏదో పనిమీద క్యాంపుకు వెళ్ళారు. రాలేకపోయారు. నన్ను వెళ్ళమన్నారు' అంటూ నా అనుకున్న వారి తరపున హాజరై అసలు విషయం చెబుతున్నవారిని సైలెంట్‌గా చూడడం తప్ప చేసేదేముంది.

ఒకనాడు సంసారాన్ని ఒంటిచేత్తో నడిపిన వారే ఇప్పుడు పండు ముదిసరులయ్యారు. కాలు తీసి కాలు పెట్టడం వీరికి గగనం. అలాంటి వయసు లోనూ కష్టం ఎదురైతే చెప్పుకోవడానికి ఒక్కరంటే ఒక్కరు అందుబాటులో లేనేలేరు. లోలోన కుమిలి పోవడమే వీరికి చివరి రోజుల్లో ఏకైక ఆస్తిగా మారింది. అప్పట్లో వద్దంటే పది మందికి వండీవార్చి, అనేక పనులను తెమిల్చి, పెళ్ళిళ్ళు పేరంటాలకు లక్షలు ఖర్చు చేసిన వారే ఇప్పుడు అందరికీ లోకువ. ఆరోజులు వేరు.. ఈ రోజులు వేరంటూ తాము జీవితమే చది వేసినట్టు ఈ తరం కొందరి సెటైర్లు.'నాకు ఇల్లుని లాక్కురావడమే తెలుసు. అప్పట్లో ఇంత కుళ్ళు, కుతంత్రాలు ఉండేవికావు. పెళ్ళాల చెంగును పట్టుకుని నడిచే మగాళ్ళే లేరు. అందరికీ ఒకటే బాధ్యత ఉండేది. కష్టం వచ్చినా, సుఖం వచ్చినా ఇట్టే వాలిపోయేవాళ్ళం. వాళ్ళ బాధనే మా బాధగా చూసేవాళ్ళం. ఇప్పుడు అలాంటి రోజులు ఉన్నాయా. ముగ్గుర కొడుకులు పావు రాల్లా పారిపోయారు. మా సంగతి మరిచిపోయారు. అప్పుడప్పుడు ఫోన్‌లో మాట్లాడతారు. ఇక్కడొక విషయం చూడాలి. కంటిచూపు, వినికిడి తగ్గిన విషయం వారికి తెలియనిదికాదు. పలకరించామా.. లేదా.. ఇదొక్కటే కావాలి' 85 ఏళ్ళ రామలక్ష్మి చెప్పిన మాటలివి. ఈ మాటల్లో ఉన్న ఆర్ద్రత.. కుటుంబం కోసం పడిన కష్టం.. చివరి క్షణాల్లో అనుభవిస్తున్న నరకం ఇట్టే కనపడుతుంది. పెళ్ళి.. ఏడడుగులు వేయగానే తమంతట తాముగా బతికేయాలి. అయినవారికి దూరంగా మిగలాలి. ఏదొచ్చినా డబ్బుతో కొంటామనే ధీమా. అయినవాళ్ళు వచ్చినా, రాకపోయినా అంతా నెట్టేస్తామనే ధీమా. సంవత్సరానికి ఒక మారు అయినా పెద్దలను స్వయంగా వచ్చి చూసిందీ లేదు.తన ఇంటికి పిలిచింది అంతకంటేలేదు. బంధాలు, భవబంధాలు ఒకప్పటి మాట. ఇప్పటి తరం రూటే సపరేటు. యోగక్షేమాలు అక్కర్లేదు.

తాము చిన్నగా ఉన్నప్పుడు తల్లిదండ్రులు, తోబుట్టువులు రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడిన దాఖలాలు అంతకంటే అక్కర్లేదు. అదంతా సినిమాలో ఫస్టాఫ్ లాంటిది. ఇప్పుడు ఎవరిని ఎవరూ పలకరించరు. 'మావాడిని పెంచేందుకు చాలా తిప్పలు పడ్డాం. ముగ్గురు పిల్లల్లో వీడినే అపురూపంగా చూసుకున్నాం. కష్టనష్టాలకోర్చి పెంచి పెద్దచేశాం. మంచి సంబంధం చూసి పెళ్ళి చేశాం. ఇక అక్కడితో మాతో వాడికి పనైపోయింది. ఇప్పుడు పట్టుమని మూడు నెలలకు, ఆరు నెలలకోసారి మాట వరుసకైనా పలకరించింది లేదు. మా అవసరం తీరింది కాబట్టి ఇప్పుడు అతనే మహారాజు. మేము రోజూ వాడి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుంటూనే.. ఎవరి పాపం వారిది అని సరిపెట్టుకుంటున్నాం' కృష్ణయ్య దంపతులు కన్నీళ్ళతో చెప్పిన మాటలివి. అంతర్లీనంగా తమకున్న ఏకైక కుమారుడి మీద మక్కువ చెబుతూనే తాము పడుతున్న కష్టాన్ని తక్కువ చేసి చూపిస్తున్నా కృష్ణయ్యలాంటి కుటుంబాలు వేల సంఖ్యలోనే.

ఒక పుడు ఇంటి గుట్టు బయట పడకూడదనుకునే వారు. కాని ఈనాటి కాలంలో ఆ పరిస్థితి చెల్లు. దీని స్థానంలో ఆస్తి పంపకాలు.. ఒకవేళ తల్లి చనిపోతే పడే బాధ కంటే ఆమె నుంచి వచ్చే బంగారం వాటా ఎంతని చర్చించుకునేవారే ఎక్కువ. ఎంతైనా కలికాలం కదా. ఇది ప్రతీ కుటుంబంలోనూ ఉండే కథే. అన్నిటి కంటే మించి బలంగా ఉండే కుటుంబ బంధాలు కాస్తా ఇలా బలహీన పడుతున్నాయి. ఒంటరి కుటుంబాలే దీని కంతటికి మూలం.

(1వ పేజీ తరువాయి)

చేస్తున్నారు. వాస్తవానికి ఎరువుల వ్యాపారం వ్యవసాయ సీజన్‌పై ఆధారపడి ఉంటుంది. జీఎసీ అమలులోకి వచ్చిన తర్వాత గత నిల్వలపై మూడు నెలల్లోగా నివేదిక ఇవ్వాలని స్పష్టం చేశారు. ఆరు నెలల్లోగా వస్తువులను విక్రయించుకోవాలని నిబంధన పెట్టారు. ఆ విషయమై ఎరువుల వర్తకులకు ఎటువంటి స్పష్టత ఇవ్వలేదు. గడువు ఏదైనాసరే పాత నిల్వలను పూర్తి స్థాయిలో అమ్మకాలు సాగించడం వర్తకులకు కష్టతరంగా మారుతోంది. జిల్లాలో కాంప్లెక్స్ ఎరువులకు సంబంధించి దాదాపు 90వేల టన్నుల ఎరువులు పాత నిల్వలే. జీఎసీ అమలులోకి వచ్చిన తర్వాత పాత నిల్వలను అమ్మకాలకు సాగిస్తున్నారు. ఇప్పటిదాకా 50వేల టన్నుల కాంప్లెక్స్ ఎరువులు అమ్మగలిగారు. మరో 40వేల టన్నులు వర్తకులు, సొసైటీలు, చిరువ్యాపారుల వద్ద నిల్వ ఉన్నాయి. అవి ప్రస్తుత సీజన్‌లో అమ్ముకునే పరిస్థితి ఉండదని వర్తకులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం పశ్చిమ, కృష్ణా జిల్లాల్లో ఈ-పోస్ విధానం అమలులో ఉండడంతో ఇతర జిల్లాలకు ఎరువులు తరలించే అవకాశం లేదు. ఉన్న ఎరువులను జిల్లాలోనే విక్రయించాలని కంపెనీలు ఒత్తిడి తెస్తున్నాయి. అప్పుడే కేంద్ర ప్రభుత్వం కంపెనీలకు రాయితీ చెల్లిస్తుంది. దాంతో వర్తకులు జిల్లాపైనే ఆధారపడుతున్నారు. ప్రస్తుతం నిల్వ ఉన్న 40వేల టన్నుల పాత నిల్వలు ప్రస్తుత సీజన్‌లో అమ్మే పరిస్థితి లేదని వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు.

90 వేల టన్నులకు ఇన్‌పుట్

వాస్తవానికి 90వేల టన్నుల కాంప్లెక్స్ ఎరువులపై గతంలోనే వ్యాట్ పన్ను రూపంలో కంపెనీలు 5శాతం మేర రాష్ట్ర ప్రభుత్వానికి జమ చేశాయి. ఇలా దాదాపు రూ.9 కోట్లు మేర వ్యాట్ పన్ను రూపేణా రాష్ట్ర ప్రభుత్వ ఖాతాకు జమ అయ్యింది. గడువులోగా పాత నిల్వలు విక్రయిస్తే ఇన్‌పుట్ రూపంలో రూ. 9కోట్లు వర్తకులకు జమ కానుంది. అయితే ఇప్పటివరకు 50 వేల టన్నులు మాత్రమే పాత నిల్వలను విక్రయించగలిగారు. అదికూడా జీఎస్టీ నిబంధనల మేరకు 2.5శాతం పన్నును రాష్ట్ర జీఎస్టీలోను, మరో 2.5శాతం

ఎరువుకు జీఎస్టీ దెబ్బ

పన్నును కేంద్ర జీఎస్టీలో పొందు పరచి రిటర్న్లు దాఖలు చేస్తున్నారు. అయితే వ్యాట్ రూపంలో రూ. 9 కోట్ల ఇన్‌పుట్ అంతా రాష్ట్ర ప్రభుత్వ ఖాతాలో ఉంది. ప్రస్తుతం అమ్మకం జరిపిన 50వేల టన్నుల కాంప్లెక్స్ ఎరువులకు సంబంధించి రూ.5కోట్లు ఇన్‌పుట్ రూపంలో వర్తకులకు భారం తగ్గాలి. కానీ కేంద్ర జీఎస్టీలో 2.5 శాతం మేర మొత్తం రూ.2.50 కోట్లు వర్తకులు చెల్లించాల్సిందేనని అధికారులు స్పష్టం చేస్తున్నారు. దీనిపై ఏంచేయాలో వర్తకులకు పాలుపోవడం లేదు. ఇప్పటిదాకా విక్రయించిన పాత నిల్వలపై ఇలా రూ. 2.5కోట్ల మేర పన్ను రూపంలో నష్టపోయే పరిస్థితి తలెత్తడంతో వర్తకులు ఆందోళన చెందుతున్నారు.

డంప్ చేస్తున్న కంపెనీలు

పశ్చిమ ఎరువుల కంపెనీలకు బఫర్‌జోన్‌గా మారింది. కాకినాడ,విశాఖపట్నం పోర్టులు దగ్గరగా ఉండడంతో పాటు ఎరువులు ఉత్పత్తిచేసే పలు కంపెనీలు జిల్లాకు దగ్గరగా ఉన్నాయి. పోర్టులకు దిగుమతి అయ్యే ఎరువులు అక్కడ నిల్వఉంచుకోవాలంటే కంపెనీలకు భారం అవుతుంది. నెలరోజులు ఉంటే బస్తాపై రూ.15 భారం పడుతుంది. అదే రెండు నెలలు అయితే రూ.45లకు చేరిపోతుంది. పోర్టులకు అంతగా అద్దెను చెల్లించాలి. దాంతో కంపెనీలు ఉన్న నిల్వలను పశ్చిమకు డంప్ చేస్తున్నాయి. దాంతో జిల్లాలో నిల్వలు పేరుకుపోతున్నాయి. వాటిని విక్రయించడానికి ఇప్పుడు వ్యాపారులు అష్టకష్టాలు పడుతున్నారు. ఈపోస్ విధానంతో వ్యాపారం జిల్లాకే పరిమితమైపోయింది. ఒకప్పుడు ఎరువుల కొరతతో జిల్లాల వారీగా కేటాయింపులు నిర్వహించేవారు. వాటిని విక్రయించుకోవడం సునాయసమయ్యేది. ఇప్పుడు ఆ పరిస్దితి లేదు. ఇబ్బడిముబ్బడిగా డంప్‌చేస్తున్నారు. దానికితోడు ఈపోస్ విధానంతో వ్యాపారం జిల్లాకే పరిమితమైంది. మరోవైపు ఆక్వారంగం అభివృద్ధి చెందుతుండడంతో పాటు చెరకు సాగు విస్తీరణం తగ్గుదల వంటి కారణాలతో జిల్లాలో ఎరువుల వినియోగం తగ్గుతూ వస్తుంది. మరో వైపు ఇంపోర్టడ్ యూరియా వినియోగంతో ఎరువుల వాడకం తగ్గింది. ఇవన్నీ ఎరువుల నిల్వలకు కారణమవుతున్నాయి. ఇప్పుడు జీఎస్టీ రూపంలో వెంటాడుతుంది. పాతనిల్వలపై పన్నుల భారం వర్తకులే భరించేపరిస్థితి ఏర్పడింది. మొత్తంపైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎరువులకు ప్రత్యేకించి ఒక స్పష్టత ఇవ్వకపోతే జిల్లాలో కోట్లరూపాయిలు నష్టం వాటిల్లే అవకాశం ఉంది.



యువకుడి మృతదేహాన్ని వెలికితీసిన గ్రామస్థులు

పండుగరోజు విషాదం

ఊబిలో కూరుకుపోయి యువకుడి దుర్మరణం

చింతలపూడి : తామరపూలు కోద్దామని వెళ్ళిన యువకుడు చెరువు ఊబిలో కూరుకుపోయి దుర్మరణం పాలైన సంఘటన పండుగరోజు గ్రామంలో విషాదం నింపింది. చింతలపూడి మండలం తేలే సోమవారం గ్రామానికి చెందిన బి.డానియేల్ (21) పండుగరోజు సమీపంలో ఉన్న రాళ్ళ చెరువులో తామరపువ్వులు కోద్దామని దిగాడు. అయితే ఊబిలో కూరుకుపోవడంతో దుర్మరణం పాలయ్యాడు. కొందరు దీనిని గమనించి గ్రామస్తులకు సమాచారం ఇవ్వడంతో యువకుడు మృతదేహాన్ని వెలికితీశారు. చింతలపూడి పోలీసులు కేసు నమోదు చేశారు.

పెట్రో మంట

- తెలియకుండానే భారం
- 40 రోజుల్లో ఒక్కసారి తగ్గని వైనం
- రూ. 4.40 పైసలు పెరుగుదల
- ఇది కాక.. వ్యాట్ పన్ను రూ. 4



ఏలూరు సిటీ : పెట్రోలు, డీజిల్ ధరలు పెరిగిపోతున్నాయి. అయినా కనీసం తెలియడంలేదు. గతంలో అయితే పెట్రోలు, డీజిల్ ధరలు పెంచడానికి ప్రతీ 15 రోజులకొకసారి సమీక్ష నిర్వహించేవారు.అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరను అనుసరించి పెట్రోలు, డీజల్ ధరల్లో మార్పులు చోటు చేసుకునేవి. ప్రస్తుతం రోజువారీ అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలను అనుసరించి ధరలను పెంచుతున్నారు. ప్రజలకు తెలియకుండా ధరల భారం మోపుతున్నారు. పైసా.. రెండు.. మూడు పైసల చొప్పున పెంచుతూ నెలరోజుల వ్యవధిలో రూ.4.40 పైసలు చొప్పున పెట్రోలు ధర పెంచారు. గతంలో ప్రతీ 15 రోజులకొకసారి చమురు సంస్థలు పెట్రోలు ధరల ను సమీక్షించి కొత్త ధరలను ఖరారు చేసేవి. రెండు నెలల కిందట నుంచి రోజువారీ సమీక్షలు చేయాలని నిర్ణయించారు. తొలుత ఇది వినియోగదారులకు అనుకూలంగా కనిపించినా ఒకరోజు ధరలు తగ్గడం చూసి వినియోగదారులు ఊరట చెందినా తర్వాత నెలవారీ పరిశీలిస్తే వినియోగదారులపై పెనుభారం పడడంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. గత 40 రోజులుగా ధరల పెరుగుదల తప్ప తరుగుదల లేదు.చమురు కంపెనీలు మాత్రం అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు పెరగడం వల్లే పెట్రోలు ధరలు పెరుగుతున్నాయని చెబుతున్నారు. జిల్లాలో రోజువారీ సవరణల ప్రకారం ధరలు ఒక్కో రోజు ఒక్కో రకంగా ఉంటున్నాయి. జూన్ 16వ తేదీన చివరిసారిగా 15 రోజులు సమీక్ష చేసి ధరలు పెంచారు. తర్వాత నుంచి రోజువారీ సమీక్ష నిర్వహించి ధరలు పెంచుతున్నారు. ఇటీవల రోజువారీ సవరణలను పరిశీలిస్తే ధరలు పెరుగుదల తప్ప తగ్గిన రోజులు చాలా తక్కువగా ఉన్నాయి. జూలై 14న మాత్రమే రెండు పైసలు తగ్గింది. తర్వాత 40 రోజులపాటు ఒక్కపైసా కూడా తగ్గుదల లేదు. డీజిల్ ధరల్లో మాత్రం హెచ్చుతగ్గులున్నాయి.కొత్త విధానం వల్ల రోజువారీ సమీక్షలు నిర్వహించి పెట్రోలు ధరలు పెంచడం వినియోగదారులపై భారం మోపినట్టవుతోంది. ఒకవైపు కేంద్రం పెట్రోలు ధరలను ఇలా పెంచుతూ వెళుతుంటే రాష్ట్రంలో వ్యాట్ పన్ను వల్ల అదనపు భారం పడుతోంది. లీటర్‌కు రూ. 4 రూపాయల వరకు వ్యాట్ భారం పడుతోందని చెబుతున్నారు. దీని వల్ల వినియోగదారుల నెలవారీ బడ్జెట్‌కు లోటు ఏర్పడుతోంది. ప్రస్తుత పద్ధతికన్నా పాతపద్ధతే మేలని వినియోగదారులు అంటున్నారు.



ప్రమాదాల నియంత్రణకు పాటుపడండి : మంత్రి జవహర్

ఏలూరుటూటౌన్ :జిల్లాలో ప్రమాదాలు నియంత్రణకు పాటుపడాలని ఎక్సయిజ్ శాఖా మంత్రి కె.ఎస్.జవహర్ అన్నారు. ఏలూరు ఉప రవాణా కమిషనర్ కార్యాలయానికి వాహన రిజిస్ట్రేషన్‌కు శనివారం హాజరైన ఆయన విలేకరులతో మాట్లాడారు.జిల్లాలో రవాణా శాఖ అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్స రంలో ఎన్‌ఫోర్స్‌మెంట్స్ రూ.232.95 కోట్లు లక్ష్యాన్ని నిర్దేశించగా జూలై నెలా ఖరునాటికి రూ.78.83 కోట్ల ఆదాయం తెచ్చారన్నారు. 2016 సంవత్సరంలో 962, 2017లో 998 రోడ్డు ప్రమాదాలు జరిగి 368 మంది మరణించడం దురదృష్టకరమన్నారు.ప్రమాద మరణాలను తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు.యువత, విద్యార్థులకు రహదారి ప్రమాదాలపై అవగాహన కల్పించాలన్నారు. అతివేగంగా, మద్యం సేవించి వాహనాలు నడిపేవారి నుంచి అపరాధ రుసుం వసూలు చేయాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అత్యాధునిక పరికరాలు, కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.ఉప రవాణా కమిషనర్ ఎస్.సత్యానారాయణమూర్తిమాట్లాడుతూ ప్రమాదాల నియంత్రణపై ప్రతీ నెలా సమీకిస్తున్నా మన్నారు.విద్యార్థుల అవగాహనకు కరపత్రాలు,పుస్తకాలను రూపొం దించి పాఠశాలలో పంపిణీ చేశామని తెలిపారు. ఆయన వెంట పీఆర్‌వో పి.ఆర్.కె.పెద్దిరాజు, ఎంవీఐ ఎం.పాల్‌రాజు పాల్గొన్నారు.

మంత్రి గారి..నిబంధన!

ఈయనెవరో గుర్తుపట్టారా.. మన ఎక్సయిజ్ శాఖ మంత్రి కెఎస్.జవహర్.. ఈయనేంటి టంబ్ వేస్తున్నారు.. మంత్రులకు అటెండెన్స్ పెట్టారనుకుంటున్నారా.. అదేం కాదు.. ఆయన ఇటీవలే.. ఒక కారు కొనుగోలు చేశారు.. మరి దానికి రిజిస్ట్రేషన్ చేయించాలి కదా.. అందుకే శనివారం స్వయంగా ఏలూరు ఉప రవాణా కమిషనర్ కార్యాలయానికి వెళ్లారు.. అక్కడ టంబ్ వేసి ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముందు మేము నిబంధనలు పాటిస్తేనే కదా.. ప్రజలు పాటిస్తారని చెప్పుకొచ్చారు..



జక్కరంలో లక్ష్మీ గణపతి హోమం

కాళ్ళ : జక్కరం విజయగణపతి ఆలయంలో శనివారం 54 హోమగుండాలలో శ్రీలక్ష్మిగణపతి హోమం నిర్వహించారు. ఆలయ అర్చకుడు ఆదుర్తి అక్కిరాజు శర్మ, మునగాల శ్రీనుసప్తతి ఆధ్వర్యంలో లక్ష్మిగణపతి హోమాలు చేశారు. 27న స్వామికి మహన్యాసపూర్వక అన్నాభిషేకం చేస్తారు. 28న స్వామికికి అభిషేకంతో పాటు లక్ష గరికపూజలు చేస్తారు. 29న కోలాటం, 30న అభిషేకం, ఊరేగింపు నిర్వహిస్తారు. సెప్టెంబర్ ఒకటవ తేదీన అఖండ అన్నసమారాధన నిర్వహిస్తామని ఉత్సవ కమిటీ సభ్యులు గురువారం తెలిపారు.



తలపడనున్న ఆరు రాష్ట్రాల క్రీడాకారులు

భీమవరం ఎడ్యుకేషన్ : కాస్మోపాలిటిన్ క్లబ్‌లో ఆదివారం గోకరాజు రంగరాజు మెమోరియల్ 73వ సౌత్‌జోన్ ఇంటర్ అంతరాష్ట్ర బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభిస్తున్నట్టు క్లబ్ సెక్రటరి తటవర్తి కృష్ణబాబు తెలిపారు.ఈ మేరకు శనివారం విలేకరులకు వివరాలను వెల్లడించారు. టోర్నమెంట్ నాలుగు రోజుల పాటు నిర్వహిస్తామన్నారు. ఆరు రాష్ట్రాలు కర్ణాటక, కేరళ, పాండిచ్చేరి, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు 150 మంది పోటీపడతారని తెలిపారు. మూడు కోర్టుల్లో పోటీలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమానికి ఎంపీ గోకరాజు గంగరాజు, ఎస్పీ రవిప్రకాష్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, ఉండి ఎమ్మెల్యే వేటుకూరి శివరామరాజు తదితరులు హాజరవుతారని తెలిపారు.



క్షీరారాముడి ఆలయంలో హైకోర్టు జడ్జి శివశంకర్‌కు కండువా కప్పుతున్న ఆలయ అధికారులు

క్షీరారాముడికి జడ్జి పూజలు

పాలకొల్లు అర్బన్ : క్షీరారామలింగేశ్వరస్వామిని శనివారం హైకోర్టు జడ్జి వి.శివశంకర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామికి ప్రత్యేక పూజలు, అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. అనంతరం న్యాయమూర్తికి స్వామి చిత్రపటాన్ని, శేషవస్త్రాన్ని ఆలయ అధికారులు అందించారు. హైకోర్టు జడ్జి వెంట నరసాపురం అదనపు జిల్లా జడ్జి బి నర్శింహరావు, సబ్ జడ్జిలు శేషమాచార్యులు, సుబ్రహ్మణ్యం, పాలకొల్లు అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి విజయలక్ష్మి, బార్ ఉపాధ్యక్షుడు డి.సుబ్రహ్మణ్యం, ఆల య సిబ్బంది, అర్చకులు ఉన్నారు.



బాలల హక్కులపై శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా జడ్జి సునీత

బాలలను సన్మార్గంలో పెంచాలి

జిల్లా జడ్జి సునీత

ఏలూరుక్రైం : స్నేహపూర్వక వాతావరణంలోనే బాలలను సన్మార్గంలో తీర్చిదిద్దాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.సునీత అన్నారు. ఏలూరు జిల్లా కోర్టు ఆవరణలో శనివారం న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాలల సంరక్షణ అధికారులు, బాలల సంరక్షణ సంస్థ ప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులకు బాలల హక్కులపై నిర్వహించిన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు.బాలలను సమాజానికి ఉపయోగపడేలా తీర్చిది ద్దాలన్నారు. ఫస్ట్ క్లాస్ జిల్లా జడ్జి జి.గోపీ మాట్లాడుతూ మంచి ప్రవర్తన కలిగిన వారికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. సెకండ్ క్లాస్ జిల్లా జడ్జి సి.రమాదేవి మాట్లాడుతూ పోలీసులు విధులను సక్రమంగా నిర్వర్తిస్తే ప్రజలు శాంతి భద్రతలతో జీవించగలరన్నారు. ఆర్మ్‌డ్ రిజర్వు అదనపు ఎస్పీ మహేష్ కుమార్ మాట్లాడుతూ బాలల హక్కులను కాపాడాలన్నారు.కార్యక్రమంలో ఏలూరు ట్రాఫిక్ డీఎస్పీ ఎ.శ్రీని వాసరావు,ఏలూరు డీఎస్పీ జి.వెంకటేశ్వరరావు, డీసీఆర్‌బీ సీఐ యు.బంగార్రాజు, ఏలూరు రూరల్ సీఐ అడపా నాగమురళీ, న్యాయమూర్తులు,సీఐలు,ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కొబ్బరి చెట్లకు బహిరంగ వేలం పాట

ఆచంట: ఆచంట మండలం వేమవరం గ్రామంలో వేంచేసియున్న సోమేశ్వరస్వామి వారి దేవాలయానికి సంబంధించిన 37 కొబ్బరి చెట్లను రెండు సంవత్సరకాలమునకు (1-10-2017 నుంచి 30-9-2019 తేదీ వరకు), కొడమంచిలి గ్రామంలో వేంచేసియున్న సర్వేశ్వరస్వామివారి దేవాలయంలో కొబ్బరిచెట్ల కాయలు రెండేళ్లపాటు పోగ చేసుకునే హక్కునకు (11-11-2017 నుంచి 31-10-2019 వరకు) 5-9-2017 తేదీ మంగళవారం ఉదయం 9 గంటల నుంచి ఆయా దేవాలయాల వద్ద బహిరంగ వేలం నిర్వహిస్తామని ఆలయ ఈవో కె.శ్రీనివాసరాజు తెలిపారు.

నేరము-శిక్ష



ఊరేగింపునకు అనుమతి తప్పనిసరి

కిరణ్‌కుమార్,ఎస్సై, పెనుగొండ

వినాయక చవితి ఉత్సవాలు అనంతరం ఊరేగింపు, నిమజ్జనాలకు పోలీసుశాఖ నుంచి నిర్వాహకులు అనుమతి తీసుకోవాలి. ఎందుకంటే గోదావరి జిల్లాల్లో ఈ వేడుకలు అత్యంత ప్రాధాన్యత కలిగినవి. పైగా ఇక్కడ శాంతిభద్రతలకు భంగం కలగకుండా ఎవరి వేడుకలు వారు నిర్వహించుకోవాలి. ముందుగా దరఖాస్తు చేసుకుంటే పోలీసు బందోబస్తు ఇస్తాం. మైక్‌ల వాడకానికి డీఎస్పీ నుంచి అనుమతి పొందాలి. నిర్ణీత రుసుంను మీసేవలో చెల్లించి దరఖాస్తు చేయాలి.

● పెనుగొండ

గణేశ్ మహారాజ్‌కి జై

వాడవాడలా ఘనంగా వినాయకచవితి



పెనుమంట్రలో పూజలు చేస్తున్న రవీంద్రరాజు దంపతులు

ఆచంట: వినాయక చవితి పండుగను శుక్రవారం భక్తులు వాడవాడలా ఘనంగా జరుపుకున్నారు. ప్రతీ ఒక్కరూ ఇళ్ళల్లో మట్టి గణపయ్యను ప్రత్యేకంగా అలంకరించి రకరకాల పండ్లు, పత్రిలతో ప్రత్యేకంగా అలంకరించి చవితి పూజలు చేశారు. మండలంలోని వివిధ కమిటీల ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. శనివారం పలు వినాయక మండపాల వద్ద అన్నసమారాధన నిర్వహించారు. అలాగే ఆదివారం పలుచోట్ల నిమజ్జనోత్సవాలు చేయడానికి ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.

పెనుమంట్రలో....

పెనుమంట్ర : మండలంలో వినాయకచవితిని ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పెనుమంట్ర మెయిన్ రోడ్డులో గాంధీ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన మండపంలో ప్రతిష్ఠించిన 12 అడుగుల గణనాథుడు అందరినీ ఆకర్షిస్తున్నాడు. ఈ మండపంలో స్థానిక పెద్దలు భూపతిరాజు రవీంద్రరాజు, రాధామణి దంపతులు పూజా కార్యాక్రమాలు నిర్వహించారు. గణనాథుని విగ్రహాన్ని ఏర్పాటుకు హైదరాబాద్ వాస్తవ్యులు కర్రి సుబ్బారెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. తొమ్మిది రోజులు పాటు గణపతి ఉత్సవాలు నిర్వహిస్తామని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గోపిరెడ్డి విజయ, మధు, రామమూర్తి తెలిపారు.

పోడూరు : పెనుమదం గ్రామంలో బాలగణపతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుట్టమట్టి వినాయకుడికి ఘనంగా నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. 2008 సంవత్సరంలో పెనుమదం కచేరి చావిడి వీధికి చెందిన ఏడేళ్ల వయస్సు కలిగిన చిన్నారులు బుల్లి వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసి తల్లిదండ్రుల సాయంతో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించారు. 2009లో ఐదు అడుగులు ఎత్తు గల వినా యకుడు విగ్రహాన్ని పుట్టమట్టితో తయారు చేసి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సంవత్సరం బాలగణపతి యూత్‌గా ఏర్పడిన వారంతా పుట్టమట్టితో తొమ్మిది అడుగుల విగ్రహాన్ని తయారు చేసి గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. పుట్టమట్టితో చేసిన వినాయకుడి విగ్రహానికి పూజలు చేస్తే అంతా శుభం జరుగుతుందని భక్తుల విశ్వాసం. తొమ్మిదిరోజులు పాటు గణేషుడికి గరికతో, ఆవుపాలతో, పంచామృతాలతో పూజలు నిర్వహించి ప్రమీదలతో దీపారాధన నిర్వహిస్తామని బాల గణపతి యూత్ సభ్యులు తెలిపారు.



పోడూరులో పుట్టమట్టితో చేసిన వినాయకుడు

మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి

పోడూరు : మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని కొమ్ముచిక్కాల సర్పంచ్ గూడూరి దుర్గాభవాని అన్నారు. మండలంలోని కొమ్ముచిక్కాలలోని అంగన్ వాడీ కేంద్రంలో శనివారం గర్భిణులకు సీమంతం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గర్భిణులు పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎన్.పద్మావతి అధ్యక్షత వహించి మాట్లాడుతూ గ్రామంలోని అన్ని అంగనవాడీ కేంద్రాల్లో గర్భిణులకు సీమంతాలు నిర్వహించి పౌష్టికాహారం, శిశు ఆరోగ్యం వంటి వాటిపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త నాగలక్ష్మి, గర్భిణులు, మహిళలు పాల్గొన్నారు.



కొమ్ముచిక్కాలలో గర్భిణులకు సీమంతం చేస్తున్న దృశ్యం



గణిత అధ్యాపకురాలు కవితాకుమారిని సత్కరిస్తున్న దృశ్యం

దేశాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

పెనుగొండ : సమాజాభివృద్ధిలో మహిళలపాత్ర ప్రశంసనీయమని పెనుగొండ ఎస్వీకేపీ అండ్ డాక్టర్ కేఎస్‌రాజు డిగ్రీ కళాశాల తెలుగు విభాగాధిపతి డాక్టర్ రంకిరెడ్డి రామ్మోహనరావు అన్నారు. మహిళా సమానత్వ దినోత్సవం, మదర్ థెరిస్సా జయంతి వేడుకలను కళాశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. సభలో గణిత అధ్యాపకురాలు వి.కవితాకుమారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికాలో పురుషులతో సమానంగా స్త్రీలకు ఓటు హక్కు కల్పించిన రోజును అప్పటి అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ నుంచి నేటి ట్రంప్ వరకూ మహిళా సమానత్వ దినోత్సవంగా నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ అధికారి కేవీ సురేష్‌బాబు, డాక్టర్ ఎం. రాజ్యలక్ష్మి, పి. మల్లీశ్వరి, జి. జ్యోతి, డాక్టర్ వైవీవీ అప్పారావు, ఎన్‌శ్రీనివాసరావు, సీఎస్ ఆనంద్‌కుమార్, కార్యాలయ ఇన్‌ఛార్జి పి. వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

ఆచంట: ముద్రగడ చేపట్టిన పాదయాత్రకు ప్రభుత్వం వెంటనే అనుమతి ఇచ్చి ఎన్నికల మెనిఫెస్టోలో కాపులకు ఇచ్చిన హామీలను తక్షణం నెరవేర్చాలని కోరుతూ శనివారం రాత్రి పెనుమంచిలిలో కాపులు కాగడాల ప్రదర్శన నిర్వహించి తమ నిరసన వ్యక్తం చేశారు. కాపులను బీసీల్లో చేర్చుతామని వాగ్దానం ఇచ్చి ఎన్నికల్లో ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబు నాయుడు కాపులను అన్ని విధాల అణగదొక్కడానికి ప్రయత్నిస్తున్నారని, కాపులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే రాబోయే రోజుల్లో రాష్ట్రంలో కాపుల సత్తా ఏమిటో చూపిస్తామని పలువురు కాపు నేతలు హెచ్చరించారు. జిల్లా కాపు సంఘం కార్యవర్గ సభ్యుడు గణేశుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నిమ్మకాయల సుబ్బయ్య, గణేసుల పెద్దిరాజు, ఎ.నాగేశ్వరరావు, కామన శ్రీనివాస్, మణికంఠ, కామన ఏసు, సుమారు వంద మంది కాపు సోదరులు పాల్గొన్నారు.



పెనుమంచిలిలో కాగడాల ప్రదర్శన నిర్వహిస్తున్న కాపు నాయకులు

నంద్యాల ఫలితంపై ఉత్కంఠ..ఆచంటలో జోరుగా బెట్టింగ్‌లు..

ఆచంట: సోమవారం వెలువడనున్న నంద్యాల ఉప ఎన్నికల ఫలితంపై ప్రతీ ఒక్కరిలో ఉత్కంఠ నెలకొంది. ఎక్కడ చూసినా నంద్యాల ఫలితంపైనే చర్చించుకోవడం విశేషం. రాజకీయ నాయకులు, యువత, వృద్ధులు నంద్యాల ఉప ఎన్నిక ఫలితాల గురించే మాట్లాడుకుంటున్నారు. ఇప్పటికే ఎన్నికల ఫలితంపై రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున బెట్టింగ్‌ల జరగగా, ఆచంటలో కూడా సుమారు రూ.20 లక్షలుపైగానే బెట్టింగ్‌లు జరిగినట్లు సమాచారం. ఆచంటలో పార్టీలకు అతీతంగా పలువురు బెట్టింగ్‌లు వేసినట్లు తెలుస్తోంది. కొంత మంది టీడీపీకి మెజార్టీ వస్తుందని బెట్టింగ్ వేయగా, మరికొంత మంది టీడీపీ గెలుపు ఖాయమని బెట్టింగ్‌లు వేసినట్లు సమాచారం. కొన్ని చోట్ల వైసీపీ గెలిస్తే ఒకటి మూడు రెట్లు ఇస్తామని బెట్టింగ్‌లు వేసినట్లు తెలుస్తోంది.

వైసీపీ గెలిస్తే ఒకటికి మూడు రెట్లు



గుమ్మలూరులో చురుగ్గా సాగుతున్న డంపింగ్ యార్డు నిర్మాణ పనులు

చురుగ్గా డంపింగ్ యార్డు పనులు

పోడూరు : మండలంలోని పోడూరు, గుమ్మలూరు, కవిటం గ్రామాల్లో డంపింగ్ యార్డు నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. గ్రామాల్లోని సేకరించిన చెత్తను యార్డులకు తీసుకువచ్చి తడి, పొడి చెత్త వేరు చేసే పక్రియను చేపడతారు. డంపింగ్ యార్డుల నిర్మాణానికి ప్రభుత్వం ప్రతీ గ్రామానికి రూ.8లక్షలు నిధులు మంజూరు చేసిందని ఈవోపీఆర్‌డీ వెంకటేశ్వరరావు తెలిపారు. ఇప్పటివరకు డంపింగ్ యార్డులు ఏర్పాటుకు సంబంధించి స్థలసేకరణ విషయంలో జాప్యం జరిగిందన్నారు. డంపింగ్ యార్డులు ఏర్పాటులో ప్రభుత్వం కొంత వెసులుబాటు కల్పించిందని, ప్రస్తుతం తీసుకొచ్చిన చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి వాటిని విక్రయించేందుకు వీలు పడిందన్నారు.

ఉచితంగా దంత పరీక్షలు

పెనుమంట్ర (మార్టేరు) : మదర్ థెరిస్సా జన్మదినం సందర్భంగా మదర్ థెరిస్సా హెల్పింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం మార్టేరులో ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. నక్షత్ర డెంటల్ వైద్యుడు గుణ్ణం సుధాకర్ శిబిరంలో 250 మందికి ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. అనంతరం నిర్వహించిన సభలో వైద్యుడు గుణ్ణం సుధాకర్‌ని సంస్థ అధ్యక్షుడు కర్రి మురళీ శ్రీనివాసరెడ్డి సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా దళిత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు విక్టర్ బాబు మాట్లాడుతూ సంస్థ అందిస్తున్న వైద్య సేవలు అభినందనీయమన్నారు. ఉపాధ్యక్షుడు నక్కా రమేష్ కుమార్ పాల్గొన్నారు.

నేడు ఉచిత మెడికల్ క్యాంప్

ఆచంట: మండలంలోని రామేశ్వరస్వామి సత్రంలో ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఎల్‌వీఆర్ డయాబెటిక్ సూపర్ స్పెషాలిటీ విజయవాడ వారిచే ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నామని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష, కన్వీనర్‌లు నంబూరి అంజిబాబు, నెక్కంటి శివన్నారాయణ తెలిపారు.





ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

శాంతియుతంగా సమస్యలను పరిష్కరించుకోవాలి

భీమవరం ఎడ్యుకేషన్ : పంజాబ్, హర్యానాలలో రెండు రోజులుగా ఎన్నో అసాంఘిక కార్యకలాపాలు జరగడం, ప్రభుత్వం, ప్రైవేట్ ఆస్తులు ధ్వంసం చేయడం లాంటి విషయాలు ఎందరినో కలిచి వేస్తున్నాయని, అలాంటి విధ్వంసానికి పాల్పడకుండా శాంతిగా ముందుకు సాగాలంటూ ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు శనివారం ర్యాలీ నిర్వహించారు. శాంతియుతంగా సమస్యలను పరిష్కరించుకోవాలని నినాదాలు చేస్తూ విద్యార్థులు పట్టణ ప్రధాన రహదారులపై ర్యాలీగా చేశారు. విద్యార్థులు మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులు తగలబెట్టడం, మనుషులను చంపుకోవడం వంటి చేదు సంఘటనలను చేయరాదని, అలాంటి వాటిని నిరసిస్తూ ర్యాలీ చేస్తున్నామన్నారు. సహనంతో శాంతియుతంగా కూడా సమస్యలను పరిష్కరించుకోవచ్చునని వారు పేర్కొన్నారు. ర్యాలీలో 200 మంది విద్యార్థులు, కళాశాల ప్రిన్సిపాల్ అనురాధ, అధ్యాపకులు పాల్గొన్నారు.



ఆర్టీసీ సమాచారం..

హైదరాబాద్ వెళ్ళే సర్వీసులు : రాత్రి 8గంటలకు బీహెచ్ఈఎల్ వయా కలిదిండి, రాత్రి గం.8.30ని.లకు బీహెచ్ఈఎల్ వయా కైకలూరు, 9గంటలకు బీహెచ్ఈఎల్ వయా కలిదిండి), గం.9.30ని.లకు బీహెచ్ఈఎల్ వయా కలిదిండి, రాత్రి గం.8.15ని.లకు బీహెచ్ఈఎల్ (గరుడ, ఏపీ), జీడిమెట్ల రాత్రి గం.8.15ని.లకు, ఈసీఐఎల్, రాత్రి 9గంటలకు..

విజయవాడ : ప్రతీ 20నిమిషాలకు బస్ సర్వీస్ కలదు.

విశాఖపట్టణం : ఉదయం గం.6.30ని.లకు, ఉదయం గం.7.30ని.లకు, రాత్రి గం.8.45ని.లకు, గం.9.10ని.లకు, గం.10.10ని.లకు, గం.10.40ని.లకు. సాయంత్రం గం.5.45ని.లకు బత్తిలి(వయా విశాఖపట్టణం).

తిరుపతి : ఇంద్ర ఏసీ సాయంత్రం 6గంటలకు. ఉదయం గం.10.30ని.లకు.

ప్రతీ ఆదివారం తెల్లవారుజామున 5గంటలకు తూర్పు గోదావరి జిల్లా **'వెల్ల'**కు బస్సు ఉంది. ప్రతీ శనివారం ఉదయం గం.4.30ని.లకు ద్వారకాతిరుమలకు బస్సు ఉంది. డిపో మేనేజర్ గిరిధర్ కుమార్ సెల్ నెం : 9959225485, ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ ఎంక్వైరీ 08816239100, రిజర్వేషన్ కౌంటర్ నెంబరు 9666089036.



రెస్ట్‌హౌస్ రోడ్డులో పూజలందుకుంటున్న వినాయకుడు



19వ వార్డులో పూజలందుకుంటున్న వినాయకుడు



గునుపూడిలో పూజలందుకుంటున్న వినాయకుడు

గణేష్ మహారాజ్‌కీ జై

- ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు
- ఆలయాల వద్ద బారులు తీరిన ప్రజలు
- ప్రత్యేక పూజలు చేసిన విద్యార్థులు
- పట్టణమంతా సందడి వాతావరణం

భీమవరంటౌన్ : వినాయక చవితి పండుగను ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. 39వ వార్డులో పలు చోట్ల వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతమంతా సందడి వాతావరణ నెలకొంది. వర్షం కురిస్తే ఎటువంటి ఇబ్బందులు కలగకుండా టార్పాలిన్‌లతో పందిరి ఏర్పాటు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

మెంటేవారి తోటలో...

వినాయకచవితి సందర్భంగా మెంటే వారి తోటలో వండర్ కిడ్స్ స్కూల్ వద్ద మెంటే వారి తోట యూత్ ఆధ్వర్యంలో 15వ గణపతి వార్షికోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. టీడీపీ పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య, నాగపుష్ప దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు), మెంటే పార్థసారధి, ఏఎంసీ ఛైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో గనిరెడ్డి త్రినాధ్, రావూరి కృష్ణ, బండ్రెడ్డి వెంకన్న, బొక్కా సూరిబాబు, చెల్లబోయిన గోవిందు, తోట సురేష్, ఎస్‌కె. రెహ్మాన్, ముత్యాల అంజిబాబు, గూడూరి హరి, బి.విజయభాస్కర్, చెలమల శెట్టి నాని, నార్ని రాజు, ఎస్‌కె. యాకూష్ తదితరులు పాల్గొన్నారు.

మావుళ్లమ్మ ఆలయం...

మావుళ్లమ్మ ఆలయం వద్ద దేవస్థానం ఆధ్వర్యంలో గణపతినవరాత్రులు ప్రారంభమయ్యాయి, దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుడు దేవరపల్లి వెం కటశ్వరరావు, పూర్ణిమ దంపతలచే కలశస్థాపన పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకుడు కొడమంచిలి సుబ్రహ్మణ్యం చేయించారు. కార్యక్రమంలో దేవస్థానం సహాయ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు, ఛైర్మన్ కార్మూరి సత్యనారాయణమూర్తి, ధర్మకర్తలు అడ్డగర్ల ప్రభాకరరావు, గొట్టుముక్కల రామసీత, శిరిగినీడి చంద్రశేఖర్, అడ్డాల సత్యనారాయణ, కట్టా వెంకటేశ్వరరావు, కారెంపూడి ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

14వ వార్డులో...

వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా 14వ వార్డులోని ముత్యం వారి తోట సర్వమత సమ్మేళనం వద్ద వరసిద్ధి వినాయక స్వామి ఉత్సవాలను తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు మద్దుల రాము ప్రారంభించారు. వీర్లపాటి వెంకటరమణ, సత్య శ్రీదేవి దంపతులచే పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో గనిరెడ్డిసూరి, గోగులమండ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

గునుపూడి నల్లం వారితోటలో...

గునుపూడిలోని నల్లం వారి తోటలోని వరసిద్ధి వినాయక స్వామి ద్వితీయ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. గాదం సత్యనారాయణ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పిండి శ్రీనివాసరావు, బ్రాహ్మజీ, వాసు, సాయి తదిరతరులు పాల్గొన్నారు.

హౌసింగ్ బోర్డులో...

హౌసింగ్ బోర్డులోని వెంకటేశ్వర స్వామివారి మందిరంలో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఏఈ రామారావు, వెంకట పద్మావతి దంపతులచే పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్.రామారావు, కంతేటి వెంకట్రాజు, కుక్కల బాల, రుద్రరాజు శ్రీధర్ వర్మ, తదితరులు పాల్గొన్నారు. 18వవార్డు, రెల్లి కాలనీలో గణపతి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.

వైభవంగా గణపతి హోమం

భీమవరంటౌన్ : వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా గునుపూడిలోని విద్యాగణపతి ఆలయం వద్ద గునుపూడి బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో స్వామివారికి విశేష పూజలు నిర్వహిస్తున్నారు. గునుపూడికి చెందిన ఆకుల సుబ్బలక్ష్మి సౌజన్యంతో 500 ఆపిల్ పండ్లతో అలంకారం చేసారు. స్వామివారిని భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

గణపతి హోమం

ఉత్సవాల్లో భాగంగా శనివారం గణపతి హోమం నిర్వహించారు. సమాఖ్యసభ్యుల పర్యవేక్షణలో పండితులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హోమ గుండంలో ప్రయాగ సోమేశ్వర కుమారుడు రమణ కుమార్, కరుణ్య శార్వాణీ దంపతులచే స్వామివారి మూల మంత్రంతో హోమాలను నిర్వహించారు. పూర్ణాహుతితో కార్యక్రమాన్ని పరిసమాప్తి చేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ వేలూరి సుబ్రహ్మణ్య శర్మ, బ్రహ్మజోశ్యుల ప్రసాద్, కాశీభట్ల మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



హోమం నిర్వహిస్తున్న దృశ్యం

నేడు నాగఫణి శర్మ అష్టావధానం

గణపతి ఉత్సవాలల్లో భాగంగా విద్యాగణపతి ఆలయం వద్ద ఆదివారం మాడుగుల నాగఫణి శర్మ ఆధ్వర్యంలో అష్టావధానాన్ని ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం ఆరు గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని అన్నారు



పూజలు చేస్తున్న నిర్మాణ కర్త మల్లినీడి తిరుమలరావు

సోమేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

భీమవరంటౌన్ : వినాయక చవితి ఉత్సవాలల్లో భాగంగా గునుపూడిలోని పంచారామక్షేత్రమైన సోమేశ్వర స్వామివారి ఆలయాన్ని పూలతో ప్రత్యేకంగా అలంకరణ చేశారు. హౌసింగ్ బోర్డు వెంకట సాయిబాబా మందిర నిర్మాణ కర్త మల్లినీడి తిరుమలరావు(బాబీ) సౌజన్యంతో అలంకరణ నిర్వహించారు. ఆలయంతోపాటు ముఖ మండపం, ఆలయం లోపల పూర్తిగా పూలతో అలంకరణ చేశారు. వినాయక చవితిలో భాగంగా పార్వతీ అమ్మవారి ఆలయం వద్ద ఉన్న వినాయక విగ్రహం వద్ద ఆలయ అర్చకులు చెరుకూరి రామకృష్ణ, కందుకూరి సోంబాబు ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. నీరాజన మంత్రపుష్పాలతో కార్యక్రమాన్ని పరిసమాప్తి చేశారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ వేగేశ్న రంగరాజు, ఈవో కె.కేశవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'బలహీన వర్గాలపై మతోన్మాద గ్రూపుల దాడులను అరికట్టాలి'

భీమవరంటౌన్ : ఎస్ఐవో ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో ఈనెల 26 నుంచి 31 వరకు నిర్వహించే మానవ ఆదరణ ఉద్యమ పోస్టర్‌ను స్థానిక అధ్యక్షుడు షేక్ అస్కరీ, సభ్యులు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు దేశంలో కొన్ని హింసాత్మక వర్గాలు, మతోన్మాద గ్రూపులు బలహీన వర్గాలను లక్ష్యంగా చేసుకుని దాడులకు దిగుతున్నాయని అన్నారు. మానవత్వం మసకబారుతోందని అన్నారు. మానవ ఆదరణ కొరవడుతోందని, ఇది అత్యంత ఆందోళన కరమైన విషయమని అన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

దాతల సహకారంతో కళావేదిక నిర్మాణం

వీరవాసరం : వీరవాసరం మద్దాల రామకృష్ణమ్మ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో దాతల సహకారంతో స్మారక కళామండపం (వేదిక)ను నిర్మించారు.గ్రామానికి చెందిన మండవిల్లి రామలింగేశ్వరరావు జ్ఞాపకంగా పూర్వవిద్యార్థులు, ఆయన కుమారులు జగన్నాధస్వామి, సతీష్‌లు రూ.4.50 లక్షలతో మండపం నిర్మించారు. విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేయడానికి వీలుగా 25 బెంచీలను బహుకరించారు.ఈ కళామండపాన్ని లాంఛనంగా సోమవారం ప్రారంభించనున్నారు. హైస్కూల్ పూర్వ విద్యార్థులు ప్రస్తుతం ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న రెడ్డి సత్యనారాయణ,తులసీరత్నం దంపతులు హైస్కూల్‌లోని డిజిటల్ క్లాస్‌రూమ్ ఏర్పాటుకు రూ.1.80 లక్షలు అందజేశారు.


బేతపూడిలో వినాయకుడు


వీరవాసరం పంట కాలువ వద్ద వినాయకునికి పూజలు


వీరవాసరం పోలీస్‌స్టేషన్ సెంటర్ వద్ద..

గ్రామాల్లో సందడిగా గణపతి నవరాత్రి వేడుకలు

భీమవరం రూరల్ : గ్రామాల్లో వినాయకచవితి వేడుకలను వైభవంగా నిర్వహించారు. గ్రామాల్లోని ప్రధాన కూడళ్లల్లో అందమైన పందిర్లను వేసి వాటిలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. మూడు అడుగుల నుంచి పది అడుగుల విగ్రహాలను వేడుకల్లో ఏర్పాటు చేయడంతో పాటు వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు దంపతులు వినాయక పూజల్లో పాల్గొన్నారు. సాయంత్రం భజనా కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ఉత్సవాల వద్ద విద్యుత్ అలంకరణలు ఏర్పాటు చేయడంతో ఆ ఆవరణంతా విద్యుత్ అలంకరణలతో వెలుగొందింది. మూడు రోజులు, ఐదురోజులు, తొమ్మిదిరోజుల పాటు వినాయక ఉత్సవాలు నిర్వహించనున్నట్లు గ్రామాల్లోని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.బేతపూడి తదితర గ్రామాల్లో ఆదివారం వినాయక విగ్రహాల ఊరేగింపు,నిమజ్జన కార్యక్రమాలు చేయనున్నారు.

వీరవాసరం మండలంలో...

వీరవాసరం : వినాయకచవితిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వాడవాడలా గణపతి నామాలు మారుమోగాయి. వీరవాసరంలో వేర్వేరు ప్రాంతాల్లో 25 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఎంఆర్‌కె పాలిటెక్నిక్ వద్ద ఉన్న సాయినాధుని మందిరంలో, పోలీస్‌స్టేషన్ సెంటర్‌లోను, మార్కెట్ ఏరియా,సహకార సంఘం వద్ద భారీ గణనాధులను ఏర్పాటు చేశారు. అలాగే ఏనుగు గుడి వద్ద ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం ఆకర్షణీయంగా అలరించింది. తొలిరోజే కొన్ని ప్రాంతాల్లోని గణనాధులను ఊరేగింపుగా తీసుకువెళ్ళి నిమజ్జనం చేశారు. అదే విధంగా నవుడూరు జంక్షన్‌లో భారీ వినాయకుడిని ఏర్పాటు చేశారు.


కల్లు గీతకార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న జుత్తిగ నర్సింహమూర్తి

కల్లు గీత కార్మికులకు రుణాలివ్వాలి

భీమవరం అర్బన్ : కల్లుగీత కార్మికులకు కల్లుగీత పారిశ్రామిక సహకార ఆర్థిక సంక్షేమ సంస్థ ద్వారా వెంటనే 50 శాతం సబ్సిడీతో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జుత్తిగ నరసింహమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సీఐటీయు కార్యాలయంలో భీమవరం డివిజన్ గీత కార్మికుల విస్తృత సమావేశం నిర్వహించారు. సమావేశానికి చింతపల్లి చినవీరాస్వామి అధ్యక్షత వహించారు. సమావేశంలో నరసింహముర్తి మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం గీత కార్మికులకు గుర్తింపు కార్డు ఆధారంగా 50 శాతం సబ్సిడీతో రుణాలు ఇస్తామని ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోమని సంస్థ చైర్మన్ జులై 16వ తేదిన ప్రకటించారన్నారు. కాని ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోమని ప్రకటించి నెలరోజులు గడచినా వెబ్‌సైట్‌లు ఓపెన్ కావడం లేదన్నారు. గీత కార్మికులు కంప్యూటర్ సెంటర్ల చుట్టూ కాళ్ళరిగేలా తిరుగుతున్నారన్నారు. రుణాల పేరుతో గీత కార్మికులను మోసం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. గీతకార్మికుల వైబ్‌సైట్‌లు వెంటనే ఓపెన్ అయ్యేలా చూసి ఒక్కోక్క గీత కార్మికునికి రూ.2 లక్షల చొప్పన రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జన్మభూమి కమిటీ సభ్యుల ప్రమేయం లేకుండా రుణాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ విధానాల వల్ల కల్లు అమ్మకాలు లేక గీత కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రానున్న కాలంలో గీత వృత్తి అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేయాలన్నారు.సమావేశంలో కోమాటి సత్యనారాయణ, దొంగ సత్యనారాయణ, కాగిత రాధాకృష్ణ, పాలా కృష్ణ, మరీదు సత్యనారాయణ, చిటికెన జయ, రాముడు తదితరులు పాల్గొన్నారు.

నేరము-శిక్ష



చవితి ఉత్సవాల్లో నిబంధనలు ఉల్లంఘించరాదు

వెంకటేశ్వరరావు, వన్‌టౌన్ సీఐ

‘ వినాయకచవితి సందర్భంగా ఉత్సవాల నిర్వాహకులు ఖచ్చితంగా నిబంధనలు పాటించాలి. ప్రజలకు ఇబ్బం ది కలిగేలా ఎక్కువ లౌడ్‌స్పీకర్స్ ఉపయోగించరాదు. ఊరేగింపులు, నిమజ్జనం కార్యక్రమం రాత్రి వరకు కాకుండా త్వరగా పూర్తి చేసుకోవాలి. వినాయకుని మండపాల్లో రాత్రి సమయాల్లో తప్పనిసరిగా కమిటీ సభ్యులు నిద్రించాలి. ఉత్సవాల సందర్భంగా అశీల నృత్యాలు, ప్రదర్శనలు నిర్వహించినట్లు తెలిస్తే తగు చర్యలు తీసుకుంటాం. గణేష్ నిమజ్జనానికి ముందు వచ్చే ఊరేగింపు సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకూడదు. విగ్రహం నిమజ్జనానికి వచ్చే ప్రముఖుల సమాచారాన్ని పోలీసులకు తెలియచేయాలి. నిమజ్జన సమయంలో ఏమైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే ఆ కమిటీలే బాధ్యత వహించాల్సి ఉంటుంది. పిల్లలను గణేష్ నిమజ్జన వాహనాలపై ఎక్కించకూడదు. ’

● భీమవరం అర్బన్


నూతనంగా నిర్మాణం చేపట్టిన ఆసుపత్రి భవనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు)

100 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దుతా

నూతన భవనాన్ని దసరా లోగా ప్రారంభిస్తాం : ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరంక్రైం : భీమవరం పట్టణంలోని ఏరియా ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక తయారు చేశామని, అలాగే నూతన భవనంలో అన్ని రకాల వైద్యసదుపాయాలు అందుబాటులోకి తీసుకు వస్తామని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు) అన్నారు. శనివారం ఆసుపత్రిలో జరిగిన అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూ.6 కోట్లతో భీమవరం ఏరియా ఆసుపత్రిని తీర్చిదిద్దామని, ఈ ఆసుపత్రి నిర్మాణం వల్ల అనేక రకాల వైద్యసదుపాయాలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయన్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చిన్నపిల్లల వైద్యులు లేక రోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, త్వరలోనే వైద్యుల నియామకం చేపడతామన్నారు. వచ్చే దసరా లోపుగా నూతన ఆసుపత్రి భవనాన్ని సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభిస్తామని చెప్పారు. ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక తయారు చేసి ప్రభుత్వానికి పంపామన్నారు. ప్రస్తుతం పాత ఆసుపత్రిలో మెడికల్ జనరల్ స్టోర్ మార్పు కోసం ఆసుపత్రి కమిటీ నిర్ణయం తీసుకుందన్నారు. అభివృద్ధి కమిటీ చైర్మన్ మామిడిశెట్టి ప్రసాద్, సూపరింటెండెంట్ ఎం.వీరాస్వామి, అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మోటార్‌సైకిల్ ఢీకొని విద్యార్థినికి గాయాలు

భీమవరంక్రైం : సైకిల్‌పై వెళుతున్న విద్యార్థినిని మోటార్‌సైకిల్ ఢీకొన్న ప్రమాదంలో ఆమె తలకు తీవ్ర గాయాలయ్యాయి.ఉండి రోడ్డులో చుక్కా శ్రీను కుమార్తె నీలిమ కళాశాల నుంచి ఇంటికి వెళుతున్నది. సాయంత్రం సమయంలో వెనుక నుంచి మోటార్‌సైకిల్ నీలిమ సైకిల్‌ను ఢీకొనడంతో ఆమె తలకు తీవ్ర గాయాలయ్యాయి.స్థానికుల సహాయంతో ఆమెను ఆసుపత్రికి తరలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టుటౌన్ ఎస్ఐ వీరవెంకటేశ్వరరావు తెలిపారు.


సమన్వయ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పేదప్రజలందరికీ జీ+3లో ఇళ్ళు

గృహ నిర్మాణాలపై ప్రతిపక్షం అపోహలు సృష్టించడం దారుణం : ఎమ్మెల్యే

ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం విజయవంతం చేద్దాం

నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం

భీమవరం :దేశంలోనే 9,500 గృహాలు పట్టణ పేదల కోసం నిర్మించే కార్యక్రమం చేపడితే ప్రతిపక్ష వైసీపీ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ అపోహలు కలిగించి అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని నియోజకవర్గ టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం భీమవరం ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు) అధ్యక్షత వహించారు.గృహనిర్మాణంపై ప్రతిపక్షం చేసిన ఆరోపణలను ఖండిస్తూ సమావేశం తీర్మానించింది. దిరుసుమర్రు రోడ్డులో పూర్తయిన వంతెనకు తక్షణమే అప్రోచ్ రోడ్డు ఏర్పాటు చేసి ప్రాథమికంగా రాకపోకలకు అవకాశం కల్పిస్తే ట్రాఫిక్ సమస్య కొంత తగ్గుతుందని ప్రకటించారు.వచ్చే నెలలో ఇంటింటి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం నిర్వహించాలని, తేదీలు ప్రకటించిన తరువాత ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్ణయించారు.

వీరవాసరం ఎంపీపీ, జడ్పీటీసీల దౌర్జన్యవైఖరికి ఖండన

వీరవాసరం మండలంలో ఎంపీపీ, జడ్పీటీసీ ప్రభుత్వ పథకాలను విమర్శిస్తున్నారని, ఇది సరికాదని సమావేశం అభిప్రాయపడింది. పైగా అధికారులపై దౌర్జన్యపూరితంగా వ్యవహరిస్తున్నారని దీనిని ఖండిస్తూ సమావేశం తీర్మానించింది. ప్రభుత్వ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ప్రభుత్వాన్ని విమర్శించడం పట్ల నిరసన తెలిపారు.రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెంటే పార్థసారధి, ఏఎంసీ చైర్మన్ కోళ్ళ నాగేశ్వరరావు, మునిసిపల్ వైస్‌చైర్మన్ ముదునూరి సూర్యనారాయణరాజు, సమన్వయ కమిటీ సభ్యుడు గాదిరాజు సత్యనారాయణరాజు (బాబు),పట్టణ టీడీపీ అధ్యక్షుడు తోట భోగయ్య, కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు


సామర్థ్య నైపుణ్యతపై వివరిస్తున్న ఎస్.వసంతలక్ష్మి

డిగ్రీ కళాశాలలో మదర్ థెరిస్సా జయంతి

వీరవాసరం : మదర్‌థెరిస్సా జయంతి పురస్కరించుకుని శనివారం వీరవాసరం డిగ్రీ కళాశాలలో జయంతి వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌వీ రంగారావు మదర్‌థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మదర్‌థెరిస్సా 45 సంవత్సరాల పాటు మిషనరీ ఆఫ్ ఛారిటీ పేరుతో రోగగ్రస్తులకు, అనాథలకు, మరణశయ్యపై ఉన్న వారికి పరిచర్యలు చేశారని, సేవాధృక్పథంతో ఆమె ప్రపంచానికే మార్గదర్శకులయ్యారన్నారు.వుమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో వుమెన్ ఈక్విలటీ డే నిర్వహించారు. ఉల్లంపర్రు మాంటిస్సోరి స్కూల్ ప్రిన్సిపాల్ వసంతలక్ష్మి విద్యార్థినులకు సామర్థ్య నైపుణ్యతను ఎలా తీర్చిదిద్దుకోవాలో తెలియచేశారు. గీతాకుమారి,ఉమామహేశ్వరి,డాక్టర్ రామబాబు పాల్గొన్నారు.

కొప్పురావూరి యోగయ్యకు సతీవియోగం

భీమవరం అర్బన్ : భీమవరం కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కొప్పురావూరి యోగయ్య సతీమణి పుష్పవతి శుక్రవారం రాత్రి మరణించారు. ఈమె భర్తతో కలిసి పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పుష్పవతి మరణం పట్ల కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏవీ కృష్ణారావు, కార్యదర్శి శివప్రసాదరావు,ఉపాధ్యక్షుడు సింగంశెట్టి చినవెంకటేశ్వర్లు, కోట రామయ్య, గునుపూటి తిరుపతిరావు, గొంట్ల అల్లూరి సత్యనారాయణ, పీవీ చలపతిరావు, ఎస్.గుప్త, బొక్కా శ్రీనివాస్, రామ్మోహన్‌రావు,ప్రసాదరావు, దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

భీమవరం :	99854 11550
,, రూరల్ :	94414 48581
,, టౌన్ :	94406 25154
,, క్రైం :	98665 93356
,, అర్బన్ :	99481 40404
వీరవాసరం :	98667 41833

సినిమా గైడ్ :

వీరవాసరం :
వీరహనుమాన్ లై
రామకృష్ణ (కొణితివాడ) జయజానకీ నాయక

శ్రీవారి ఆలయం కిటకిట

ద్వారకా తిరుమల : వేంకటేశ్వరస్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. శ్రీవారిని దర్శించుకునే భక్తులకు ఉచిత అన్నదాన ప్రసాదం అందజేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేండ్ర త్రినాథరావు పర్యవేక్షించారు.



నేరము శిక్ష



నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు

ఐ.వీర్రాజు, ఎస్ఐ, ద్వారకాతిరుమల

"హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే 177(19) సెక్షన్, సీటుబెల్ట్ ధరించకుంటే 177 (20) సెక్షన్, ద్విచక్ర వాహనాలపై ట్రిబుల్‌రైడింగ్ చేస్తే 177 (21) సెక్షన్ ప్రకారం కేసు నమోదు చేసి రూ.200 జరిమానా విధిస్తారు. కాలేజీల్లో విద్యార్థులు ఈవ్‌టీజింగ్‌లకు పాల్పడితే చట్టపరమైన, కఠిన చర్యలు తీసుకుంటాం. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు తారసపడితే పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి. విద్యార్థులు ఎటువంటి నేరాలకు పాల్పడకుండా సన్మార్గంలో విద్యనభ్యసించాలి.. కేసు నమోదైతే జీవితం నాశనమవుతుంది.."

● ద్వారకా తిరుమల

నిమ్మకాయల ధరలు : ద్వారకాతిరుమల

నిన్నటి ధర	కనిష్ఠం	గరిష్ఠం
ఒక కేజీ	15.00	25.00
50 కేజీల బస్తా..		
	750	1250

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నల్లజర్ల	: 98667 44751
గోపాలపురం	: 94410 52929
ద్వారకాతిరుమల	: 99511 78597
దేవరపల్లి	: 94404 02036

సినిమా గైడ్

దేవరపల్లి :	
త్రినాథ్	అర్జున్ రెడ్డి
రామనాథ్	జయ జానకీ నాయకా
యర్నగూడెం :	
నల్లజర్ల :	
శ్రీనివాస	అర్జున్ రెడ్డి
అనంతపల్లి :	
అన్నపూర్ణ	అర్జున్ రెడ్డి



అనంతపల్లిలో పూజలు చేస్తున్న మహిళలు



జగన్నాథపురంలో ఏర్పాటు చేసిన గణనాథుని భారీ విగ్రహం

వైభవంగా చవితి ఉత్సవాలు

నల్లజర్ల : వినాయక చవితి ఉత్సవాలు నల్లజర్ల మండలంలో ఘనంగా ప్రారంభించారు. వాడవాడల గణనాథుడి విగ్రహాలు ఏర్పాటు చేసి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ప్రధానంగా యువత మరింత ఆసక్తితో ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. శుక్రవారం ప్రారంభమైన ఈ ఉత్సవాలు మూడు నుంచి ఐదు రోజులు చేసేందుకు ప్రోగ్రామ్‌ను ఏర్పాటు చేశారు. కొన్ని గ్రామాల్లో శుక్రవారమే తీన్‌మార్ డప్పులతో మేళతాళాలతో గణనాథుడి విగ్రహాన్ని ఊరేగించారు.

లడ్డూ వేలం నిర్వహించిన జడ్పీ చైర్మన్

నల్లజర్ల దక్షిణపు వీధి యూత్ ఆధ్వర్యంలో స్థానిక రామాలయం వద్ద గణనాథుడికి ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ ఉత్సవాలకు వచ్చిన జడ్పీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు అక్కడ ఉన్న లడ్డూను వేలం వేయగా భక్తుడు గొట్టిముక్కల వెంకట సుబ్బారావు 11వేల రూపాయలకు కైవసం చేస్తున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ యలమాటి శ్రీనివాసరావు, ఆలపాటి రామకృష్ణ, మర్ని దుర్గారావు, గొట్టిముక్కల వేణు, దక్షిణపువీధి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ద్వారకా తిరుమల మండలంలో : మండలంలో వినాయక చవితి వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మండలంలో వీధివీధి నాగణపతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రతి గ్రామాల్లో భారీ విగ్రహాలను ఏర్పాటు చేశారు. విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో ఆయా గ్రామాల్లో వినాయకుని విగ్రహాలను దర్శించుకుని తరించారు. ప్రతి ఇంటిలో వినాయక చవితి వేడుకలను వైభవంగా నిర్వహించుకున్నారు.

వేంకటేశ్వరస్వామి అన్నదాన కార్యాలయానికి అనంతపల్లికి చెందిన వ్యక్తి 250 కేజీల పటిక వినాయక విగ్రహాన్ని అందజేశారు. వినాయక చవితి సందర్భంగా పటిక వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి హారతులిచ్చారు.

దేవరపల్లి మండలంలో : వినాయక ఉత్సవాల సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో ఈ ధపా బాలగణపతుల ఏర్పాటు ఎక్కువగా జరిగింది. ప్రతి గ్రామంలో బాలబాలికలు చిన్నచిన్న మట్టి వినాయక ప్రతిమలను తయారు చేసి వాటికి పూజలు చేయడమే కాకుండా గణపతి నవరాత్రులు చేసేందుకు ప్రతి రోజూ నైవేద్యాలు, చిన్నపిల్లలతో ఆటపాటలు నిర్వహిస్తున్నారు.

గోపాలపురం మండలంలో : వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని మండలంలోని జగన్నాథపురంలో భారీ గణనాథుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ విగ్రహానికి భక్తులు ఉదయం, సాయంత్ర వేళల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మండలంలోని వాడవాడల్లో ఉత్సవ కమిటీ విగ్రహాలను ఏర్పాటు చేసి వేడుకలను జరుపుకుంటున్నారు.

నాలుగు రోడ్ల కూడలిలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు

ద్వారకా తిరుమల : ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా ఆర్ అండ్‌బీ అధికారుల సూచనల మేరకు బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ద్వారకా తిరుమల నాలుగు రోడ్ల కూడలిలో ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. ద్వారకా తిరుమలలో రోడ్డు విస్తరణలో భాగంగా అంబేద్కర్ విగ్రహాన్ని స్థానికంగా ఉన్న రామాలయం వద్ద ఉంచారు. అయితే శుక్రవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు విగ్రహాన్ని పడవేసి కుడిచేయిని ధ్వంసం చేశారని దళితులు రాస్తారోకో చేపట్టారు. సమాచారం తెలుసుకున్న టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, ఎస్ఐ ఐ.వీర్రాజు సంఘటనా స్థలానికి చేరుకుని దళితులతో సంప్రదించారు. ఎంపీపీ వడ్లపూడిప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు మొగతడకల శ్రీనివాసరావు సంఘటనా స్థలానికి చేరుకుని దళితులతో సంప్రదింపులు చేశారు. స్థానిక ఆంధ్రాబ్యాంకు వద్ద నాలుగురోడ్ల కూడలిలో విగ్రహాన్ని పెట్టాలని దళితులు కోరారు. దళితుల కోరిక మేరకు విగ్రహాన్ని నాలుగు రోడ్ల కూడలి వద్ద పెట్టారు. అనంతరం టీడీపీ, దళిత నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. సాయంత్రం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెలికాని సోంబాబు, సీనియర్ నాయకుడు గంటా బాబ్జీ మాట్లాడారు. అంబేద్కర్ విగ్రహాన్ని నాలుగు రోడ్ల కూడలిలో పెట్టిస్తామని దళితులకు హామీ ఇచ్చారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ ఐ.వీర్రాజు తెలిపారు. ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు తెలిపారు. సమాచారం తెలుసుకున్న డీఎస్పీ జి.వెంకటేశ్వరరావు, భీమడోలు ఇన్‌ఛార్జి సీఐ దుర్గాప్రసాద్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో సిర్రా భరత్, కూనపాముల రామారావు, మద్దాల వెంకటేశ్వరరావు, రవి, సుబ్బారావు, కె.వెంకన్న పాల్గొన్నారు.



నాలుగు రోడ్ల కూడలిలో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద ఎమ్మెల్యే

వర్కుషాపులో ఏకేఆర్‌జీ విద్యార్థుల ప్రతిభ

నల్లజర్ల : తాడేపల్లిగూడెం నిట్ క్యాంపస్‌లో స్టార్టప్ ఇండియా, ఐబీ హెచ్ యూబీఎస్ సాంకేతిక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వర్కు షాపులో ఏకేఆర్‌జీ విద్యార్థులు 30మంది ప్రతిభ సాధించినట్టు ప్రిన్సిపాల్ చలపతి పేర్కొన్నారు. విద్యార్థులను శనివారం ఏకేఆర్‌జీ విద్యా సంస్థల చైర్మన్ చావా రామకృష్ణ అభినందించారు.



చావా రామకృష్ణతో విద్యార్థులు



కాకినాడలో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, రాజమహేంద్రవరం ఎంపీ మురళీ మోహన్ పాల్గొన్నారు. టీడీపీని అత్యధిక మెజీర్టీతో గెలిపించాలని కోరారు.
- దేవరపల్లి



యర్నగూడెంలో మొక్కలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

దేవరపల్లి : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎంపీపీ శ్రీకాకుళపు వెంకటనర్సింహారావు తెలిపారు. మండలంలోని యన్నగూడెంలో పార్డు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కలను ఆయన నాటారు. పర్యావరణ పరిరక్షణకు ఫ్రిజ్‌లు, ఏసీల వాడకాన్ని ప్రతి ఒక్కరూ తగ్గించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా స్వీకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పార్డు సభ్యులు వీర్రాజు, వెంకటేశ్వరరావు, సుబ్బారావు పాల్గొన్నారు.

శ్రీవారి సన్నిధిలో దివ్య దర్శనం భక్తులు

ద్వారకాతిరుమల : పేదలు పుణ్యక్షేత్రాలను ఉచితంగా దర్శించుకునేలా దివ్యదర్శనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా శ్రీకాకుళం జిల్లా జులుమూరు మండలానికి చెందిన 160మంది భక్తులు నాలుగు ఆర్టీసీ బస్సుల ద్వారా ద్వారకా తిరుమలకు చేరుకున్నారు. దివ్యదర్శనం భక్తులకు ఆలయ అధికారులు సాదరంగా స్వాగతం పలికి శ్రీవారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం శ్రీవారి చిత్రపటాలను, ప్రసాదాలను ఏఈవో దుర్గారావు అందజేశారు. అనంతరం దేవాలయంలో ఉన్న ఉప దేవాలయాలను దర్శించి బయల్దేరారు.

'మదర్ థెరిస్సా సేవలు చిరస్మరణీయం'

గోపాలపురం : ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ మదర్ థెరిస్సా చేసిన సేవలు చిరస్మరణీయమని రాజంపాలెం గ్రామంలోని నవోదయ ఇంగ్లీషు మీడియం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.కె.ఖాదర్‌బీ అన్నారు.శాంతి దూత మదర్ థెరిస్సా 107వ జయంతిని పాఠశాల ఆవరణలో శనివారం నిర్వహించారు. మదర్ థెరిస్సా తన జీవితకాలాన్ని అంతా సేవకే వినియోగించారన్నారు. అటువంటి వ్యక్తిని అంతా ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టెన్త్, ఇంటర్‌లో చేరేందుకు దరఖాస్తుల ఆహ్వానం

గోపాలపురం : స్థానిక హైస్కూల్లో అపోస్ అడ్మిషన్ల దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు హెచ్‌ఎం బి.జోసఫ్ తెలిపారు. 14 ఏళ్ల వయస్సు వారు ఎవరైనా టెన్త్, ఇంటర్‌లో చేరడానికి అర్హులన్నారు.ఆసక్తి గలవారు వయస్సు నిర్ధారణ పత్రం, ఆధార్, రేషన్ కార్డు, కులధ్రువీకరణ పత్రం, పాస్‌పోర్టు సైజు ఫొటోతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 31వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని జోసఫ్ తెలిపారు.

దూబచర్ల సంఘమిత్రలో వనం-మనం

నల్లజర్ల : దూబచర్ల సంఘమిత్ర హైస్కూల్లో వనం-మనం కార్యక్రమంలో భాగంగా శనివారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ రేంజ్ అధికారి సి.హెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. అదే విధంగా అటవీ సంపదను కాపాడుకోవడం మనందరి బాధ్యత అన్నారు. అనంతరం జరిగిన మదర్ థెరిస్సా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ అంబటి శ్రీనివాసరావు, అటవీ శాఖ సిబ్బంది మోహర్‌బాబా, కోటేశ్వరరావు పాల్గొన్నారు.



మొక్కను నాటుతున్న డిప్యూటీ రేంజ్ అధికారి శ్రీనివాస్


పట్టెన్నపాలెంలో ర్యాలీ

పట్టెన్నపాలెంలో ఎక్సైజ్ అధికారుల అవగాహన ర్యాలీ

జంగారెడ్డిగూడెం టౌన్ : నాటు సారా, బెల్టుషాపుల నిర్వహణపై పట్టెన్నపాలెం గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించినట్టు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ బి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిప్యూటీ కమిషనర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఏలూరు, వైబీ భాస్కరరావు ఆదేశాల మేరకు మద్యం తాగడం వల్ల కలిగే నష్టాలను గ్రామస్థులకు వివరించి, ర్యాలీ నిర్వహించామన్నారు. కార్యక్రమంలో సబ్‌స్పెక్టర్ ఆర్.సత్యవతి, సిబ్బంది పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలను నెరవేరుద్దాం

కౌన్సిల్ సమావేశంలో సమస్యల పరిష్కార తీర్మానాలు ఆమోదం

జంగారెడ్డిగూడెం : సొంతింటి కలను నెరవేర్చుకునేందుకు వేలాది మంది పేదలు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారని, ఎన్నో దఫాలుగా అనేక మంది ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని అయితే అవి ఆన్‌లైన్‌లో నమోదయ్యాయో లేదో అర్థం కాని పరిస్థితి నెలకొందని సమావేశంలో కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. శనివారం కౌన్సిల్ మందిరంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ బంగారు శివలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ప్రతి నెలా జరిగే కౌన్సిల్ సమావేశం కంటే ఈ సమావేశం భిన్నంగా సాగింది. తీర్మానాలు ఆమోదం చేస్తూనే పట్టణంలో ఉన్న సమస్యల పరిష్కారాలపై చర్చ జరిగింది. సమావేశంలో రెండో వార్డు కౌన్సిలర్ చిట్టిబోయిన రామలింగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ గృహ నిర్మాణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారి పేర్లను ఆన్‌లైన్ చేసే సమయం మరో రెండు, మూడు రోజుల్లో ముగియనుందని తెలిపారు. అర్హులందరి పేర్లు జాగ్రత్తగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. దీనిపై టౌన్ ప్లానింగ్ అధికారి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వెంటనే దీనిపై కౌన్సిల్ అందరితో కూర్చుని ఆదివారం లోపు పరిశీలన పూర్తి చేస్తామన్నారు.

● రెండో ప్రధానమైన సమస్య పట్టణాన్ని వేధిస్తున్న విద్యుత్ సమస్య. ఈ సమస్యపై కౌన్సిల్‌లో చర్చ సాగింది. విద్యుత్ శాఖ డీఈ నరసింహమూర్తికు 20 వార్డు కౌన్సిలర్‌లు తమ వార్డు పరిధిలోని సమస్యలను వివరించారు. వాటిని నమోదు చేసుకున్న డీఈ సెప్టెంబర్ 4వ తేదీ కౌన్సిల్ మందిరంలో కౌన్సిలర్‌లు, విద్యుత్ శాఖాధికారులు, లైన్‌మన్‌లతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలపై చర్చించి రానున్న రెండు, మూడు నెలల్లోనే పనులను పూర్తిచేసి వచ్చే వేసవికి ఎటువంటి సమస్యలు లేకుండా చూస్తామన్నారు.

● ఇక మూడో సమస్య పట్టణంలోని పందులు, కుక్కలు, కోతులు బెడదపై కౌన్సిలర్ నంబూరి రామచంద్రరాజు, మరికొంత మంది కౌన్సిలర్‌లు అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనికి స్పందించిన కమిషనర్ సీహెచ్ వెంకటేశ్వరరావు, టీపీవో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మార్కెట్‌లో తిరుగుతున్న పందుల యజమానులతో ఎన్నోసార్లు చర్చించామన్నారు. వీరికి పట్టణ పరిసర ప్రాంతంలో వేరే స్థలాన్ని కేటాయించి సమస్యను పరిష్కరిస్తామన్నారు. నగర పంచాయతీ సాధారణ నిధులు ఎంతున్నాయి..? దేనికి ఖర్చు చేస్తున్నారు అనే విషయంపై మూడేళ్లుగా అడుగుతున్నా ఎటువంటి సమాధానం చెప్పకపోవడంపై కౌన్సిలర్ చింతల వెంకటేశ్వరరావు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. దీనిపై కమిషనర్ ఈ విషయం చైర్‌పర్సన్‌కు మాత్రమే చెబుతామని చెప్పడంతో కౌన్సిలర్‌లతో పాటు చైర్‌పర్సన్ బంగారు శివలక్ష్మి కూడా కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధుల వివరాలు కౌన్సిలర్‌లకు తెలియజేయాలని ఆదేశించారు. ఇక పైపులైన్‌లు లీకేజీ అవుతున్నాయని కౌన్సిలర్ మందపల్లి శివమాధవి తెలిపారు. ఇంకా అనేక సమస్యలపై కౌన్సిలర్లు చర్చించారు. అనంతరం చైర్‌పర్సన్ శివలక్ష్మి మాట్లాడుతూ ఏ వార్డుల్లో అభివృద్ధి పనులు, ఏ రకమైన పనులు చేపట్టినప్పటికీ అధికారులు కౌన్సిలర్‌లకు తెలియజేయాలన్నారు. సాధారణ నిధుల విషయంపై కూడా ప్రతీనెలా కౌన్సిలర్‌లకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌లు, అధికారులు, కో-ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్‌లు (ఇన్‌సెట్‌లో) మాట్లాడుతున్న చైర్‌పర్సన్ బంగారు శివలక్ష్మి

శ్రీవారి సన్నిధిలో పూజలు

జంగారెడ్డిగూడెం : గోకుల తిరుమల పారిజాత గిరి వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో శనివారం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్టు ఆలయ ఈవో ఎంఎస్ఎస్ సంగమేశ్వర శ్మర తెలిపారు. భక్తులకు రామానుజపురం గ్రామానికి చెందిన జొన్నగడ్డల నాగేశ్వర రావు, కృష్ణకుమారి దంపతులు అన్నప్రసాద వితరణ జరిపించారన్నారు.

11 వ వార్డులో డ్రెయినేజీ సమస్యను పరిష్కరించాలి

జంగారెడ్డిగూడెం టౌన్ : డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలోని 11వ వార్డులో మురుగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ నగర పంచాయతీ కమిషనర్‌కు వినతి పత్రం అందజేసినట్టు కార్యదర్శి మునపర్తి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో ఆసుపత్రి వ్యర్థపదార్థాలు డ్రెయినేజీలో కలిసి అక్కడ నివసిస్తున్న ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా డ్రెయినేజీ సమస్యను పరిష్కరించాలని లేనియెడల స్థానిక ప్రజలతో పంచాయతీ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని హెచ్చరించారు. డీవైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు కట్టుంగ సుబ్రహ్మణ్యం, మండల అధ్యక్ష, కార్యదర్శులు గాడి శ్రీనివాసరావు, ఎస్‌కే సుబాని, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం : డీఎస్పీ

జంగారెడ్డిగూడెం టౌన్ : ఆరోగ్యమే మహాభాగ్యమని డీఎస్పీ మురళీకృష్ణ అన్నారు. శనివారం ఎంపీపీ పాఠశాల ప్రాంగణంలో అరుంధతి ధర్మ ప్రచార సమితి, రోటరీ సంయుక్త నిర్వహణలో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా మారుమూల గ్రామాలకు వైద్య అవసరాలను తీర్చడంలో 'ఆశ్రం' కృషి ఆదర్శనీయమన్నారు. గ్రామీణులకు చేరువగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని అర్జుల మురళీకృష్ణ తెలిపారు. ఈ శిబిరం ద్వారా చెవి, ముక్కు, గొంతు, కళ్లు, గుండె, జనరల్, స్త్రీల వ్యాధులు, ఎముకలు వంటి వైద్యసేవలు ఆశ్రం ఆసుపత్రి సిబ్బంది అందించారన్నారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు చల్లారి మాణిక్యాలరావు, జవ్వాజి ఉమా వెంకటేష్, కోశాధికారి ఎస్ఆర్ఎంటీ రెడ్డి, సర్పంచ్ పి.దుర్గాదేవి, సగ్గుర్తి వెంకటేశ్వరరావు, ఆర్గనైజర్ చిటికెన రాంబాబు, ఆశ్రం ఆసుపత్రి పీఆర్వో ఆనంద్, పాఠశాల హెచ్ఎం. నాగేశ్వరరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.


వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న డీఎస్పీ మురళీకృష్ణ

ఘనంగా వినాయక చవితి వేడుకలు

జంగారెడ్డిగూడెం : పట్టణ, మండలంలో శుక్రవారం వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెండో రోజు శనివారం ఉత్సవ పందిళ్లలో వినా యకులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని బస్టాండ్, బైపాస్ ఎస్ఆర్ బంక్, హైస్కూల్, సుబ్బంపేట తదితర ప్రాంతాల్లో భారీ విగ్రహాలను నిలబెట్టారు.


పట్టణంలోని వినాయక విగ్రహం వద్ద భక్తుల పూజలు

ఉపాధి రుణాల్లో అవకతవకలు జరిగాయ్

అధికారులపై కో-ఆప్షన్ సభ్యుడు ఇస్మాయిల్ ఆగ్రహం

జంగారెడ్డిగూడెం : స్వయం ఉపాధి సోపానం రుణాల్లో అవకతవకలు జరిగాయని ఎవరి ఇష్టానుసారంగా వారు రుణాలను ఇస్తుంటే ఇక ప్రజాప్రతినిధులు ఎందుకంటూ మండల కో-ఆప్షన్ సభ్యుడు ఎస్ఎస్ ఇస్మాయిల్ అధికారులపై మండిపడ్డారు. శనివారం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖాధికారులు తమ శాఖాపరమైన పథకాల ప్రయోజనాలను వివరించారు. అనంతరం కో-ఆప్షన్ సభ్యుడు ఇస్మాయిల్ మాట్లాడుతూ అర్హులైన వారికి ఉపాధి రుణాలు ఇవ్వడం లేదంటూ దీనిపై సమాధానం చెప్పాలని ఎంపీడీవో శ్రీదేవిని నిలదీశారు. అనంతరం ఎంపీడీవో శ్రీదేవి మాట్లాడుతూ యూనిట్ల మంజూరులో జన్మభూమి కమిటీ, బ్యాంక్ మేనేజర్‌లతో కలసి యూనిట్లను మంజూరు చేశారని చెప్పడంతో ఇస్మాయిల్‌తో పాటు మరికొంత మంది ప్రజాప్రతినిధులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ రుణాల యూనిట్ల ఎంపికపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎ.పోలవరం సర్పంచ్ నాదెండ్ల కృష్ణ మాట్లాడుతూ సర్పంచ్‌లన్నా, ఎంపీటీసీలన్నా అధికారులకు లెక్కలేకుండా పోయిందన్నారు. గ్రామంలో జరిగే అభివృద్ధి పనులకు కూడా తమను పిలవడం లేదన్నారు. పేరంపేట ఎంపీటీసీ కేఎల్ఎన్ ధనకుమార్ మాట్లాడుతూ మండలంలోని శిథిలమైన ఆరు పాఠశాల భవనాలను కూల్చాలని అనుమతులు ఉన్నా అధికారులు మాత్రం కాలం వెల్లదీస్తున్నారని ఆరోపించారు. మండల పరిషత్ సాధారణ నిధులు ఎంతున్నాయని ఆయన ప్రశ్నించారు. ఆ నిధులను ఎంపీటీసీలకు అప్పగిస్తే తమ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపడతామన్నారు. రామయ్యపేట, రాముడుకుండ కాలనీ పాఠశాల అభివృద్ధికి నిధులు కేటాయించాలనడంతో పాఠశాలకు రూ.30 వేలను కేటాయిస్తూ సమావేశం తీర్మానించింది. జడ్పీటీసీ సభ్యులు శీలం రామచంద్రరావు, వైస్ ఎంపీపీ రాంబాబు, ఎంపీడీవో శ్రీదేవి, తహసీల్దార్ జీవీవీ సత్యనారాయణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పలు శాఖాధికారులు ఉన్నారు.


సమావేశంలో డ్వాక్రా గ్రూపు అధికారులను నిలదీస్తున్న ప్రజాప్రతినిధులు

ఏజెన్సీ ఉపాధ్యాయులకు పదోన్నత షెడ్యూల్ విడుదల చేయాలి

కుక్కునూరు : ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ ఉపాధ్యాయులకు ప్రమోషన్ల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని ఆదివాసీ ఉపాధ్యాయ సంఘం అసోసియేషన్ (ఏటీఏ) జిల్లా నాయకులు కారం దారయ్య డిమాండ్ చేశారు.శనివారం బెస్తగూడె పాఠశాలలో జరిగిన ఆదివాసీ ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడారు.జీవో నెం.3 ప్రకారం ఏజెన్సీలో పదోన్నతులు వెంటనే చేపట్టాలని కోరారు.అలాగే నూతన పింఛను విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతినే కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఉపాధ్యాయులు కట్టం పెంటయ్య, వెంకటేశ్వర్లు, కృష్ణంరాజు, పిట్టా రాధ, సోడె రమాదేవి పాల్గొన్నారు.

మద్ది సన్నిధిలో తమలపాకుల పూజలు

జంగారెడ్డిగూడెం : మద్ది ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం సందర్భంగా భక్తులు తమలపాకులతో అష్టోత్తర పూజలు నిర్వహించారని ఆలయ ఈవో పి.విశ్వనాథరాజు తెలిపారు. ఉదయం 8 గంటలకు స్వామి వారికి పంచామృతాభిషేకం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో మిడియాల రమేష్ బృందం, రావులపాలెం వారిచే 'సీతారామ కల్యాణం' అనే అంశంపై బుర్ర కథ కాలక్షేపం ఆలపించారన్నారు. అనంతరం సత్రంలో సుమారు 800 మంది భక్తులకు అన్నదానం నిర్వహించామన్నారు.

ఒక రోజు ఆదాయం : రూ. 91 వేలు

స్వామి వారి పూజ, దర్శనం టిక్కెట్ల ద్వారా రూ.27,240, స్వామి వారి ప్రసాదాల ద్వారా రూ.30,475, నిత్యాన్నదాన పథకం ద్వారా రూ.25,430, స్వామి వారి చిత్రపటాలు, యంత్రాల ద్వారా రూ. 8,680, మొత్తం కలిపి రూ.91, 825 ఆదాయం వచ్చినట్టు ఆలయ ఈవో తెలిపారు. కార్యక్రమంలో చైర్మన్ యిందుకూరి రంగరాజు పాల్గొన్నారు.

సినిమా గైడ్

జంగారెడ్డిగూడెం :

లక్ష్మి	ఫిదా
సౌభాగ్య	జయ జానకి నాయక
,, స్క్రీన్-2	అనబెలా
శ్రీ పద్మ	నేనే రాజు నేనే మంత్రి
శ్రీ రాజరాజేశ్వరి	లై

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

జంగారెడ్డిగూడెం	: 9603519823
,, టౌన్	: 9866666757
కుక్కునూరు	: 9440255016
వేలేరుపాడు	: 9440242054



జై..జై.. గణేశా..!

ఘనంగా చవితి వేడుకలు

భక్తుల ప్రత్యేక పూజలు


చాగల్లు : గణపతి నవరాత్రి వేడుకులు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. స్థానిక తెలగా సంఘం వినాయకుడి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు లింగాల శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గండ్రోతు సురేంద్రకుమార్, కమిటీ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. వర్తక సంఘం విఘ్నేశ్వరుడు ఆలయంలో పెంజర్ల గణేష్ దంపతులు కలశ స్థాపన పూజల్లో పాల్గొన్నారు.

తాళ్ళపూడి మండలంలో..

తాళ్ళపూడి సాయిబాబా ఆలయంలో రైస్‌మిల్లర్సు అసోసియేషన్ అధ్యక్షుడు సింహాద్రి జనార్దనరావు ఆధ్వర్యంలో బస్టాండు సెంటర్లో గణపతి యువజన సంఘం ఆధ్వర్యంలో మట్టి గణపతితో పలు ప్రాంతాల్లో భారీ వినాయక విగ్రహాలను పోటాపోటీగా ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు. మండలంలో మొత్తం 38 విగ్రహాలను ఏర్పాటు చేయగా అందులో తాడిపూడిలో తిరుమలశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహం భారీ విగ్రహంగా నిలిచింది.

పెరవలి మండలంలో.. చవితి సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి రెండు రోజుల నుంచి భక్తులు పూజలు చేశారు. ప్రత్యేకమైన అలంకరణతో ఆకర్షణీయంగా వినాయకుడి ఆలయాలు తయారయ్యాయి.

ఉండ్రాజవరం మండలంలో.. వినాయక చవితి వేడుకలు మండలంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉండ్రాజవరంతో పాటు మండలంలోని పాలంగి, మోర్త, వేలివెన్ను, కాల్దరి, వడ్డూరు, పసలపూడి, తదితర గ్రామాల్లో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లోని వినాయకుడి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉండ్రాజవరం, మోర్త, తదితర గ్రామాల్లో వినాయకుడి ఊరేగింపు ఘనంగా జరిగింది. పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయకుడి భారీ విగ్రహాలు ఆకట్టుకున్నాయి.



చాగల్లు తెలగా సంఘం గణపతి నవరాత్రి వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన వినాయకుడు



పెరవలిలో..



తాళ్ళపూడిలో..





పెరవలిలో..

చాగల్లు నవరాత్రి వేడుకల్లో

నేటి కార్యక్రమాలు

చాగల్లు : గణపతి నవరాత్రి వేడుకల్లో భాగంగా తెలగా సంఘం కళావేదికపై ఆదివారం రాత్రి 9గంటలకు ఉమాశ్రీ వాణి కళా నికేతన్ రాజమహేంద్రవరం వారిచే భక్త చింతామణి నాటిక ప్రదర్శిస్తారని నిర్వాహకులు తెలిపారు. వర్తక సంఘం కళావేదికపై రాత్రి 9గంటలకు అమృత ఆర్కెస్ట్రా కాకినాడ వారిచే సినీ మ్యూజికల్ నైట్ జరుగుతుంది.

29న చలో గోపాలపురం

విజయవంతం చేయాలి

ఉండ్రాజవరం : ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ఎస్సీల అభివృద్ధి ఉద్యమంగా గుర్తించాలని ఏపీ ఎంఆర్‌పీఎస్ అధికార ప్రతినిధి కొడవటి బుజ్జిబాబు మాదిగ అన్నారు. శనివారం మండలంలోని కాల్దరిలో ఈనెల 29న చలో గోపాలపురం కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ ఆయన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్గీకరణ ఉద్యమంలో అనేక మంది అమరులయ్యారన్నారు. 29న చలో గోపాలపురం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బహిరంగ సభకు మాదిగలంతా తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శెట్టే సుజనరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ ప్రసాద్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో

ఇద్దరికి గాయాలు

పెరవలి : నరసాపురం-నిడదవోలు ఆర్అండ్‌బీ రహదారిపై కాకరపర్రు, తీపర్రు గ్రామాల మధ్యలో ఆటో బోల్తా పడి ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. శనివారం ఉదయం 10 గంటల సమయంలో నిడదవోలు నుంచి నరసాపురం వస్తున్న ఆటో తీపర్రు దాటిన తరువాత రోడ్డుపై ఉన్న గొయ్యిని తప్పించే క్రమంలో బోల్తా పడింది. ఆటోలో ఉన్న ఇద్దరు వ్యక్తులకు గాయాలుకాగా వారిని 108లో చికిత్స నిమిత్తం తణుకు ఏరియా ఆసుపత్రికి తరలించినట్టు తెలిపారు.

వినాయక చవితి వ్రతకల్పం

పుస్తకావిష్కరణ

తాళ్ళపూడి : ప్రతి భక్తుడు వినాయక చవితి వ్రతాన్ని పురోహితులతో పని లేకుండా పూజగావించుకోవడానికి వినాయక చవితి వ్రత కల్పము రచించి ఉచితంగా ప్రతులను భక్తులకు అందజేయడం అభినందనీయమని మాజీ సర్పంచ్ నామన పరమేశ్వరరావు అన్నారు. స్థానిక పురాణ ఉపన్యాసకుడు పరస రాధాకృష్ణ రచించిన వినాయక వ్రతకల్పం పుస్తకాలను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. చవితి సందర్భంగా రచయిత రాధాకృష్ణ వ్రతకల్పాన్ని రచించడానికి చేసిన కృషి భక్తుల పాలిట వరమన్నారు. అనంతరం మండల పరిధిలో అన్ని గ్రామాల్లో ప్రతులను ఉచితంగా పంపిణీ చేశారు.

రాయితీపై పశువుల అందజేత

చాగల్లు : రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ప్రతి నెలా ఆదాయం సంపాదించుకునేలా ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలు అందిస్తుందని మంత్రి కే.ఎస్.జవహర్ అన్నారు. శుక్రవారం స్థానిక పశువుల ఆసుపత్రి వద్ద వెలుగు ప్రాజెక్టు ఆధ్వర్యంలో 12మందికి రాయితీపై పశువులను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. లబ్ధిదారుడు రూ.15 వేలు, ప్రభుత్వం రూ.45 సబ్సిడీతో కలిపి ఒక్కొక్క యూనిట్ రూ.60 వేలు విలువ గల 12యూనిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యువకులకు స్వయం ఉపాధి సోపానం ద్వారా సబ్సిడీ రుణాలు, మహిళలకు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు అందించి ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా ఆదాయం పెంచుకునేలా ప్రభుత్వం సహాయం చేస్తుందని అన్నారు. అనంతరం పశుశులకు దాణా వేసే అజెల్లా కిట్‌లను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కోడూరి రమామణి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఆళ్ళ హరిబాబు, టీడీపీ మండల అధ్యక్షుడు బొడ్డు రాజు, కోడూరి ప్రసాద్, సర్పంచ్‌లు జొన్నకూటి వెంకాయమ్మ, ఉర్ల పద్మావతి, ఉప సర్పంచ్ యండపల్లి వెంకటేశ్వరరావు, అబ్బూరి సీతారాముడు, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పశువుల దాణా పంపిణీ చేస్తున్న మంత్రి

'స్థిరాస్తులకు చట్టభద్రత హక్కులాంటిది'

ఉండ్రాజవరం : స్థిరాస్తులకు చట్టభద్రత హక్కులాంటిదని ఉండ్రాజవరం న్యాయ సేవా కేంద్రం న్యాయవాది కామన మునిస్వామి అన్నారు. శనివారం ఉండ్రాజవరంలో జరిగిన న్యాయ సేవా సలహా కేంద్ర సమావేశంలో ఉచిత సలహాల కోసం వచ్చిన వారితో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఉండ్రాజవరం గ్రామానికి చెందిన సత్యనారాయణ అనే వ్యక్తి అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. పూర్వార్జితపు ఆస్తులను అందరూ కలిసి పంచుకోవాలని వాటాల జాబితా రాసుకుంటే స్థిరాస్థులకు చట్టభద్రత ఉంటుందన్నారు. ఉమ్మడి ఆస్తులను పంచుకొనుటకు కుటుంబ సభ్యులు సహకరించకపోతే న్యాయ స్థానాలను ఆశ్రయించాలన్నారు. మరొక వ్యక్తి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ కులాంతర వివాహం జరిగితే ప్రభుత్వ అధికారులు దృష్టికి తీసుకెళితే ఆర్థిక సహాయం అందుతుందన్నారు. దీనికి మండల తహసీల్దార్‌ను సంప్రదించాలని తెలిపారు.







తిరుగుడుమెట్ట ప్రభుత్వ పాఠశాలలో థెరిస్సా వేషధారణలో ఉన్న విద్యార్థిని వద్ద ప్రతిజ్ఞ.. పెరవలిలో ప్యాడ్‌లు అందిస్తున్న లయన్స్ సభ్యులు..కాల్దరిలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

మదర్ థెరిస్సాను ఆదర్శంగా తీసుకోవాలి

తిరుగుడుమెట్ట(తాళ్ళపూడి) : సమాజ సేవకు జీవితాన్ని అర్పించిన మదర్‌థెరిస్సాను ప్రతీ విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని తిరుగుడుమెట్ట ఎంపీపీయూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీటీ.విల్సన్‌రాజు అన్నారు. మదర్‌థెరిసా 107వ జయంతి వేడుకను ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం థెరిసా వేషధారణలో ఉన్న విద్యార్థిని వద్ద విద్యార్థులంతా సమాజ సేవకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.

పెరవలి మండలంలో.. థెరిస్సా జయంతి సందర్భంగా పెరవలి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ సభ్యులు పాలా వెంకటేశ్వరరావు, పద్మ దంపతులు సహకారంతో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను అందించారు.

చాగల్లు మండలంలో.. తెలగా సంఘం కళావేదిక సమీపంలోని థెరిస్సా విగ్రహానికి ఎస్ఐ ఎం.జయబాబు నివాళులర్పించారు. సేవా సంఘం అధ్యక్షుడు పోలిశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 25 మంది దివ్యాంగులకు దుస్తులు, పండ్లు పంపిణీ చేసి, భోజనాలు ఏర్పాటు చేశారు.

ఉండ్రాజవరం మండలంలో.. కాల్దరిలో ఆదర్శ ఫ్రెండ్‌యూత్ సేవలు అభినందనీయమని జడ్పీటీసీ కొమట్లపల్లి వెంకటసుబ్బారావు అన్నారు. ఆదర్శ ఫ్రెండ్స్ యూత్ వారు మదర్ థెరిస్సాను స్ఫూర్తిగా తీసుకుని చేస్తున్న సేవలను అభినందించారు. ప్రతీ ఒక్కరూ సమాజంలో సేవా కార్యక్రమాలు చేయాలన్నారు. ఆదర్శ ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు యార్లగడ్డ వెంకటరత్నం మాట్లాడుతూ ట్రస్టు ద్వారా గ్రామంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని దీనికి ప్రజా ప్రతినిధులు, ప్రజల సహకరించాలన్నారు. అనంతరం థెరిస్సా విగ్రహానికి నివాళులర్పించారు. ఫ్రెండ్స్ యూత్ సహకారంతో వృద్ధులకు దుస్తులు, విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, వేలివెన్నులో విద్యార్థులకు స్కూల్‌బ్యాగ్‌లు, స్వీట్లు పంపిణీ చేశారు. బుజ్జిబాబు, ప్రవీణ్, కె.శ్రీను, పోతురాజు, వెంకటరత్నం పాల్గొన్నారు.



నేరము-శిక్ష



ఉత్సవ నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

మద్దుకూరి సోమసుందరరావు, రూరల్ ఎస్ఐ

గణపతి నవరాత్రి వేడుకలు నిర్వహించే ఉత్సవ కమిటీలు పోలీసు నిబంధనలకు లోబడి ఉత్సవాలు నిర్వహించుకోవాలి. చవితి పందిర్ల వద్ద రాత్రి పూట తప్పనిసరిగా కమిటీ సభ్యులు పర్యవేక్షించాలి. పరిసర ప్రాంత ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మైక్ ఉపయోగించాలి. రాత్రి 10 గంటల తరువాత మైక్ వాడరాదు. ఊరేగింపులలో అశ్లీల నృత్యాలు ఏర్పాటు చేయరాదు. మసీదులు, ఇతర మత సంస్థల వద్ద నవరాత్రి ఉత్సవాలకు అనుమతులు అందించలేదు. ఎవరైనా ఏర్పాటు చేసినట్టయితే ఏ ఒక్కరికి ఇబ్బంది కలగకుండా, మనోభావాలు దెబ్బ తినకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. నిమజ్జనానికి ముందుగా సమాచారం ఇవ్వాలి.

● కొవ్వూరు

విఘ్ననాయకుడికి విశేష పూజలు

కొవ్వూరు : విఘ్న నాయకుడికి పట్టణంలోని పలు ప్రాంతాల్లో విశేష పూజలు నిర్వహించారు. వినాయక చవితి వేడుకల్లో భాగంగా పట్టణంలోని వివిధ వార్డుల్లో నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. పిల్లలు, పెద్దలు వినాయక చవితిని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవాలను పురస్కరించుకుని ఆయా ఆలయాల వద్ద పందిర్లు వేసి విద్యుత్ దీపాలతో అలంకరించి ఉత్సవ మూర్తులకు పూజలు, అభిషేకాలు, అర్చనలు, హోమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు వినాయకుడిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మెరకవీధి వాటర్ ట్యాంక్ 23వ వార్డులో, 5వ వార్డులోనూ, 17, 18 అడుగుల భారీ విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఫ్యాక్టరీ రోడ్డులోని రెల్లిపేట, లాంచీల రేవు, 12 వార్డు రామాలయం, గోనెమడతల వారి వీధి, సత్యవతినగర్, మునిసిపల్ గ్రౌండ్ గాయత్రి థియేటర్, సుబ్రహ్మణ స్నానఘట్టంలో మత్స్యకార సొసైటీ ఆధ్వర్యంలో భారీ వినాయక ప్రతిమలను ఏర్పాటు చేశారు. మంత్రి కెఎస్.జవహర్, మునిసిపల్ చైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి, సుబ్బరాయచౌదరి దంపతులు, పొట్రు శ్రీనివాసరావు వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.







కొవ్వూరులో..



తాళ్ళపూడిలో..

మదర్ థెరిస్సా జయంతి వేడుకలు

కొవ్వూరు టౌన్ : మదర్ థెరిస్సా 107వ జయంతి వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మెయిన్ రోడ్డులోని విజయ విహార్ సెంటర్‌లో మదర్ థెరిస్సా హోమ్ నిర్వాహకులు, లయన్స్ క్లబ్, ఆర్యవైశ్య సంఘం సంయుక్తంగా జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. లయన్స్ క్లబ్ సభ్యుడు కంఠమణి రామకిషోర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మదర్ థెరిస్సాకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాళం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా హోమ్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాళం శ్రీనివాసరావు ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన దుప్పట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మద్దుల వీర వెంకట సత్యనారాయణ పంపిణీ చేశారు. కార్యక్రమంలో యనమదుల సుబ్రహ్మణ్యం, వైస్ ఎంపీపీ మద్దిపాటి సత్యనారాయణ, కె.కిషోర్, మట్టే నారాయణమూర్తి, నాళం శ్రీనివాసరావు, ముళ్లపూడి కాశీ, ఆర్య వైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు గ్రంధి వీరభద్రస్వామి, బూరుగుపల్లి వెంకటేశ్వరరావు, బీజేపీ పట్టణ కార్యదర్శి సలాది సందీప్‌కుమార్, వాసవి క్లబ్ అధ్యక్షుడు గ్రంధి ప్రవీణ్, కుమారదేవం సర్పంచ్ యండపల్లి రమేష్‌బాబు, వలివేటి ప్రసాద్, కొల్లేపర శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



థెరిస్సా హోమ్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

చిన్నాయిగూడెం బస్సును పునరుద్ధరించాలి

పెనకనమెట్ట(కొవ్వూరు) : రాజమండ్రి-పెనకనమెట్ట మీదుగా చిన్నాయిగూడెం బస్సు సర్వీసును పునరుద్ధరించాలని గ్రామస్థులు ఆందోళన చేపట్టారు. శనివారం పెనకనమెట్ట ఉపసర్పంచ్ ముత్యాల రాంబాబు ఆధ్వర్యంలో గ్రామస్థులు ఆర్టీసీ డిపోకు చేరుకుని మేనేజర్ కృష్ణకు వినతిపత్రం అందజేశారు. పెనకనమెట్ట గ్రామం మీదుగా 40 సంవత్సరాలుగా రాజమండ్రి-చిన్నాయిగూడెం బస్సు నడుస్తుందని ఈ సర్వీసు నిలిపివేయడంతో గ్రామీణ ప్రాంతాల నుంచి జూనియర్ కళాశాలకు వచ్చే విద్యార్థులు సుమారు 30మంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పెనకనమెట్ట, కొత్తపేట గ్రామాల ప్రజలు విద్యార్థుల సౌకర్యార్థం రాజమండ్రి-చిన్నాయిగూడెం సర్వీసు ఉదయం 9గంటలకు కొవ్వూరు వైపు సాయంత్రం 5 గంటలకు చిన్నాయిగూడెం వైపు నడపాలని కోరారు. దీనిపై మేనేజర్ మాట్లాడుతూ సర్వీసు పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామన్నారు.

'టీచర్లు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు'

కొవ్వూరు : కొవ్వూరు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులపై ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు డీవీ.బాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల23న స్కూల్‌అసెంబ్లీ జరుగుతున్న సమయంలో పదో తరగతి విద్యార్థి మరపట్ల గంగాధర్‌పై పీఈటీ మాస్టర్ భాస్కర్ తల పట్టుకుని గుంజాడు. దీంతో విద్యార్థి నిలదీయంతో ఉపాధ్యాయులంతా కలిసి టీసీ అందించారన్నారు. స్నేహితుడికి టీసీ ఇవ్వడంతో అదే తరగతి చదువుతున్న వి.దుర్గా ప్రసాద్ 24న పాఠశాల మైదానంలో పురుగుల మందు తాగి ఆత్మాహత్యాయత్నానికి పాల్పడ్డాడన్నారు. దీనిపై పీఈటీ బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు.



ఆర్టీసీ సమాచారం..

- ఉదయం 8గంటలకు కొవ్వూరు-ఇచ్ఛాపురం(డీలక్స్ సర్వీసు వయా విశాఖ, టెక్కలి)
- రాత్రి 7-15కు కొవ్వూరు-హైదరాబాద్,(బీహెచ్ఈఎల్) రిజర్వేషన్ సౌకర్యం కలదు.
- ఉదయం 5-15కు, మధ్యాహ్నం 2-15కు కొవ్వూరు నుంచి విజయవాడ
- ఉదయం 7-20కు, కొవ్వూరు-భద్రాచలం
- ఆర్టీసీ ఎంక్వయిరీ.. 08813-231514



కాపవరంలో చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న సర్పంచ్ మహ్మద్

ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలి

కాపవరం (కొవ్వూరు) : తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా ఎంఆర్ వ్యాక్సిన్ వేయించి తట్టు, రూబెల్లా వ్యాధుల నుంచి రక్షణ కల్పించాలని సర్పంచ్ అమర్ జహాబేగ్‌మహ్మద్ అన్నారు. శనివారం కాపవరం పంచాయతీలో సర్పంచ్ ఆధ్వర్యంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. 7వ వార్డులో పెన్నాడ వీర్రాజు ఇంటి నుంచి బత్తిన సూర్యావతి ఇంటి వరకు రూ.11 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గోవర్ధనగిరిమెట్టలో ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పిక్కిరెడ్డి సుబ్బారాయుడు భార్య లక్ష్మికి చంద్రన్న బీమాలో మంజూరైన రూ.30 వేలు మంజూరు పత్రాలను సర్పంచ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కె.మహాలక్ష్మయ్య, వార్డు సభ్యులు హసీనా బేగం, కె.రాజామణి, తదితరులు పాల్గొన్నారు.

792 మందికి ఇంటర్వ్యూలు

కొవ్వూరు : మండల పరిషత్ కార్యాలయంలో శనివారం దొమ్మేరు బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిధిలో 792మంది అభ్యర్థులకు సోపానం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీపీ వాడవెల్లి రాజ్యలక్ష్మి బ్యాంకు అధికారులు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. దొమ్మేరు, పెనకనమెట్ట, నందమూరు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో అభ్యర్థులు రావడంతో క్యూలైన్‌లు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాము పాల్గొన్నారు.



ఇంటర్వ్యూలకు హాజరైన అభ్యర్థులు

కాకినాడలో మంత్రి జవహర్ ఎన్నికల ప్రచారం

కొవ్వూరు : కాకినాడ కార్పొరేషన్‌లో ఎక్సైజ్ మంత్రి టీడీపీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. 19,.34,37వార్డు అభ్యర్థులకు మద్దతుగా వార్డుల్లో ఇంటింటికి తిరిగి టీడీపీ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను తెలిపారు. టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మంత్రితో పాటు మంత్రి అయ్యన్నపాత్రుడు, నాయకుడు పసలపూడి బోసు పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న మంత్రి జవహర్, ఎంపీ మురళీమోహన్

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

కొవ్వూరు	: 94900 86600
తాళ్లపూడి	: 94410 87274
చాగల్లు	: 94404 15499

సినిమా గైడ్

కొవ్వూరు :	
గాయత్రి	జయ జానకి నాయక
అనన్య	లై, నేనే రాజు.. నేనే మంత్రి
చాగల్లు :	
వెంకటకృష్ణ	అర్జున్ రెడ్డి
వెంకట్రామా	ఆనందో బ్రహ్మ



గణేష్ మహరాజ్‌కీ జై!

నిడదవోలు : జై బోలో గణేష్ మహరాజ్‌కీ జై.. అంటూ భక్తులు విఘ్న నాయకుడిని భక్తి ప్రపత్తులతో కొలిచారు. వినాయక చవితిని పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలోని గణేష్ చౌక్ సెంటర్, పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద, గౌడ వీధి, గాంధీనగర్, రాయిపేట, ఇందిరానగర్, బసివిరెడ్డిపేట, గాంధీబొమ్మసెంటర్ వినాయక గుడి, రైల్వే స్టేషన్ రోడ్డులోని వరిసిద్ధి వినాయక ఆలయం వద్ద, ఎన్టీఆర్ కాలని, వైఎస్సార్ కాలనీల్లో వినాయక ఆలయాల్లోను వినాయక చవితి పందిళ్ళ వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆకట్టుకున్న మట్టి వినాయకుడు..

ఉదయం నుంచి వినాయక చవితి వ్రత కథ, అష్టోత్తర సహస్ర నామావళి, ధూపసేవ, అఖండ హారతి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని గణేష్ చౌక్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విగ్రహం పెద్ద విగ్రహం కావడంతో ప్రజలు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. పొట్టి శ్రీరాములు బొమ్మ వద్ద ఏర్పాటు చేసిన రంగులు లేని పూర్తిగా మట్టితో తయారు చేసిన ఎకో గణపతి పలువురిని విశేషంగా ఆకర్షించింది.

పట్టణంలోని గణేష్ చౌక్ సెంటర్‌లోని పూజా గణపతి కుమారస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన పద్నాలుగు అడుగుల భారీ గణేష్ విగ్రహం వద్ద నులకా బాబూరావు సహకారంతో అందజేసిన సుమారు ముప్పై వేల రూపాయల విలువైన వినాయక ఆకారంలో ఉన్న 150 కేజీల భారీ వినాయక లడ్డూ పలువురు భక్తులను విశేషంగా ఆకర్షిస్తోంది. నిడదవోలులో ఏర్పాటు చేసిన వినాయక చవితి పందిళ్ళలో ఏర్పాటు చేసిన విగ్రహాలలో కెల్లా భారీ విగ్రహం, భారీ లడ్డూ గణేష్ చౌక్ సెంటర్‌లోని పూజా గణపతి కుమారస్వామి ఆలయం వద్ద ఉండడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకొంటున్నారు.


గణేష్ చౌక్ సెంటర్‌లో


కలవచర్లలో..

కలవచర్లలో భారీ వినాయక విగ్రహం..

కలవచర్ల (నిడదవోలు రూరల్) : విఘ్నాలు తొలగించే వినాయక మమ్మును చల్లగ చూడవయ్యా అంటూ పలువురు భక్తులు గణనాథుని వేడుకున్నారు. మండలంలో వాడవాడలా వెలసిన ఉత్సవ మండపాల్లో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడికి శుక్రవారం వినాయక చవితిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలవచర్లలో సాయిగణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 12అడుగుల భారీ విగ్రహం భక్తులను అలరిస్తుంది. శనివారం నిర్వహించిన ప్రత్యేక పూజల్లో వ్యాపారవేత్త సత్తివేణు మాధవరెడ్డి, ఎంపీపీ మన్యం సూర్యనారాయణ పాల్గొన్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. నవ రాత్రులను పురస్కరించుకుని 9 రోజులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్టు ఉత్సవ కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో బోనేపల్లి సుబ్బారావు, నిచ్చెనకోళ్ళ సాయిబాబా, పల్ల రవికుమార్, భువనగిరి భాస్కరరావు, నాగేశ్వరరావు, నాయుడు లక్ష్మణరావు, ఎస్‌కె.సాహెబ్ పాల్గొన్నారు.


పొట్టి శ్రీరాములు బొమ్మ వద్ద మట్టి వినాయకుడు

నేరము–శిక్ష



చోరీల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కె.గంగాధర్, ఎస్‌ఐ ఉండ్రాజవరం

"ప్రజలు ఇంటిని విడిచి దూర ప్రాంతం వెళితే తప్పనిసరిగా తమకు తెలియజేయాలి. గ్రామాల్లో దొంగతనాలు ఎక్కువగా తాళాలు వేసి ఉన్న ఇళ్లలోనే జరుగుతున్నాయి. ఇటీవల తమ శాఖ ఇంటికి తాళం వేసిన వారి కోసం ఒక యాప్‌ను కూడా రూపొందించింది. దూర ప్రాంతాలకు వెళ్లే వారు తమకు తెలియజేస్తే ఆ ఇంటి పై తమ సిబ్బంది వాచ్ చేస్తారు. వాహనదారులు లైసెన్స్‌లు లేకుండా ప్రయాణిస్తే జరిమానాలు విధిస్తాం. హెల్మెట్ లేని వారికి కూడా జరిమానాలు విధిస్తాం. రోడ్డుపై ప్రయాణించే వారు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి."

● ఉండ్రాజవరం

● రేపు 'సోపానం' ఇంటర్వ్యూలు

నిడదవోలు : పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో సోమవారం వివిధ కార్పొరేషన్ల సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లబ్ధిదారులకు ఉదయం9గంటల నుంచి ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని కమిషనర్ జి.కృష్ణ మోహన్ తెలిపారు.

● జనసేన సేవా కార్యక్రమాలు

నిడదవోలు : జనసేన పిలుపు మేరకు పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని నిడదవోలు కార్యవర్గం తెలిపింది. కార్యకర్తలంతా పాల్గొనాలని కోరారు.

● 31న మునిసిపల్ సమావేశం

నిడదవోలు : పురపాలక సంఘ కార్యాలయంలో ఈనెల 31న కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించనున్నారు. సమావేశానికి కౌన్సిల్ సభ్యులంతా హాజరు కావాలని మునిసిపల్ చైర్మన్ కృష్ణమూర్తి తెలిపారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నిడదవోలు	: 83410 21222
నిడదవోలు రూరల్	: 9491713669
పెరవలి	: 8465083765
ఉండ్రాజవరం	: 98664 24817

సినిమా గైడ్

నిడదవోలు :

వీరభద్ర	వివేకం
రాధాకృష్ణ	నేనేరాజు నేనే మంత్రి
గణపతి	జయజానకీ నాయక

ఘనంగా మదర్ థెరిస్సా 107వ జయంతి

నిడదవోలు రూరల్ : మండలంలోని పలు గ్రామాల్లో మదర్ థెరిస్సా 107వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. శనివారం సమిశ్రగూడెం అరుంధతీ పేటలో ఏర్పాటు చేసిన మదర్ థెరిస్సా విగ్రహాన్ని శశి విద్యా సంస్థల చైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బూరుగుపల్లి శ్రీనివాసరావు, గజ్జరపు శ్రీనివాసరావు, గెడ్డం నరేంద్ర, డివి.శ్రీనివాసరావు, జుజ్జవరపు గోపి, తానుకొండ విల్సన్‌బాబు, బాబు ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.


సమిశ్రగూడెంలో థెరిస్సా విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న శశి విద్యా సంస్థల అధినేత బూరుగుపల్లి గోపాలకృష్ణ

వికలాంగులకు అన్న సమారాధన

ఉండ్రాజవరం : మండలంలోని పాలంగి మానసిక వికలాంగుల పాఠశాలలో శనివారం తాడిపర్రుకు చెందిన గారపాటి సుబ్బారావు జ్ఞాపకార్థం విద్యార్థులకు అన్న సమారాధన నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గారపాటి చిన్నారావు, మానసిక విక లాంగుల పాఠశాల డైరెక్టర్ కె.జితేంద్ర కుమార్ పాల్గొన్నారు.



నరేంద్రకు థెరిస్సా నేషనల్ ఫెలోషిప్ అవార్డు

నిడదవోలు : విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆంధ్రప్రదేశ్ క్రియేటివిటీ అండ్ కల్చరల్ కమిషన్ ఫిలాంత్రోఫిక్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకుని మదర్ థెరిస్సా నేషనల్ ఫెలోషిప్ అవార్డును పట్టణంలోని ఆదరణాలయం వ్యవస్థాపకుడు, జిల్లా తెలుగు రక్షణ వేదిక అధ్యక్షుడు ఆరవల్లి నరేంద్ర అందుకున్నారు. కమిషన్ సీఈవో డాక్టర్ డి.విజయ్‌భాస్కర్ డాక్టర్ తుర్లపాటి పట్టాభిరామ్, పిల్లా ప్రసాద్, డాక్టర్ కత్తిమండ ప్రతాప్, మేదర సురేష్, తదితరుల చేతుల మీదుగా ఆరవల్లి నరేంద్ర ఈ అవార్డును అందుకోవడం పట్ల పలువురు ప్రముఖులు అభినందించారు.


సత్కారం అందుకొంటున్న ఆరవల్లి నరేంద్ర


చెట్లు నరికేసిన దృశ్యం

అడ్డొస్తే.. తీసెయ్!

చెట్లను యథేచ్ఛగా నరికేస్తున్న విద్యుత్ శాఖ అధికారులు

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటండి.. వాటిని పరిరక్షించండి.. ఇందుకోసం ప్రభుత్వం 'నీరు-చెట్టు' 'వనం-మనం' లాంటి కార్యక్రమాలు చేపడుతోంది. ఈ పథకాల ద్వారా ఒక పక్క చెట్లు నాటడం యజ్ఞంలా సాగిస్తుంటే మరో పక్క పెరిగిన చెట్లను విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ తీగలకు అడ్డు వస్తున్నాయనే కారణంతో నరుక్కుంటూ పోతున్నారు. ఒక పక్క చెట్లు నాటమనడం మరో పక్క చెట్లను నరికించుకుంటూ పోవడం ఈ రెండు పనులు కూడా ప్రభుత్వ శాఖలు చెందిన అధికార్లే చేసుకొంటూ పోవడం విశేషం. శనివారం పట్టణంలోని మెయిన్ రోడ్డులో విద్యుత్ శాఖ అధికారుల ఆదేశాల మేరకు సిబ్బంది చల్లని నీడనిచ్చే పచ్చటి చెట్ల కొమ్మలను నిర్దాక్షిణ్యంగా నరికేశారు. ఇకనైనా విద్యుత్ శాఖ అధికారులు పచ్చదనం పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ఆ దిశగా కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు. **- నిడదవోలు**



నేరము–శిక్ష



వినాయక విగ్రహాల నిమజ్జనానికి
అనుమతి తప్పనిసరి

సుబ్బారావు, సీఐ, నరసాపురం

వినాయక విగ్రహాల నిమజ్జన సమయంలో కమిటీలు విధిగా పోలీసుల అనుమతి తీసుకోవాలి. దీని వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా బందోబస్తు చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఏ విగ్రహాలను ఎటువైపు మళ్లించాలనేది రూట్ మ్యాప్ నిర్ణయిస్తాం తద్వారా నిమజ్జనాలు ఏర్పాటు చేసుకోవాలి. అంతేకాకుండా నిమజ్జనంలో బాణసంచా కాల్చకూడదు. అశ్లీల నృత్యాలు ప్రదర్శిస్తే కేసులు నమోదు చేస్తాం.

● నరసాపురం

600 కేజీల నవధాన్యాల
గణనాథుడు

నరసాపురం : పట్టణంలోని అంకానివారిపాలెంలో 600 కేజీల నవధాన్యాలతో తయారు చేసిన గణనాథుడు తీరంలో ప్రత్యేక ఆకర్షణీయంగా నిలిచాడు. సుమారు 14 అడుగుల ఎత్తుగల ఈ విగ్రహం తయారు చేసేందుకు రూ. 60 వేలు ఖర్చు అయింది. 9 రకాల ధాన్యాలను వేర్వేరుగా ప్లాస్టిక్ సంచుల్లో పెట్టి విగ్రహాన్ని గుంటూరుకు చెందిన శిల్పి తయారు చేశారు. అంకానివారి యూత్ ఆధ్వర్యంలో పర్యావరణాన్ని పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని వినూత్నంగా నవధాన్యాలతో తయారు చేశారు. గత ఏడాది గాజులతో గణనాథుడిని తయారు చేసి భక్తుల దృష్టిని ఆకర్షించారు. ఈసారి నవధాన్యాలతో చేసిన విగ్రహం కూడా తీరంలో ప్రత్యేకంగా నిలిచింది.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నరసాపురం	: 99854 08990
,, రూరల్	: 80087 07494
నరసాపురం అర్బన్	: 9491018919
మొగల్తూరు	: 92474 93435

సినిమా గైడ్ :

నరసాపురం :

అన్నపూర్ణ	నేనే రాజు నేనే మంత్రి
రాజరాజేశ్వరి	జయ జానకీ నాయక
కనకదుర్గ	లై

మొగల్తూరు :

శ్రీదేవి జానకి	జయ జానకీ నాయక
శ్రీదేవి జానకి మినీ	నేనే రాజు నేనే మంత్రి



అంకానివారిపాలెంలో శేషనాగులపై వినాయకుడు



రుస్తుంబాదలో వినాయకుడిని దర్శించుకుంటున్న భక్తులు



కోవెల గుడి వీధిలో పెళ్లికొడుకు అలంకరణలో వినాయుడు



గణనాథుడిని దర్శించుకున్న జిల్లా టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు ఆకన సుబ్రహ్మణ్యం, తదితరులు

గణపతి బప్పా మోరియా..

- తీరంలో 135 గణనాథుడి విగ్రహాలు కొలువు
- ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

నరసాపురం టౌన్ : గణపతి నవరాత్రి ఉత్సవాలు తీరంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. పట్టణ, మండలం, మొగల్తూరులలో సుమారు 135 చోట్ల విగ్రహాలను ఏర్పాటు చేశారు. పట్టణంలో 24, మండలంలో 49, మొగల్తూరు మండలంలో 62 చోట్ల పది అడుగుల ఎత్తైన విగ్రహాలను ప్రతిష్ఠించారు. పట్టణంలోని అన్ని ప్రధాన కూడళ్లు, వార్డులలో భారీ పందిళ్లు వేసి విగ్రహాలను ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో చవితి ఉత్సవాలను జరుపుకుంటున్నారు. రెండో రోజు కూడా గణనాథుడిని పలుచోట్ల ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. మండపాల వద్ద భజనలు, ప్రవచనాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు.

అల్లూరి మెమోరియల్‌లో.. పట్టణంలోని అల్లూరి సాంస్కృతిక కేంద్రంలో గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. రెడప్పధవేజీ దంపతులు పీటల మీద కూర్చొని పూజలు నిర్వహించారు. ఘనంగా శిల్పి కాశీని సత్కరించారు. కేంద్రం కన్వీనర్ బాపూజీ, సోమశేఖర్‌రాజు, ఎంవీఎస్ మూర్తి, బీవీఎస్ రాజు పాల్గొన్నారు.

రుస్తుంబాదలో.. పట్టణంలోని రుస్తుంబాదలో కొత్తపల్లి యూత్ ఆధ్వర్యంలో భారీ గణనాథుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. రెండో రోజు గణపతి విగ్రహాన్ని పండ్లతో అలంకరించారు. వీరా శ్రీను, యాదంరెడ్డి మహేష్, ఆకుల సత్యనారాయణ దంపతులు పీటల మీద కూర్చొని పూజలు నిర్వహించారు. విగ్రహ కలశస్థాపన దాసరి ఏడుకొండలు దంపతులు నిర్వహించారు.

దర్గా రోడ్‌లో.. పట్టణంలోని దర్గా రోడ్‌లో శేషనాగులపై గణనాథుడి విగ్రహం ప్రత్యేక ఆకర్షణీయంగా నిలిచింది. రెండో రోజు కొప్పాడి చంద్రశేఖర్, మేకా చిట్టిబాబు దంపతులు పీటల మీద కూర్చొని పూజలు నిర్వహించారు. ఈ విగ్రహానికి కొక్కిరిగడ్డ మీరాసాహెద్, సత్యనారాయణ, కనకదుర్గ, రాజ్‌కుమార్ ఆర్థిక సాయం అందించారు.

స్టీమర్ రోడ్‌లో.. పట్టణంలోని స్టీమర్ రోడ్‌లో కూరగాయల వర్తక సంఘ ఆధ్వర్యంలో భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. రెండో రోజు శనివారం భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అధికారి వీధిలో... పట్టణంలోని అధికారి వారి వీధిలో పది అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. రెండో రోజు పూజా కార్యక్రమాల్లో నెల్లూరి ఏసుబాబు దంపతులు పీటలు మీద కూర్చొన్నారు. అధికారి శంకర్, బాబి, సతీష్, గోపి, గుగ్గిలపు ఫణి తదితరులు పాల్గొన్నారు.

కోవెల గుడి వద్ద... పట్టణంలోని కోవెల గుడి వద్ద పెళ్లికొడుకు అలంకరణలో ఏర్పాటు చేసిన గణనాథుడి విగ్రహం ఆకర్షిణీయంగా నిలిచింది. పూజా కార్యక్రమాన్ని కడలి అప్పారావు తనయుడు దంపతులు నిర్వహించారు.

పొన్నపల్లిలో... పట్టణంలోని పొన్నపల్లిలో గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. పొన్నపల్లి, మాధవాయిపాలెం యూత్ ఆధ్వర్యంలో ఉత్సవాలు జరుగుతున్నారు. బర్రె సుబ్రహ్మణ్యం దంపతులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కమిటీ సభ్యులు భువనేశ్వర్, సత్యనారాయణ, రామకృష్ణ, చిన్ని, కొపనాతి కృష్ణ పాల్గొన్నారు.

- పట్టణంలోని సికిలీ స్కూల్ రోడ్, మున్సిపల్ రోడ్‌లోని మూడు బొమ్మల విగ్రహం వద్ద భారీ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. మారుతీనాయుడు దంపతులు పీటల మీద కూర్చొని పూజలు నిర్వహించారు. వనువులమ్మ గుడి, రాయపేట, లాకుపేట, శ్రీహరిపేట, ఎన్టీఆర్ కాలనీ, హౌసింగ్‌బోర్డు, పీచుపాలెంలలో కూడా భారీ విగ్రహాలను ఏర్పాటు చేశారు. రెండో రోజు పలువురు దంపతులు పీటలమీద కూర్చొని పూజలు నిర్వహించారు.

మండలంలో... లక్ష్మణేశ్వరం, సీతారాంపురం, ధర్భరేవు, పసలదీవి, తూర్పుతాళ్ళు, సారవ, వేములదీవి, పీఎంలంక, చామకూరిపాలెం తదితర గ్రామాల్లో గణేష్ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. సీతారాంపురంలో జిల్లా టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు ఆకన సుబ్రహ్మణ్యం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఘనంగా మదర్ థెరిస్సా జయంతి



థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేస్తున్న హెచ్‌ఎం నారాయణ

నరసాపురం టౌన్ : మదర్‌థెరిస్సా జయంతి వేడుకలను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాతబజార్‌లో ఉన్న బొండమ్మ ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సీతారాం, కార్యదర్శి తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, కోశాధికారి అల్లూరి నళినిదేవి, కళ్యాణి దివ్యాగుల స్కూల్ ప్రిన్సిపాల్ ఎ. బాబూరావు పాల్గొన్నారు.

బీజీబీఎస్ కళాశాలలో... పట్టణంలోని బీజీబీఎస్ కళాశాలలో థెరిస్సా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాలలో ఉన్న థెరిస్సా విగ్రహానికి ప్రిన్సిపాల్ డాక్టర్ అమ్మాజీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ థెరిస్సా సేవలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు సాగర్, రాధ, భవాని, రోజా, ఝాన్సీలక్ష్మి, బాలాజీ పాల్గొన్నారు.

చినమామిడిపల్లిలో... పట్టణంలోని చినమామిడిపల్లి నిప్పులేటి హేమావతి హైస్కూల్లో మదర్‌థెరిస్సా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రాంగణంలోని థెరిస్సా విగ్రహానికి హెచ్‌ఎం కటకంశెట్టి నారాయణరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్.రామకృష్ణంరాజు, భారతి, సాయిసుధ, మాధవి, కనకదుర్గ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



వృద్ధురాలిని సన్మానిస్తున్న న్యాయమూర్తి జస్టిస్ శివశంకరరావు తదితరులు

మాతృమూర్తులు దైవంతో సమానం

ఘనంగా 101 ఏళ్ల అంగర రాజ్యలక్ష్మి జన్మదిన వేడుక

నరసాపురం : జన్మనిచ్చిన తల్లిదండ్రులు దైవంతో సమానమని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బొలుసు శివశంకరరావు అన్నారు. శనివారం పట్టణంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన అంగర రాజ్యలక్ష్మి 101 ఏళ్ల వృద్ధురాలి జన్మదిన వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి వృద్ధురాలిని సన్మానించారు. ప్రముఖ వేదపండితుడు అంగర సత్యం తల్లి రాజ్యలక్ష్మి పుట్టినరోజు వేడుక వైభవంగా జరిగింది. రాజ్యలక్ష్మి 11 మంది అన్నదమ్ములతో పాటు కుమారులు, మనుమళ్లు, ముని మనుమళ్లు, ముని మనుమరాళ్లు విచ్చేసి బామ్మను సన్మానించారు. న్యాయమూర్తులు నర్సింహమూర్తి, అరుణ, మాజీ ఎమ్మెల్యే జానకీరామ్, స్వర్ణాంధ్ర కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ రమేష్‌బాబు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. సూరిబాబు, న్యాయవాదులు పాల్గొన్నారు.

సమన్వయంతో కేసులు పరిష్కరించాలి

నరసాపురం టౌన్ : కేసుల విషయంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు సమన్వయంతో పనిచేస్తే త్వరితగతిన కేసులు పరిష్కారం అవుతాయని హైకోర్టు న్యాయమూర్తి శివశంకర్ అన్నారు. శనివారం స్థానిక కోర్టు హాల్లో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. న్యాయమూర్తులు ఎ. నర్సింహమూర్తి, అరుణ, కేశవరామూర్తి, న్యాయవాదులు సూరిబాబు, జీవీకే రామారావు, స్వామినాయుడు, నెక్కంటి క్రాంతికుమార్, రమణ, వెంకటాచారి, అడబాల సుబ్రహ్మణ్యం, రామానుజం పాల్గొన్నారు.

మద్యం షాపు తొలగించాలంటూ ముస్లింల ధర్నా



ధర్నా చేస్తున్న ముస్లింలు

నరసాపురం : పట్టణంలోని చేపల మసీదు సమీపంలో ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని తొలగించాలంటూ ముస్లిం సోదరులు ఆందోళన చేశారు. జోరు వర్షం కురుస్తున్నప్పటికీ లెక్క చేయకుండా సుమారు రెండు గంటల పాటు రాస్తారోకో చేసి నిరసన తెలిపారు. తక్షణం షాపును తొలగించాలంటూ నినాదాలు చేశారు. ముస్లిం మహిళలు కూడా ఈ ఆందోళనలో అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ వీసీ, అంజుమాన్ పట్టణ అధ్యక్షుడు షేక్ బుల్లిమస్తాన్ మాట్లాడుతూ పట్టణంలోని పీచుపాలెంలో ఉన్న జామియా మసీదు జిల్లాలోనే అతిపురాతనమైన మసీదు అన్నారు. మద్యం తాగి చాలమంది మత్తులో మందిరం అరుగుల మీద నిద్రిస్తున్నారన్నారు. దీని వల్ల మసీదుకు వచ్చే భక్తులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. షాపు తొలగించని పక్షంలో ఆందోళన మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. చివరికి ఎక్సైజ్ పోలీసుల సంఘటన ప్రదేశానికి చేరుకున్నారు. రెండు రోజుల్లో షాపును తొలగిస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఆందోళన విరమించారు. ధర్నాలో ముస్లిం సోదరులు బడావలీ, బషీర్, దావూద్‌ఖాన్, అయూద్‌ఖాన్, మౌలాలీ, ఖాజా, షాజహాన్, నన్నా, రెహ్మాన్, రఫీ, గౌస్‌బాషా, ముస్లిం మహిళలు షాహిదా, అష్మ, షహీరా పాల్గొన్నారు.

నేరము శిక్ష




అగ్ని ప్రమాదాలకు పాల్పడితే పదేళ్ళు జైలు

జి.వి. సుబ్బారావు, న్యాయవాది, పాలకొల్లు

వ్యక్తిగాని, గుంపుగాని ఎవరైన నివాసాలకు నిప్పుపెట్టినట్లు నేరం రుజువు అయితే పదేళ్ళ వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. గ్రామాల్లోను, పట్టణాల్లోను చిన్నచిన్న తగాదాలు ముదిరి కక్షలు పెరిగి ఒక కుటుంబాన్ని గాని, వ్యక్తిని గాని లక్ష్యంచేసి ఇంటికి నిప్పుపెట్టిన సంఘటనలు గతంలో ఉన్నాయి. ఇటువంటి కేసులకు సంబంధించి ఆయా వ్యక్తులపై నేరం రుజువైతే పదేళ్ళు జైలు శిక్ష విధించడమే కాక జరిమానా విధించే అవకాశం ఉంది.

● పాలకొల్లు అర్బన్



ఎల్ఆర్‌పేట 2వవీధిలో కొలువుదీరిన గణపతి

వచ్చిన దారిన వెళ్లదు కదా..



దొడ్డిపట్లకు వస్తున్న తణుకు డిపో బస్సు

రూటు మార్పుతో ప్రయాణికుల వెతలు

బస్సు కోసం ఎదురుచూసి నిరాశ

ఒకే రూటులో వచ్చి వెళ్లేలా చూడాలని వినతి

యలమంచిలి: ఇదేమి తణుకు ఆర్టీసి బాబోయ్... వచ్చిన దారిన వెళ్ళదని ప్రజలు ఆ బస్సు కోసం వేచిచూస్తే సమయం వృథా అని 20 గ్రామాల ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. తణుకు డిపో బస్సు దొడ్డిపట్లకు వేయడంతో ఎన్నో కుగ్రామాల ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. కానీ ఆ బస్సు కోసం వేచి చూసే వందలాది మంది ప్రయాణికులు ప్రస్తుతం గగ్గోలు పెడుతున్నారు. ఈ బస్సు తణుకు నుంచి దొడ్డిపట్లకు వచ్చే రూట్ ఇలా... పెరవలి, సిద్దాంతం, ఆచంట, అడవిపాలెం, మేడపాడు, పెనుమర్రు, శిరగాలపల్లి, కట్టుపాలెం, సంగడిరేవు, మట్లపాలెం, ఇలపకుర్రు మీదుగా దొడ్డిపట్ల గ్రామానికి ఉదయం 8 గంటలకు చేరుతుంది. తిరిగి దొడ్డిపట్ల నుంచి తణుకు.. బూరుగుపల్లి, కెఎస్‌పాలెం, వల్లూరు, కరుగోరుమిల్లి, కందరవల్లి, కోడేరు రోడ్, కొడమంచిలి, చిన్నమల్లం, పెదమల్లం, నడిపూడి, గుడిపాడు, సిద్దాంతం, ముక్కామల, ఖండవల్లి, పెరవలి మీదుగా తణుకు చేరుతుంది. మధ్యాహ్నం తణుకులో బయలు దేరి దొడ్డిపట్లకు.. కోడేరు, కరుగోరుమిల్లి, వల్లూరు, కెఎస్‌పాలెం, బూరుగుపల్లి మీదుగా చేరి మరలా పాలకొల్లు మీదుగా మార్టేరు, పెనుగొండ, పెరవలి మీదుగా తణుకు చేరుతుంది.

గతంలో తణుకు డిపో బస్సు సిద్దాంతం, కరుగోరుమిల్లి, కందరవల్లి, వల్లూరు, బూరుగుపల్లి మీదుగా దొడ్డిపట్లకు చేరి.. వెళ్ళే సమయంలో అదే రూట్‌లో వెళ్ళడం వల్ల ప్రయాణికులు ఆయా గ్రామాల ప్రజలు తణుకు వెళ్ళడానికి వేచి ఉండేవారని కానీ ఇప్పుడు అలా లేదని పలు గ్రామాల ప్రజలు ఆవేదన వెలిబుచ్చారు. తణుకు నుంచి దొడ్డిపట్లకు ఉదయం వచ్చిన రూట్‌లో తణుకు వెళ్ళదు. సాయంత్రం వచ్చిన రూట్‌లో తణుకు వెళ్లదని ప్రయాణికులు ఆ బస్సు కోసం ఇబ్బందులు పడుతున్నామని పలువురు చెబుతున్నారు. ఏదో ఒకరూట్‌లో వచ్చి వెళితే వ్యాపారస్తులకు అనేక కుగ్రామాల ప్రజలకు ఈ బస్సు సదుపాయం ఉపయోగపడుతుందని సంస్థకు మరింత ఆదాయం పెరిగే అవకాశం ఉంటుందని 20 గ్రామాల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజలకు ఉపయోగపడేలా నడపాలి

తణుకు డిపో బస్సు పాలకొల్లు నుంచి గ్రామీణ ప్రాంతాలు మీదుగా నడపడం సంతోషకరమేగాని, ఒక రూట్‌లో వచ్చిన బస్సు మరలా ఆ రూట్‌లో రాకపోవడంతో ప్రయాణీకులు అవస్థలు పడుతున్నారు. మండలం నుండి అనేక మంది ప్రయాణీకులు తణుకు వెళ్తూంటారు. తణుకు వెళ్ళాలంటే పాలకొల్లు చేరుకుని, అక్కడ నుండి తణుకు వెళ్ళాల్సి వస్తుంది. తణుకు డిపో బస్సు మండలం మీదుగా నేరుగా తణుకు వరకు బస్సు సర్వీసు నడుపుతున్నారన్న ఆశ కంటే ఏరూట్‌లో నడుస్తుందో తెలీక ప్రయాణికులు తికమకపడుతున్నారు. నిత్యం తణుకు బస్సు ఒకే రూట్‌లో నడిపితే ప్రయాణికులకు కాస్త సౌకర్యంగా ఉంటుంది. ఆర్టీసీ సంస్థకు మరింత లాభం చేకూరుతుంది.

-సిహెచ్ సీతారామస్వామినాయుడు (చిన్ని), దొడ్డిపట్ల





రెల్లివీథిలోని 54 అడుగుల వినాయక విగ్రహాన్ని ప్రారంభించి, పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రామానాయుడు తదితరులు



రెల్లివీథిలోని భారీ విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్సీ, వైసీపీ నాయకుడు మేకా శేషుబాబు పూజలు



త్యాగరాజ భవనం వద్ద ఏర్పాటు చేసిన 27 అడుగుల వినాయకుని విగ్రహం

భక్తిశ్రద్ధలతో చవితి పూజలు

పాలకొల్లు అర్బన్: శుక్రవారం వినాయక చవితి సందర్భంగా పట్టణంలోని ఆలయాల్లోనూ, పలు ప్రాంతాల్లో గణపతి ఉత్సవాలను నిర్వహించారు. స్థానిక రెల్లి వీథిలో రెల్లి యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 54 అడుగుల గణపతి విగ్రహాన్ని ఎమ్మెల్యే రామానాయుడు ప్రారంభించి పూజలు చేశారు. అదే విధంగా మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు పూజలు నిర్వహించారు. ఇంకా పట్టణంలోని త్యాగరాజు భవనం వద్ద ఏర్పాటు చేసిన 27 అడుగుల గణపతిని, బ్రాడీపేట, రైలుగేటు వద్ద 27వ వార్డు, 31, 24, 18, 3,4, వార్డుల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను ఎమ్మెల్యే రామానాయుడు, పలువురు టీడీపీ నాయకులతో కలిసి దర్శించారు. అదే విధంగా మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర స్వచ్ఛభారత్ కన్వీనర్ డాక్టర్ బాబ్జీ, బీజేపీ నాయకులతో కలిసి పలు వార్డుల్లోని గణనాథులను దర్శించుకున్నారు.



టీడీపీ కార్యాలయంలో వికలాంగ విద్యార్థికి కేక్ తినిపిస్తున్న దృశ్యం

మదర్ థెరిస్సాకు ఘన నివాళులు

పాలకొల్లు టౌన్/పాలకొల్లు అర్బన్: ప్రముఖ సంఘ సేవకురాలు, నోబెల్ అవార్డు గ్రహీత మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా శనివారం పలు సేవా సంస్థలు, విద్యాసంస్థల్లో జయంతి వేడుకలు నిర్వహించారు. టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే రామానాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కేక్ కట్‌చేసి దివ్యాంగ విద్యార్థులకు తినిపించారు. విద్యార్థినులు థెరిస్సా వేషధారణలో పలువురిని ఆకర్షించారు. కార్యదర్శి ఆర్‌వి అప్పారావు, ప్రిన్సిపాల్ నూకల లలితారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ మదర్ సేవలను కొనియాడారు.

● అంజలి మానసిక వికలాంగుల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది పి. రాజగోపాల్ మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇస్రో రిటైర్డు ఇంజనీరు డి వెంకటేశ్వరరావు పాల్గొని థెరిస్సా సేవలను వివరించారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ విడివి ప్రసాదరావు, అడ్డాల సర్వారాయుడు, యర్రంశెట్టి రమేష్, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

● స్థానిక ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ (అటానమస్) కళాశాలలో శనివారం మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో స్త్రీల సమానత్వ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ టి వకుళప్రియ మాట్లాడుతూ చట్టసభల్లో స్త్రీలకు సమాన హక్కులు కల్పించాలని అన్ని రంగాల్లో స్త్రీలు ముందు ఉన్నప్పటికీ చట్టపరంగా పటిష్టంగా హక్కులు కల్పించాలని కోరారు. ఆదర్శవంతమైన సమాజం ఏర్పడటానికి గాంధీ, థెరిస్సా కలలు సాకారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

●స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నాగరాజుపేట శివారు శ్రీ సత్యసాయి కాలనీలో ఉన్న 50 మంది లెప్రస్సీ వ్యాధిగ్రస్తులకు రూ. 10 వేలు విలువైన దుప్పట్లు, మిఠాయిలు అందించారు. క్లబ్ అధ్యక్షుడు దేవత రవికుమార్, రీజియన్ ఛైర్మన్ ఆర్ ప్రవీణ్‌భాను తదితరులు పాలొన్నారు. అనంతరం రాహుల్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంచారు. సొలస రాంప్రసాద్, కెవి నర్సింహం, డాక్టర్ కె జయ్‌భారత రెడ్డి, శిఖాకొల్లు కామేశ్వరరావు, కట్టా రామకృష్ణ, పి. రాము, జోగాడ ఉమామహశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



దీప్తి స్కూల్‌లో మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న విద్యార్థులు

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

పాలకొల్లు : 99854 11548
పాలకొల్లు అర్బన్ : 97053 46813
పాలకొల్లు టౌన్ : 9966374187
పాలకొల్లు రూరల్ : 92485 25459
యలమంచిలి : 94915 55894

సినిమా గైడ్ :

పాలకొల్లు :

శ్రీ అన్నపూర్ణ	ఫిదా
శ్రీనివాస	లై
శ్రీనివాస మినీ	నిన్నుకోరి
శ్రీనివాసా డిజిటల్	నక్షత్రం
రంజని	నేనే రాజు నేనే మంత్రి
దాసరి మినీ	ఆనందో బ్రహ్మ
మారుతి	జయ జానకి నాయక

విద్యార్థి అదృశ్యంపై కేసు నమోదు

మొగల్తూరు: విద్యార్థి అదృశ్యమైన సంఘటన ఇది. మండలంలోని రామన్నపాలెంకు చెందిన అడపా మణికంఠ బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. కళాశాల యాజమాన్యం మణికంఠను మందలించిందని దీంతో తమ కుమారుడు శుక్రవారం నుంచి అదృశ్యమయినట్టు తండ్రి వెంకటేశ్వరరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు మొగల్తూరు ఎస్‌ఐ రమణ తెలిపారు.

నేడు పేద విద్యార్థులకు
ప్రోత్సాహకాల పంపిణీ

పాలకొల్లు అర్బన్: స్థానిక యాదవ ఎడ్యుకేషన్ సొసైటీ, శ్రీ కృష్ణ యాదవ సంక్షేమ సంఘాలు సంయుక్తంగా పేద విద్యార్థులకు ఆదివారం విద్యా ప్రోత్సాహకాలు అందిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. స్థానిక నాగరాజుపేట గురుకుల్ విద్యాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు ఈ కార్యక్రమం జరుగుతుందని, తల్లిదండ్రులతో కలసి విద్యార్థులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు నగదు రూపంలోను, పుస్తకాలు తదితర విద్యా సామగ్రి రూపంలో అందజేస్తామని సంస్థల ప్రతినిధులు కర్రి శ్రీనివాస్, సిహెచ్ నాగ సత్యనారాయణ, ఎ. తాతారావు, ఐ. భాస్కరరావు తెలిపారు. కార్యక్రమంలో యాదవ సంఘ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



విద్యుత్ స్తంభాన్ని ఆటో ఢీకొన్న దృశ్యం

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న ఆటో: తప్పినముప్పు

యలమంచిలి: పాలకొల్లు నుంచి దొడ్డిపట్లకు ఖాళీ ఆటో వేగంగా వస్తూ శిరగాలపల్లి వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కలిగిన స్థంభాన్ని ఢీకొనడంతో విద్యుత్ స్థంభం, ట్రాన్స్‌ఫార్మర్లు నేలకొరిగాయి. ఈ ప్రమాదంలో ఆటో ముందుబాగం నుజ్జు కాగా డ్రైవర్ అపాయం నుంచి తప్పించుకున్నాడు. జరిగిన నష్టానికి ఆటో డ్రైవర్ పరిహారంగా రూ. 7 వేలు ఎలక్ట్రికల్ ఏఈ రామ్మోహన్‌కు చెల్లించారు. మరమ్మతుల అనంతరం విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.



చిట్టవరం సెంటర్లో భారీ వినాయక విగ్రహం వద్ద పూజలు చేస్తున్న చిరంజీవి ఫ్యాన్స్ నేతలు



మొగల్తూరు లాకు వద్ద వినాయకునికి భక్తుడు సమర్పించిన 151కిలోల లడ్డు

భక్తిశ్రద్ధలతో చవితి పూజలు

నరసాపురం అర్బన్: నరసాపురం మండలంలో పలు గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. చిట్టవరం గ్రామం ప్రధాన కూడలిలో శుక్రవారం ఏర్పాటు చేసిన భారీ విగ్రహం వద్ద చిరంజీవి యువత ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఊరంతా ప్రసాదాలు పంచారు. ఈ కార్యక్రమంలో చిరు ఫ్యాన్స్ గ్రామ అధ్యక్షుడు పైడి కొండల కృష్ణ, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోవల్లి శ్రీనివాస్,పాలంకి చిన్న, గ్రంధి సత్యనారాయణ, కర్రా నరేష్, చెన్నంశెట్టి నాగు, పోలిశెట్టి సత్తిబాబు, చల్లా సత్యనారాయణ, జక్కంపూడి బాబ్జీ తదితరులు పాల్గొన్నారు. కొప్పర్రులో జరిగిన పూజా కార్యక్రమంలో సర్పంచ్ జివిస్ లక్ష్మీఫణి, సొసైటీ అధ్యక్షులు పోలిశెట్టి బాబా, పంచాయతీ ఉప సర్పంచ్ యజ్జి పురుషోత్తం, బీజేపీ నేత బులిసత్యం, దొడ్డ లక్ష్మీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

● 151 కిలోల లడ్డు సమర్పణ

మొగల్తూరు: మండలంలోని పలు కూడళ్ళలో వినాయక చవితి పూజలను ఘనంగా నిర్వహించారు. 17 గ్రామ పంచాయతీల పరిధిలోనూ వినాయకుని ఆలయాలతో పాటు ప్రతి వీధిలోనూ పందిళ్లు ఏర్పాటుచేసి విగ్రహాలు ప్రతిష్ఠించారు. విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. మొగల్తూరు గాంధీబొమ్మల సెంటర్‌లో పాసింజర్, ట్రక్కు, ఆటో యూనియన్ ఆధ్వర్యంలో భారీ వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. మొగల్తూరు లాకు వద్ద గ్రామానికి చెందిన కొప్పాడి గణపతి దంపతులు స్వామివారికి 151 కిలోల లడ్డును అందించారు. మొగల్తూరు ముక్కువారివీధి, పేరుపాలెం 4 రోడ్ల కూడలిలోని విఘ్నేశ్వర ఆలయం, పేటపల్లం, కడలివారిపాలెం, సత్రవుపాలెం, కోట, గ్రామ చావిడి, మోడి, ముత్యాలపల్లి, రామాలయం తదితర గ్రామాల్లో విగ్రహాలు ఏర్పాటుచేశారు.



ప్రమాద ప్రాంతాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ తదితరులు

పెంకుటిల్లు దగ్ధం
కిరాణా, కేబుల్ సామగ్రి ఆహుతి

మొగల్తూరు: మండలంలోని రామన్నపాలెం పంచాయతీ జెట్టిపాలెం గ్రామంలో శనివారం వేకువ జామున జరిగిన విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ ప్రమాదంలో పెంకుటిల్లు దగ్ధమైంది. గ్రామానికి చెందిన గవర కోటేశ్వరరావుకు చెందిన ఈ గృహంలో చామకూరి వెంకటేశ్వరరావు కిరాణా వ్యాపారం, కటకంశెట్టి రాంబాబు అనే వ్యక్తి కేబుల్ కంట్రోల్ రూమ్‌ను నిర్వహిస్తున్నారు. షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు వ్యాపించడంతో నరసాపురం ఫైర్ శాఖ సిబ్బంది వచ్చి మంటలు అదుపు చేశారు. ఈ ప్రమాదంలో రూ.1.50వేలు కిరాణా సామగ్రి, 80 వేలు విలువ గల కేబుల్ కంట్రోల్ రూమ్ సామగ్రి, ఇంటి పై కప్పు విలువ రూ. 2 లక్షల 50 వేలు వరకూ నష్టం వాటిల్లినటు ఫైర్, రెవెన్యూ అధికారులు అంచనావేశారు. ప్రమాద స్థలాన్ని నియోజకవర్గ టీడీపీ నాయకులు బందారు ప్రతాప్ నాయుడు సందర్శించి బాధితులను పరామర్శించారు. వీఆర్వో మెహర్‌బాబు, ఆర్ఐ ఈడ్ల మూర్తి, తహసీల్దార్ శ్రీపాద హరినాథ్‌లు సంఘటనా స్థలాన్ని పరిశీలించి నివేదికను ఉన్నతాధికారులకు పంపినట్టు తెలిపారు.

ఉపకార వేతన పరీక్షకు ఉచిత శిక్షణ

పాలకొల్లు అర్బన్: స్థానిక విద్యా చైతన్య సమాఖ్య ఆధ్వర్యంలో జాతీయ ప్రతిభా ఉపకార వేతన పరీక్ష 2017కు ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు ఎం. శ్రీనుబాబు, పోలిశెట్టి శ్రీశ్రీ తెలిపారు. ఈ శిక్షణ పొందేందుకు ప్రభుత్వ మున్సిపల్, ఎయిడెడ్ పాఠశాలల్లో ఈ ఏడాది 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని తెలిపారు. ప్రతి ఆదివారం, పాఠశాల శెలవు దినాల్లో ఈ శిక్షణ తరగతులు ఉంటాయని, 3 నెలలు పాటు ఈ శిక్షణ ఉంటుందని తెలిపారు. శిక్షణ పొంద గోరేవారు ఆయా పాఠశాలల హెచ్‌ఎంల ద్వారా దరఖా స్తు చేసుకోవాలని, ఈ శిక్షణా తరగతులు ఈ నెల 27వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు బాలికల హైస్కూల్‌లో ప్రారంభిస్తున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఇతర వివరాలకు 98490 06368, 94410 73902లను సంప్రదించాలని కోరారు.

ఘనంగా చవితి పూజలు

యలమంచిలి: మండలంలో కేఏన్ పాలెం, వాకలగరువు, మట్టావానిచెరువు, బూరుగుపల్లి, దొడ్డిపట్ల, అడవిపాలెం తదితర గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితిని పురస్కరించుకుని ఘనంగా పూజలు నిర్వహించారు. ఇళ్ళలోను, పలు మంటపాలలోను వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాలు వద్ద బ్రాహ్మణులకు దానాలు నిర్వ హించారు. అనేక ప్రాంతాల్లో ఏకవార మహోత్సవాలు భజనలు నిర్వహించారు. భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి ఆశీర్వచనాలు పొందారు.



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న మహిళా కమిషన్ సభ్యురాలు రాజ్యలక్ష్మి

బాల్య వివాహానికి యత్నం
అడ్డుకున్న మహిళా కమిషన్ సభ్యురాలు

నరసాపురం రూరల్: మండలంలోని పీఎంలంక గ్రామంలో బాలికకు వివాహం చేసేందుకు చేసిన యత్నాన్ని శనివారం మహిళా కమిషన్ అడ్డుకుంది. కమిషన్ సభ్యురాలు డాక్టర్ రాజ్యలక్ష్మి వధూవరులతో పాటు, తల్లితండ్రులకు, పెద్దలకు కౌన్సెలింగ్ నిర్వహించి మైనార్టీ తీరిన తరువాత పెళ్లి చేయాలని నచ్చజెప్పారు. బియ్యపుతిప్ప గ్రామానికి చెందిన బాలిక తొమ్మిదో తరగతి చదువుతోంది. అయితే ఆమెకు మండలంలోని పీఎంలంక గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహం చేసేందుకు పెద్దలు నిర్ణయించారు. శనివారం గ్రామంలోని ప్రార్థన మందిరంలో ముహూర్తం పెట్టారు. అయితే ఈ విషయాన్ని గ్రామానికి చెందిన కొందరు హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేశారు. బాలికకు వివాహం చేస్తున్నారన్న సమాచారాన్ని ప్రభుత్వం మహిళ కమిషన్‌కు అందించింది. దీంతో కమిషన్ చైర్మన్ రాజకుమారి ఆదేశాలతో సభ్యురాలు డాక్టర్ రాజ్యలక్ష్మి గ్రామానికి చేరుకున్నారు. ప్రార్థన మందిరంలో వధూవరుల్ని కలసి వివరాలను సేకరించారు. బాలికకు కౌన్సిలింగ్ నిర్వహించారు. చిన్న వయస్సులో వివాహాలు చేసుకుంటే కలిగే అనర్థాలను వివరించారు. బాల్య వివాహం నేరమని హెచ్చరించారు. దీంతో వారు వివాహాన్ని రద్దు చేసుకున్నారు. ఆమె వెంట ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఇందిర, ఏఎస్పై నాగేశ్వరరావు, సర్పంచ్ అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న దృశ్యం

'సోపానం' అభ్యర్థుల పడిగాపులు
బయోమెట్రిక్ విధానంతో జాప్యం

యలమంచిలి: యలమంచిలి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం స్వయం ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు ప్రారంభమయ్యాయి. రుణాల కోసం హాజరైన వారికి బయోమెట్రిక్ విధానంలో ఇంటర్వ్యూలు నిర్వహించడంతో సర్వర్లు సక్రమంగా పనిచేయక గంటల కొద్దీ కౌంటర్ల వద్ద నిలబడే ఉండాల్సి వచ్చిందని పలువురు దరఖాస్తుదారులు వాపోయారు. ఉదయాన్నే ఇంటర్వ్యూలు నిర్వహి స్తున్నామని చెప్పడంతో ఉదయాన్నే ఇంటర్వ్యూలకు హాజర య్యామని ఇక్కడ కనీసం తాగేందుకు నీళ్ళు కూడా ఏర్పాటు చేయలేదని, ఉదయం వచ్చి మధ్యాహ్నం దాటినా ఇంటర్వ్యూ లు పూర్తి కాక భోజనాలు చేయక నీరసించిపోయామని పలువురు పేర్కొన్నారు. దీనికి తోడు మండల పరిషత్ కార్యాలయానికి బస్ సౌకర్యం లేకపోవడంతో సైకిళ్ళు, మోటారు సైకిళ్ళు ఉన్నవారు హాజరయ్యారని, అవిలేనివారు గత్యంతరం లేక కాలినడకనే చేరుకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

అధికారి ఏమన్నారు..?

ఎంపీడీవో ఆర్‌సీ ఆనందకుమార్ మాట్లాడుతూ బయోమెట్రిక్ యంత్రంలో సాంకేతిక లోపాలు తలెత్తడంతో ఇంటర్వ్యూల్లో జాప్యం ఏర్పడిందన్నారు. ఇంటర్వ్యూలకు హాజరైన వారికి తాగునీరు, కుర్చోవడానికి ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.

రూ. 3.32 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

పాలకొల్లు టౌన్: పట్టణాల అభివృద్ధి టీడీపీకే సాధ్యమని తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. శనివారం పట్టణంలోని వివిధ వార్డుల్లో అభివృద్ధి పనులకుగాను రూ. 3 కోట్లు 32 లక్షల 29 వేలతో చేపట్టే అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల శంకుస్థాపనలు చేశారు. 27వ వార్డులో గణేష్ నగర్‌లో సీసీ రోడ్లు, అంతర్గత రహదారులకు శంకుస్థాపనలు గావించారు. అనంతరం 31వ వార్డు దాసరి వంతెన వద్ద మావుళ్ళమ్మపేట రోడ్డు, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు రోడ్డు అభివృద్ధి పనులకు, నాగరాజుపేట వరకు సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు, అదేవార్డులో సరోజిని నగర్‌లో సీసీ రోడ్డు పనులకు, అదే ప్రాంతంలో మరో సీసీ రోడ్డుకు, బ్రహ్మానంద రెడ్డి కాలనీ మేడిదివారి వీధిలో సీసీ రోడ్డుకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం 18 వార్డులో సీసీ రోడ్డు, డ్రెయినేజీల నిర్మాణానికి, కబేళా వద్ద నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు, అదే వార్డులో గ్రావెల్‌తో చిత్రాయి చెరువు గట్టు వరకు నిర్మించనున్న గ్రావెల్ రోడ్డుకు, అదేవార్డులో సీసీ రోడ్డుకు, అదే వార్డులో లయన్స్ కంటి ఆసుపత్రి వద్ద సిసి రోడ్డు, డ్రెయినేజీ నిర్మాణానికి, 21వ వార్డులో నరసాపురం రోడ్డు నుండి బెత్లేహేంపేట మెయిన్ రోడ్డును సిసి రోడ్డుగా మార్చేందుకు, అదేవార్డులో నాగేంద్రపురంలో డ్రెయినేజీ పనులకు శంకుస్థాపనలు చేశారు.

గరగపర్రు దళితులకు న్యాయం చేయాలి

బుట్టాయగూడెం : గరగపర్రు దళితులందరికి నష్టపరిహారం అందించి న్యాయం చేయాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు అందుగుల ఫ్రాన్సిస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుట్టాయగూడెంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ దళి తులందరికీ న్యాయం చేయడంలో అధికారులు శ్రద్ధ చూపడం లేదని, కొందరికి మాత్రమే నష్టపరిహారం అందించి చేతులు దులుపుకుంటున్నారని తెలిపారు. గ్రామంలో ఎక్కడైతే నేతలు, నాయకుల విగ్రహాలు ఉన్నాయో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని కూడా అక్కడే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

నేరము–శిక్ష



చెడుకు దూరంగా ఉంటే భవిష్యత్ బంగారమే

జి.కాళీచరణ్, ఎస్సై, బుట్టాయగూడెం

"చెడుకు దూరంగా ఉంటే భవిష్యత్ బంగారమే. భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకునే యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి. పాశ్చాత్య సంస్కృతి పుణ్యమా అని చాలా మంది యువత చెడు వ్యసనాలకు అలవాటు పడుతూ తల్లిదం డ్రులకు ఇబ్బందులు తెచ్చిపెడుతున్నారు. కళ్ల ఎదుటే బిడ్డ చెడు మార్గంలో పయనిస్తుంటే చూడలేక పెద్దలు ఆందోళన చెందుతున్నారు. అటువంటివారు తమకు తాముగా జీవితాలను అంధకారం చేసుకుంటున్నారు."

● బుట్టాయగూడెం

జై...జై...గణేశా

వాడవాడలా ఘనంగా వినాయకచవితి

బుట్టాయగూడెం : జై భోలో గణేష్ మహారాజ్‌కి జై అనే భక్తుల నినాదాలతో ఏజెన్సీ ప్రాంతం మారుమోగింది. వినాయకచవితిని పురస్కరించుకుని వాడవాడలా గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి ఉత్సవాలను ప్రారంభించారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పలు చోట్ల మట్టితో తయారు చేసిన విగ్రహాలను ప్రతిష్ఠించారు. రంగు రంగుల విద్యుత్‌దీపాలతో ఉత్సవ పందిళ్లను అలంకరించారు. బుట్టాయగూడెంలోని పలు చోట్ల గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసి భక్తులు పూజలు నిర్వహించారు. రెడ్డిగణపవరం, దొరమామిడి, ఎన్‌ఆర్‌పాలెం, కేఆర్‌పురం, పీఆర్‌గూడెం, రాజానగరం తదితర గ్రామాలలో ఉత్సవాల సందడి నెలకొంది. పలు చోట్ల భక్తుల కోసం ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను కమిటీవారు ఏర్పాటు చేశారు. రెడ్డిగణపవరంలో ఆర్‌ఎంపీ వైద్యుడు అశోక్‌కుమార్ స్వయంగా ఎనిమిది అడుగుల వినాయకుని మట్టి విగ్రహాన్ని తయారు చేసి గ్రామస్థుల సహకారంతో ఉత్సవాలను, భజనలు, కోలాటాలను నిర్వహించారు. ముఖ్యంగా విద్యార్థులు స్వామివారిని దర్శించుకుని జ్ఞానాన్ని ప్రసాదించమని ప్రత్యేక పూజలు చేశారు. బూసరాజుపల్లి గిరిజన గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాజేశ్వరశర్మ చవితి ఉత్సవాల్లో మట్టి విగ్రహాల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.

గణేష్ మహారాజ్‌కీ జై

జీలుగుమిల్లి: మండలంలో పలు గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో గణేష్ యూత్ ఆధ్వర్యంలో కుల,మత భేదాలు లేకుండా వినాయకుని గ్రహాలు ఏర్పాటు చేసి పూజలు చేశారు. జీలుగుమిల్లి వినాయకుని ఆలయం వద్ద ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుని విగ్రహం వద్ద శుక్రవారం కోలా లక్ష్మణ దంపతులు అర్చకుడు కె.చిరంజీవి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం వినాయక ఆలయంలో స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. సాయంత్రం ప్రత్యేక పూజలు అనంతరం భజన కార్యక్రమాలు నిర్వహించారు. ములగలంపల్లి, కామయ్యపాలెం, రాచన్నగూడెం, పాములవారిగూడెం, తాటియాకులగూడెం, రౌతుగూడెం, పి.అంకంపాలెం, గ్రామాల్లో గణేష్ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కోలా ధర్మరాజు, కొప్పుల అన్నవరం, రూప సత్యనారాయణ, వీరబాబు పాల్గొన్నారు.



జీలుగుమిల్లి, బుట్టాయగూడెంలో భక్తులచే పూజలందుకుంటున్న వినాయకుడు

ఫ్లెక్సీలు ధ్వంసం చేశారని ఫిర్యాదు

కొయ్యలగూడెం : తమ ఫ్లెక్సీలు ధ్వంసం చేశారని పోలీసులకు శనివారం టీడీపీ నాయకులు ఫిర్యాదు చేశారు. టీడీపీ నాయకుడు బెల్లాన శ్రీను మాట్లాడుతూ కొయ్యలగూడెంలో ఇటీవల ఏర్పాటు చేసిన టీడీపీ ఫ్లెక్సీలను కొంత మంది కావాలనే ధ్వంసం చేశారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశామని అన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో మండల ప్రదాన కార్యదర్శి బొబ్బర రాజు, రాచూరి మధన్, కర్రి అన్నవరం, రమణ తదితరులు ఉన్నారు.

చంద్రన్న వర్గానికి రవి రాజీనామా

బుట్టాయగూడెం : సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ చంద్రన్న వర్గంలో పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న కుంజా రవి పదవి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని ప్రకటించారు. రాజీనామా పత్రాన్ని శనివారం విలేకరులకు అందజేశారు.

అపోహలకు దూరంగా ఉండాలి

బుట్టాయగూడెం : విద్యార్థులకు కౌమారదశ ఎంతో కీలకమైనదని, ఈ దశలో చాలా మందికి రకరకాల అపోహలు వస్తాయని, వాటిని విడనాడి చదువుపై దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జంగారెడ్డిగూడెం జూనియర్ సివిల్ జడ్జి పి.పురుషోత్తమరావు అన్నారు. మండలంలోని కోయరాజ మండ్రి గిరిజన సంక్షేమ ఉన్నత బాలికల పాఠశాలలో శనివా రం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

'మథర్‌థెరిస్సాను ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి'

కొయ్యలగూడెం : మదర్ థెరిస్సాను ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని స్మైల్ ఆర్గనైజేషన్ కన్వీనర్ బి.మంగరాజు కోరారు. మధర్ థెరిస్సా జయంతిని కొయ్యలగూడెంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మదర్ థెరిస్సా కృషి వలనే స్వచ్ఛంద సంస్థల ద్వారా ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు అందుతున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో దిలీప్‌కుమార్, సాయికుమార్, శ్రీను పాల్గొన్నారు.

టి.నర్సాపురం : మండలంలోని టి.నర్సాపురం, కేతవరం గ్రామాల్లో మదర్‌థెరిస్సా జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కేతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా గ్రంథాయ సంస్థ చైర్మన్ జయవరపు శ్రీరామమూర్తి మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఆచంట గోపాలరావు, మాజీ అధ్యక్షుడు పెద్దిన ప్రసాద్, డా. శిరీష, అనిష్ తదితరులు పాల్గొన్నారు.

పోలవరం : మదర్ థెరిస్సా జయంతిని పోలవరం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉన్నత పాఠశాల వద్ద ఉన్న మదర్‌థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వృద్ధాశ్రమంలోని అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నిరుపేదలకు మదర్‌థెరిస్సా చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమ నిర్వాహకురాలు అనసూయదేవిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మోపిదేవి భాస్కరరావు, చక్కా వెంకటేశ్వరరావు, పూర్వ విద్యార్థులు సుధీర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



కొయ్యలగూడెంలో మథర్‌థెరిస్సా జయంతి వేడుకల్లో పాల్గొన్న యువకులు

పీఆర్‌గూడెంలో 'ప్రకృతి పిలుస్తోంది'

బుట్టాయగూడెం : పులిరాముడుగూడెం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల 8, 9 తరగతుల విద్యార్థులకు కన్నాపురం అటవీశాఖ అధికారులు శనివారం వనం- మనం కార్యక్రమంలో భాగంగా ప్రకృతి పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా రిజర్వు ఫారెస్టులోని ప్లాంటేషన్, అటవీ జంతువుల తాగునీటి కోసం ఏర్పాటు చేసిన చెరువులు, కొండ వాగుల వద్ద ఉన్న ప్రాంతం వరదలకు కొట్టుకుపోకుండా ఉండేందుకు నిర్మించిన చెక్‌డ్యామ్‌లను స్వయంగా దగ్గరుండి చూపించారు. అలాగే ట్రెంచ్‌లు, నేచురల్ ప్లాంటేషన్ల ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో డీఆర్‌వో ఎస్.షాహెన్‌షా, ఎఫ్‌ఎస్‌వో ఎం.నాగేశ్వరావు, ఎఫ్‌బీవోలు కె.రాం బాబు, డి.రామారావు, బి.నాని, హెచ్‌ఎం ఎస్.వెంకటేశ్వరావు, టీచర్లు కె.రాంబాబు, డి.శ్రీనివాసు, వనసేవక్ ఎన్.యోహాను, వీఎస్ ఎస్ ప్రెసిడెంట్ టి.నాగేశ్వరావు, విద్యార్థులు పాల్గొన్నారు.



అప్పలరాజుగూడెం గురుకుల పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన దృశ్యం

ఆత్మీయ సమ్మేళనం

టి.నర్సాపురం : పూర్వ విద్యార్థులు పాఠశాల అబివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని అప్పలరాజుగూడెం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నర్రా రాంబాబు అన్నారు. 2003లో పదో తరగతి విద్యను అభ్యసించిన 35 మంది విద్యార్థులు శనివారం పాఠశాలలో ఆత్మీయ సమావేశం నిర్వహించి పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పూర్వ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సందీప్‌రెడ్డి, వెంకటరమణ, ఉపాధ్యాయులు ఎంఎస్.సాయినాథ్, జి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు'

ఎక్సైజ్ సీఐ సి.భార్గవ

పోలవరం : పోలవరం ప్రోహిబిషన్ ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో బెల్టుషాపులు, సారా నిర్మూలనపై శనివారం ప్రజలకు అవగాహన కల్పించారు. పోలవరం, గోపాలపురం, తాళ్ళపూడి మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి ర్యాలీలు నిర్వహించారు. ఎక్సైజ్ సీఐ సి.భార్గవ మాట్లాడుతూ నాటు సారా వలన కలిగే నష్టాలను తెలియజేశారు. నూరేళ్ల జీవితాన్ని రెండు అక్షరాల సారాతో నాశనం చేసుకోవద్దన్నారు. బెల్టుషాపులు పెట్టి మనుషులకు ఇబ్బంది కలిగించవద్దన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ సి.సత్యనారాయణ పాల్గొన్నారు.

సారాను అరికడదాం

కొయ్యలగూడెం : గ్రామాల్లో బెల్టుషాపులు నిర్మూలించి సారాను అరికడదామని జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ సీఐ బి. శ్రీని వాసరావు పిలుపునిచ్చారు. మండలంలోని సరిపల్లి గ్రామంలో గ్రామస్థులకు బెల్టుషాపులు, సారా నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంతో ఉండి కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతినకుండా ఉండాలంటే సారా నిర్మూలించాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా బెల్టుషాపులు, సారా బట్టీలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలంతా అవగాహనతో సారాను అరికట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్‌ఐ ఆర్.సత్యవతి, గ్రామస్థులు పాల్గొన్నారు.



పోలవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎక్సైజ్ అధికారులు

భూములకు హద్దులు చూపండి

బుట్టాయగూడెం : పోలవరం ప్రాజెక్టు ముంపు మండలాల గిరిజన నిర్వాసితులకు ఇచ్చిన భూములకు సరిహద్దులను వెంటనే చూపాలని అఖిల ఆదివాసీ గిరిజన కౌలు రైతుల సంఘం రెవెన్యూ అధికారులను డిమాండ్ చేసింది. దొరమామిడిలో సంఘం కార్యదర్శి మడకం చలపతిరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో అధ్యక్షుడు కారం వాసు పాల్గొని మాట్లాడారు. నిర్వాసితుల కోసం బుట్టాయగూడెం మండలంలో 2100 ఎకరాల భూమిని రెవెన్యూ అధికారులు సేకరించారని, నేటికీ భూమి ఎక్కడ ఉందో చూపకపోవడం బాధకరమని అన్నారు. కార్యక్రమంలో కాకడ కన్నారావు, కొమరం నాగార్జున, కుర్సం ఏసు పాల్గొన్నారు.



నేరము శిక్ష



చోరీ సొత్తు కొంటే జైలే

ఎస్.కామేష్, న్యాయవాది, తణుకు

దొంగతనానికి పాల్పడే వ్యక్తిపై 379 సెక్షన్ కింద కేసు నమోదు చేస్తారు. దొంగతనానికి పాల్పడడమే కాకుండా చోరీ గురైన సొత్తు కలిగి ఉంటే 380 సెక్షన్ కింద కేసునమోదు చేస్తారు. ఇది నాన్ బెయిలబుల్ కేసు. నిందితున్ని కోర్టులో హాజరు పరిస్తే అదే రోజు బెయిల్ వచ్చే అవకాశం ఉంటుంది. చోరీ సొత్తు కొనుగోలు చేసిన వారిపై కూడా కేసు నమోదు చేస్తారు. విచారణలో నేరం రుజువైతే ఏడేళ్ల లోపు శిక్షపడే అవ కాశం ఉంది. చోరీకి గురైన సొమ్ము కొనుగోలు చేయకుండా ఉండాలి.

● తణుకు

గ్యాస్ సమాచారం

■ సుబ్బారావు అండ్ కో హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 18వ తేదీన గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 27న డెలివరీ ఇస్తారు.. ఫోన్‌: 222144, 222534

■ దుర్గా ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 19,20 తేదీల్లో బుక్ చేసిన వారికి ఈ నెల 27న డెలివరీ ఇస్తారు.ఫోన్ : 224330

■ సందీప్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 19,20 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 27న డెలివరీ ఇస్తారు. ఫోన్ : 229776. - తణుకు

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

తణుకు	:	9985411556
తణుకు టౌన్	:	9652889592
తణుకు అర్బన్	:	9966228918
అత్తిలి	:	9848964821
ఇరగవరం	:	9652889592

సినిమా గైడ్

తణుకు :

లక్ష్మి	జయ జానకి నాయక
మినీ లక్ష్మి	అర్జున్ రెడ్డి
నరేంద్ర	నేనే రాజు..నేనే మంత్రి
మినీ నరేంద్ర	వివేకం
శ్రీచిత్ర	వివిపీ -2
వెంకటేశ్వర	ఆనందో.. బ్రహ్మ
ప్రత్యూష	ఫిదా
ప్రత్యూష మినీ	అర్జున్ రెడ్డి

అత్తిలి :

వెంకట్రామ	వివేకం
కనకదుర్గ	జయ జానకి నాయక

నిషేధమన్నా.. వాడేస్తున్నారు!

యథేచ్ఛగా ప్లాసిక్ కవర్ల వినియోగం

అధికారులు దాడులు చేస్తున్నా ఆగని వైనం

ఆదివారం మార్కెట్‌లో విచ్చలవిడి తనం

అసలు వ్యాపారులను వదిలేస్తున్న అధికార గణం



తణుకు : ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై అధికారులు ఎన్ని చర్యలు చేపట్టినా విచ్చలవిడిగా వినియోగిస్తూనే ఉన్నారు.. పట్టణంలో ఏ షాపులో చూసినా ప్లాస్టిక్ కవర్లు కనిపిస్తూనే ఉంటున్నాయి. ఇక ఆదివారం మార్కెట్ వచ్చిందంటే ప్లాస్టిక్ కవర్ల వినియోగానికి అడ్డూ అదుపూ లేకుండా పోతోంది.. ఎవరి చేతుల్లో చూసినా ప్లాస్టిక్ కవర్లు దర్శనమిస్తున్నాయి.. మార్కెట్‌కు ఖాళీ చేతులతో వచ్చి ప్లాస్టిక్ కవర్లలో కూరగాయలు తీసుకెళ్లేవారి సంఖ్యే ఎక్కువ..దీంతో వ్యాపారులు కూడా ప్లాస్టిక్ కవర్లు కూడా వ్యాపారం చేయాలంటేనే భయపడుతున్నారు. ఎందుకంటే వినియోగ దారులు తమ వద్దకు రాకుండా ఎక్కడికి వెళ్లిపోతారోననే భయంతో దొంగచాటుగానైనా కవర్లు దగ్గర పెట్టుకుని వినియోగదారులకు ఇస్తున్నారు. ఒక పక్కన అధికారులకు భయపడుతూ.. మరో పక్కన వినియోగదారులకు భయపడుతూ వ్యాపారం నిర్వహిస్తున్నారు. అక్కడక్కడా వ్యాపారుల్లో మార్పు కనిపిస్తున్నా.. వినియోగదారుల్లో మాత్రం మార్పు రాలేదు. దీంతో ఆదివారం సంత మార్కెట్ నుంచి వచ్చే వినియోగదారులంతా చేతిలో ప్లాస్టిక్ కవర్లతో ప్రత్యక్షమవుతున్నారు. అధికారులు ఎంత సేపు పట్టణంలో వ్యాపారులపై దృష్టి పెడుతున్నారు. ఆయా వ్యాపార సంస్థలపై దాడుల చేసి అపరాధ రుసుములు వసూలు చేస్తున్నారు. ఆదివారం మార్కెట్‌పై మాత్రం దృష్టి సారించడం లేదు. దీంతో ప్లాస్టిక్ కవర్ల వినియోగం యథేచ్ఛగా సాగిపోతోంది. అంతే కాకుండా పట్టణంలోని చిన్న వ్యాపారుల వద్దా ఇదే పరిస్థితి. ఎందుకంటే 100 ప్లాస్టిక్ కవర్లు రూ. 25 నుంచి రూ.100 మధ్యలో సైజును బట్టి ఉంటాయి. అదే గుడ్డ కవర్లు అయితే రూ. 60 నుంచి రూ. 200 మధ్యలో ఉంటున్నాయి. దీంతో వ్యాపారులు ప్లాస్టిక్ కవర్లు కొనుగోలుపైనే దృష్టి సారిస్తున్నారు.ఒక్క ఆదివారం రోజునే వందలాది ప్యాకెట్లలో కవర్లు చలామణి అవుతున్నాయి. అధికారులు ఎంత అవగాహన కలిగించినా ప్లాస్టిక్ కవర్ల వినియోగం మాత్రం ఆగడంలేదు.ఇకనైనా అధికారులు ఆదివారం మార్కెట్‌పై దృష్టి సారిస్తే మరింత ప్లాస్టిక్ కవర్ల వినియోగం తగ్గే సూచనలు కనిపిస్తున్నాయి.

అసలు కవర్లు ఎక్కడ నుంచి వస్తున్నాయి...

పట్టణంలో గత నెల రోజులుగా అధికారులు ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై దాడులు చేస్తూనే ఉన్నారు. అయితే అసలు కవర్లు ఎక్కడ నుంచి వస్తున్నాయనేది ఇంత వరకూ కనిపెట్టలేకపోయారు. పట్టుకున్న వ్యాపారిని గట్టిగా ప్రశ్నించినా కవర్లు ఎవరు సరఫరా చేస్తున్నారనే సమాచారం తెలుస్తుంది. అధికారులు మాత్రం ఎందుకో కానీ.. ఆ దిశగా చర్యలు చేపట్టడంలేదు. ఇక పట్టణంలో ప్లాస్టిక్ కవర్లు విక్రయించే దుకాణాలు చాలా ఉన్నాయి. అయినా వాటిపై దాడులు చేసిన దాఖలాలే లేవు. దీంతో ప్లాస్టిక్ కవర్లు వద్దన్నా వినియోగం రోజు రోజుకు పెరిగిపోతూనే ఉంది. ఏదో పట్టణంలో రోజు వారి దాడులు చేసి జరిమానాలు విధించి మమ అనిపిస్తున్నారు. అసలు ప్లాస్టిక్ కవర్లు ఎక్కడ విక్రయిస్తున్నారో తెలుసుకుని అక్కడ దాడులు చేస్తే.. ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై అధికారులు విజయం సాధించినట్టే.. అయితే ఆ విధంగా అధికారుల నిఘా ఉండడం లేదు. ఎంత సేపు వ్యాపారులపై దాడులు తప్ప..ప్లాస్టిక్ కవర్లు విక్రయించే వారిపై దాడులు చేయడంలేదు. ఇకనైనా అటు అధికారులు.. ఇటు నాయకులు సమస్య మూలాలను వెతికి పట్టుకుని నాశనం చేయాల్సి ఉంది.



సమావేశంలో మాట్లాడుతున్న గోవింద కేశవరావు

కేసులు రాజీ చేసుకోండి

వచ్చే నెల 9న లోక్ అదాలత్ - జడ్జి కేశవరావు

తణుకు : జాతీయ లోక్ అదాలత్‌లో కక్షిదారులు తమ కేసులను రాజీ చేసుకోవాలని నాల్గవ అదనపు జిల్లా జడ్జి జి. గోవిందకేశవరావు అన్నారు.తణుకు కోర్టు ప్రాంగ ణంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగే లోక్ అదాలత్‌లో కేసునలు పరిష్కరించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఎల్ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె.విజయ కల్యాణి, ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ జి.దీనా, తణుకు, పెరవలి, పెనుగొండ, ఉండ్రాజవరం మండలాల సీఐ, ఎస్‌ఐలు, లోక్ అదాలత్ సభ్యులు గోటేటి భాస్కరమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు న్యాయవాది కౌరు వెంకటేశ్వర్లు, బార్ అధ్యక్షుడు కె.అనంత పద్మనాభం పాల్గొన్నారు.

సృజనాత్మకత మహిళకు వరం : కోట

తణుకు: సృజనాత్మకత అనేది మహిళకి భగవంతుడు ఇచ్చిన వరమని అవధాని కవి కోట లక్ష్మి నరసింహం అన్నారు.ఎస్‌కెఎస్‌డీ మహిళా కళాశాలలో శనివారం మహిళా సమానత్వ దినోత్సవం,నూతన విద్యార్థుల ఆహ్వాన దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రపంచంలోనే సనాతన సంప్రదాయం,వేదాలు, స్త్రీకి సమానత్వాన్ని ఇచ్చాయన్నారు.కరస్పాండెంట్ చిట్టూరి సుబ్బారావు మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో ముందుంటున్నారన్నారు.ప్రిన్సిపాల్ డాక్టర్ పి.అరుణ మాట్లాడుతూ 1920లో అమెరికా మహిళా సమానత్వ దినోత్సవంగా నిర్ణయించిందన్నారు.ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్, ట్రెజరర్ నందిగం సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నాగ పద్మావతి,డి. కుమారస్వామి, వరలక్ష్మి, లక్ష్మీసుందరీబాయి,అమృతవల్లి, కె.వాణి పాల్గొన్నారు.



కవి కోట లక్ష్మి నరసింహంను సన్మానిస్తున్న చిట్టూరి తదితరులు

19,218 మందికి ఎంఆర్ టీకా

తణుకు అర్బన్ : పట్టణంలో మొత్తం 19,218 మంది పిల్లలకు ఎంఆర్ టీకా వేయడం జరిగిందని పీపీ యూనిట్ వైద్యాధికారి డాక్టర్ బి.దుర్గామహేశ్వరరావు అన్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో శనివారం పర్యటించి విద్యా ర్థులకు ఎంఆర్ టీకా వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాక్సిన్ వేయని డ్రాపవుట్స్ పిల్లలకు ప్రభుత్వ ఏరియా ఆసుత్రిలో వేయడం జరుగుతుందన్నారు.పిల్లలందరికీ తప్పనిసరిగా టీకా వేయించాలని సూచించారు. ఈ ఒక్క టీకా రెండు వ్యాధులను దూరం చేస్తుందన్నారు. ఇప్పటి వరకూ చిన్నారులకు టీకా వేయించని తల్లిదండ్రులు 8వ తేదీ లోపు టీకా వేయించాలని సూచించారు.

టీచర్ తాడేపల్లి వీరలక్ష్మికి డాక్టరేట్



తణుకు : జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల తెలుగుఉపాధ్యాయురాలు తాడేపల్లి వీరలక్ష్మి "శ్రీ మదాంధ్ర మహా భాగవతం - మాతృ హృదయం" అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పొందారు. తిరుపతి పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసినట్టు హెచ్‌ఎం బందెల కాళ హస్తీశ్వరరావు తెలిపారు.ఈ మేరకు డీవైఈవో జి.సత్య జ్యోతి,విద్యా కమిటీ చైర్మన్ మునపట్ల శ్రీరామారావు, కౌన్సిలర్ రాధాకృష్ణ,ఉపాధ్యాయులు రమేష్, ఎ.రామ సూర్య నారాయణ,ఉమ,శ్రీపాదలక్ష్మి సూర్యకాంతం,ఎ.పాపయ్య, సత్య నారాయణ,సంజయ్ గాంధీ తదితరులు అభినందించారు.



డ్రెయిన్ పనులు పరిశీలిస్తున్న చైర్మన్ వెంకన్న బాబు

పనులు నాణ్యతగా లేకపోతే ఊరుకోను : చైర్మన్

తణుకు: పనుల్లో నాణ్యత లోపం ఉంటే ఊరుకోనని మునిసిపల్ చైర్మన్ పరిమి వెంకన్నబాబు హెచ్చరించారు. 17వ వార్డులోని సత్యనారాయణ స్పిన్నింగ్ మిల్ వద్ద మండ పాక మడుగులోకి వెళ్లు మురుగు డ్రెయిన్ పనులను శనివారం పరిశీలించి మాట్లాడారు. డ్రెయిన్ వెడల్పుకు ప్రజలు సహకరించడం సంతోషమన్నారు. ప్రజలకు ఇబ్బందుల్లేకుండా పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. పనులు నాణ్యతగా లేకపోతే ప్రజలు ఫిర్యాదు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మంత్రిరావు వెంకటరత్నం, కౌన్సిలర్ కలగర వెంకటకృష్ణ,చిట్టిబాబు,సొరపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

టెన్నిస్ జిల్లా జట్టుకు సంజు ఎంపిక

ఇరగవరం : రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఇరగవరం మండలం కె.ఇల్లిందలపర్రు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి కోటి సంజు అండర్ - 14 బాలుర జిల్లా టెన్నిస్ జట్టుకు ఎంపికయ్యాడని హెచ్ఎం పెండ్యాల భరణీ కుమార్ తెలిపారు. ఈ మేరకు శనివారం స్కూలులో విద్యార్థిని అభినందించి మాట్లాడారు. ప్రకాశం జిల్లా చీరాలలో జరగబోయే రాష్ట్ర స్థాయి అం తర్ జిల్లాల అండర్ 14 టెన్నిస్ చాంపియన్ షిప్ పోటీలో పాల్గొంటాడన్నారు. రాష్ట్ర క్రీడా పోటీలకు ఎంపికైన కోటి సంజును సర్పంచ్ రెడ్డి వరలక్ష్మి, రెడ్డి వెంకట కృష్ణారావు, ఎంపీటీసీ డీవీఎస్ఎన్ లక్ష్మి,సోమచంద్రరావు అభినందించారు.





కొచ్చెరకోట వారి వీధిలో 21 అడుగుల గణపతి ఎదుట ఎమ్మెల్యే రాధాకృష్ణ, చైర్మన్ వెంకన్న బాబు తదితరులు



అయినపర్రులో గణపతి హోమం చేస్తున్న భక్తజనం

గణాధీశుడే..

- ఊరూరా చవితి సందడి
- భారీగా వెలసిన గణపయ్య విగ్రహాలు
- తణుకులో 21 అడుగుల భారీ గణేశుడు
- భక్తులకు 9 రోజుల పాటు పండుగే

తణుకు : వీధి వీధినా భారీగా గణనాథులు వెలిశారు. భక్తులు ఆధ్యాత్మిక భావంతో గణనాథుని పందిళ్లకు క్యూ కట్టారు.పూజలు చేశారు.పట్టణంలో సుమారుగా 30 విగ్రహాలు ఏర్పాటు చేసినట్టు సమాచారం. అన్ని విగ్రహాల వద్ద సందడి కనిపించింది.అంతే కాకుండా గణనాథుని ఆలయాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్రపతి రోడ్డులోని గణపతి ఆలయం, 20వ వార్డు, ఇరగవరం కాలనీ, కనకదుర్గ గుడి ప్రాంతాల్లో ఎమ్మెల్యే దర్శించుకుని పూజలు చేశారు. మాంటిస్సోరి స్కూలులో విద్యార్థులు “మట్టి వినాయకుడిని పూజిద్దాం... పర్యావరణ కాలుష్యాన్ని అరికడదాం.. మట్టి వినాయకుడి పూజనం - ప్రాణికోటి రక్షణం” అని నినాదాలు చేశారు.కొచ్చర్లపాటి వారి వీధిలో 21 అడుగులు భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన విగ్రహానికి పెద్ద ఎత్తున పూజలు చేస్తున్నారు. రాష్ట్రపతి రోడ్డులోని వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో చవితి రోజున స్వామిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. పైడిపర్రులోని సంపత్ వినాయక ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు. స్వామికి ప్రతీ రోజూ పూజలు నిర్వహిస్తున్నారు. సాయంత్రం సమయంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పరిమి వెంకన్నబాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ బసవా రామకృష్ణ, మునిసిపల్ మాజీ చైర్మన్ దొమ్మేటి వెంకట సుధాకర్, తాతపూడి మారుతీరావు, కౌన్సిలర్లు కుప్పాల ఇందిరాదేవి,బట్టవిల్లి లక్ష్మి, నాగరాజు, గోపిరెడ్డి చిన్న, సత్యానందం, శేషాద్రిశర్మ, సూరంపూడి కామేష్, తేతలి సత్యసాయి శ్రీనివాస్,గంటి కృష్ణ, సూరా సాహెబ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అత్తిలిలో...

అత్తిలి: వినాయక చవితి ఉత్సవాలు మండలంలో ఘనంగా ప్రారంభమయ్యాయి.అత్తిలి గణేష్ చౌక్ సెంటర్‌లో వరసిద్ధి వినాయక స్వామి, పెద్ద వంతెన వద్ద వరసిద్ధి వినాయక స్వామి ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అదే విధగా అత్తిలి పోలీస్ స్టేషన్‌లో చవితి పూజలు చేశారు. దేవుని మందిరంలో గణనాథుడికి పూజాధికాలు చేశారు. ఆరవల్లిలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. గణపతి మందిరంలో నెలకొల్పిన భారీ విగ్రహాన్ని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. వరిఘేడులో నెలకొల్పిన ప్రతిమను భారీ ఎత్తున ఊరేగించారు. బల్లిపాడులోనూ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.9 రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించేందుకు భక్తులు సిద్ధమయ్యారు.ఊరూ వాడా చవితి సందడి నెలకొంది. యువత గణేశుడి సేవలో తరిస్తున్నారు.

ఇరగవరంలో...

ఇరగవరం: మండలంలోని పలు గ్రామాల్లో వాడవాడలా గణపతి నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం ప్రారంభించారు. కె.ఇల్లిందలపర్రు, తూర్పువిప్పర్రు, రాపాక, కంతేరు, ఇరగవరం, గోటేరు, కాకిలేరు, కత్తవపాడు, అయితంపూడి, ఏలేటిపాడు, కొత్తపాడు,ఓగిడి తదితరు గ్రామాల్లో ఘనంగా ప్రారంభించారు. కె.ఇల్లిందలపర్రులో గణపతిని భారీగా ఊరేగించారు.నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని పందిర్లు వేసి విద్యుద్దీపాలతో అలంకరించి ఉత్సవ మూర్తులకు పూజలు, అభిషేకాలు, అర్చనలు, హోమాలు చేశారు.చవితి ఉత్సవాలను అయినపర్రులో ఘనంగా నిర్వహించారు.



మాంటిస్సోరి స్కూలులో మట్టి విగ్రహాలతో చిన్నారుల ప్రదర్శన





వరిఘేడులో గణపతి ఊరేగింపులో శక్తివేషాల ప్రదర్శన

ఆలయ దర్శిని

❖ **వినాయకుడి ఆలయం :** గణపతి నవరాత్రి ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయంలో నిత్య పూజలు చేస్తున్నారు. నవరాత్రి ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేశారు. అదే విధంగా కొచ్చెర్లకోట వారి వీధిలో 21 అడుగుల విగ్రహం ఏర్పాటు చేశారు.

❖ **కపర్ధీశ్వర స్వామి ఆలయం :** మునిసిపల్ కార్యాలయం పక్కన ఉంది. ప్రతీ సోమవారం శివపార్వతులకు అభిషేకాలు, పూజలు చేస్తారు.

❖ **కేశవస్వామి దేవస్థానం :** శ్రీ మహాలక్ష్మి సమేత కేశవ స్వామికి నిత్యపూజలు జరుగుతాయి.

❖ **సిద్ధేశ్వర స్వామి ఆలయం :** సంత మార్కెట్ సమీపంలో శివాలయం. ప్రతీ సోమవారం అభిషేకాలు, పూజలు చేస్తారు.

❖ **వెంకటేశ్వర స్వామి ఆలయం :** ప్రతీ శనివారం ప్రత్యేక పూజలు , నిత్యం నిత్య పూజలు, భజనలు జరుగుతాయి.

❖ **శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయం :** ప్రతీ మంగళవారం ఆంజనేయ స్వామికి తమలపాకు, గంగసింధూర పూజలు, భజనలు జరుగుతాయి.

❖ **సూర్యదేవాలయం :** ప్రతీ ఆదివారం స్వామికి అభిషేకాలు ప్రతీ నిత్యం పూజలు జరుగుతాయి.

❖ **సాయిబాబా ఆలయం :** ప్రతీ గురు వారం ప్రత్యేక అభిషేకాలు, సాయంత్రం భజనలు,నిత్యపూజలు జరుగుతాయి

❖ **కన్యకా పరమేశ్వరి ఆలయం :** ప్రతీ శుక్రవారం ప్రత్యేక పూజలు , ప్రతీ నిత్యం కుంకుమ పూజలు జరుగుతాయి.

❖ **శ్రీరామసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం :** శ్రీసీతారామచంద్రస్వామి, శ్రీ సుబ్రహ్మ ణ్య స్వామి ఆలయంలో ప్రతీ మంగళవారం ప్రత్యేక అభిషేకాలు జరుగుతాయి.

❖ **ముత్యాలమ్మ ఆలయం :** నిత్య పూజలు జరుగుతాయి.ప్రతీ శుక్రవారం కుంకుమపూజలు చేస్తారు.

❖ **నటరాజ స్వామి ఆలయం :** ప్రతీ సోమవారం శివుడికి ప్రత్యేక అభిషేకాలు, నిత్యపూజలు జరుగుతాయి.

థెరిస్సా సేవలు ఆదర్శనీయం

తణుకు: మథర్ థెరిస్సా సేవలను యువత ఆదర్శంగా తీసుకోవాలని మునిసిపల్ చైర్మన్ పరిమి వెంకటేశ్వరరావు అన్నారు.మదర్ థెరిస్సా 107వ జయంతిని పురస్కరించుకుని ఏరియా ఆసుపత్రిలో, అరుంధతీయ మదర్ థెరిస్సా యువత ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ పార్కు వద్ద శనివారం మదర్ థెరిస్సా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉందుర్తి పాల్ ఫౌండేషన్, మెర్సీ హోమ్ సొసైటీ సభ్యులు తణుకు ఏరియా ఆసుపత్రిలో ఉన్న రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మంత్రిరావు వెంకట రత్నం,కౌన్సిలర్ కలగర వెంకటకృష్ణ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఖాన్‌రాజ్, సూపరింటెండెంట్ డాక్టర్ వెలగల అరుణ, దిర్శిపో రామకృష్ణ, కడలి రామారావు, చేశెట్టి నాని, కారుమంచి మిత్ర, బాలాజీ ,ఉందుర్తి ప్రసన్న కుమార్, సభ్యులు యు.ఎలీషా, జె.ప్రతాప్, సీహెచ్ గోపాల్,రాజ్ కుమార్,ఎస్.నవీన్, వి.కుమారస్వామి, సీహెచ్ సతీష్, మణికంఠ, ఉందుర్తి పద్మారావు తదితరులు పాల్గొన్నారు.



ఏరియా ఆసుపత్రిలో థెరిస్సా విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు, వైద్య సిబ్బంది

యువతకు ఇంటర్వ్యూలు

తణుకు అర్బన్: ప్రభుత్వ రుణాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని మునిసిపల్ చైర్మన్ పరిమి వెంకన్న బాబు అన్నారు. 2017-18 సంవత్సరానికి సంబంధించి కార్పొరేషన్ బ్యాంక్, డీసీసీబీ, సెంట్రల్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్ శాఖలకు చెందిన అభ్యర్థులకు శనివారం తణుకు పురపాలక సంఘ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులంతా హాజరయ్యారు. అర్హులందరికీ రుణాలందిస్తామని చైర్మన్ తెలిపారు. సిండికేట్ బ్యాంక్, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్‌లకు దరఖాస్తు చేసిన ఎస్సీ,ఎస్టీ, బీసీ, కాపు , మైనార్టీ అభ్యర్థులకు సోమవారం ఉదయం 10 గంటల నుంచి మునిసిపల్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని కమిషనర్ జి.సాంబశివరావు తెలిపారు.కార్యక్రమంలో మాజీ చైర్మన్ దొమ్మేటి వెంకట సుధాకర్, తోట సూర్యనారాయణ, కలగర వెంకటకృష్ణ, షాహిదా బేగం, చదలవాడ నాని, దేవరకొండ సూర్యనారాయణ,జి.సాంబశివరావు, మేనేజర్లు పాల్గొన్నారు.



నేరము–శిక్ష



నిర్భయ చట్టంతో కఠిన శిక్షలు

మూర్తి, పట్టణ సీఐ

నిర్భయ కేసు తరువాత ప్రస్తుతం నిర్భయ చట్టం అమలులోకి వచ్చింది. ఈ చట్టం ప్రకారం మహిళల వంక తదేకంగా చూడ డం, అసభ్యకరంగా వారిపట్ల ప్రవర్తించడం చేస్తే కఠిన శిక్షలు అమలు చేసేలా చట్టాలు రూపొందించారు. 18 ఏళ్ల నిండని బాలికలను ప్రేమలోకి దించి ఆ బాలికలను దూరంగా తీసుకెళ్లడం వంటివి చేస్తే కిడ్నాప్‌గా కేసు నమోదు చేసే అవకాశాలున్నాయి. ఆ బాలికతో తీసుకెళ్లిన వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించినట్టయితే రేప్‌కేస్‌గా నమోదు చేయడం జరుగుతుంది. కళాశాలల్లో జూనియర్‌లను ర్యాగింగ్ పేరుతో వేధిస్తే అరెస్టు చేస్తారు.

● తాడేపల్లిగూడెం టౌన్

● సత్యసాయి సేవలు ఘనం

తాడేపల్లిగూడెం టౌన్ : శ్రీసత్యసాయి సేవా సంస్థలు జిల్లా లో చేస్తున్న పలు సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు దగ్గరవుతుండడం హర్షణీయమని జిల్లా అధ్యక్షుడు కె.శశిశేఖరరావు పేర్కొన్నారు. సత్యసాయి సేవా సంస్థల జిల్లా సమీక్షా సమావేశం స్థానిక సత్యసాయి ఆ ధ్యాత్మిక మందిరంలో శనివారం నిర్వహించారు. కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శశిశేఖరరావు 18 విభాగాల ద్వారా నిర్వహిస్తున్న సేవలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్త కె.రవీంద్రప్రసాద్, రాష్ట్ర ప్రశాంతి సేవా కో ఆర్డినేటర్ వి.సుబ్బారావు, రాష్ట్ర ఆధ్యాత్మిక విభాగ కో ఆర్డినేటర్ ఉషారాణి, రాష్ట్ర ప్రశాంతి మహిళా విభాగ కో ఆర్డినేటర్ వై.పద్మజ, జిల్లా ఆధ్యాత్మిక విభాగ కో ఆర్డినేటర్ జంధ్యాల నాగేశ్వరరావు, ఆకుల పల్లవి, సమితి కన్వీనర్ సవీన్‌బాబా, తదితరులు పాల్గొన్నారు.

● అలరిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు

తాడేపల్లిగూడెం టౌన్ : గణపతి నవ రాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని స్థానిక బీవీఆర్ కళాకేంద్రంలో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరిస్తున్నాయి. కార్యక్రమంలో రెండవరోజు శనివారం దాసరి కాశీవిశ్వనాథం గానం, తమ్మా సత్యనారాయణ మాష్టారు వ్యాఖ్యానంతో నిర్వహించిన అన్నమయ్యపదసుధ అద్యంతం అలరించింది. అనంతరం రాజమండ్రికి చెందిన విజయలక్ష్మిభాగవతారిణి భక్తమార్కండేయ కథను వినిపించారు. వయోలిన్ ఎం.లక్ష్మణరావు, మృదంగం సరస్వతుల హనుమంతురావు, చైతన్యకృష్ణలు సహకారం అందించారు.

గణేశ్..మహారాజ్‌కీ..

పట్టణంలో వేడుకగా గణపతి నవరాత్రులు..

భక్తిశ్రద్ధలతో పూజలు

తాడేపల్లిగూడెం టౌన్ : విఘ్నాలు తొలగించే వినాయకుని ఉత్సవాలు తాడేపల్లిగూడెం పట్టణంలో శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రతీ వార్డులోనూ ఉత్సవ కమిటీల ఆధ్వర్యం లో బొజ్జ గణపయ్య ప్రతిమలను ప్రతిష్ఠించి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ప్రతి ఇంటా గణపతి స్వామిని పూజించారు. ఇళ్లల్లో మట్టి వినాయకులకే ప్రాధాన్యం ఇచ్చారు. పచ్చని పందిళ్లు, దీపాలంకరణలతో పుర వీధుల్లోనూ గణపతిని ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. ముని సిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ పలు వార్డుల్లో పర్యటించి వినాయక చవితి ఉత్సవాలను ప్రారంభించారు. గణేష్‌నగర్, టాక్సీ ఓనర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్, 29వ వార్డు, కొండయ్య చెరువు తదితర ప్రాంతాల్లో నిర్వహించిన వేడు కలలో ఆయన పాల్గొని పూజలు నిర్వహించారు. గణేష్ నగర్ రోడ్డులో ప్రతిష్ఠించిన పంచముఖ వినాయక స్వామి విశేషంగా ఆకట్టుకుంటోంది. వీకర్స్ కాలనీలో అమ్మఒడి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నందిపై వినాయక స్వామి భక్తులకు విశేషంగా ఆకర్షించారు. స్థానిక ఏలూరు రోడ్డులోని వరసిద్ధి వినాయకుని ఆలయంలో మాజీ ఎమ్మెల్యే యాలి నాని దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. బ్రహ్మానందరెడ్డి మార్కెట్ సెంటర్‌లోని లక్ష్మీగణపతి ఆలయం వద్ద అపరాల మార్కెట్ వర్తకులు గంగ్రోతు శ్రీనివాసరావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఫ్రెండ్స్ ఆటో ఓనర్స్ అండ్ వర్కర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన చవితి ఉత్సవాలకు వైద్యుడు డా. పీఎల్వీ ప్రసాద్ కలశస్థాపన చేశారు. మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్, వైస్ చైర్మన్ కిలాడి ప్రసాద్, మాజీ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్, కో అప్షన్ సభ్యుడు బడుగు పెద్ద, ఆర్టీసీ డీఎం కుమార్, కౌన్సిలర్లు మారిశెట్టి సుబ్బారావు తదితరులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బీవీఆర్ కళాకేంద్రంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుద్దాల వెంకటరామారావు దంపతులు పూజా ధికాలు నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించనున్నారు. గణేష్ నగర్‌లో కల్యాణం రామచంద్రరావు ఆధ్వర్యంలో, 29వ వార్డు రామారావుపేటలో ఏర్పాటు చేసిన గణపతి శిబిరంలో బీజేపీ నాయకుడు పేరిచర్ల మురళీకృష్ణ దంపతులు పూజలో పాల్గొన్నారు. నంది బొమ్మ సెంటర్ , పాలబుచ్చియ్య వీధిలో వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ, రామారావు పేట , కొబ్బరితోట, బ్రాహ్మణపేట, రామచంద్రరావుపేట, వేంకట్రామా వీధిలో, టాక్సీ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో, బలుసులమ్మ ఆలయం సమీపంలోని వినాయకుడి ఆలయం వద్ద, కుమ్మర్ల వీధిలో, డీఎస్ చెరువు ప్రాంతంలో, మామిడితోట తదితర ప్రాంతాల్లో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా ఆయా కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించారు.



వినాయకుడి విగ్రహం వద్ద మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి, తదితరులు



ఎకో వినాయకుడు



ఓవర్‌బ్రిడ్జి వద్ద శివపార్వతులతో కొలువైన గణనాథుడు



గణేష్‌నగర్‌లో వినాయకుడికి ప్రత్యేకపూజలు



17వవార్డులో కొలువైన గణనాథుడు



నవ్వారుపేట చేపల మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన గణేశుడు

ఘనంగా మదర్ థెరిస్సా జయంతి

తాడేపల్లిగూడెం టౌన్ : మదర్‌థెరిస్సాజీవితం ఎందరికో స్ఫూర్తిదాయకమని ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గట్టిం మాణిక్యాలరావు పేర్కొన్నారు. మదర్‌థెరిస్సా107వ జయంతి వేడుకలను శనివారం ఆసుపత్రి ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా మదర్‌థెరిస్సా విగ్రహానికిపూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ తాడేపల్లిగూడెం పట్టణంలో సేవా రంగంలో ముందు ఉందని లయన్స్ క్లబ్‌ను కొనియాడారు. లయన్స్‌క్లబ్ సెక్రటరీ సుంకర శ్రీనివాస్ మాట్లాడుతూ కలకత్తాపట్టణాన్ని కేంద్రంగా చేసుకుని సేవలను అందించిన మహానీయురాలు మదర్‌థెరిస్సా అని కొనియాడారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లోని సిబ్బందిని సత్కరించడంతో పాటు రోగులకు పాలు,పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షుడు పచ్చావెంకటేశ్వరరావు, ప్రకాశరావు, మదన్‌మోహన్‌అగర్వాల్, ఎల్‌ఎస్‌వినాగేశ్వర రావు, త్రిమూర్తులు, ఆకుల నాగేశ్వరరావు పాల్గొన్నారు. సుబ్బారావుపేట భవిత దివ్యాంగుల పాఠశాలలో మదర్‌థెరిస్సా 107వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ ఎస్‌ఐ స్వరాజ్యలక్ష్మి మదర్‌థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేశారు. థెరిస్సా సేవలు మరువలేమని, ఆమె సేవలను ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఐఈఆర్‌టీ మస్తాన్‌బీ, హెచ్‌ఎం బి.జ్యోతి, ఉపాధ్యాయులు కుమారి, కృష్ణకుమార్, దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఎస్‌ఐ స్వరాజ్యలక్ష్మి దివ్యాంగుల పిల్లలకు ఆటవస్తువులు పంపిణీ చేశారు.

వాణీ పబ్లిక్ స్కూల్‌లో... విద్యార్థి దశ నుంచే సేవా భావాన్ని అలవర్చుకోవాలని వాణీ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ వాణీ పేర్కొన్నారు. పాఠశాలలో మదర్‌థెరిస్సా 107వ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో అభ్యుదయ్, రేష్మన్, ఆర్.మురళీ, పీకే సత్యవతి, జానకీదేవి పాల్గొన్నారు.

ఎయిర్ స్ట్రిప్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

తాడేపల్లిగూడెం టౌన్ : శాంతి, ప్రేమ, మానవత్వం, సేవాభావం, త్యాగం మూర్తీభవించిన మహోన్నత మానవతావాది మదర్ థెరిస్సా అని పలువురు వక్తలు పేర్కొన్నారు. మదర్ థెరిస్సా 107వ జయంతిని స్థానిక ఎయిర్ స్ట్రిప్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు బీఐ రాజేంద్ర అధ్యక్షతన శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ పద్మశ్రీ, నోబెల్, భారతరత్న వంటి అవార్డులు థెరిస్సా కీర్తి కిరీటంలో చేరడం వల్ల వాటికే గౌరవం పెరిగిందని కొనియాడారు. జిల్లా డిప్యూటీ గవర్నర్ కేవీ కృష్ణారావు, కేవీ అనిల్ కామంత్, కె.నరశింహమూర్తి, రాగిరెడ్డి ప్రసాద్, మాకా శ్రీనివాస్, బాకా వెంకటేశ్వరరావు, వీఎస్ నూకరాజు, ప్రసాద్ పాల్గొన్నారు.



శ్రమదానం చేస్తున్న దృశ్యం

ఎన్‌సీసీ విద్యార్థుల శ్రమదానం

తాడేపల్లిగూడెం టౌన్ : పూర్వ విద్యార్థుల ఆర్థిక సహకారంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో అసెంబ్లీ ప్రాంగణం ముందు ఎన్‌సీసీ విద్యార్థులు శ్రమదానం చేసి అసెంబ్లీ వేదికగా తీర్చిదిద్దారు. అసెంబ్లీ వేదిక వద్ద వర్షం వస్తే కయ్యగా మారుతున్న విషయం పాఠకులకు విదితమే. దీనిపై స్పందించిన పూర్వ విద్యార్థి బాయిశెట్టి శ్రీనివాస్ రూ.18వేలు ఆర్థికసాయం అందించి నాలుగు లారీల బ్లాక్ గ్రావెల్‌ను అందించారు. ఈ గ్రావెల్‌ను ఎన్‌సీసీ విద్యార్థులు శ్రమదానం చేసి ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. కార్యక్రమానికి ఎన్‌సీసీ ఉపాధ్యాయుడు కెవి గణపతిరావు ఆధ్వర్యం వహించగా హెచ్‌ఎం మూర్తి, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

కోకో పంటపై రైతులకు అవగాహన

తాడేపల్లిగూడెంరూరల్ : కోకో పంటతో రాబోయే రోజుల్లో రైతులకు మంచి ఆదాయం సమ కూరుతుందని ఉద్యానవనశాఖాధికారి డి.సుధీర్‌కుమార్ పేర్కొన్నారు. కొమ్ముగూడెంలో చంద్రన్న రైతు క్షేత్రం కోకో పంటపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్‌కుమార్ మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సర్టిఫికెట్‌ను సద్వినియోగించుకుని అంతర్‌పంటగా వేసుకుని లాభాలు గడించవచ్చని సూచించారు. కార్యక్రమంలో కొమ్ముగూడెం రైతులు పాల్గొన్నారు.

● హలో..హలో..

తాడేపల్లిగూడెం మండల అధికారుల ఫోన్ నెంబర్‌లు

ఎంపీడీవో - రామాంజనేయశర్మ	9493742457
తహసీల్దార్-పాశం నాగమణి	9491041447
ఎంఈవో : హనుమ	9515159442
హౌసింగ్ ఏఈ: కె.రాంబాబు	7093930626
ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ : కె.రాజన్	9100121230
ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ : ఎన్ పార్వతి	9100946362
పీఆర్ డీఈ :శ్రీనివాసరావు	9989382861
ఏవో : కె.వేణుగోపాలకృష్ణ	8886612962
హెచ్‌వో :సుధీర్‌కుమార్	8374449137
ఏపీఎం : రత్నకుమారి	9949778268
ఎస్సై : వి.చంద్రశేఖర్	9440796612
ఇరిగేషన్ ఏఈ: వెంకటేశ్వరరావు	9701375829
ఐసీడీఎస్ సూపర్ వైజర్: దుర్గాభవాణి	9912565666
ఐసీడీఎస్ సూపర్‌వైజర్ : అమ్మాజీ	9908684236

హలో ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

తాడేపల్లిగూడెం	: 99854 11547
,, అర్బన్	: 9912838999
,, టౌన్	: 9966977066
,, రూరల్	: 7386843577
పెంటపాడు	: 9989983579

సినిమాలు

తాడేపల్లిగూడెం :

రంగమహల్	ఫిదా
లక్ష్మీనారాయణ-1	నేనే రాజు నేనే మంత్రి
లక్ష్మీనారాయణ-2	అన్నాబెల్లీ
శేషమహల్	జయజానకి నాయక
చలపతి	ఆనందో బ్రహ్మా
వెంకట్రామా	అర్జున్‌రెడ్డి
శ్రీపద్మజ	నక్షత్రం

జై..జై గణనాథ

వాడవాడలా వినాయక చవితి వేడుకలు


కుంచనపల్లిలో గణపతికి పూజలు చేస్తున్న భక్తులు

తాడేపల్లిగూడెం రూరల్ : గణనాథుడి చవితి ఉత్సవాలను శుక్రవారం, శనివారాలు కోలాహలంగా నిర్వహించారు. వినాయచవితి సందర్భంగా శుక్రవారం ఉదయం నుంచి గణనాథుడి ప్రతిమలను నిలబెట్టి ప్రత్యేకపూజలు నిర్వహించి కమిటీ నిర్వాహకులు కల్యాణోత్సవాలు నిర్వహించారు. ఊరేగింపులను ఘనంగా నిర్వహించారు. కృష్ణాయపాలెం, నవాబుపాలెం, కొత్తూరుల్లో శుక్రవారం గణనాథుడి ఊరేగింపులు కన్నులపండువగా నిర్వహించారు. మాధవరంలోని గణేష్ సెంటర్‌లో, అప్పారావుపేటలోని గణపతి యూత్ ఆధ్వర్యంలో, కడియద్ద గణపతి ఆలయం వద్ద, నీలాద్రిపురం గణపతి ఆలయం వద్ద శుక్ర,శనివారాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. చినతాడేపల్లి జమ్మిచెట్టు సెంటర్‌లో చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీపీ పరిమి రవికుమార్, సర్పంచ్ చిటికెన శ్రీనివాస్, యూత్ సభ్యులు పాల్గొన్నారు. జగన్నాథపురంలో చౌదరియూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి విగ్రహానికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఎంపీపీ గన్నమని దొరబాబు, సొసైటీ అధ్యక్షుడు పరిమి వీరభద్రరరావు, సర్పంచ్ ముత్యాల సత్యనారాయణ, ఉపసర్పంచ్ పుల్లా అన్నవరం తదితరులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మాధవరం నడివీధియూత్ ఆధ్వర్యంలో 67వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివినాయకుడి ఆలయం వద్ద శనివారం అన్నసమారాధన నిర్వహించారు. ఎస్‌ఐ బాలం శ్రీనివాస్, టీడీపీ నాయకులు బాలంకృష్ణ, జడ్డు హరిబాబు, వన్నెంరెడ్డి వరహాలు, సూర్యశెట్టి గణపతి, నారిపిరెడ్డి గణపతి, వెంపల్లి మంగరాజు తదితరులు పాల్గొన్నారు. కుంచనపల్లిలో గణనాథుడికి శ్రీదత్తవిశ్వరూపసేవా సమితి నిర్వాహకులు వలవల సూరిబాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ జువ్వల మణికుమారి, ఎంపీటీసీ కోనాల మురళీమోహన్, తెలుగుదేశం మండల ఉపాధ్యక్షుడు సుంకర గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు. ఆరుగొలనులో నిర్వహించిన ఉత్సవాల్లో సొసైటీ అధ్యక్షుడు నూకల బుల్లియ్య, తెలుగుదేశం జిల్లా సెక్రటరీ వట్టూరి రాంబాబు, కోప్షన్‌సభ్యుడు షేక్ ఖాదర్‌బాబు తదితరులు పాల్గొన్నారు. హౌసింగ్ బోర్డుకాలనీలో రాయపాటి వీరబ్రహ్మం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులు నిర్వహించిన కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.


మాధవరంలో ఆదివినాయకుడికి పూజలు చేస్తున్న భక్తులు

పెంటపాడు మండలంలో..

పెంటపాడు : మండలంలో వినాయక చవితి సందర్భంగా శుక్రవారం గ్రామాల్లో ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ నిర్దేశించిన ముహూర్త సమయానికి గణేష్ విగ్రహా ప్రతిష్ఠలు జరిగాయి. ఉదయం నుంచి రాత్రి వరకు గణనాథుడి పాటలు , పండితుల వేద మంత్రాలు, విద్యుత్‌దీపాల అలంకరణలతో గ్రామాలన్నీ కొత్త శోభను సంతరించుకుని కళకళలాడుతున్నాయి.


హౌసింగ్‌బోర్డు కాలనీలో కోలాటం నిర్వహిస్తున్నచిన్నారులు


పెంటపాడు కాలేజ్ సెంటర్ వద్ద జై హిందూ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుడు


మాధవరంలో మదర్‌థెరిస్సా విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు


దర్శిపర్రులో మదర్‌థెరిస్సా విగ్రహానికి పూల మాల వేస్తున్న ఎంఈవో శ్రీనివాస్,


స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ పెదపోలు వెంకటేశ్వర్లు

ఘనంగా మదర్ థెరిస్సా జయంతి వేడుకలు

తాడేపల్లిగూడెం రూరల్ : మదర్ థెరిస్సా జయంతి వేడుకలు శనివారం మాధవరం ఎంపీపీఎస్ ఎఎ-2 పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో మధర్‌థెరిస్సావిగ్రహానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు గుదే సుబ్బారావు మాట్లాడుతూ మధర్‌థెరిస్సా సేవా భావాలను అందరూ అలవర్చుకోఆలని సూచించారు. ఉపాధ్యాయులు ఆర్‌ఎస్‌ఎల్ కృష్ణకుమారి, విద్యార్థుల తల్లిదండ్రులు హెప్సీబా, వేమూరి వీరమ్మ, సుజాత, ఎస్‌ఎంసీ చైర్మన్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దర్శిపర్రులో...

పెంటపాడు : దర్శిపర్రులో మదర్‌థెరిస్సా యూత్ ఆధ్వర్యంలో మదర్‌థెరిస్సా 108వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత గ్రామంలోని సొసైటీ ప్రాంగణం వద్ద ఉన్న థెరిస్సా విగ్రహానికి ఎంఈవో శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. పడాల వృద్ధాశ్రమంలో, కడకట్ల చిల్డ్రన్స్ హోమ్ అన్నసమారాధన నిర్వహించారు. యూత్ సభ్యులు ఎం.రమేష్, పి.సతీష్, పి.సముద్రం, బి.రంగారావు, ఎం.శివ, డి.రామకృష్ణ, ఎస్.ఉమాశంకర్, పి.నాని, హెచ్.నాగేంద్ర, పాల్గొన్నారు.

'మహిళా సాధికారితతోనే దేశం అభివృద్ధి'

పెంటపాడు : మహిళా సాధికారిత తోనే దేశం అభివృద్ధి చెందుతుందని ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్యాంబాబు అన్నారు. అంతర్జాతీయ మహిళా సాధికారిత దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పెంటపాడు డీఆర్ గోయింకా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎం.శ్యాంబాబు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల మహిళా సాధికారిత విభాగం నిర్వాహకురాలు ఎం.వసంతలక్ష్మి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలోను ధైర్యంగా ముందుకు సాగాలన్నారు. బాలికా విద్యను ప్రోత్సహించాలని, మహిళా చట్టాలను సక్రమంగా అమలు చేయాలన్నారు. సాధికారితవిభాగం సభ్యులు ఎం.స్వర్ణలత, కె.రత్నకుమారి, కనకలక్ష్మి, లక్ష్మీకుమారి, చంద్రావతి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

● పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పెంటపాడు : పరిశరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఎంపీపీ పెదపోలు వెంకటేశ్వర్లు అన్నారు. పెంటపాడు తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జడ్పీటీసీ కిలపర్తి వెంకట్రావు మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటితో పాటు పరిసరాల పరిశుభ్రతపై కూడా శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మధుసూదనరావు, ఎంపీడీవో మల్లికార్జునరావు, తెలుగు మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి కృష్ణవేణి, టీడీపీ జిల్లా కార్యదర్శి పాలూరి భాస్కరరావు, ఎంపీటీసీ పాశం బులివెంకటరమణారావు,సీఎస్ ఆర్‌ఐ సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

● తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి

పెంటపాడు : పిల్లల చదువు పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని హెచ్‌ఎం టి.వి. రామకృష్ణ అన్నారు. పెంటపాడు స్థానిక పాతయూపీ ఆదర్శపాఠశాలలో శనివారం తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. తొలుత మదర్‌థెరిస్సా జయంతి సందర్భంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు అందిస్తున్న సదుపాయాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని , తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు.



నేరము శిక్ష



ఉత్సవాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

ఎం. రాజ్‌కుమార్, ఎస్ఐ కాళ్ళ

గణేష్ నిమజ్జనానికి ముందు వచ్చే ఊరేగింపు సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకూడదు. అలా కలిగిస్తే సెక్షన్ 183, 184 ప్రకారం కేసులు నమోదవుతాయి. విగ్రహం నిమజ్జనానికి వచ్చే ప్రముఖుల సమాచారాన్ని పోలీసులకు తెలియచేయాలి. ఉత్సవాల సందర్భంగా నిబంధనల మేరకు మైక్ శబ్దం తగ్గించాలి. ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే సెక్షన్ 30 ప్రకారం కేసు నమోదు చేస్తాం. నిమజ్జన సమయంలో ఏమైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే ఆ కమిటీలే బాధ్యత వహించాల్సి ఉంటుంది. నిమజ్జనం చేసే విగ్రహాన్ని తరలించే వాహనాలను లైసెన్స్ కలిగిన డ్రైవర్లు నడపాలి. పిల్లలను గణేష్ నిమజ్జన వాహనాలపై ఎక్కించకూడదు. నిమజ్జనం సమయంలో ఇతర మతస్తులను కించపరిచేలా ఎటువంటి చర్యలకూ పాల్పడకూడదు.

● కాళ్ళ

హలో... ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

కాళ్ళ :	9397139966
పాలకోడేరు :	9866283848
ఉండి :	9493476701
ఆకివీడు :	9440364437
„ రూరల్ :	9030966667

సినిమాలు

ఆకివీడు :

విజయ ఏసీ	జయ జానకి నాయక
విజయ మినీ ఏసీ	అర్జున్ రెడ్డి
వెంకటలక్ష్మి	ఆనందోబ్రహ్మ
సంగీత	వి.ఐ.పి
శ్రీవెంకట గంగారత్నం	ఫిదా

వైభవంగా గణేశ్ చతుర్థి ఉత్సవాలు

కాళ్ళ : మండలంలో పలు గ్రామాల్లో వినాయకచవితి సందర్భంగా వివిధ రూపాల్లో ఉన్న గణేశుడి ప్రతిమలను ఏర్పాటు చేశారు. అందరూ భక్తిశ్రద్ధలతో వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాతలు, భక్తుల సహకారంతో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ప్రతీ గ్రామంలో 2 నుంచి 6 విగ్రహాలు ఏర్పాటు చేశారు. ప్రధానంగా కాళ్ళ, దొడ్డనపూడి, జువ్వలపాలెం గ్రామాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు భారీ వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. దొడ్డనపూడిలో 16 అడుగుల విగ్రహం, కాళ్ళలో 12అడుగుల వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు.



కాళ్ళ సంతమార్కెట్లో వినాయకునికి పూజలు చేస్తున్న భక్తులు

మండలంలో 80 గణేశ్ ప్రతిమలు

పాలకోడేరు : పాలకోడేరు మండలంలో గణేశ్ నవరాత్రులను పురస్కరించుకుని 14గ్రామాల్లో సుమారు 80 విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. వినాయకచవితి గ్రామాల్లో పోటీతత్వంతో కూడిన సందడి నెలకొంటుంది. యువకులు వీధివీధిలో విగ్రహాలను నెలకొల్పి మూడు రోజుల నుంచి 9 రోజుల వరకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ వస్తుంటారు. ఈ కోవలోనే పాలకోడేరు మండలంలోని 14గ్రామాల్లో సుమారు 80 ప్రతిమల వరకు నెలకొల్పారు. విగ్రహాలు ఏర్పాటు చేసిన చోట ప్రత్యేక విద్యుత్ అలంకరణలతో పూజలు నిర్వహిస్తూ ఫలహారాలను అందిస్తున్నారు. దీనితో ఏ ప్రాంతంలో చూసినా వినాయకచవితి సందడి కనిపిస్తోంది.



గొల్లలకోడేరులో గణేశుడికి పూజలు

అసభ్య కార్యకలాపాలు నిర్వహిస్తే చర్యలు.

వినాయకచవితిని పురస్కరించుకుని ఉత్సవాల్లో భాగంగా ఆయా గ్రామాల్లో ఎటువంటి రికార్డింగ్ డ్యాన్సలు గాని, ఎటువంటి అశ్లీల నృత్యాలు గాని ఏర్పాటు చేసినట్లయితే వారి పై తగు చర్యలు తీసుకుంటామని పాలకోడేరు ఎస్ఐ వి వెంకటేశ్వరరావు తెలిపారు. పాలకోడేరు మండలంలో 14గ్రామాల్లో వినాయకచవితి ఉత్సవాలను పురస్కరించుకుని ఆయా గ్రామ కూడళ్ళల్లో విగ్రహాలను ఏర్పాటు చేసిన చోట ఈ నవరాత్రి ఉత్సవాల్లో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు చేపట్టినా వారి పై చర్యలు ఉంటాయన్నారు. అలాగే ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా ఉత్సవాల ప్రాంతంలో డ్రమ్ముల్లో నీరు, ఇసుక తదితర ప్రమాదాలను నివారించే వాటిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదే విధంగా రాత్రి సమయాల్లో కమిటీ వ్యక్తులు అక్కడే ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. బలవంతంగా చందాలు వసూళ్ళు చేపట్టినా వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.



దొడ్డనపూడిలో గణపతిని పూజిస్తున్న గోకరాజు రామరాజు

దాతల సహకారంతో ఆలయ నిర్మాణం

● టీటీడీ మాజీ సభ్యుడు గోకరాజు రామరాజు

కాళ్ళ : దొడ్డనపూడి గ్రామంలో దాతల సహకారంతో రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయం నిర్మించడం అభినందనీయమని టీటీడీ మాజీ సభ్యుడు గోకరాజు రామరాజు అన్నారు. దొడ్డనపూడి గ్రామంలో వినాయకచవితి సందర్భంగా అమ్మవారి ఆలయం ప్రాంగణంలో 16 అడుగులు వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వినాయకుడికి రామరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ఉండటం వల్ల గ్రామం సస్యశ్యామలంగా ఉందన్నారు. ఎంపీ నిధులతో భక్తులకు సౌకర్యంగా ఉండేలా రుద్రయ్యకోడు మురుగుకాలువలో రేవు నిర్మాణం చేస్తామన్నారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతలను ఈ సందర్భంగా అభినందించారు. గ్రామసర్పంచ్ వెలివెల రామకృష్ణ, జడ్పీటీసీ మాజీ సభ్యురాలు అడ్డాల పద్మావతి, కాళ్ళకూరు వెంకటేశ్వరస్వామి దేవస్థానం ఛైర్మన్ అడ్డాల వెంకటగణపతిరాజు, అడ్డాల వెంకటనాగసుబ్బరాజు, నరసింహరాజు, అడ్డాల వంశీ, ఇందుకూరి నారాయణరాజు, కర్ణాటక సూరి, గుండా సాయి, ఆరేటి వాసు, కనుమూరి ప్రసాదరాజు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వేండ్రలో పేకాట స్థావరం పై దాడి

పాలకోడేరు : వేండ్ర శివారులో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులతో పాటు రూ.28వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపారు. వేండ్ర గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారం పోలీసులకు శనివారం అందింది. దీనితో ఎస్ఐ వెంకటేశ్వరరావు పోలీసులను వెంటపెట్టుకుని పేకాట ఆడుతున్న స్థావరం పై దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఏడుగురు వ్యక్తులతో పాటు రూ.28వేలు నగదును స్వాధీనం చేసుకుని వారి పై కేసులు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.



కాకినాడలో మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడితో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శివరామరాజు

కాకినాడలో ఎమ్మెల్యే శివ ప్రచారం

కాళ్ళ : అభివృద్ధిని చూసి అభ్యర్థిని గెలిపించాలంటూ ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకటశివరామరాజు అన్నారు. కాకినాడ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకటశివరామరాజు, కాళ్ళ మండల టీడీపీ నాయకులు, తెలుగుయువత నాయకులు మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్పొరేషన్ ఎన్నికల్లో 12వ డివిజన్ తుమ్మల సునీతను గెలిపించాలంటూ ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శివ మాట్లాడుతూ నేడు రాష్ట్రం అభివృద్ధి చెందడానికి సీఎం చంద్రబాబే కారణమన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం ఎంతో శ్రమిస్తున్న చంద్రబాబునాయుడిని చూసి ప్రజలు ఓటు వేస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో కూడా తెలుగుదేశం పార్టీ విజయఢంకా మోగిస్తుందన్నారు. కాళ్ళ మండల టీడీపీ అధ్యక్షుడు గుండా బత్తుల వెంకటనాగేశ్వరరావు, కాళ్ళ గ్రామ టీడీపీ అధ్యక్షుడు కొప్పినీడి గణపతి, తెలుగుయువత అధ్యక్షుడు ఎరుబండి రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి మేకా వెంకన్నబాబు, పార్టీ నాయకులు బోణం శివ, తెలుగుదేశం నాయకులు బర్రె జయరాజు తదితరులు ఉన్నారు.

షాపుల్లోను చవితి సందడి

ఉండి: వినాయకచవితి పండుగను పురస్కరించుకుని గృహాలలో ప్రత్యేకపూజలను భక్తిశ్రద్ధలతో మహిళలు జరిపారు. శుక్రవారం వినాయకచవితి పండుగను మహిళలు స్వామివారిని విశేషంగా అలంకరించి పూజలు జరిపారు.. కుటుంబసభ్యులంతా కలిసి స్వామివారికి పూజలను చేశారు. అలాగే వివిధ షోరూంలు, దుకాణాలను కూడా ప్రత్యేకంగా అలకంరించారు. తోరణాలు కట్టి అందంగా తీర్చిదిద్దారు.



ద్వారకాతిరుమల స్వామివారి ఆలయానికి తరలివెళ్తున్న భక్తులు

ద్వారకా తిరుమలకు పాదయాత్ర

ఉండి: ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామివారి దర్శనానికి భక్తులు తరలివెళ్ళారు. భీమవరం, ఉండి ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు కాలినడకన బయలుదేరారు. వీరంతా భక్తితో వారు అనుకున్న మొక్కుబడి తీర్చుకునేందుకుగాను పాదయాత్రన ద్వారకాతిరుమల చేరుకోనున్నట్టు తెలిపారు. శనివారం ఉదయం బయలుదేరి పలు ఆలయాలలో పూజలు చేసి కాలినడకన ప్రయాణం జరిపారు.



మదర్ థెరిస్సా జయంతిని నిర్వహిస్తున్న చిత్రం

మదర్ థెరిస్సాకు ఘన నివాళి

పాలకోడేరు : మదర్ థెరిస్సాను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్ళాలని నెహ్రూ యువసేన నాయకుడు కేతా వెంకటసూర్య, సెయింట్‌జాన్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ డీఆర్ స్వర్ణలత అన్నారు. విస్సాకోడేరు గ్రామంలోని సెయింట్‌జాన్స్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్ వద్ద మదర్ థెరిస్సా జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, నెహ్రూ యువసేన ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వేరే దేశంలో పుట్టి భారతదేశం వచ్చి కుష్టురోగులకు, పేదలకు ఎన్నో సహాయసహకారాలు అందించిన ఆమె సేవలను సదా గుర్తుంచుకోవాలన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులు స్వచ్ఛ భారత్ నిర్వహించారు. సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే పాతపాటిసర్రాజు

క్రీడలతో యువతకు శారీరక, మానసిక ఆరోగ్యం

కాళ్ళ : క్రీడల వల్ల మానసిక ఉల్లాసం, ఆరోగ్యంతో పాటు మంచి భవిష్యత్ కూడా సాధ్యమవుతుందని ఉండి మాజీ ఎమ్మెల్యే పాతపాటి సర్రాజు అన్నారు. దొడ్డనపూడి గ్రామంలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకుని కరచాలనం చేశారు. ఈ సందర్భంగా సర్రాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కబడ్డీ ఆట పూర్వంనుంచీ ఉన్నదే అయినా... కాస్త ఆదరణ తగ్గిందనీ అయితే ప్రస్తుతం మరలా ఆ క్రీడకు యువతలో ఆదరణ పెరుగుతుండటం హర్షణీయమన్నారు. శనివారం దొడ్డనపూడి ఏ, బి జట్ల మధ్య కబడ్డీ పోటీ జరిగాయి. ఈ పోటీలు ఇంకా వారం రోజుల పాటు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యిర్రింకి వీరరాఘవులు, పాలపర్తి ప్రసాద్ పల్లికొండ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభకు తరలిన టీడీపీ నేతలు

ఉండి: తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో జరిగే కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం కోసం వస్తున్న సీఎం చంద్రబాబునాయుడి సభకు ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు ఆధ్వర్యంలో పెద్దసంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు తరలివెళ్ళారు. కాకినాడలోని 12, 13 వార్డులకు సంబంధించి ఎమ్మెల్యే శివ నేతృత్వం వహిస్తున్నారు. పార్టీ అప్పగించిన బాధతను భుజస్కందాలపై ఎమ్మెల్యే వేసుకున్నారు. వినూత్నంగా, తనదైనశైలిలో అక్కడ ప్రచారం నిర్వహిస్తూ కొత్త ఒరవడి ఆయన సృష్టించి ముందుకు దూసుకుని వెళ్తున్నారు. ఉండి నియోజకవర్గం నుంచి ఉండి, ఆకివీడు, కాళ్ళ, పాలకోడేరు మండలాలు నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళారు.

రైల్వే సమాచారం

ఆకివీడు నుంచి నుంచి గుడివాడ వైపు


నెంబర్ రైలు పేరు సమయం

17016 విశాఖ ఎక్స్‌ప్రెస్- రాత్రి 10.05నిలకు,
17209 శేషాద్రి ఎక్స్‌ప్రెస్- రాత్రి 8.46నిలకు
-17644 సర్కార్ ఎక్స్‌ప్రెస్‌రాత్రి 6.07నిలకు,
ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్-18519 ఉదయం 3.59నిలకు,
17255 నర్సాపురం ఎక్స్‌ప్రెస్- రాత్రి 8.17నిలకు
17407 తిరుపతి-నర్సాపురం ఎక్స్‌ప్రెస్- రాత్రి 6.46నిలకు,
17231నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్- ఆదివారం-శుక్రవారం (వయా గుంటూరు మీదుగా), మిగతా రోజుల్లో-17213 రైలు వయా ఖమ్మం-వరంగల్ మీదుగా ఉదయం 11.34నిలకు,
17479 హౌరా ఎక్స్‌ప్రెస్ (పూరి-తిరుపతి) బిలాస్‌పూర్ నుంచి ఆదివారం-బుధవారం 17481, మిగతా రోజుల్లో-ఉదయం 5.30నిలకు,

ఆకివీడు నుంచి భీమవరం వైపు

ఆకివీడు స్టేషన్ నుంచి భీమవరం వైపు వెళ్ళేవి
విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలు- 17015 ఉదయం 00.59నిలకు,
శేషాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు- 17210 ఉదయం 2.55నిలకు,
సర్కార్ ఎక్స్‌ప్రెస్ రైలు- 17643 ఉదయం 5.28నిలకు,
ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ రైలు- 18520 ఉదయం 5.57నిలకు,
నర్సాపురం ఎక్స్‌ప్రెస్ రైలు- 17256 ఉదయం 6.27నిలకు,
తిరుపతి-నర్సాపురం- రైలు- 17403 ఉదయం 4.39నిలకు,
నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ రైలు- 17232 మంగళవారం-ఆదివారం (వయా గుంటూరు మీదగా), మిగతా రోజుల్లో-17214 వయా ఖమ్మం-వరంగల్ మీదుగా ఉదయం 7.52నిలకు,
హౌరా ఎక్స్‌ప్రెస్ (పూరి-తిరుపతి) బిలాసపూర్‌కు ఆదివారం-గురువారం 17482, మిగతా రోజుల్లో -17480 ఉదయం 8.54,
కోకినాడ ఎక్స్‌ప్రెస్ ఏసీ వారానికి రెండు రోజులు ఆదివారం-బుధవారం 12775 ఉదయం 3.51నిలకు
గుడివాడ పాసింజర్ రైలు-77202 ఉదయం 5.46నిలకు,
నర్సాపురం పాసింజర్ రైలు-77231 ఉదయం 10.17నిలకు,
గుంటూరు పాసింజర్ (మాచర్ల) రైలు-57318 మధ్యాహ్నం 1.57నిలకు,
నర్సాపురం పాసింజర్ రైలు-77204 సాయంత్రం 5.03నిలకు,
గుడివాడ పాసింజర్ రైలు-77264 రాత్రి 7.51నిలకు,
మచిలీపట్నం పాసింజర్ రైలు-57229 రాత్రి 11.35నిలకు,
పాస్ట్ పాసింజర్ రైలు-57381 రాత్రి 8.42నిలకు.

ఆక్వా ధరలు





కట్లా-బొచ్చె	రూ.104=00	**వనామి రొయ్య ధర కేజీలో**	
శీలావతి	రూ.102=00	30 కౌంట్	రూ.450=00
పండుగప్ప	రూ.350=00	40 కౌంట్	రూ.420=00
గడ్డిచేప	రూ. 90=00	50 కౌంట్	రూ.370=00
రూప్‌చంద్	రూ. 82=00	60 కౌంట్	రూ.340=00
బంగారుతీగ	రూ. 90=00	70 కౌంట్	రూ.310=00
వాలుగ	రూ.140=00	80 కౌంట్	రూ.280=00
కొరమీను	రూ.330=00	90 కౌంట్	రూ.270=00
ఫంగస్	రూ. 58-00	100 కౌంట్	రూ.250=00

అధికారుల ఫోన్ నెంబర్లు

ఉండి తహసీల్దార్- దుర్గాకిశోర్ 9491041459
ఎండీవో (ఇన్‌చార్జి)- రెడ్డియ్య 9493742460
ఎంఈవో - సూర్యనారాయణమూర్తి 9515159454
వ్యవసాయాధికారి- రాజేష్ 8886612983
ఏపీఎంవో - రాజేష్ 9959442246
ఎస్ఐ - రవివర్మ 9440796648
ఇరిగేషన్ డీఈ - వెంకటేశ్వరరావు 9848855557
ఆర్‌అండ్‌బీ ఏఈ - రామరాజు 9440818719

అధ్వానంగా రహదారి..

ఉండి: మండలంలో పలుచోట్ల రహదారులు అధ్వానంగా మారి వాటిమీద ప్రయాణించాలంటే నరకాన్ని తలపిస్తున్నాయి. దాంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతుండటంతోపాటు తరచుగా ప్రమాదాల బారిన కూడా పడుతున్నామని, వాహనాలు కూడా పాడవుతున్నాయని వాపోతున్నారు.. ఉండి మండలం యండగండి వద్ద భీమవరం నుంచి తాడేపల్లిగుడెం వెళ్ళే రహదారి పలుచోట్ల పూర్తిగా ధ్వంసమైంది. ఇటీవలి వర్షాలకు రహదారులపై గోతులు ఏర్పడి, వాటిలో నీరునిండి వాహనదారులకు ప్రమాదకరంగా పరిణమించాయని వాహనదారులు చెపుతున్నారు. యండగండి లాకులు వద్ద రహదారి గుంటలు పడి ప్రమాదంగా మారింది. అలాగే యండగండి దాటిన తరువాత పలుచోట్ల రహదారి గుంటలుపడి అధ్వానంగా ఉండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. నాణ్యత లేమితో రహదారులు నిర్మించడం వల్లనే ఇలా స్వల్పకాలంలో పాడవుతున్నాయని అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



యండగండి తాడేపల్లిగూడెం-భీమవరం ఆర్‌అండ్‌బీ రహదారి దుస్థితి

ఉప సర్పంచ్‌ను విధులనుంచి తొలగించాలి

● **ఆకివీడు పంచాయతీ సభ్యుల డిమాండ్**



పాలకవర్గ తీర్మానం ప్రతిని కార్యదర్శికి అందిస్తున్న ఆకివీడు పంచాయతీ సభ్యులు

ఆకివీడు: గ్రామ సర్పంచ్ గొంట్లా గణపతిపై ఉప సర్పంచ్ షేక్ హుస్సేన్ అసభ్య పదజాలంతో దుర్భాషలాడి దూషించినందుకు పదవి నుంచి తొలగించాలంటూ పాలకవర్గం సభ్యులు కార్యదర్శి ఠాగూర్‌కు వినతిపత్రం అందజేశారు. ఇటీవలి భారీ వర్షాల కారణంగా నాలుగో వార్డులో శివాలయం స్కూల్ దగ్గర ఉన్న వృక్షం రోడ్డుపై పడిపోయింది. ఎటువంటి ప్రాణ-ఆస్తినష్టం జరగలేదు. కార్మికులు శానిటేషన్ సిబ్బందితో కలిసి వచ్చి పడిన చెట్టును తొలగిస్తుండగా ఉప సర్పంచ్ షేక్ హుస్సేన్ అక్కడకు వచ్చి ముందుగానే తాను ఫిర్యాదు చేసినా చెట్టెందుకు తొలగించలేదంటూ విధులకు ఆటంకం కల్గించిడమే కాకుండా శానిటేషన్ సిబ్బందిని అసభ్య పదజాలంతో దుర్భాషలాడి దూషించడంతో సర్పంచ్ గణపతికి సిబ్బంది ఫోన్ చేసి విషయం తెలిపారు. గణపతి వెంటనే ఆ ప్రదేశానికి వచ్చి ఉప సర్పంచ్‌తో జరిగిన విషయం తెలియచేస్తున్నా పట్టించుకోకుండా సర్పంచ్ గణపతిపై కూడా అసభ్య పదజాలంతో దుర్భాషలాడి దూషించారని... పలువురు సభ్యులు ఉప సర్పంచ్‌ను తొలగించాలంటూ శనివారం కార్యదర్శి నందేటి ఠాగూర్‌కు వినతిపత్రం అందచేశారు. ఠాగూర్ మాట్లాడుతూ వినతిపత్రాన్ని ఆర్డీవోకు పంపుతామన్నారు.

తమపై ఉప సర్పంచ్ అసభ్య పదజాలంతో దుర్భాషలాడి దూషించారని సర్పంచ్ గణపతి, కార్యదర్శి ఠాగూర్‌కు ఫిర్యాదు చేశారు.

సర్పంచ్‌ను దూషించలేదు

సర్పంచ్ గణపతిని తాను దూషించలేదని, శానిటేషన్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశానని ఉప సర్పంచ్ షేక్ హుస్సేన్ ఆంధ్రజ్యోతికి ఫోన్‌చేసి తెలిపారు.



ఉండి పీహెచ్‌సీలో పండ్లు పంచుతున్న జడ్పీహైస్కూల్ విద్యార్థులు

మదర్ సేవలు నిత్య స్మరణీయం

ఉండి: భారతరత్న మదర్‌థెరిస్సా సేవలు మరువలేనివని ఆమె స్ఫూర్తితో విద్యార్థులందరు సేవాభావాన్ని అలవర్చుకోవాలని ఉండి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు ముదునూరి శివరామరాజు అన్నారు. శనివారం మదర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకుని 10వతరగతి విద్యార్థులు వారి పాకెట్ మనీతో ఉండి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వద్ద రోగులకు, ఉండి కోండ్రోతుపేటలోని ఆదరణ వృద్ధుల ఆశ్రమంలోని వృద్ధులకు, గౌడపేట, సంతమార్కెట్‌ల వద్ద వృద్ధులకు ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి పండ్లు పంపిణీ చేశారు. అలాగే రు.100 నగదు అందించారు. ఉండిలోని హైస్కూల్‌లో మదర్‌థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల ఆవరణంతా పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. పాఠశాల ప్రథమ సహాయకుడు ముదునూరి గోపాలరాజు, డ్రాయింగ్ టీచర్ శ్రీనివాసాచారి, సంస్కృతం ఉపాధ్యాయుడు ఫణికుమార్ ప్రేరణతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు విద్యార్థులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యంరాజు, వెంకటేశ్వరరావు, పార్వతీదేవి, శ్రీనివాసరావు, కృష్ణ, మహమ్మద్‌గౌస్, మొహిద్దీన్, నాగలక్ష్మీ, పద్మావతి, విమల, సుజ్ఞానికుమారి, స్వర్ణలత, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



ఉండి కొండ్రోతుపేటలో చవితి ఉత్సవాలు



ఆకివీడు పెద్దింట్లమ్మ వీధిలో గణపతి

జై.. జై.. గణేశా

ఉండి: వినాయకచవితి మహోత్సవాలను మండలంలోని అన్ని గ్రామాలలో వైభవంగా ప్రజలు జరుపుకున్నారు. వీధుల్లో గణపతి విగ్రహాలను నిలబెట్టారు. పూలమాలలతో, రంగురంగుల కలర్స్‌ను అలంకరించారు. వీటితోపాటు స్వామివారి విగ్రహం చుట్టు విద్యుత్‌అలంకరణలతో సుందరంగా తీర్చిదిద్దారు. పందిళ్లు వేసి శోభయామానంగా తీర్చిదిద్దారు. శుక్రవారం నుంచి స్వామివారి ఉత్సవాలను ఏర్పాటుచేస్తున్నారు. ఉండి, చెరుకువాడ, అర్తమూరు కలిసిపూడి, పెదపుల్లేరు, చినపుల్లేరు, వాండ్రం, అగ్రహారం, వెలివర్రు, మహదేవపట్నం, చిలుకూరు, పాములపర్రు, కోలమూరు, ఉప్పులూరు, యండగండి, ఉణుదుర్రు, పాందువ్వ, ఆరేడు, కలిగొట్ల తదితర గ్రామాలలో ఉత్సాహంగా ఉత్సవాలను జరుపుతున్నారు.

వాడవాడలా గణనాథులు..

ఆకివీడు: వినాయకచవితి సందర్భంగా గ్రామంలో వాడవాడలా భక్తులు-కమిటీలు గణేష్ విగ్రహాలు ఏర్పాటుచేశారు. నవరాత్రోత్సవాలు ఘనంగా నిర్వర్తిస్తున్నారు. పెద్దింట్లమ్మవీధిలో, శివాలయం స్కూల్ ప్రక్కన, రెడ్డివీధిలో, పొట్టిశ్రీరాముల విగ్రహం దగ్గర, వెలంపేటలో, శాంతినగర్‌లో వరసిద్ధి వినాయకుడుతో పాటు తదితర చోట్ల భారీ విగ్రహాలు ఏర్పాటు చేశారు. ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు.



సాత్వికను సత్కరిస్తున్న ఆదిత్య విద్యా సంస్థల సిబ్బంది, సర్పంచ్

ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థినికి అభినందనలు

ఆకివీడు: స్ఫూర్తి..పట్టుదల..క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తే విద్యార్థులు సాధించలేనిది ఉండదని గ్రామ సర్పంచ్ గొంట్లా గణపతి అన్నారు. ఆదిత్య ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో ట్రిపుల్ ఐటీకి ఎంపికైన వాడపల్లి సాత్వికను శనివారం స్థానిక పాఠశాల ప్రాంగణంలో యాజమాన్యం ఘనంగా సత్కరించారు. గణపతి, జడ్పీటీసీ మన్నే లలితాదేవి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదవడంతో పాటు తల్లిదండ్రుల శ్రద్ధ తీసుకుంటే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఉండ్రమట్ల కనక దుర్గ మాట్లాడుతూ ఇప్పటి వరకూ ఏడుగురు ట్రిపుల్ ఐటీకి వెళ్ళారని, అంతే కాకుండా మరి కొందరు విద్యార్థులు ప్రతిభా అవార్డులు అందుకున్న ఘనత ఆకివీడులో తమ పాఠశాలకే దక్కుతుందన్నారు. తమ పాఠశాలలో విద్యతో పాటు ధ్యానం చేయించడం వలన విద్యార్థులు ఒత్తికి గురవ్వరన్నారు. కార్యక్రమంలో ధ్యానరత్న ఉండ్రమట్ల సాంబశివరావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

30న ఐటీఐ సీట్లకు కౌన్సిలింగ్

ఉండి: ఉండి-భీమవరం ఐటీఐలో ఇప్పటికే దరఖాస్తులు పెట్టిన, పెట్టబోయే ఆయా ట్రేడుల అభ్యర్థులు ఈనెల 30వ తేదీన కళశాలలో జరిగే కౌన్సిలింగ్‌కు హాజరు కావాలని ప్రిన్సిపాల్ పి.సీతారామరాజు కోరారు. మూడవ విడతగా కళాశాలలో మిగిలిన సీట్లను భర్తీచేయనున్నట్లు ఆయన తెలిపారు. అప్లికేషన్స్ 28వ తేదీ సాయంత్రం 5 గంటలవరకు ఇస్తామని తెలిపారు. దరఖాస్తులు పెట్టినవారు పెట్టబోయే వారు విధిగా 30వ తేదీన ఉదయం 10 గంటల నుంచి జరగనున్న కౌన్సిలింగ్‌కు తప్పక హాజరుకావాలన్నారు. తమ ఒరిజనల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని ఆయన కోరారు.

కాపుల నిరసనలు..

ఆకివీడు: కాపులను బీసీల్లో చేర్చేంత వరకూ తాము శాంతియుతంగా నిరసనలు తెలియచేస్తామని రాధా-రంగ మిత్రమండలి నిర్వాహకుడు నిమ్మల నాగు అన్నారు. ముద్రగడకు మద్దతుగా శనివారం స్థానిక రంగా విగ్రహం దగ్గర కాపులు ఎండుగడ్డి తింటూ నిరసన తెలియచేశారు.

నాగు మాట్లాడుతూ ప్రభుత్వం దిగి వచ్చి పాదయాత్రకు అనుమతిచ్చి, కాపులకు బీసీ రిజర్వేషన్ కల్పించాలన్నారు. కార్యక్రమంలో మోటుపల్లి రాజు, రాఘవేంద్ర, నిమ్మల ద్వారకా, పుప్పాల చిన్న, టింకూ, గునిశెట్టి బాలు, రాము, సాయి తదితరులు నిరసనలో పాల్గొన్నారు.

నేడు ఉగాది పురస్కారాలు ప్రదానం

నిడమర్రు: నేడు అడవికొలను ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం 2 గంటలకు పాపోలు అప్పారావు, వీరా స్వామి బ్రదర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉగాది పురస్కారాలు ప్రదానం చేస్తున్నట్టు ఫౌండేషన్ కార్యదర్శి సత్యకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్సైజ్ శాఖా మంత్రి జవహర్‌కు పౌర సన్మానం ఏర్పాటు చేశామని తెలిపారు. వీరితో పాటు డీఈవో ఆర్ఎస్ గంగాభవాని, సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ వి. బ్రహ్మానందరెడ్డికి సత్కరిస్తున్నట్లు తెలిపారు. అడబాల అప్పారావు, కె. సుబ్బరాజు, షేక్ జిలాని, మహ్మద్, పి. రవికుమార్‌కు పురస్కారాలను అందిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి అంతా హాజరుకావాల్సిందిగా కోరారు.

నేరము శిక్ష



వినాయక ఊరేగింపునకు అనుమతులు తీసుకోవాలి

యం. వీరబాబు, ఎస్ఐ, నిడమర్రు

గణపతి ఉత్సవాల సందర్భంగా సామాన్య ప్రజలకు లౌడ్ స్పీకర్లు, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా నిర్వహించుకోవాలి. ఉత్సవ కమిటీ సభ్యులు తప్పనిసరిగా స్టేషన్‌లో అనుమతి పత్రం పొందాలి. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా అశ్లీలమైన కార్యక్రమాలు ప్రదర్శించరాదు. ఊరేగింపు రోజున పోలీస్ స్టేషన్‌కు తెలియజేసి పోలీసుల సహకారంతో ఊరేగింపు నిర్వహించుకోవాలి. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలకు సహకరించాలి.

● నిడమర్రు

ఇంటర్వ్యూల తేదీలో మార్పు

ఉంగుటూరు: సోపానం ఇంటర్వ్యూలు జరుగుతున్న నేపథ్యంలో బాదంపూడి ఎస్‌బీహెచ్ ఆధ్వర్యంలో ఈ నెల 29న జరగాల్సిన ఇంటర్వ్యూలు 28వ తేదీనే నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో జె.రేణుకమ్మ తెలిపారు. కాపు కార్పొరేషన్, యస్సీ, యస్టీ, బీసీ, మైనార్టీ, వికలాంగులకు సంబంధించి ఇంటర్వ్యూలు ముందుగా ప్రకటించిన విధంగా 29న కాక 28న నిర్వహిస్తున్నట్టు దరఖాస్తుదారులు దీనిని గమనించాలని కోరారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఉంగుటూరు	: 9848050089
భీమడోలు	: 9440396818
గణపవరం	: 9949396998
నిడమర్రు	: 8341412277

సినిమా గైడ్

గణపవరం :

మహాలక్ష్మి	ఆనందో బ్రహ్మ
కుమారి	అర్జున్‌రెడ్డి

భీమడోలు :

శ్రీనివాస	జయ జానకి నాయక



భీమడోలులో స్వామివారికి పూజలు చేస్తున్న నాయకులు



మండలపర్రులో వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



కైకరంలో వినాయక చవితి పూజలు

వైభవంగా వినాయక చవితి పూజలు

భీమడోలు: మండలంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. భీమడోలు గ్రామంలోని గణపతి సెంటర్‌లోని మన్మహాగణపతి, రాజుల వీధిలో కొలువుతీరిన అభయ గణపతికి ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. రాజులవీధిలోని స్వామివారిని జడ్పీటీసీ పెద్దిరాజు, నీటి సంఘం అధ్యక్షుడు కోడూరి కృష్ణ, భీమేశ్వరస్వామివారి ఆలయ చైర్మన్ యర్రంశెట్టి సాంబశివరావు తదితరులు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. అలాగే భీమడోలు జంక్షన్‌లోని ద్వారకానగర్‌లో స్వామివారికి భక్తులు పూజలు నిర్వహించారు.

నిడమర్రు: వినాయక ఉత్సవాలు మండలంలో అన్ని గ్రామాల్లో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. బువ్వనపల్లి సిద్ధి వినాయకుని ఆలయంలో, పెదనిండ్రకొలను చెరువు గట్టు వినాయకుడి గుడి వద్ద, నిడమర్రు గణపతి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు జరిగాయి.

ఉంగుటూరు: శుక్రవారం వినాయక చవితి సందర్భంగా మండలంలోని కైకరం ఏడుగుళ్ళ సెంటర్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే నారాయణపురం వర్తక సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం రాత్రి నారాయణపురంలోని ఎన్టీఆర్ నగర్ వద్ద తాడేపల్లిగూడెం మేఘమాల ఆర్కెస్ట్రా సినీ సంగీత విభావరి నిర్వహించారు.

గణపవరం: గణపవరంలోని దండు మారెమ్మ ఆలయం వద్ద వినాయకచవితి ఉత్సవాలు, ఆక్వావ్యాపారవేత్త కాకర్ల విష్ణు శ్రీనివాసరావు, వైసీపీ గణపవరం మండల అధ్యక్షులు రామకృష్ణంరాజు(రాము), ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. కన్యకాపరమేశ్వరి వర్తక సంఘ భవనంలో చవితి ఉత్సవాలలో చైర్మన్ ఆర్‌వియస్ రాజు, రామారావు తదితరులు పూజలు జరిపారు.



గణపవరంలో గణపతికి ఉత్సవ కమిటీ సభ్యుల పూజలు



భీమడోలులో రోగులకు పండ్లు పంచుతున్న నాయకులు



ఉంగుటూరులో పేదలకు చీరలు పంపిణీచేస్తున్న మాలతీరాణి



పేదలకు పండ్లు పంపిణీ చేస్తున్న యస్సై డి.హరికృష్ణ

మదర్ సేవలు అందరికీ స్ఫూర్తి

భీమడోలు: మదర్ థెరిస్సా సేవలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జడ్పీటీసీ కరణం పెద్దిరాజు అన్నారు. మదర్ థెరిస్సా జయంతి వేడుకలను భీమడోలు గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఘనంగా నిర్వహించింది. జడ్పీటీసీ పాల్గొని థెరిస్సా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌ను కట్‌చేసి పంచారు. స్థానిక సామాజిక వైద్య కేంద్రంలో బాలింతలకు పండ్లు, రొట్టెలను పంచారు. అలాగే శివలింగంపాడు గ్రామంలోని ఆర్‌సీఎం పాఠశాల విద్యార్థులు మదర్ థెరిస్సా జయంతిని ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు. మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులు శాంతి ర్యాలీ ర్యాలీని భీమడోలు ఎస్ఐ గంగాధరరావు ప్రారంభించారు.

ఉంగుటూరు: ఉంగుటూరుకు చెందిన వెలుగు సంస్థ సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని ఎక్స్‌పోర్టు క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్ నేషనల్ డైరక్టర్ శరణాల మాలతీరాణి అన్నారు. థెరిస్సా జయంతి సందర్భంగా వెలుగు సంస్థ ఆధ్వర్యంలో ఆదర్శ పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి వెలుగు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు డాక్టర్ పెనుగొండ సూర్యచంద్రరావు అధ్యక్షత వహించారు. మరో అతిథి, ఆప్కో డైరక్టర్ దొంతంశెట్టి సత్యనారాయణ కార్యదర్శి డాక్టర్ పెనుగొండ బాలకృష్ణ ప్రసంగించగా ఉంగుటూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొండ్రెడ్డి సర్వేశ్వరరావు, చేబ్రోలు లయన్స్ అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణ, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు. మాలతీరాణి, స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సుబ్బారావు తదితరులు 75 మందికి చీరలు, 25 మందికి పుస్తకాలు అందించారు.

● చేబ్రోలు ఎంపీపీ పాఠశాలలో లయన్స్ క్లబ్ చేబ్రోలు ఆధ్వర్యంలో థెరిస్సా జయంతి వేడుకలు జరిగాయి.

● శనివారం మండల పీఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. విజయవాడ ఆంధ్రా హాస్పిటల్స్ డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో గుండెవ్యాధుల నిర్ధారణ శిబిరం నిర్వహించారు. సుమారు 200 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో పీఎంపీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, రాజు, చేబ్రోలు ఎస్ఐ వెంకట్రాజు, మదర్ థెరిస్సా ఆస్పత్రి నిర్వాహకులు

గణపవరం: మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా గణపవరం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గణపవరం యస్సై హరికృష్ణ చేతులమీదుగా ఫుడ్‌ప్యాకెట్లు, పండ్లు పంపిణీ చేశారు. జోన్‌చైర్మన్ వెల్లంకినరేష్, క్లబ్‌అధ్యక్షులు కిలారి రవిబాబు తదితరులు పాల్గొన్నారు.



సన్మానాలు నిర్వహించిన దృశ్యం

కన్యకాపరమేశ్వరి వర్తక సంఘం సేవలు
భావితరాలకు స్ఫూర్తిదాయకం
జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీరాంమూర్తి
పలువురికి సత్కారం

గణపవరం: శతాబ్ద కాలంగా కన్యకాపరమేశ్వరి వర్తక సంఘం సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జయవరపు శ్రీరాంమూర్తి అన్నారు. వర్తకసంఘం వజ్రోత్సవాల్లో భాగంగా శనివారం విశిష్ట రంగాల్లో ఉన్న వ్యక్తులను సత్కరించారు. సభకు వర్తక సంఘం అధ్యక్షుడు ఆర్‌వీయస్ రాజు అధ్యక్షత వహించారు.

ద్వారకాతిరుమల ఆర్యవైశ్య కళ్యాణమండపం ట్రస్ట్‌చైర్మన్ బొండాడ రామ్మోహన్ మాట్లాడుతూ వర్తక సంఘం కులమత భేదాలు లేకుండా సామాజిక సేవ చేయడం అభినందనీయమన్నారు. అధ్యక్షత వహించిన ఆర్‌వీయస్‌రాజు మాట్లాడుతూ అన్ని రంగాల్లో ముందుండి పనిచేయడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం పాత్రికేయ రంగం నుంచి పుల్లారావును, ఆధ్యాత్మిక రంగం నుంచి ప్రధాన అర్చకులు తిరువూరి వరప్రసాద్, విద్యా, సాహితీ రంగం నుంచి తెన్నేటి లక్ష్మీనరసింహమూర్తి, వైద్యరంగం నుంచి యం.సత్యనారాయణమూర్తి, సామాజిక రంగం నుంచి సూరంపూడి శేషకుమారి, సేవా రంగం నుంచి కాళ్ళకూరి సత్యనారాయణమూర్తిలను, వ్యాపార రంగం నుంచి కళ్ళేపల్లి శివరామరాజును సత్కరించారు. అదేవిధంగా రాజరాజ నరేంద్రుడు మహోత్సవాల సందర్భంగా సరిపల్లె సింహాద్రినాయుడు, చల్లాసూర్యారావునాయుడు, నాగేశ్వరరావులను సత్కరించారు. వీరందరికి సంఘ చైర్మన్ ఆర్‌వియస్ రాజు, అన్నపూర్ణ దంపతులు, సంఘ సభ్యులు జ్ఞాపికలు అందించారు. కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు వంకాయల రామారావు, త్యాగరాజ కళాక్షేత్రం కోశాధికారి యం.సురేష్ కుమార్, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కూసంపూడి సురేంద్రకుమార్ రాజు, ఆర్యవైశ్యుల రాష్ట్ర కమిటీ సభ్యుడు వంకాయల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

192 మంది విద్యార్థులకు
సర్పంచ్ బస్‌పాస్‌ల వితరణ

ఉంగుటూరు: దాతల సహకారంతో విద్యకు ప్రోత్సాహం అందించిననాడే ప్రతి పేద విద్యార్థి చదువుకుంటాడని ఉంగుటూరు సర్పంచ్ గంటా శ్రీలక్ష్మి అన్నారు. శనివారం ఉంగుటూరు జడ్పీ హైస్కూల్‌లో సర్పంచ్ గంటా శ్రీలక్ష్మి దంపతుల ఆర్థిక సాయంతో 192 మంది విద్యార్థులకు ఉచిత బస్‌పాస్‌లు అందించారు. కార్యక్రమంలో చల్లాలమ్మ ట్రస్ట్ చైర్మన్ వడ్లపూడి మూర్తిరాజు, వార్డు సభ్యులు, ఆర్టీసి వాణిజ్య విభాగం సూపర్‌వైజర్ దొంతల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.